మాగజైన్ గత వారంరోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

28-12-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 328, పేజీలు : 10+6 వెల : 6.50

**కాపులకు సిఎం పదవి కావాలనడంలో తప్పులేదు: మాజీ మంత్రి పేర్ని నాని** 2లో

**కారు ప్రమాదంలో ప్రధాని మోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడీకి గాయాలు**

# ‘సంక్షేమా’నికి లోటులేదు..

## చిత్తశుద్ధితో పథకాల అమలు

## విమర్శలు పరిశీలించి తప్పులు దిద్దుకోండి

## జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలి

## 2.79 లక్షలమంది లబ్ధిదారులకు రూ.590 కోట్లు వారి ఖాతాల్లో జమ: సిఎం జగన్



లబ్ధిదారులకు విడుదల చేసిన మొత్తాలకు సంబంధించిన భారీ చెక్కు నకలును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 27 ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ పథకాల అమలును ప్రభుత్వం చిత్తశుద్ధితో నిర్వహిస్తోందని సీఎం జగన్మోహనరెడ్డి అన్నారు.అయినప్పటికి పథకాల అమలుపై విమర్శలు వస్తే సీరియస్‌గా తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశాలను జారీ చేసారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో ఆరోపణలను పాజిటీవ్‌గా తీసుకుంటేనే మరింత సమర్ధవంతంగా వాటిని అమలు చేయగలమన్నారు.మనపై వచ్చే ఆరోపణల ఏమాత్రం నిజం ఉన్న సరి చేసుకునే దిశలో మనం అడుగులు వేయాలన్నారు.వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారికి సీఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయం నుంచి మంగళవారం కంప్యూటర్ బటన్ నొక్కి లబ్ధిదారులకు డబ్బు జమ చేసారు.లబ్ధిదారులకు విడుదల చేసిన మొత్తాలకు భారీ చెక్కు నకలును ఆవిష్కరించారు.జగనన్న చేదోడు,వైఎస్సార్ మత్స్యకార భరోసా, జగనన్న విద్యాదీవేన, వసతి దీవెన, అమ్మఒడి, వైఎస్సాఆర్ కాపు నేస్తం సహా పలు పథకాలు ద్వారా లబ్దిని జమకూర్చారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2.79లక్షల మంది లబ్దిదారులకు రూ.590 కోట్ల్లనిధుల వారి ఖాతాల్లో జమవుతున్నాయి.అనంతరం వీడియో కాన్ఫ రెన్స్ద్వారా ఆయా జిల్లా కలెక్టర్లు, ఇన్‌చార్జ్జీ మంత్రులు,లబ్దిదారులతో సీఎం జగన్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నాని చెప్పారు.అర్హత ఉన్న ఏ ఒక్కరు సంక్షేమ పథకం అందక నష్టపోకూడదన్నారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.వారి కృషి వల్లే గొప్ప వ్యవస్ధ తీసుకురాగలిగామని చెప్పారు.కలెక్టర్లు బాగా పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ఏ మంచి పని చేసినా వక్రీకరిస్తున్నార న్నారు.ప్రతిదీ పాజిటీవ్ తీసుకుందామన్నారు. ఆరోపణల్లో నిజం ఉంటే మనల్ని మనం సరిచేసుకుందామన్నారు. అందులో వాస్తవం లేకపోతే ప్రెస్‌మీట్ పెట్టి గట్టిగా తిట్టండన్నారు. అలా చేస్తే వాళ్ళ తప్పు ≫2



మంగళవారం ఫార్మా లారస్‌లో జరిగిన ప్రమాదాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

# ఫార్మా లారస్‌లో భారీ ప్రమాదం

## నలుగురు కార్మికులు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు

## 42 నుంచి 75 లక్షల పరిహారం: యాజమాన్యం

**పరవాడ, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ఫార్మాసిటిలో గల లారస్ యూనిట్-3లో పని ప్రదేశంలో ఉన్న కార్మికులు భద్రతా పరికరాలు ధరించి, భద్రతా చర్యలు మధ్య పనులు చేస్తుండగా రసాయన విస్ఫోటనం కారణంగా ప్రమాదం చోటు చేసుకుందని విచారణకు వచ్చిన ≫2



తమ ఇద్దరి పిల్లలతో నారాయణ, హరిత (ఫైల్)

# విహారంలో విషాదం

## అమెరికాలో గుంటూరు జిల్లా దంపతులు సరస్సులో గల్లంతు

## స్వగ్రామం పాలపర్రులో విషాదఛాయలు

**గుంటూరు, డిసెంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లాకు చెందిన ఎన్నారై కుటుంబంలో తీరని విషా దం చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం జిల్లాలోని పెదనందిపాడు మండలం పాలపర్రుకు చెందిన ముద్దన నారాయణ, హరిత దంపతులు అమెరికాలో విహారయాత్రకు వెళ్లి గల్లంతయ్యారు. పాలపర్రు గ్రామానికి చెందిన ముద్దన నాగేశ్వరరావు కుమారుడు ముద్దన నారాయణ అనపర్రు గ్రామానికి చెందిన హరితతో 15ఏళ్ల క్రితం వివాహం జరిగింది. 2016నుంచి అమెరికాలో నారాయణ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా చేరారు. వీరికి ఇద్దరు కుమార్తెలు హర్షిత(12), పూజిత(6) ఉన్నారు. అక్కడి అరిజోనా ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా, సోమవారం సాయంత్రం అమెరికాలోని ఆర్జోన్లో క్రిస్మస్ వేడుకలకు వెళ్తూ మార్గమధ్యంలో కారు దిగి నడిచి వెళ్తుండగా, సరస్సులోకి జారిపడి గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు అధికారులకు సమాచారం అందించటంతో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హరితను గుర్తించిన రెస్క్యూటీం సీపీఆర్ చేసి ఆమె ప్రాణాలను కాపాడేందుకు ప్రయత్నించారు. అయినా ఫలితం దక్కలేదు. ఆమె మృతి చెందింది. కాగా నారాయణ ఆచూకీ ≫2

# మంత్రి విడదల రజనికి హైకోర్టు నోటీసులు

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడుదల రజనికి రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీ చేసింది.గ్రానైట్ తవ్వకాలకు ఎన్వోసీ జారీ అంశంలో మంత్రి విడదల రజినికి హైకోర్టునోటీసులు జారీ చేసింది.ఇదే కేసులో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి మామ ప్రతాప్‌రెడ్డికి కూడా హైకోర్టు నోటీసులు జారీ చేసింది.పల్నాడు జిల్లా మొరకపూడిలో 91 ఎకరాల అసైన్డ్ భూమిలో గ్రానైట్ తవ్వకాలకు సంబంధించి పలు ఆరోపణలు వచ్చాయి. ఈభూముల్లో గ్రానైట్ తవ్వకాలకు సంబంధించి రజనీ హస్తం ఉందంటూ ఒక పిటిషన్ హైకోర్టులో దాఖలైంది.దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఈ అంశంపై పూర్తిస్థాయిలో ≫2

# జల్లికట్టుపై ఆంక్షలు

## కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరిక

**చిత్తూరు, డిసెంబరు 27 ప్రభాతవార్త:** జిల్లాలో ఎక్కడైనా జల్లికట్టు నిర్వహిస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పేకాట ఆడుతున్న వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు లాటరీ విక్రయదారులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఎస్పీ రిశాంత్‌రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం ఎస్పీ రిశాంత్‌రెడ్డి జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ రిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్ పెంచే విధంగా పోలీసులు విధులు నిర్వహించాలన్నారు. అలాగే ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పెంచి చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై గట్టి నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలు తీసకోవడం వల్ల కలిగే దుష్ఫలితాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లో వున్న వాహనాల వేలంను సత్వరం పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహిళా పోలీసులకు కేటా ≫2



28-12Pg2exHMNWJQE:Layout 1 12/28/22 12:02 AM Page 1





# కాపులకు సీఎం పదవి కావాలనడంలో తప్పులేదు..

## మాజీ మంత్రి పేర్ని నాని సంచలన వ్యాఖ్య

### ప్రజలు సిఎంకు అనూహ్యంగా మద్దతిస్తున్నారని వెల్లడి

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రజానీకం సీఎం జగన్‌కు అనుహ్య స్థాయిలో మద్దతుగాఉన్నారని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. ప్రజాబలం సంపూర్ణంగా ఉందన్న ఆత్మవిశ్వాసం ఉన్నందునే తమ పార్టీ ఏ రాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోదన్నారు.సీఎం జగన్‌కు జనాదరణ తగ్గిందని,జనం వ్యతిరేకంతో ఉన్నట్లు టీడీపీ,సీపీఐ, సీపీఎంలు కలలు కంటున్నాయన్నారు. జగన్ అంటే వారి వెన్నునుంచి భయం పుట్టుకు వస్తోందన్నారు. అందుకే జతకట్టి పోటీ చేద్దామనుకుం టున్నారన్నారు. టీడీపీకి ప్రజల్లో బలం ఉంటే ఒంటరిగా పోటీ చేయాలన్నారు. సీపీఐ,సీపీఎంలు పేదలకు అన్యాయం చేసేందుకు కుట్రలు పన్నుతున్న టీడీపీ కొంగు పట్టుకుని వ్రేలాడుతున్నాయన్నారు. చంద్రబాబు చెప్పినట్లు ఆడుతున్నారన్నారు.కాపులకు సీఎం పదవి ఇవ్వాలనే డిమాండ్‌లో తప్పులేదన్నారు.కాపుల సంక్షేమానికి తమ ప్రభుత్వమే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కాపులుసంపూర్ణంగా తమపార్టీతోనే ఉన్నా రన్నారు. టీడీపీ,ఇతర విపక్షాల అఖిల పక్ష సమా వేశంలో ఆయా పార్టీల నాయకుల మాటలకు ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో తీవ్రస్థాయిలో ప్రత్యుత్తరమిచ్చారు. సీపీఐ రామకృష్ణ, నారాయణ చంద్రబాబు ఎక్కడ చిందు వేయమంటే అక్కడ వేస్తారన్నారు.ఈ కుహనా మేధావులు చంద్రబాబు పక్కన చేరి పూటకో పొంతనలేని మాటమాట్లాడతారన్నారు. సోనియాగాంధీతో ఈ నాయకులంతా కుమ్మక్కయి ఎన్ని కుట్రలు చేసినా తట్టుకుని జగన్ అధికారంలోకి వచ్చారన్నారు. మీ ధర్నాలకు వైకాంగ్రెస్ పార్టీలో చిన్న కార్యకర్త కూడా భయ పడేదిలేదన్నారు.జీతాలు ప్రతి నెల ఉద్యోగుల ఖాతాల్లో పడుతున్నాయన్నారు. జీతాలు రాకపోతే ఉద్యోగులు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. కోర్టు మొట్టి కాయలు వేసినా జనసేనకు బుద్ధి రావడం లేదన్నారు.ప్రతి ఆదివారం జగన్‌ను తిట్టడానికి ఒక అద్ద గాడిద వస్తోందన్నారు. అద్ద గాడిదలకు కూడా వాక్‌స్వాతంత్ర్యం ఉన్నట్లేగా అంటూ మండిపడ్డారు. కుప్పంలో ఇల్లు కట్టుకోవాలనే భయాన్ని చంద్రబాబులో కలుగ చేసింది సీఎం జగన్ అన్నారు. చంద్రబాబు అంటే వల్లమాలిన ప్రేమ ఉన్న కొంత మంది సమావేశమై ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేసారన్నారు.పైపెచ్చు వాక్ స్వాతంత్ర్యం లేదంటూ పచి అబద్దాలు మాట్లాడారన్నారు.వారు చెప్పింది నిజమైతే ఇంత స్వేచ్ఛగా మాట్లాడ కలిగే వారేనన్నారు. జగన్‌కు ఓటు వేసి తప్పు చేసారని అచ్చెన్న వాగారని,అంతగా టీడీపీకి బలం ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేయకుండా ఎందుకు పారిపోయారన్నారు.పేదల వర్గాలకు చెందిన 31లక్షల మందికి ఇళ్ళ స్థలాలు ఇస్తుంటే చంద్రబాబు అడ్డంకులు సృష్టించారన్నారు.సీపీఐ రామకృష్ణ అప్పుడే ఎక్కడికి పోయారన్నారు.పేదల పక్షపాతమంటే ఇదేనా అని ప్రశ్నించారు.

## ఢిల్లీకి వెళ్లిన సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్ మంగళవారం సాయంత్రంవిజయవాడ విమానాశ్రయం నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. బుధవారం ఆయన ప్రధాని నరేంద్రమోడీతో బేటీ అవుతారు.ఈ బేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలతో పాటుగా త్వరలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన జీ20సదస్సుకు సంబంధించి నిర్వహించిన సమావేశాల విషయాన్ని ప్రస్తావిస్తారు.జీ-20 సదస్సులు మన రాష్ట్రంలో విశాఖలో జరుగునున్నాయి.పోలవరం ప్రాజెక్టుకు సవరించిన నిధుల మేరకు నిధులు కేటాయింపు,తక్షణ సహాయకంగా రీఎంబర్‌మెంటు నిధులు కేటాయింపు చేయించే దిశలో కేంద్రం స్పందించాలని సీఎం జగన్ డిమాండ్ చేయనున్నారు.విభజన హామీనుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు,రామాయపట్నం పోర్టుకు నిధుల కేటాయింపు,అన్నింటికి మించి ప్రత్యేక హోదా అంశాన్ని సీఎం జగన్ ప్రధాని మోడీ దృష్టికి తీసుకుని వెళ్ళనున్నారు.సీఎం జగన్ ఢిల్లీ చేరుకోగానే ఆయనకు విమానాశ్రయంలో వైకాంగ్రెస్ ఏంపీలు ఘన స్వాగతం పలికారు. ముందుగా ప్రకటించాల్సిన షెడ్యూల్ మేరకు బుధవారం నర్సీపట్టణం వెళ్ళాల్సి వుంది. అయితే ఈ పర్యటన ఈ నెల 29కి వాయిదా పడింది.

# ‘సంక్షేమా’నికి లోటులేదు..

≫ సరిదిద్దుకుందామన్నారు.అందులో తప్పుకుడా లేదన్నారు.అలా చేయకపోతే ప్రజల్ల రాంగ్ మేసేజ్ పోతుందన్నారు.మనం ప్రజా సేవకులం,పాలన అంటే సేవ అనే విషయాన్ని ప్రతి కల్కరు గుర్తు పెట్టుకోవాలన్నారు.అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందని వారికి అవకాశం ఇచ్చామన్నారు.పలు సంక్షేమ పథకాల లబ్దిదారులకు నిధులు జమ చేస్తున్నామన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.ఈ మాదిరిగా సంక్షేమ పథకాలు ఇవ్వడం దేశ చరిత్రలోనే లేదని సీఎం జగన్ అన్నారు.లంచాలు,వివక్షకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. మూడున్నరేళ్ళలో లబ్దిదారుల ఖాతాల్లో రూ.1,85 లక్షల కోట్లు జమచేసారు. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.3.30లక్షల కోట్లు అందించామన్నారు. సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర కలెక్టర్లేదని ఆయన పలు పర్యాయాలు ప్రస్తావించారు. గత ప్రభుత్వంలో ఏ పార్టీ అని అడిగి పథకాలు ఇచ్చేవారు.లంచాలు లేకుండా గత ప్రభుత్వం ఏ పథకం ఇవ్వలేదు. సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి సంబంధిత లబ్ది చేకూరుస్తున్నామన్నారు.నిష్పక్షపాతంగా,పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోన్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలను క్యాలెండరును అనుసరించి అమలు చేస్తున్నామన్నారు.ఈ క్రమంలో అర్హత ఉండి, సంక్షేమ పథకాలు అందని వారు తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామన్నారు. అలా దరఖాస్తు చేసుకున్న వారి ఇ తగిన అర్హతను పరిశీలించి ఏటా రెండు సార్లు లబ్దిని చేకూర్చుతున్నామని తెలిపారు.ప్రతి ఏటా జూలై,డిసెంబరుల్లో ఆయా పథకాలకు సంబందించి నిధులను వారి ఖాతాల్లో జమచేసా_మన్నారు.కొత్తగా వైఎస్సాఆర్ పెన్షన్ కానుక కింద కొత్తగా 2,99,085 మంది లబ్దిదారులను ఎంపిక చేసామన్నారు.కొత్తగా 7,051 పైగా బియ్యం కార్డులు ఇచ్చామన్నారు. దీంతో బియ్యంకార్డుల సంఖ్య మొత్తంగా 1,45, 47,036పైగాచేరుకుందన్నారు.కొత్తగా 3,035 మందికి పైగా ఆరోగ్యశ్రీకార్డులు మంజూరు చేశామన్నారు.దీంతో ఈ సంఖ్య 1,41,12,752కి చేరుకుందన్నారు.దీని వలన రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా అదనంగా రూ.931కోట్ల భారం పడుతుందన్నారు.67వేల మంది రైతు కుటుంబాలకు ఇన్‌పుట్ సబ్సిడీ సహా, జగనన్న విద్యా దీవెన,వసతి దీవెన,సున్నా వడ్డీ, మత్స్యకార భరోసా,కాపు నేస్తం,వాహనమిత్ర తదితర 12 పథకాలకు సంబంధించి పథకాలు అందని వారికి లబ్దిని అందించామన్నారు.ఈబీసీ నేస్తం కింద 6965 మందికి,జగనన్న చోదోడు కింద 15,215 మందికి,మత్స్య కార భరోసాకింద 16,277 మందికి, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి కింద 49,481మందికి, జగనన్న విద్యాదీవెన కింద 17,150మందికి, జగనన్న వసతి దీవెన కింద 25,644 మందికి, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద2.04,891 మంది అర్బన్ మహిళలకు,2,04,891 మందికి వైఎస్సాఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు ఖరీఫ్,2020లో 1,233 మంది రైతులకు సున్నావడ్డీ పంట రుణాలు, రబీ 2019-20లో 71,వైఎస్సార్ కాపు నేస్తం కింద 1,249,వైఎస్సార్ వాహన మిత్ర 236, నేతన్న నేస్తం42 మందికి అంటే మొత్తంగా సుమారు 3.40లక్షల మంది అర్హత ఉండి,ఆయా పథకాల పరిధిలో అర్హత ఉండి లబ్ది చేకూరని వారికి నేడు ప్రయోజనం కల్పించామన్నారు. గతంలో 39లక్షల మందికి పెన్షన్ ఇస్తే ఇప్పుడు 62.70లక్షలు పెరిగిందంటే,60శాతం మంది ఎక్కువగా పెన్షన్ అందిస్తున్నామన్నారు.జనవరి నుంచి పెన్షన్ పథకం ద్వారా లబ్దిదారులకు రూ. 2750 అందజేస్తున్నట్లు తెలిపారు. గతం ప్రభుత్వం హయంలో పెన్షనులకు రూ.400 కోట్లు ఖర్చు చేస్తే మన ప్రభుత్వం ఇప్పుడు రూ.1700 కోట్లు నెలకు ఖర్చు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున, ఏపీ అగ్రిమిషన్ వైఎస్ చైర్మన్ కెఎస్ జవహర్‌రెడ్డి,వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణదివ్వేది, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, బీసీ, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి, హేండ్‌లూమ్స్ టెక్స్‌టైల్స్ ముఖ్యకార్యదర్శి కె.సునీత,రవాణా కార్యదర్శి పిఎస ప్రద్యుమ్న,మత్స్యశాఖ కమిషనర్ కె.కన్న బాబు, కాపు సంక్షేమాభివృద్ధి సంస్థ ఎండీ రేఖారాణి,సెర్ప్ సీఈవో ఏఎండీ ఇంతియాజ, గృహనిర్మాణ గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేకకార్యదర్శి బీఎం దీవాన్,గ్రామ,వార్డు సచివాలయాల శాఖ కమిషనర్ షన్మోహన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## తిరుమలలో సుప్రీం సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

**తిరుమల, డిసెంబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా జస్టిస్ డివై చంద్రచూడ్ దంపతులు తిరుమలకు చేరుకున్నారు. మంగళవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్న ప్రధాన న్యాయమూరి జస్టిస్ డివై చంద్రచూడ్‌కు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇన్‌ఛార్జి ఇఓ ఎకె సింఘాల్, అధికారులు స్వాగతం పలికారు.

## జల్లికట్టుపై ఆంక్షలు

≫ యించిన టాస్క్‌లను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించేలా పర్యవేక్షించాలన్నారు. పోలీసు స్టేషన్లలో వున్న యుఐ కేసులను తగ్గించుకోవడంతో పాటు పెండింగ్‌లో వున్న కేసులను త్వరితంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అరెస్టులు, చార్జ్‌షీట్లు, సమన్లు, నాన్‌బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో వుంచకుండా సత్వరం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశం అనంతరం ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఇద్దరు కరుడు కట్టిన అంతర్‌రాష్ట్ర ముఠా దొంగలను అరెస్టు చేసి వారి నుండి 55 లక్షల రూపాయలు విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకొన్న పెనుమూరు ఎస్ఐ అనిల్ కుమార్, ఎన్ఆర్‌పేట ఎస్ఐ యు.ప్రతాప్‌డ్డిలకు క్యాష్ రివార్డులు అందించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో అడ్మిన్ అడిషనల్ ఎస్పీ పి.జగదీష్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ జి.నాగేశ్వరరావు, ఎస్‌బి డిఎస్పీ శ్రీనివాసులురెడ్డి, డిఎస్పీలు శ్రీనివాసమూర్తి, సుధాకర్‌రెడ్డిలు, ఇతర డిఎస్పీలు, డిసిఆర్‌డి ఇన్స్‌పెక్టర్ శరత్‌చంద్ర, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## మంత్రి విడదల రజనికి హైకోర్టు నోటీసులు

≫ వివరణను ఇవ్వాలని మంత్రి విడుదల రజినికి నోటీ జారీ చేసింది.ఈ కేసులో ఆ ప్రాంత తహసీల్దార్‌కు హైకోర్టు నోటీసులు ఇచ్చింది.ఈ విషయంలో కచ్చితమైన సమాచారం ఇవ్వాలని హైకోర్టు మంత్రిని ఆదేశించింది.ఎసైన్డ్‌ను ఎలా గ్రానైట్ తవ్వకాలకు కేటాయించారనే అంశంపై సమగ్ర నివేదికను హైకోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. కేసు విచారణను మరో మూడు వారాలు వాయిదా వేసింది. ఈ లోపుగానే మంత్రి రజని కోర్టు జారీ చేసిన నోటీసులకు బదులు ఇవ్వాల్సి ఉంటుంది.

### వారం - వర్జ్యం

**28-12-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి మూల
షష్ఠి రా.12-47; శతభిషం సా.06-55
వర్జ్యం రా.01-00 ల 02-31
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్మహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# ఫార్మా లారస్‌లో భారీ ప్రమాదం

≫ ఫ్యాక్టరీస్ అధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా ఒకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనపై పోలీసులు, మిగిలిన కార్మికులు తెలిపిన వివరాలు మేరకు సోమవారం మధ్యాహ్నం సమయంలో ఫార్మా లారస్ పరిశ్రమ యూనిట్3లో యంబి 6లో రియాక్టర్ నుంచి డ్రైయర్‌కు వచ్చే మెటీరియల్ డ్రైయర్ దగ్గర జామ్ అయ్యిందని దానిని క్లీయర్ చేయడానికి ఐదుగురు కార్మికులు అక్కడకు చేరుకుని పనిచేస్తుండగా మధ్యాహ్నం 3-4 గంటల మధ్య అనుకోకుండా అక్కడ జరిగిన రసాయన విస్ఫోటనం కారణంగా మంటలు వ్యాపించి బ్లాక్‌లో ఉన్న రబ్బరు ట్యూబులు, ఎలక్ట్రికల్ కేబుల్స్ అంటుకుని మంటల తీవ్రత ఎక్కువగా అయ్యింది. కార్మికులు పని ప్రదేశంలో భద్రతా పరికరాలు ధరించినప్పటికిని ఎగిసి పడిన మంటల ధాటికి అక్కడ ఉన్న ఐదుగురుకు తీవ్రగాయాలు అయ్యాయని తెలిపారు. వారిని వెంటనే గాజువాకలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా అక్కడకు చేరుకునే లోపుగానే నలుగురు మృతి చెందారని తెలిపారు. మృతిచెందిన కార్మికుల మృతదేహాలను విశాఖలో గల కెజిహెచ్‌కు తరలించారు. ఒక కార్మికుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని అతని పరిస్థితి కూడా విషమంగా ఉందని అంటున్నారు. మృతిచెందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లాకు చెందిన బి.రాంబాబు (32), అనకాపల్లి జిల్లా కోటపాడుకు చెందిన రాపేటి రామకృష్ణ, చోడవరంకు చెందిన మజ్జి వెంకటరావు, గుంటూరుకు చెందిన తళశిల రాజేష్‌బాబు (36)లు మృతి చెందారని తీవ్రంగా గాయపడిన సతీష్ అనే కార్మికుడు రంగారెడ్డి జిల్లాకు చెందినవాడని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పటికి మంగళవారంరాత్రి వరకు పరిస్థితి విషమంగానే ఉన్నట్టు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన స్కిల్డు కార్మికుల కుటుంబాలకు పరిశ్రమ యాజమాన్యం 75లక్షల రూపాయలు, అన్‌స్కిల్డు కాంట్రాక్టు కార్మికులకు 42 లక్షల రూపాయాలు చొప్పున నష్టపరిహారం అందించనున్నామని మృతదేహాలకు దహన సంస్కారాల ఖర్చును కూడా పరిశ్రమ యాజమాన్యమే భరించనుందని పరిశ్రమ యాజమాన్య ప్రతినిధి తెలిపారు. మృతుల కుటుంబసభ్యులకు వారి అర్హతకు తగ్గ ఉద్యోగం తమ పరిశ్రమలో ఇవ్వ దానికి యాజమాన్యం అంగీకరించిందని కార్మికసంఘం నాయకులు తెలిపారు. పరిశ్రమలో ప్రమాదం జరిగిన ప్రదేశంలో డిఎస్‌పి శ్రీనువాసరావు, అనకాపల్లి అర్‌డిఓచిన్ని కృష్ణ, తహశీల్దార్ ప్రకాశరావు, సిఐ ఈశ్వరరావు, ఫ్యాక్టరీస్ డిపార్టుమెంట్ అధికారులు, కాలుష్య నియంత్రణామండలి తదితరులు పరిశీలించి ప్రమాదం జరిగిన తీరుపై విచారణ జరుపుతున్నారు. మరోవైపు ప్రమాదం జరిగిన పరిశ్రమను సిఐటియు, సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం, జనసన పార్టీ నాయకులు సందర్శించి మృతుల కుటుంబాలకు తగిన విధంగా నష్టపరిహారం చెల్లించాలని భవిష్యత్‌లో ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## విహారంలో విషాదం

≫ కోసం గాలింపుచర్యలు ముమ్మరంచేశారు. ఈమేరకు పాలపర్రులో నారాయణ తల్లిదండ్రులకు సమాచారం అందించింది. **విహార యాత్రకు వెళ్తున్నాం: తండ్రికి చివరి ఫోన్ కాల్:** కాగా సోమవారం రాత్రి అమెరికా నుంచి నారాయణ తన తండ్రికి ఫోన్‌చేసి మాట్లాడారు.‘తామంతా విహార యాత్రకు వెళ్తున్నాం’ అని చెప్పాడని, ఇంతలోనే ఘోరం జరిగిందంటూ నారాయణ తండ్రడి కన్నీటి పర్యంతమయ్యారు. అంతే కాదు ఈ ఏడాదిలోనే జూన్‌నెలలో నారాయణ, భార్య పిల్లలతో తనస్వగ్రామానికి వచ్చారని, కొద్దిరోజులు ఊళ్లోని బంధువులతో ఆనందంగా గడిపారని అంటూ స్థానికులు గుర్తుచేసుకుంటూ విషాదంలో మునిగిపోయారు.కాగా నారాయణ సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. అమెరికాలో జరిగిన ఈ ఘటనతో పాలమర్రు గ్రామం విషాద ఛాయలు అలముకున్నాయి. కాగా పాలపర్రుగ్రామంలోని నారాయణ కుటుంబసభ్యులు శోకసంద్రంలో ఉండిపోయారు. నారాయణ, హరిత దంపతుల మృతదేహాలను గ్రామానికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు.



కారు ప్రమాదం

## ప్రధాని మోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడీకి గాయాలు

### గాయపడిన కుటుంబసభ్యులు, మైసూరు సమీపంలో దుర్ఘటన

**మైసూరు, డిసెంబరు27:** ప్రధాని నరేంద్రమోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడీ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ప్రహ్లాద్ మోడీతో పాటు ఆయన కుటుంబసభ్యులకు స్వల్పగాయాలయ్యాయి. వీరందరినీ మైసూర్‌లోని ఎస్‌జె ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మధ్యాహ్నం 2 గంటల సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటకలోని బందిపురా వెళుతుండగా మైసూరు సమీపంలో ప్రహ్లాద్ మోడీ ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదంచోటు చేసుకుంది.

ఈ ఘటన సమయంలో కారులో ప్రహ్లాద్ మోడీతో పాటు ఆయన భార్య, కొడుకు, కోడలు, మనుమడు ఉన్నారు. ప్రమాదంలో కారులో ఉన్న అందరికీ స్వల్ప గాయాలు కావడంతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం ధ్వంసమైంది. సమాచారం అందుకున్న మైసూరు ఎస్పీ సీమా లట్కర్ ఆసుపత్రికి వెళ్లారు.

### వార్తాఫలం

**మేషం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**వృషభం:** కుటుంబంలో ఐకమత్యం లోపిస్తుంది.క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** ప్రయాణం లాభిస్తుంది. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**కర్కాటకం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.దేవాలయాలు సందర్శిస్తారు.

**కన్య:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. గృహ ప్రాప్తి.

**వృశ్చికం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. చిరు వ్యాపారులకు సామాన్యం.

**వృశ్చికం:** ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**మకరం:** చేజారిపోయాయి అనుకున్న వస్తువులు తిరిగి లభిస్తాయి. వాహన యోగం.

**కుంభం:** స్త్రీలకు శుభ యోగం. స్థిరాస్తులు కొనుగోలు చేసే సూచనలున్నాయి.

**మీనం:** భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. ముఖ్యమైన నిర్ణయం అమలు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
66.24 కోట్లు
మరణాలు-66.87 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 156
మరణాలు - 0

**తెలంగాణలో**

తాజా కేసులు- 5
మృతులు -0

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:27/12/22

DAY - SINGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 542964
2nd Prize Rs.7000/- 31502
3rd Prize Rs.3500/-
06495 06713 11067 14754 22006
55647 65576 81221 85817 93846
4th Prize Rs.200/-
0763 2003 2058 2418 4291 4325 6569
8218 8611 8954
5th Prize Rs.100/-
1108 1413 1995 2415 3333 6268 6426
8373 9325 9411
6th Prize Rs.50/-
0048 1345 3016 4375 5777 7045 8843
0337 1544 3020 4390 5863 7098 8897
0367 1814 3158 4632 6127 7108 8965
0526 1966 3260 4801 6223 7196 9205
0543 1989 3339 4819 6248 7559 9208
0556 2141 3642 4872 6343 8205 9339
0635 2151 3857 4913 6458 8314 9550
0707 2193 3876 4914 6499 8326 9684
0925 2252 3976 4942 6589 8421 9722
0939 2268 4046 5037 6594 8478 9875
1048 2332 4167 5168 6697 8705
1100 2764 4239 5318 6784 8773
1110 2873 4249 5325 6826 8813
1202 2888 4288 5396 6830 8828
1244 2949 4292 5707 6855 8829

DAY - KUIL SERIES Dr No:167
1st Prize Rs.100000/- 657341
2nd Prize Rs.7000/- 29185
3rd Prize Rs.3500/-
01334 08124 26973 44711 46057
64481 66426 81836 81872 87059
4th Prize Rs.200/-
1160 2650 4379 6373 6707 7569 7794
7869 7874 8670
5th Prize Rs.100/-
0478 1907 3939 4208 4496 5602 6748
7709 7943 8316
6th Prize Rs.50/-
0004 1083 2595 3932 5159 7208 9398
0015 1133 2663 3964 5161 7408 9417
0028 1286 2741 4106 5440 7462 9444
0049 1484 2900 4202 5796 7472 9476
0100 1616 2945 4259 5899 7801 9554
0131 1634 2970 4275 6046 7915 9705
0215 1640 2971 4367 6050 7978 9709
0232 1903 2977 4421 6076 8074 9909
0273 1946 3072 4616 6119 8583 9922
0274 1986 3260 4816 6158 8766 9964
0363 2069 3302 4845 6202 8905
0382 2246 3534 4847 6249 9039
0388 2451 3610 4915 6486 9043
0419 2530 3728 4934 6614 9158
0971 2576 3891 5045 6758 9300

### ROSA DEER SUPER TUESDAY
DrawDate on:27/12/22

DAY - ROSA SERIES Dr No:167
1st Prize Rs.100000/- 884738
2nd Prize Rs.7000/- 88920
3rd Prize Rs.3500/-
24767 44023 44507 48318 53465
58465 65812 76110 77918 86002
4th Prize Rs.200/-
1137 2322 3291 4018 4216 5415 5695
7320 8176 9866
5th Prize Rs.100/-
1015 2463 2551 3104 4196 4509 6081
6667 6822 6895
6th Prize Rs.50/-
0006 1432 2343 3644 5226 6583 8268
0025 1538 2376 3737 5295 6731 8317
0088 1542 2563 3884 5466 6958 8517
0128 1599 2567 3925 5547 6983 9040
0255 1635 2655 3945 5648 6985 9561
0299 1711 2696 4137 5667 7052 9589
0360 1763 2717 4395 5760 7297 9669
0535 1774 2798 4586 5764 7696 9695
0565 1797 2897 4614 5770 7790 9725
0574 1842 2953 4700 5802 7818 9744
0631 2035 2981 4822 6261 7863
0667 2072 3036 4823 6301 7894
0676 2109 3100 4841 6440 7895
1037 2204 3149 4932 6528 8019
1149 2213 3579 5045 6555 8078

DAY - DEER SERIES Dr No:167
1st Prize Rs.100000/- 243926
2nd Prize Rs.7000/- 82710
3rd Prize Rs.3500/-
04380 35256 43563 51042 78031
79044 87734 88380 94928 99422
4th Prize Rs.200/-
0647 0925 2371 4662 5941 6328 6771
8837 8935 9681
5th Prize Rs.100/-
1619 2251 2667 4669 7418 8379 8949
9138 9198 9484
6th Prize Rs.50/-
0148 1781 3347 4313 5903 7287 8474
0186 1862 3385 4438 6037 7416 8551
0285 1881 3446 4572 6142 7451 8970
0300 2175 3456 4581 6173 7747 9021
0525 2385 3505 4648 6176 7879 9063
0642 2426 3639 4723 6215 7936 9182
0797 2500 3798 4834 6309 8117 9403
0963 2571 3824 5306 6396 8172 9455
1094 2777 3837 5419 6617 8173 9520
1608 2843 3917 5468 6701 8278 9733
1678 2903 4019 5512 6714 8289
1699 2971 4056 5519 6756 8323
1718 2997 4181 5696 6799 8338
1727 3019 4249 5771 6876 8394
1740 3115 4259 5788 7179 8450

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:27/12/22

DAY - THANGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 459159
2nd Prize Rs.7000/- 26497
3rd Prize Rs.3500/-
10477 11992 21472 31467 34957
54233 56085 79268 87111 87918
4th Prize Rs.200/-
1305 1401 1801 2458 2667 2900 4212
6169 9121 9438
5th Prize Rs.100/-
0163 0871 1131 2176 4513 5821 6157
7460 8391 8742
6th Prize Rs.50/-
0089 1644 3190 4082 5027 6677 8879
0289 1666 3204 4171 5062 6701 8941
0299 1949 3233 4234 5086 6885 9092
0488 1987 3277 4287 5270 6897 9132
0557 2023 3359 4381 5326 7185 9143
0655 2205 3393 4397 5395 7321 9490
0669 2236 3429 4514 5577 7397 9545
0694 2375 3466 4609 5767 7520 9658
0748 2467 3520 4661 5882 7529 9919
0897 2512 3529 4731 5923 8002 9921
1154 2681 3640 4754 6101 8305
1218 2764 3897 4889 6268 8360
1354 2765 3898 4890 6298 8434
1493 2835 3928 5013 6491 8646
1515 2905 4003 5024 6543 8806

DAY - VAIRAM SERIES Dr No:26
1st Prize Rs.50000/- 164973
2nd Prize Rs.7000/- 79049
3rd Prize Rs.3500/-
23508 44231 47657 47755 63641
74569 75931 84748 89921 91566
4th Prize Rs.200/-
0262 0321 3943 5646 6381 6958 7632
8033 9451 9634
5th Prize Rs.100/-
0223 1219 1468 1802 3367 6515 6735
7573 8710 9638
6th Prize Rs.50/-
0023 1731 3437 4713 6008 7629 9269
0086 1772 3808 4876 6061 7659 9273
0150 1892 4072 4889 6063 7745 9319
0269 2176 4154 4983 6156 7857 9374
0361 2273 4184 5235 6366 7936 9385
0393 2321 4209 5283 6427 7967 9527
0500 2334 4251 5325 6475 8041 9582
0586 2515 4332 5345 6666 8143 9637
0650 2560 4394 5429 6762 8224 9752
0854 2609 4499 5515 6867 8684 9830
0865 2642 4526 5540 7056 8839
1105 2755 4540 5628 7172 8845
1317 2852 4546 5637 7176 8894
1417 3046 4601 5651 7313 8937
1460 3202 4651 5884 7595 9254

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:27/12/22

DAY - NALLANERAM SERIES Dr No:167
1st Prize Rs.50000/- 293323
2nd Prize Rs.7000/- 11544
3rd Prize Rs.3500/-
03799 12183 32721 38362 55794
63069 67770 83378 85068 88707
4th Prize Rs.200/-
0096 0455 2709 2963 3594 4946 6125
6971 8914 9452
5th Prize Rs.100/-
0118 1851 2875 2984 3361 4168 4355
5878 7580 9720
6th Prize Rs.50/-
0229 1842 2855 4173 6008 7392 8941
0364 1866 3124 4175 6185 7437 9106
0476 1924 3138 4367 6637 7452 9120
0596 2053 3144 4406 6648 7722 9261
0726 2296 3148 4609 6731 7804 9388
0876 2367 3351 4632 6769 7826 9475
0888 2464 3375 4733 6812 8020 9597
0939 2518 3503 5073 6908 8090 9774
1037 2541 3719 5135 6921 8159 9831
1114 2542 3737 5447 6947 8229 9840
1206 2578 3785 5492 6961 8324
1228 2657 3969 5521 6967 8691
1421 2679 3996 5580 6978 8783
1627 2765 4039 5819 7022 8820
1722 2810 4162 5960 7078 8934

DAY - MANI SERIES Dr No:26
1st Prize Rs.50000/- 435604
2nd Prize Rs.7000/- 66887
3rd Prize Rs.3500/-
01627 10226 16209 24226 33250
37211 37554 47183 76836 92376
4th Prize Rs.200/-
1221 3439 3559 3873 4104 4810 5276
5539 5682 7148
5th Prize Rs.100/-
0100 0659 1401 2203 3785 6466 6651
6937 8100 8208
6th Prize Rs.50/-
0036 1291 3170 4418 6001 7339 9366
0187 1304 3181 4507 6070 7391 9482
0258 1732 3215 4734 6254 7559 9621
0264 1908 3415 4820 6309 7828 9630
0291 1978 3475 4925 6473 8010 9635
0302 2144 3516 4942 6713 8093 9680
0334 2153 3561 5007 6755 8167 9710
0602 2192 3778 5150 6825 8213 9897
0620 2410 3957 5289 6854 8627 9967
0656 2463 4029 5346 6909 8634 9989
0692 2802 4049 5546 7126 8697
0829 2856 4115 5634 7189 9045
0868 2971 4293 5663 7265 9059
0890 3086 4317 5701 7272 9149
0914 3147 4403 5907 7334 9331

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:27/12/22

DAY - KUMARAN SERIES Dr No:167
1st Prize Rs.50000/- 433418
2nd Prize Rs.7000/- 55122
3rd Prize Rs.3500/-
07397 10821 13873 19846 19950
21057 32566 37239 59277 88478
4th Prize Rs.200/-
0076 0796 1454 1646 2553 3709 6150
7308 7853 8641
5th Prize Rs.100/-
0429 0774 1037 3272 3687 4349 4452
6312 6652 8183
6th Prize Rs.50/-
0228 1341 2790 4156 5493 7469 9438
0349 1589 2876 4352 5540 7673 9440
0439 1654 2923 4405 6037 7951 9601
0517 1663 3110 4434 6203 8039 9711
0522 1781 3162 4480 6320 8363 9719
0585 1816 3415 4565 6414 8681 9746
0630 1831 3665 4591 6471 8733 9752
0637 1835 3702 4670 6531 8802 9763
0653 2026 3707 4686 6658 8819 9783
0706 2113 3729 5085 6852 8843 9943
0997 2128 3765 5320 6895 8979
1052 2342 3865 5379 7001 9044
1069 2394 3879 5413 7152 9116
1122 2426 3883 5417 7171 9144
1186 2547 4041 5481 7380 9241

DAY - VISHNU SERIES Dr No:167
1st Prize Rs.50000/- 938222
2nd Prize Rs.7000/- 72800
3rd Prize Rs.3500/-
04020 08957 12723 40952 55844
61633 62492 83008 95028 98626
4th Prize Rs.200/-
0621 1394 2686 3173 6731 7268 8164
8560 8605 9966
5th Prize Rs.100/-
1200 2777 2857 2885 2973 4549 5714
7231 8036 9487
6th Prize Rs.50/-
0066 2153 3378 5209 6899 8024 8897
0231 2224 3395 5257 6926 8292 8923
0333 2463 3472 5323 6984 8316 9189
0480 2480 3900 5639 7001 8332 9368
0540 2517 3919 5682 7131 8441 9373
0603 2560 4180 5752 7270 8470 9478
0760 2577 4183 5876 7394 8538 9530
0908 2610 4190 5910 7413 8587 9590
1049 2703 4261 5973 7510 8659 9615
1120 2809 4373 6020 7653 8690 9803
1556 2876 4666 6368 7787 8695
1882 2978 4874 6477 7880 8717
1947 3012 4918 6502 7985 8785
2077 3131 4955 6511 7990 8814
2101 3371 5050 6725 8018 8894

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:27/12/22

SWARNALAXMI SERIES Dr No:167
1st Prize Rs.50000/- 321117
2nd Prize Rs.7000/- 43406
3rd Prize Rs.3500/-
19645 21701 32841 43905 54144
54837 65266 76634 87402 98527
4th Prize Rs.200/-
0854 0905 1540 1861 1891 7532 7715
8736 8876 9547
5th Prize Rs.100/-
0478 1558 2298 2455 6186 6482 7077
7217 8130 9172
6th Prize Rs.50/-
0002 1824 2968 4582 6262 7674 9106
0150 1841 3107 4784 6325 7808 9223
0324 2057 3130 4807 6334 7868 9292
0348 2071 3461 4999 6365 7903 9302
0614 2085 3534 5355 6436 8098 9344
0632 2101 3553 5436 6497 8252 9449
0968 2106 3876 5450 6692 8331 9607
0980 2157 3919 5626 6838 8566 9907
1097 2325 4053 5727 6886 8610 9932
1107 2454 4240 5782 7110 8650 9982
1246 2556 4259 6027 7216 8719
1263 2668 4311 6090 7388 8787
1325 2669 4462 6192 7439 8903
1386 2779 4491 6213 7588 8947
1769 2925 4500 6259 7590 9060

DAY - LION SERIES Dr No:26
1st Prize Rs.50000/- 153806
2nd Prize Rs.7000/- 86859
3rd Prize Rs.3500/-
18736 29341 29621 31365 42749
53725 64662 75270 86350 97268
4th Prize Rs.200/-
0524 3216 4727 4865 5552 6405 6973
6985 7486 8821
5th Prize Rs.100/-
0360 0461 0746 2553 3375 3500 4771
7932 9417 9445
6th Prize Rs.50/-
0212 1723 4182 5287 6333 7628 8759
0329 2106 4229 5613 6507 7660 8852
0393 2158 4332 5648 6508 7713 8950
0517 2227 4533 5848 6687 7825 8994
0535 2269 4579 5941 6689 7900 9077
0608 2826 4715 6009 6710 7954 9192
0802 2930 4836 6027 6756 7956 9195
0947 2952 4862 6084 6881 8003 9387
0959 2981 4864 6167 7028 8046 9790
1020 3046 4954 6168 7058 8047 9948
1069 3058 5053 6170 7107 8297
1157 3094 5077 6171 7136 8308
1282 3432 5106 6251 7280 8467
1445 4117 5200 6307 7284 8517
1545 4172 5220 6331 7297 8585

28-12Pg3exHMNWJQE:Layout 1 12/28/22 12:02 AM Page 1



# బిసిలకు విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు 50%కి పెంచాలి: కృష్ణయ్య



మంగళవారం అంగళ్ళు వద్ద జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న రాజ్యసభ ఎంపి క్రిష్ణయ్య, సభకు హాజరైన కురబ కులస్థులు

**కురబలకోట,డిసెంబరు 27 ప్రభాతవార్త :** బిసిలకు విద్య, ఉద్యోగ, రిజర్వేషన్లలో జనాభా ప్రకారం 50శాతంకు పెంచేందుకు పార్లమెంటులో బిసిబిల్లు పెట్టి చట్ట సభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసి వర్గాలకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బిసిసంఘం అధ్యక్షులు,రాజ్యసభమెంబర్ ఆర్.క్రిష్ణయ్య లు డిమాండ్ చేశారు. మంగళవారం అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్ళువద్ద ఉన్న కేఎస్ఆర్ పంక్షన్‌హాలులో ఏపి కురబ రాష్ట్రసంఘం మహాసభ అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు అధ్యక్షతన జాతీయ మహా సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా ప్రకారం బిసి రిజర్వేషన్లను విద్యా, ఉద్యోగ రంగాల్లో స్థానిక సంస్థలఎన్నికల్లో కేంద్రంలో 27నుండి 50శాతంకు పెంచాలని చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రిజర్వేషన్లపై విధించిన గరిష్ట పరిమితి 50శాతంను సుప్రీంకోర్టు తొలగించినందున ఎలాంటి న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోధాలు లేవని రిజర్వేషన్లలోజనాభా ప్రకారంపెంచాలని ఆయన డిమాండ్ చేశారు.కులవృత్తిని దూరం కాకుండా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు కృషి చేయాలన్నారు. కురబల పిల్లల విద్య కోసం గురుకులాలు, స్కాలర్‌షిప్‌లు ఫీజు రియంబర్స్‌మెంటు సౌకర్యాలు ప్రభుత్వం కల్పించ చిందన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో రాణించాలంటే కురబలు సంఘటితమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడిందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాధికారం సాధిస్తేనే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. ఇలాంటి సభలను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసి కురబలను చైతన్యవంతులుగా చేయాలన్నారు. కర్ణాటకకు చెందిన మాజీమంత్రులు విశ్వనాథ్, రేవన్నలు మాట్లాడుతూ దేశంలో 13కోట్లమంది కురబలు ఉన్నారని సంఘటిత పోరాటాలతోనే రాజ్యాధికారం దక్కుతుందన్నారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కురబ కులస్తులు తమ ప్రభుత్వ హయాంలో అండగా ఉంటుందని వారి సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషిచేస్తానని తెలిపారు. భక్త కనకదాస్ విగ్రహం ఏర్పాటుకు, కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ప్రభుత్వస్థలాన్ని కేటాయించేందుకు చర్యలు తీసుకొంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్ర కురబల సంఘం జబ్బల శ్రీనివాసులు మాట్లాడుతూ కురబల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పోరాడుతానని తెలిపారు. సమస్యలను తమ దృష్టికి తేవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కురబసంఘం నాయకులు సమర్పించారు. అనంతరం ఎంపి క్రిష్ణయ్య, ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిలను ఘనంగా సత్కరించారు. వివిధ ప్రాంతాలనుంచి కర్నాటక, తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రా, కేరళల నుంచి వచ్చిన కురబసంఘం నాయకులను సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు. అధిక సంఖ్యలో కురబలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చలపతి, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అపహాస్యం పాలవుతున్న ప్రజాస్వామ్యం

### అఖిల పక్ష సమావేశంలో సిపిఐ రామకృష్ణ



**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ ఆరోపించారు.ఆయన టీడీపీ ఏర్పాటు చేసిన అఖిల పక్షంలో మాట్లాడుతూ ఈతరుణంలో అన్ని విపక్షాలు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కలిసి పోరాడాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో నిరసనలు, ఆందోళన జరగకుండా పోలీసులను ప్రభుత్వం కాపలా పెడుతుందన్నారు.వారి దుశ్చర్యలకు హద్దు లేదన్నారు.హత్య చేసిన మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఎంఎల్సీ అనంతబాబు చిత్రపటానికి పాలాభిషేకమా? అని ప్రశ్నించారు. బెయిల్‌పై విడుదల కావడం ఘన కార్యమని సన్మానాలు చేస్తారా? అంటూ విరుచుకుపడ్డారు ఇదే సన్నివేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వైకాంగ్రెస్ పార్టీ అరాచకాలను కలిసికట్టుగా ఆపకపోతే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్నారు,ధర్నాలతో ఈ ప్రభుత్వం భయపడుతుందని చెప్పారు. ప్రజలే ప్రభుత్వానికి నోటీసులిచ్చే పరిస్థితి వస్తుందని తెలిపారు.రాష్ట్రంలో ఉగ్రవాదం వైకాంగ్రెస్ ప్రేరేపితంగా సాగుతుందని జనసేన నాయకుడు కందుల దుర్గేశ్ ఆరోపించారు.ప్రభుత్వం చేస్తున్న దుందుడుకు చర్యలను ప్రతిఘటించకపోతే జనం నష్టపోతారన్నారు.క్షేత్రస్థాయి నుంచి విపక్షాలన్నీ ఉమ్మడి కార్యచరణ అమలు చేయాలన్నారు.నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్షాలు కలిసికట్టుగా ముందుకు నడవాలన్నారు.ఎన్నికల్లో విడిగా పోటీచేసినా,కలిసి పోటీ చేసినా ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం జరగాలన్నారు.



చేయిచేయి కలిపి ప్రతిన చేస్తున్న అచ్చెన్నాయుడు, సీపీఐ కె.రామకృష్ణ, సీపీఎం వి.శ్రీనివాసరావు, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు, జనసేన నాయకుడు కందుల నగేష్

# వచ్చే ఎన్నికల్లో వలంటీర్లు జవాబుదారీ తనంతో పని చేయాలి

## ఎంఎల్ఏ మధుసూదనరెడ్డి



మంగళవారం వలంటీర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ మధుసూదన రెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబరు 27 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతర శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజా అండ శ్రీరామరక్ష అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పేడు, తొట్టంబేడు సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా నియోజకవర్గ పరిశీలకులు శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మెన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి విచ్చేసారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వంద మందికి సహాయం చేస్తుంటే జనాలకుచెప్పలేని పచ్చ మీడియా అబద్ధపు కల్పనలను భూతద్దంలో చూపుతూ ప్రతిపక్షానికి మేలుచేకూర్చటానికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. జగనన్న పాలనలో పేద ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ప్రభుత్వ పథకాలతో కుటుంబాలు సజావుగా సాగుతు న్నాయని చక్రపాణి రెడ్డి అన్నారు. అయితే ప్రజల్ని మభ్య పెట్టేందుకు కొన్ని పత్రికలు పని గట్టుకొని కూర్చొన్నాయని ధ్వజమెత్తారు.కానీ పేద ప్రజలు జన నాయకుడు జగనన్న పాలనే కావాలని కోరుకుంటున్నారని ఈ విషయాన్ని ప్రతి వాలంటీర్ ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు.2024 ఎన్నికల్లో ఓటురూపంలో 175 స్థానాలు గెలిపించుకుంటే విమర్శకులకు బుద్ధి వస్తుందని వివరించారు.ఈ బాధ్య తను వాలంటీర్లు జవాబుదారి తనంతో నిర్వహించాలన్నారు. నిరుద్యోగులను ఆదరించి వాలంటీర్లుగా నియమించి నెల నెలా వారికి వేతనాలు చెల్లిస్తున్నారని ఎన్నికల్లో బాధ్యతా యుతంగాపనిచేయాలని చక్రపాణి రెడ్డి సూచించారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి మాట్లాడుతూ నాడు వారధి నిర్మాణాల్లో రామునికి ఉడుతా సాయంగా నిలిచారని నేడు జగనన్న ఏర్పరచుకున్న వాలంటీర్ల వ్యవస్థ రాబోవు ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించాలని పిలుపు నిచ్చారు.కరోనా కాలంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వాలంటీర్లు అందించిన సహాయ సహకారాలు ఎంత పొగిడినా తక్కువే అన్నారు. పచ్చ మీడియా పిచ్చి రాతలు ఎదుర్కోవాలంటే ప్రతి వాలంటీర్ ఓ టివి ఛానల్‌లా పని చేయాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు సంబంధించి వాలంటీర్లు ఇంటింటికివెళ్ళి వివరించాలి.ప్రతి వాలంటీర్ తమ పరిధిలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని పరిష్కారం కాలేదంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాబోవు కాలం మనకు యుద్ధం. యుద్ధ సమయంలో సైనికులు పని చేసినట్లు ఎన్నికల కాలంలో ప్రతి వాలంటీర్ సమయస్ఫూర్తితో, సంయమనంతో,సమన్వయంతో పని చేయాలని పిలుపు నిచ్చారు. వాలంటీర్ తమకు అప్పగించిన 50 ఇళ్ళలో ఏమైనా సమస్యలున్నాయా? ప్రభుత్వం గురించి ఏమనుకుంటున్నారు. క్రమపద్ధతిలో పరిష్కరిస్తామంటూ ప్రజలకు నచ్చ చెప్పాలని సూచించారు. మనం ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిపాలిస్తున్న తీరు గత 30 సంవత్సరాల్లో చూసారా? అని ప్రజలకు చైతన్య పరచండని సూచించారు.ప్రజల కోసం ప్రజల్లో ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న తీరును ప్రజలకు తెలియ జేయాలని ఎంఎల్ఏ వాలంటీర్లకుదిశ దశ నిర్దేశం చేసారు. మీరందరూ జగనన్న కుటుంబసభ్యులన్న విషయం మరువరాదన్నారు.వాలంటీర్ల వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ వారి ఆత్మధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయటానికి చంద్రబాబునాయుడు ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఏర్పేడు,తొట్టంబేడు మం డల కన్వీనర్లు, వాలంటీర్లు, వైకాపా నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో అధికారంపై ప్రజావేటు తప్పదు: అచ్చెన్నాయుడు

**విజయవాడ,డిసెంబరు27ప్రభాతవార్తప్రతినిధి:** ఒక్కచాన్స్ అంటూ జనాన్ని నమ్మిస్తేనే ప్రజలు జగన్ ఓటు వేసారని,వచ్చే ఎన్నికలు ఆయన అధికారంపై వేటు వేస్తారని టీడీపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్ననాయుడు వ్యాఖ్యానించారు.రాష్ట్ర సంపదను సీఎం దోచుకుంటున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రేరిపిత ఉగ్రవాదం,ప్రజాస్వామ్య పరిరక్షణ అంశంపై విజయవాడలో అఖిల పక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సీపీఐ.సీపీఎం, జనసేన, కాంగ్రెస్ పార్టీల తరపున నేతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా అచ్చెన్న మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం పోలీసులతో ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తోందన్నారు.దోపిడీ చేస్తున్నప్పుడు ప్రశ్నించడం మన హక్కు అని చెప్పారు. ప్రభుత్వాన్ని ఎవరైనా ప్రశ్నించే పోలీసులు అర్ధరాత్రి వచ్చి అరెస్ట్ చేస్తున్నారని ఆరోపించారు.కేసులు పెట్టినా,జైళ్ళ వెళ్ళినా ప్రజాసంక్షేమం కోసం పోరాడుతున్నామన్నారు.జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువగా ఉందన్నారు.ప్రజావేదిక కూల్చివేతత ప్రారంభమైన వైకాంగ్రెస్ పార్టీ విధ్వంసం, ఇప్పటం గ్రామం వరకు సాగిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఘన విజయాన్ని ఎవ్వరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చెన్నాయుడు, సీపీఐ కె. రామకృష్ణ, సీపీఎం వి.శ్రీనివాసరావు, కాంగ్రెస్‌నగర అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు, జనసేన నాయకుడు కందుల నగేష్ చేయి..చేయి కలిపి సంఘటిత ఉద్యమం నిర్వహిస్తామని ప్రతిన చేసారు.



హోంగార్డులతో చర్చిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

## దళారీలను నియంత్రిద్దాం: హోంగార్డులతో చైర్మెన్ సమీక్ష

**శ్రీకాళహస్తి, డిసెంబరు 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారీల వ్యవస్థకు చెక్ పెట్టి భక్తుల మనోభావాలకు అనుగుణంగా పరిపాలనను అందించుటకు కొత్తగా వచ్చిన హోంగార్డులు సహకరించాలని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. మంగళవారం ఆలయంలోని సమావేశం భవనంలో చైర్మెన్ హోంగార్డులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాయానికి వచ్చే భక్తులకు భద్రత కల్పించటమే కాకుండా ఆలయ పవిత్రకు భంగం కల్గకుండా చూసుకోవాలని సూచించారు.ఇక్కడ హోంగార్డులు సెక్యూరిటి సిబ్బందితోనూ, సిబ్బందితో సమన్వయంతో పని చేయాలని సూచించారు. పొరబాట్లకు తావు లేకుండా పరిపాలనలో చొరవ చూపాలని సూచించారు. ఇక్కడ దళారి వ్యవస్థపై ప్రతి రోజూ కథనాలు వెలువడు తున్నాయి. వారిని ఆదుపు చేయాలి. అంతేకాకుండా భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకొని సుదర్శనం, సత్వర దర్శనం కోసం సహకరించాలని సూచించారు.తరచూ ఆలయానికి వచ్చే భక్తులను మభ్యపెట్టి మోసగిస్తూ దర్శనాల పేరిట దందా సాగుతుందన్నారు. అలాంటి వారిని ఉపేక్షించవద్దన్నారు. ఇక దేవాదాయశాఖ ఆదేశించిన మేరకు ఏ ఒక్కరిని కూడా టిక్కెట్లు లేకుండా అనుమతించవద్దని, అలాగే ఆలయం లోపలకు సెల్‌ఫోన్‌ను అనుమతించరాదన్నారు. ఆలయ పవిత్రతను కాపాడాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందనే విషయాన్ని విస్మరించరాదన్నారు.ఇక ఆలయంలో వస్త్రధారణ నిబంధనలను అమలుచేస్తున్నామని ఎవ్వరైనా సరే పంచెకట్టుకొని వస్తే అనుమతించాలని లేకుంటే అనుమతించవద్దని ప్యాంట్‌పై పంచె ధరించి వస్తే అనుమతించవద్దన్నారు. క్యూలైన్లలో తోపులాట అనేది లేకుండా హోంగార్డులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాహుకేతు పూజలు,అభిషేకాల సమయంలో,ప్రత్యేక దర్శనాల సమయంలో ఒకరి తరువాత మరొకరు వచ్చే విధంగా క్రమబద్ధీకరించాలని సూచించారు. తిరుపతి తిరుమలలో పని చేసిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ మంచి సేవలు అందించాలని పిలుపు నిచ్చారు. మీ సేవలకు ధర్మకర్తల మండలి పూర్తిసహాయ సహకారాలు అందిస్తామని వివరించారు.ఆలయ ప్రతిష్టనుపెంచే విధంగా పనిచేయాలని చైర్మెన్ శ్రీనివాసులు సూచించారు.

# తిరుమలకు వస్తే మాస్క్ తప్పని సరి!

● జనవరి 1,2 తేదీల్లో సిఫార్సులేఖలు తేవద్దు ● 3.50లక్షల లడ్డూలు ముందుగా నిల్వ ● పదిరోజుల వైకుంఠ ద్వారదర్శనాలకు టిటిడి సిద్ధం



**తిరుమల,డిసెంబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** కరోనా వైరస్ వ్యాప్తి పరిస్థితులు నెలకొంటున్నందున ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా 'మాస్క్' ధరించి రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం విజ్ఞప్తి చేసింది.ముఖ్యంగా రానున్న జనవరి 1వతేదీ ఆంగ్ల నూతన సంవత్సరం, జనవరి 2 వైకుంఠ ఏకదశి, 3ద్వాదశి పర్వదినాల్లో తిరుమలకు అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రతి భక్తుడు మాస్క్ ధరించాల్సిందేనని పేర్కొంది. పవిత్రమైన, మోక్షమార్గం పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో టోకెన్లు కలిగిన భక్తులు ఈ నిబంధనలు పాటించాలని కోరారు. కరోనా వైరస్ వ్యాప్తి ప్రభావం ఉన్నందున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కోవిడ్ మార్గదర్శకాలు జారీ చేశాయి. పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమలలో భక్తులకు చేపట్టిన దర్శనం విధానం, సౌకర్యాలు, పాటించాల్సిన నిబంధనలపై మంగళవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి సీనియర్ అధికారులు, మీడియాప్రతినిధులతో కలసి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇన్‌ఛార్జి ఇఒ అనిల్ కుమార్‌సింఘాల్, తిరుపతి జెఇఒలు సదాభార్గవి, వీరబ్ర హ్మాం. సివిఎస్‌ఒ నరసింహ కిశోర్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరవణారెడ్డి, జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి, ఆలయ వర్గాలతో కలసి కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి పలు అంశాలను ఛైర్మన్ సుబ్బారెడ్డి వెల్లడించారు. తిరుమల ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సామాన్యభక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని, తదనుగుణంగా క్యూలైన్లు, తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పదిరోజులు పాటు అధికసంఖ్యలో సామాన్యభక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తామన్నారు. ఉచిత టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు పొందిన భక్తులు ఆయా రోజుల్లో సమయానికి తిరుమలలోని కృష్ణతేజ అతిధిగృహం వద్ద రిపోర్టుచేయాలన్నారు. భక్తులు సులభంగా తిరుమలలోని పలు ప్రాంతాలకు చేరుకునేందుకు వీలుగా కౌంటర్ల వద్ద క్యూఆర్ కోడ్ ఏర్పాటుచేశామన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 2.05లక్షలు జారీ చేశామన్నారు. తిరుమలలో దర్శనం, వైకుంఠద్వార దర్శన టిక్కెట్లు లభ్యత తదితర వివరాలు ముందే తెలుసుకునేలా భక్తులకు టిటిడి సమాచారం అందిస్తుందని, టిక్కెట్లు లభ్యత దొరికితేనే తిరుమలకు రావాలని సూచించారు. భక్తులు కిలోమీటర్లు మేర క్యూలైన్లలో తిరుమలలో నిలబడే అవసరం లేదన్నారు. నూతన సంవత్సరం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల కారణంగా డిసెంబర్ 29నుంచి 2023 జనవరి 3వ తేదీ వరకు వసతి అడ్వాన్స్ బుకింగ్‌రద్దుచేయడం జరిగిందన్నారు. వివిఐపిలు, విఐపిలు రాజ్యాంగహోదాలో ఉన్న వారు స్వయంగా వస్తేనే విఐపి బ్రేక్ దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. ఒక విఐపికు రెండు గదులు మాత్రమే కేటాయిస్తామన్నారు. 2,3,తేదీల్లో సిఫార్సు లేఖలు స్వీకరించబడవన్నారు.

**2న స్వర్ణరథం, 3న చక్రస్నానం:** వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల సందర్భంగా తిరుమలలో జనవరి 2వ తేదీ ఉదయం స్వర్ణరథం, 3వతేదీ ఉదయం చక్రస్నాన మహోత్సవం జరుగుతుందన్నారు. ముందుగానే భక్తులకు 3.50లక్షల లడ్డూలు నిల్వఉంచుతామన్నారు. వెనుకబడిన ప్రాంతాల వారికి వైకుంఠ ద్వార దర్శనం చేయిస్తామని, రాష్ట్రంలోని గిరిజన, వెనుకబడిన ప్రాంతాలకు చెందిన పేదవర్గాలవారికి రోజుకు వెయ్యిమంది లెక్కన 10రోజులకు 10వేల మందికి వైకుంఠద్వార దర్శనం చేయిస్తామని ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. 4వేలమంది సిబ్బంది, 3,500మంది శ్రీవారి సేవకులతో జనవరి 1, 23తేదీల్లో వైకుంఠ ద్వార దర్శనాల సమయంలో సేవలందించేందుకు నియమించనున్నామన్నారు. తిరుపతిలో 9చోట్ల ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు జనవరి 1వ తేదీ మధ్యాహ్నం జారీచేయడం జరుగుతుందన్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎప్పటికప్పుడు నాలుగు భాషల్లో అన్ని వివరాలు సమాచారం ప్రసారం చేయడం జరుగుతుందన్నారు. భక్తులు సంయమనంతో, ప్రశాంతంగా టోకెన్లు పొందాలని విజ్ఞప్తి చేశారు.

## 1.50కోట్ల ఉపాధి పనిదినాలు

### అల్లూరి జిల్లా డ్వామా పిడి డా.రమేష్‌రామన్



రాజవొమ్మంగిలో పాత్రికేయులుతో మాట్లాడుతున్న జిల్లా డ్వామా పిడి డా.రమేష్‌రామన్

**రాజవొమ్మంగి, డిసెంబరు 27, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో 2022-23సం.లో భాగంగా 1.50 కోట్లు ఉపాధిహామీ పని దినాల కల్పన లక్ష్యంలో 93లక్షలు పనిదినాలు పూర్తి అయ్యాయని జిల్లా డ్వామా పిడి డా.రమేష్‌రామన్ అన్నారు. మంగళవారం రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఉపాధి హామీ కార్యాలయంలో జరిగిన ఫీల్డ్‌అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సమావేశానికి ఆకస్మికంగా ఆయన వచ్చారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ రూ. 375 కోట్లు విలువైన ఉపాధిహామీ పనుల్లో రూ.200 కోట్లు మెటీరియల్ పని ఉం దన్నారు. ఉపాధిహామీ జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం లేకపోతే వేతనం ఇవ్వ బడదని అన్నారు.జిల్లాలో 2.18 లక్షలు జాబ్‌కార్డులు ఉన్నారని వెల్లడించారు. డిసెం బరు నెల11 తేదీ వరకూ రూ.60 కోట్లు వేతనదారులకు పనిచేసినందుకు చెల్లిం చడం జరిగిందన్నారు. 4లక్షల 65వేల మంది వేతనదారులు ఉన్నారన్నారు. అమృత సరోవర్‌పథకంలో జిల్లాలో 75చెర్వుల అభివృద్ధిపనులు చేయాల్సి ఉండగా, 44 చెర్వులు పూర్తి అయ్యాయన్నారు. ఒక్కొక్క చెర్వుకు రూ.10లక్షలు ఉపాధిహామీ నిధులను వెచ్చించడం జరిగిందన్నారు. ఉపాధిహామీ కొత్తగా వినియో గిస్తున్న ఎన్.యం.యం.యస్‌యాప్‌ను జనవరి ఒకటోతేదీ నుండి ఖచ్చితంగా వినియోగించాలన్నారు. సుస్థిర ఆస్తులు అయిన చెర్వులు,మట్టి రహదారులు, పుం తరోడ్లు పనులు చేస్తున్నట్లు వివరించారు. వేతనదారులకు ఫలసాయాలను ఇచ్చే చెట్లును ఇవ్వాలనే లక్ష్యంతో రంపచోడవరం డివిజన్‌లో మునగ,పాడేరు డివిజన్‌లో కాఫీ, సిల్వర్ ప్లాంట్,పనసకావాలని వేతనదారులు అంటున్నారన్నారు. అన్ని ప్రాంతాల్లో జీడిమామిడి మొక్కలు కావాలంటున్నారని తెలిపారు. అన్ని రకాల మొక్కలు కలిపి సుమారు 3 లక్షలమొక్కల వేతదారులకు అందించడానికి నర్సరీ లను సిద్ధం చేసి రాబోయేసంవత్సరానికి ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి ఏపిఒ సురేష్‌కుమార్, జెఇ శ్రీనివాస్‌రెడ్డి, టిఏలు సుబ్బారెడ్డి, లక్ష్మమ్మ, పెంటన్నదొర, దుర్గాశ్రీను,రాజబాబు,లోవకుమారి, తులసి తేజస్విని పాల్గొన్నారు.


# వైకుంఠద్వార దర్శనాలు అందరికీ మహాలఘునే!

## ప్రొటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే దర్శనం

## రోజుకు 80వేలమంది భక్తులకు వైకుంఠద్వార దర్శనం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవైష్ణవాలయాలలో అత్యంత పవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న వైకుంఠద్వారదర్శనానికి సంబంధించి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజులు పాటు తెరచి భక్తులకు దర్శనాలు కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. గోవిందుడు కొలువై ఉన్న ఆనందనిలయానికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారం మోక్షమార్గం 2023 జనవరి 1వతేదీ అర్ధరాత్రి దాటిన తరువాత ఆగమోక్తంగా తెరవనున్నారు. ప్రతి ఏడాది ధనుర్మాసంలో ఏకాదశి,ద్వాదశి ఘడియల్లో మాత్రమే వైకుంఠద్వారం తెరిచి భక్తులకు ముక్తిని కల్పించడం పరిపాటి. అయితే గత ఏడాదినుంచి పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలు చేయిస్తున్నారు. 2023 జనవరి 2వ తేదీ నుంచి 11వరకు పదిరోజులు వైకుంఠ ద్వారాలు తెరచి రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం చేయించాలని నిర్ణయించారు. ఇందులో సమయనిర్ధేశిత సర్వదర్శనం 50వేలు టిక్కెట్లు,300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 25వేలు, వెనుకబడిన ప్రాంతాల భక్తులు, విఐపిలకు కలిపి మరో 10వేల టిక్కెట్లు జారీచేయనున్నారు. అన్ని రకాల ఆర్జితసేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు. తిరుమలలో భక్తులకు కల్పించే అన్ని రకాల దర్శనాలను రద్దుచేస్తారు. శ్రీవాణి దాతలతో సహా అందరికీ ఆ పదిరోజులు మహాలఘుదర్శనంలోనే స్వామివారిని వీక్షించేలా చూడనున్నారు. జనవరి 2వతేదీ వేకువజామున 1.30గంటలకే వివిఐపిల దర్శనాలు మొదలు కానున్నాయి. ఆ తరువాత ఉదయం 5గంటలనుంచే సామాన్యభక్తులకు సర్వదర్శనంలో వైకుంఠద్వార దర్శనం కల్పిస్తారు. తిరుమల స్థానికుల కోసం ప్రత్యేకంగా కేటాయించిన కౌంటర్‌తోబాటు తిరుపతిలోని తొమ్మిదికేంద్రాల్లో రోజుకు 50వేల ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ చేస్తారు. ఆధార్‌కార్డు తప్పనిసరిగా చూపి ఈ టోకెన్లు పొందాల్సి ఉంది. వైకుంఠ ఏకాదశిరోజు ప్రొటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే దర్శన టిక్కెట్లు టిటిడి కేటాయించనుంది. 1,2తేదీల్లో ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించరు. 3.50లక్షల లడ్డూలు సిద్ధంచేయనున్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం, వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా డిసెంబర్ 29వతేదీ నుండి జనవరి 3వరకు వసతికి ముందస్తు బుకింగ్ రద్దుచేశారు. జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశిన తిరుమలలో ఉదయం స్వర్ణరథం ఊరేగింపు ఉంటుంది. 3వతేదీ స్వామివారి పుష్కరిణిలో చక్రస్నాన మహోత్సవం నిర్వహిస్తారు. వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాలలో భక్తులకు దర్శనాలు, సౌకర్యాలు, మిగిలిన ఎనిమిదిరోజుల్లో వైకుంఠద్వార దర్శనాలపై ఇప్పటికే పూర్తి ఏర్పాట్లులో టిటిడి ,పోలీసు, జిల్లా అధికారులు నిమగ్నమయ్యారు.

# ఆగమోక్తంగా కోయిల్ ఆళ్వారు తిరుమంజనం



**తిరుమల,డిసెంబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం కలియుగవైకుంఠం తిరుమల శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని టిటిడి అధికారులు మహాయజ్ఞంలా నిర్వహించారు. ప్రతి ఏడాది నాలుగుసార్లు తిరుమల వెంకన్న ఆలయంలో ఆలయ శుద్ధి నిర్వహిస్తారు. 2023 జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం 6గంటల నుంచి ఆలయంలోపల పవిత్రంగా శుద్ధి చేశారు. ఆనందనిలయం మొదలుకుని మహాద్వారం వరకు ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామాగ్రి తదితర వస్తువులను పవిత్రమైన జలంతో శుద్ధి చేశారు. అనంతరం మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇన్‌ఛార్జి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, బోర్డు సభ్యులు మధుసూదన్ యాదవ్, ఇన్‌ఛార్జి అదనపు ఇఒ వీరబ్రహ్మాం, సివిఎస్‌ఓ నరసింహాకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, అర్చకులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డిని పరామర్శించిన విజయమ్మ

**జూపాడుబంగ్లా, డిసెంబరు 27 ప్రభా తవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాణాధికారి ధర్మారెడ్డి కటుంబ సభ్యులను మంగళ వారం విజయమ్మ పరామర్శిం చారు. ఇటీవల చంద్రమౌళిరెడ్డి గుం డెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే.ఆయన మృతిపట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. వైఎస్ విజయమ్మ ధర్మారెడ్డి సతీమణితోపాటుగావారి కుమార్తెను పరామర్శించారు. మాజీ రాజ్యసభ్యుడు కెవిపి రామచంద్రరావు, నెల్లూరు ఎంఎల్సీ వంకట నారాయణరెడ్డి,



చంద్రమౌళిరెడ్డికి నివాళులర్పిస్తున్న విజయమ్మ

టిడిపినాయకులు గాలి చిన్న బాబు, కాల్వబుగ్గ సాయిబాబా మందిరం గురూజీ శ్రీశి సాయి గురూజీ, నందికొట్కూరు మున్సిపల్ చైర్మెన్ సుధాకరరెడ్డిలు ధర్మారెడ్డిని పరామర్శించారు. నంద్యాల జిల్లా ఎస్పి రఘువీరారెడ్డి చంద్రమౌళిరెడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన ధర్మారెడ్డిని ఓదార్చారు.అదే విధంగా కర్నూలుజిల్లా జాయింట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డి,ఆయన సతీమణి ధర్మారెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. జూపాడుబంగ్లా జెడ్పీటిసీ పోచా జగదీశ్వరరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి,వైకాపా నాయకులు పోచా హేమశేఖరరెడ్డి, తర్తూరు సర్పంచ్ నాగిరెడ్డి, ధర్మారెడ్డి తమ్ముడు నాగేశ్వరరెడ్డిలు ఉన్నారు.

వార్త

నిశ్చలమైన, ప్రశాంతమైన మనస్సే మనిషికి గొప్ప భాగ్యం.

-జాన్ లాసెటర్

-సెయింట్ ఆగస్టీన్

# నష్టాల సాగు ఇంకెన్నాళ్లు?

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాటలేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దంపడుతుంది. కోట్లాది రూపాయలతో ఎన్నోరాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవనవిధానంలో ఆశించిన మార్పు రావడంలేదు. రానున్న ఐదేళ్లలో రైతుల ఆదాయం రెట్టింపుచేస్తామని కేంద్ర పెద్దలు బహిరంగంగానే ప్రకటించి ఐదేళ్లు గడిచిపోయినా రెట్టింపు సంగతి దేవుడెరుగు నష్టాలు పెరిగిపోతున్నాయి. ఎవరెన్ని మాటాడినా, ఇంత చేశామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికి దిగజారిపోతున్నది.కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. 'నీ చేతన్ నా చేతన్ వరమడిగిన కుంతిచేతన్, వాసవి చేతన్... అరయంగా కర్ణుడీల్గె ఆర్వురి చేతన్' అన్నట్లు రైతుల ఈదుస్థితికి ఎంతోమంది మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతిచేస్తున్న విన్యాసాలు కూడా కారణమవుతున్నాయి. గత దశాబ్దంగా ప్రకృతి రైతుల పట్ల పగబట్టి వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతులు అల్లాడిపోతున్నారు. కొన్నిరాష్ట్రాల్లో అతివృష్టికి గురైతే మరికొన్ని రాష్ట్రాల్లో అనావృష్టి గురవుతున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో పరిస్థితి తీవ్ర అనావృష్టి కాగా, మరికొన్ని జిల్లాలు అతివృష్టితో అల్లాడిపోతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం చేతనైనంత చేయూతనిస్తుంది. తోటి మానవులుగా ఎందరో వ్యక్తులు, ఎన్నో స్వచ్ఛందసంస్థలు చేతనైనంత సహాయం చేస్తున్నాయి. కానీ అతివృష్టితో, వరదలతో సర్వం కోల్పోయిన వారిని ఈ సహాయాలు ఎన్నిఅయినా తాత్కాలిక ఉపశమనం కలిగిస్తాయే తప్ప నష్టాలఊబి నుండి వారిని బయటకు తీసుకురాలేవు. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పట్ల కొంత శ్రద్ధ చూపెడుతున్నారు. రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలు ప్రవేశపెట్టి ఏదో చేయాలనే తపన పడుతున్నారు. రైతులపక్షపాత ప్రభుత్వంగా తమ పాలనను అభివర్ణించే ప్రయత్నం కూడా చేస్తున్నారు.కాని రైతులను దగాచేస్తున్న దళారులను మరికొందరి మోసగాళ్లపై ఉక్కుపాదం మోపడంలో మాత్రం తెలుగు రాష్ట్రాల అధినేతలు అంతగా సఫలీకృతం కావడం లేదు. రైతులకు కావలసింది మాటలు, బాటలు, వాగ్దానాలు కాదు. ఎవరి దయాదాక్షిణ్యాలమీదనో బతకాలని దేశంలో ఏరైతు కోరుకోడు. వారికి న్యాయబద్ధంగా రావలసింది, కావలసింది అందేలా చూడాల్సిన బాధ్యత అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. అందులో పాలకులువైఫల్యం చెందుతున్నారు. ఈ వైఫల్యాలు అన్నదాతల ఆత్మహత్యలకు, వ్యవసాయరంగం కుదేలైపోవడానికి ప్రధాన కారణం. ఈ విషయాన్ని విస్మరించి ఏదేదో చేస్తామని ప్రకటించడం ఎంతవరకు న్యాయమో పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి.మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు, ఎరువులు.అలాగే మొలచిన మొక్కలను చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, పెరుగుదలకు ఉపయోగపడే ఎరువులు అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలను సరసమైన ధరలకుసకాలంలో అందించాలి. ఆ ప్రయత్నం చేస్తున్నట్లు పాలకులు చెప్పుకుంటున్నా వాస్తవపరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. నకిలీ, నాసిరకం విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పోచేసి మొత్తం పెట్టుబడిపెట్టి శ్రమంతాచేసిన తర్వాత కోతకు వచ్చే సమయంలో అవి నాసిరకానివో, నకిలీవో అనితేలితే రైతులు కుప్పకూలిపోతున్నారు. అప్పులుచేసే మార్గంలేక, మళ్లీ అప్పు పుట్టక, మరో తోవకానరాక, ఆత్మాభిమానం చంపుకొని అప్పులవారి ముందు తలవంచుకొనలేక అన్నదాతలు ఆత్మార్పణ చేసుకుంటున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు వేలాదిమంది నేలతల్లిని నమ్ముకున్న హాలికులు అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. రైతులు ఇలా మోసపోకుండా రైతులను దగాచేసే వారిని కట్టడి చేసేందుకు పటిష్టమైన విత్తనచట్టాన్ని తీసుకువస్తామని పాలకులు ఏనాటినుంచో హామీల మీద హామీలు ఇస్తున్నారు. అవి కాగితాలకు, ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. ఈ విషయంలో కేంద్రపెద్దలు ఎందుకు శ్రద్ధ తీసుకోవడం లేదో అర్థంకాదు.ప్రస్తుతం ఉన్నవిత్తన చట్టం రైతులకంటే దళారుల రక్షణకే ఉపయోగపడేలా ఉంది. దీనిని మార్చాలని విత్తనచట్టం రైతులకు కవచంలా ఉండేలా రూపొందించాలని రైతులు చేస్తున్న విజ్ఞప్తులు అటకెక్కించారనే చెప్పొచ్చు. ఏళ్లతరబడి ఆ చట్టం పార్లమెంటులో నిద్రపుచ్చుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. పార్లమెంటు ఆమోదం పొంది చట్టం రూపం దాల్చకుండా ఈ నకిలీ వ్యాపారస్తులే అడ్డుపడుతున్నారనే ప్రచారానికిబలం చేకూరేలా ప్రస్తుత ధోరణులున్నాయి. రైతులకు ఆదాయాన్ని రెట్టింపుచేయకపోయినా కనీసం రైతులకు కొంత మేరకైనా రక్షణకల్పించి ఈ విత్తనచట్టానికి విముక్తి కల్పించాలి.రైతులను ఇలా దగాచేసివారి జీవితాలతో ఆటలాడుతున్న నకిలీ వ్యాపారులను 'టాడా'వంటిచట్టాన్ని ప్రయోగించి నిరోధించాలి. రాజకీయాలకు అతీతంగా ఆశ్రితపక్షపాతం లేకుండా కొరడా ఝుళిపించగలిగితే రైతులకు న్యాయం చేసినవారవుతారు.అలాగే ఎరువుల విషయంలోనూ గిట్టుబాటుధర విషయంలోనూ కేంద్రపెద్దలు శ్రద్ధచూపగలిగితే రైతులకు కొంతలోకొంత మేలు చేసినవారవుతారు. ఇంత పెద్ద జనాభాకు కావలసిన ఆహారోత్పత్తులు వారి 'చెమట' పుణ్యమనే విషయాన్నిపాలకపెద్దలు విస్మరించరాదు. రైతుల సంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటున్నపాలకులు చట్టాలే వారిని సంహారిస్తుంటే చూస్తుండడం భావ్యంకాదు.

ప్రార్థనకు ముఖ్యమైది హృదయం కాని, కంఠం కాదు.



మహాత్మాగాంధీ

దయగల హృదయం, దీవించే చేతులు అవే మనకు దైవభిక్ష.



స్వామి చిన్మయానంద

# ప్రజావాక్కు



### ప్రక్షాళన అవసరం

నిరుద్యోగం,పేదరికం పెరిగిపోతుండడంతో మనిషి అప్పనంగా లభించే ఆదాయం కొరకు మార్గాలు వెతుక్కుంటున్నాడు. రాజకీయాలను అందుకు ఒక అనుకూలమైన మార్గంగా ఎంచుకుంటున్నారు. దాని బలంతో మానవత్వాన్ని మరిచి హింసను ప్రవృత్తిగా చేసుకొని దోపిడీలకు, దౌర్జన్యాలకు, హత్యలకు తెగబడుతున్నారు.విస్తారంగా లభిస్తున్న మద్యం, మాదకద్రవ్యాలు అతడిని మరింతగా ప్రేరేపిస్తున్నాయి. సుపారీల సంస్కృతికి లోబడిపోతున్నాడు. దానితో అతడు అవినీతిని ఆశ్రయిస్తూ అక్రమ సంబంధాలు నెరుపుకుంటూ అందులోనే వినోదిస్తూ కరడుగట్టిన నేరస్తుడిగా మారిపోతున్నాడు. డబ్బుకోసం ఇతరులనే కాకుండా సొంత కుటుంబ సభ్యుల్ని చంపేందుకు కూడా వెనుకాడడంలేదు. ఇటువంటి క్రూరులపట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించరాదు. వారికి ఉరిశిక్షలు వేయించాలి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### రైతు సమస్యలకు పరిష్కారం చూపాలి

రాష్ట్రంలో, దేశంలోఅత్యధికంగా ప్రతి రైతు కుటుంబంపై రూ. 2.45 లక్షల అప్పు ఉందంటే రైతు కుటుంబాల దయనీయ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అప్పుల ఊబిలో కూరుకుపోయి బలవన్మరణాలకు పాల్పడుతున్న రైతుల విషాద వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి.70శాతం జనాభా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న రాష్ట్రంలో ఇలాంటి దుస్థితి కొనసాగరాదు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు తక్షణం రాష్ట్రంలో రైతాంగ సమస్యలపై దృష్టిసారించాలి. రైతు సంఘాల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి పరిష్కార మార్గాలు ఆలోచించాలి. సాగునీటి వనరుల సద్వినియోగానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. పోలవరం ప్రాజెక్టుతోసహా అన్ని పెండింగ్ ప్రాజెక్టులు ఒక నిర్దిష్ట గడువులోపు పూర్తి చేసి ప్రతి ఎకరాలకు సాగు నీరు అందించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సజ్జల వ్యర్థ ప్రేలాపనలు!

రుషికొండ అక్రమ తవ్వకాలపై రాష్ట్ర హైకోర్టు కమిటీ వేయడం మంచిదేనని ప్రభుత్వ సలహాదారు సజ్జల వ్యాఖ్యానించడం విడ్డూరంగాఉంది. నిన్నటి వరకు అక్కడకు ఎవరినీ వెళ్లకుండా నిర్బంధాలు విధించారు.కోర్టులో సమర్థించుకుంటూ వాదనలు వినిపించారు. కమిటీ నివేదిక తప్పు పడితేబాధ్యులు ఎవరు? ప్రభుత్వం మరల సుప్రీంకోర్టుకు పోకుండా నివేదికను గౌరవిస్తుందా?ఇలాంటి సున్నిత అంశంపైసలహాదారు తగుదునమ్మా అంటూ మీడియా ముందుకు రావడం ఏమిటి?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### రాయితీల పునరుద్ధరణ అవసరం

రైళ్లలో గతంలో సాధారణ ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని 58 ఏళ్లు నిండిన మహిళలకు 50 శాతం, 60 ఏళ్లు నిండిన పురుషులకు 40శాతం రాయితీలను కల్పిస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి అమలవుతున్న ఈ రాయితీలను కరోనా పుణ్యమాని సీనియర్ సిటిజన్స్ రాయితీలను రైల్వేశాఖ నిలిపివేసింది. తర్వాత అంతటా సాధారణ పరిస్థితులు నెలకొన్నా రాయితీల పునరుద్ధరణ జరగలేదు. ఇక ఈ రాయితీల వల్ల ప్రభుత్వానికి ఎంతో భారమవుతోందని,కాబట్టి ఇకపై ఎటువంటి రాయితీలను ఇవ్వడం కుదరదని రైల్వే మంత్రి చేసిన ప్రకటన సీనియర్ సిటిజన్లకు తీవ్రనిరాశే మిగులుస్తోంది.సీనియర్ సిటిజన్లకు వారి వయస్సు,ఆర్థికపరిస్థితి దృష్ట్యా ఉచిత ప్రయాణం, ఉచిత వైద్య సౌకర్యం, 24గంటలు అంబులెన్స్ సర్వీసులు, ఉచిత నర్సింగ్ వంటి సౌకర్యాలు ప్రవేశపెట్టాలని ఎప్పటినుంచో డిమాండ్ వినిపిస్తోంది.ఈ దిశగా ఇండియన్ ఎయిర్ లైన్స్ విమాన ధరలలో సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీలు ప్రవేశపెట్టింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విశ్వసనీయత ఎక్కడ?

ముఖ్యమంత్రి నా ప్రభుత్వంలో లంచాలు లేవని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉంది. ఏకంగా మంత్రులపై ఆధారాలతోసహా అవినీతిఆరోపణలువస్తున్నాయి.సదరు మంత్రులు ఆత్మరక్షణలో పడి పొంతనలేని, వితండ వాదనలకు దిగుతున్నారు. మరోవైపు,అంత ఆదర్శపాలన అయితే జి.ఓలను రహస్యంగా ఉంచడం ఎందుకు? రాజ్యాంగ సంస్థ కాగ్ అడిగిన సమాచారం ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి గతంలో వినలేదే? నిత్యం అధికారులు కోర్టు గుమ్మం ఎక్కవలసిన దుస్థితి ఎన్నడూ చూడలేదే? ఇంకా చెప్పాలంటే ప్రభుత్వ ప్రతి నిర్ణయం వెనుక పెద్ద దోపిడీ ఆలోచన ఉంది. అందుకే సొంత పార్టీ వారితో సహా ఎవరూ ఈ ప్రభుత్వాన్ని విశ్వసించడం లేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### నేరాల వైరస్‌కు కళ్లెం వేయలేమా?

సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న గంజాయి స్మాంలకు డ్రగ్స్ లకుస్త్రీలపై జరుగుతున్న హత్యాచారాలకు కళ్లేమే లేకుండాపోయింది. ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ పోలీసు వ్యవస్థకు కట్టడి చేయడం సవాల్‌గా మారింది. సైబర్ నేరగాళ్లను హైదరాబాద్ పట్టణానికి మచ్చ తెస్తున్నారు. చీకటి వ్యాపారస్తులను రాజకీయాలకు అతీతంగా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రేమించుకునే యువతీయువకులలో ఆలోచనా విధానం మారాలి.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మన ఊరు, మన బడి లక్ష్యాన్ని చేరుకునేదెప్పుడు?

*ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయక వాటిలో సౌకర్యాలు కల్పించకపోవడం మరోకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీలను ప్రభుత్వం నియంత్రణ చేయలేకపోవడం వలన పేదలకు నాణ్యమైన ప్రాథమిక విద్యఅందని ద్రాక్షలాగే రాష్ట్రంలో మిగిలిపోయింది. పేదలకు కనీస నాణ్యమైన ప్రాథమిక విద్యను ప్రభుత్వరంగంలో అందించలేకపోతే ప్రభుత్వం చెబుతున్నట్లుగా రాష్ట్రంలో పెరిగిన సంపదకి జరిగిన అభివృద్ధికి అర్థంఏమి ఉంటుంది. 2020 నీతి ఆయోగ్ ప్రకటించిన సుస్థిరాభివృద్ధి సూచిక డాష్ బోర్డు నివేదిక ప్రకారంగా నాణ్యమైన విద్యను అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో 10వస్థానంలో ఉండటం గమనార్హం.*



డాక్టర్ తిరునహరి శేషు

దేశంలోనూ, రాష్ట్రంలోనూ మానవ వనరుల నాణ్యతను పెంచడానికి గుణాత్మకమైన మార్పును సాధించడానికి సామాజిక అవస్థాపనా నిర్మాణంలో భాగమైన విద్య, ఆరోగ్య రంగాలను ప్రభుత్వాలు బలోపేతంచేయాలి.స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల కాలంలో విద్యాఆరోగ్య రంగాలను బలోపేతం చేయడం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన విధానాలు ప్రత్యేక పథకాలు ఆశించిన స్థాయిలో విజయవంతం కాకపోవడం వలన కోట్లాది పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులోకి రాకపోవటం విచారకరం. విద్యారంగంలో ప్రైవేటీకరణ ప్రారంభమైన తరువాత కార్పొరేట్‌శక్తుల ప్రవేశంతో విద్య అత్యంత ఖరీదైన వస్తువుగా మారుతుంటే మరోకవైపు ప్రభుత్వరంగంలో విద్యావ్యవస్థ ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నానాటికి హీనస్థితిలోకి నెట్టివేయబడుతుంది.విద్యావ్యవస్థలో సమూల మార్పుల కోసం భారత ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెడుతున్న తరుణంలో నాణ్యమైన విద్యను ముఖ్యంగా ప్రాథమిక విద్యను పేదలు అందుకోవాలంటే ప్రభుత్వరంగంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల రూపురేఖలను మార్చాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు చేపట్టాలి.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమ నాయకత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది. నిధులు,నీళ్ల నియామకాలతోపాటు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయితే కేజి నుండి పిజి వరకు నాణ్యమైన ఉచిత కార్పొరేట్ ఇంగ్లీష్ మీడియం విద్య అందిస్తామని కీలక హామీని ఇచ్చారు. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర ప్రాంతంలో ఏర్పాటు అయిన విద్యాసంస్థలు ఇక్కడ ఏర్పాటు కాలేదు. ప్రాథమిక పాఠశాల నుండి విశ్వవిద్యాలయాల వరకు ఆంధ్ర ప్రాంతంతో పోలిస్తే తెలంగాణ ప్రాంతం వివక్షతకు గురైందనే చెప్పాలి. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంత బిడ్డలు నాణ్యమైన విద్యకు దూరమైనారు కాబట్టే రాష్ట్రంఏర్పాటైన తర్వాత ప్రభుత్వరంగంలో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యావ్యవస్థ సమూల ప్రక్షాళన కావించబడుతుందని ఆశించారు. కానీ నేతల మాటలు, వాగ్దానాలు నీటిమీద రాతలుగానే మిగిలిపోతూ ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయడం కోసం ప్రభుత్వబడులను ప్రభుత్వ విద్యావ్యవస్థలను బలోపేతం చేయడానికి హామీమేరకు కేజి నుండి పిజి వరకు ప్రభుత్వ రంగంలో విద్యను అందచేయడానికి, ప్రభుత్వం చేపట్టిన చర్యలు పెద్దగా ఏమీ లేవనే చెప్పాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో విద్యావిధానం రూపొందించకపోగా ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం ఉన్నత విద్యలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇచ్చి విద్యావ్యవస్థను మరింత దిగజార్చిందనే భావన వ్యక్తం అవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో దరిదాపు 26,065 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 1300 పాఠశాలలో విద్యార్థులు లేరనే సాకుతో మూసివేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా ఈ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను కల్పించడంతో పూర్తిస్థాయిలో బోధన సిబ్బందిని నియమించడంలో ప్రభుత్వం విఫలమైంది. శౌచాలాయాలు,ఫర్నిచర్ బోర్డులు, తాగునీరు,విద్యుత్ డిజిటల్ సౌకర్యాలు వంటశాలలు, పాఠశాల భవనాల నిర్మాణం లాంటి సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం దృష్టిపెట్టలేదు. కానీ తెలంగాణ రాష్టానికి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించడానికి డ్రాప్ అవుట్స్‌ని తగ్గించడానికి మనబడి నాడు,నేడు కార్యక్రమాన్ని 2019లోనేచేపట్టింది. అదేవిధంగా ఢిల్లీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో తీసుకువచ్చిన సంస్కరణలు సర్వోదయ పాఠశాల ఏర్పాటుతో ఆ రాష్ట్రాలలోని



ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఎదగటం, ఫలితాలు సాధించడంతోపాటు ఎన్రోల్మెంట్ కూడా పెరిగింది అనే విషయాన్ని గమనించాలి. మరోకవైపు కేంద్రప్రభుత్వం కూడా దేశంలోని 14,597ప్రభుత్వపాఠశాలలను ఎంపిక చేసుకొని సౌకర్యాలను మెరుగుపరచడానికి మౌలిక వసతులు కల్పన కోసం 27,360కోట్ల రూపాయల వ్యయంతో పిఎం అనే వినూత్న పథకాన్ని ప్రకటించింది. కానీ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను అధునీకరించడానికి మౌలికవసతుల కల్పనకు 2022-23 రాష్ట్ర బడ్జెట్‌లో మన ఊరు, మనబడి మన బస్తీ మనబడి కార్యక్రమం కింద రూ.7289 కోట్లను కేటాయించింది. ఈ పథకం కింద మొదటిదశలో 9123 పాఠశాలలో చేపట్టే 12 రకాల మౌలిక సదుపాయాల కల్పన కోసం 3417 కోట్ల రూపాయలను కేటాయించింది. కానీ ఇప్పటివరకు కేవలం 1200 పాఠశాలలో మాత్రమే పనులను పూర్తిచేశారు. మన ఊరు, మనబడి పథకం కింద మొదటి దశలో ఎంపిక చేసిన పాఠశాలలోనే పనులను పూర్తి చేయలేకపోయిన ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో సౌకర్యాల కల్పనకు ఎంత సమయం పడుతుందో చెప్పలేని స్థితిలో ప్రభుత్వం ఉంది.ప్రభుత్వ బడ్జెట్‌లో నిధులు కేటాయించినప్పటికీ వాటిని విడుదల చేయడంలో, ఖర్చు చేయడంలో శ్రద్ధ కనపరచకపోవడం వలన పాఠశాలలో సౌకర్యాలు కల్పనకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం పనులను మధ్యలో నిలిపివేసి వెళ్లిపోవడంతో పథకం లక్ష్యం నీరుగారిపోతుంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలలో దుస్థితి అందులో చదువుకుంటున్న విద్యార్థుల పరిస్థితి నానాటికి దుర్భరంగానే మారిపోతుంది. తెలంగాణ రాష్ట్రంలో 2124 పాఠశాలలో మరుగుదొడ్లు అలాగే 11,124 పాఠశాలలో తాగునీరు సౌకర్యాలు లేవు అని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజ్యసభలో నివేదికను సమర్పించారు. బాసర ట్రిపుల్ ఐటిలోని పరిస్థితులు సరూర్‌నగర్ జూనియర్ కళాశాలలో నెలకొన్న పరిస్థితులే రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో ఉన్నాయనేది వాస్తవం. నిబంధనల ప్రకారం ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక టాయిలెట్ ఉండాలి. కానీ సరూర్‌నగర్ జూనియర్ కళాశాలలో 700 మంది విద్యార్థులు ఉంటే ఒకే ఒక టాయిలెట్ ఉన్నటువంటి అధ్వానమైన పరిస్థితులలో తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా మరుగదొడ్ల సౌకర్యం లేకపోవడం వల్ల ఆడపిల్లలు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలను మెరుగుపరచడానికి చర్యలు చేపట్టకపోవడం శోచనీయం. బాసర విద్యార్థులు సరూర్‌నగర్ విద్యార్థులు ఉద్యమించిన తరువాతనే ఆయా విద్యాసంస్థలలో సౌకర్యాలు మెరుగైనాయి. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు మౌలిక వసతులుకల్పించే విధంగా పౌర సమాజం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వపాఠశాలలో సౌకర్యాలే కాక ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకపోవడం మరోకపెద్ద సమస్యగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఒకే ఒకసారి టీచర్ రిక్రూట్మెంట్ టెస్ట్ ద్వారా ఎనిమిది వేల ఉపాధ్యాయ నియామకాలు మాత్రమే చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి ముఖ్యంగా పాఠశాల విద్యకునిధులు పెంచడమే కాదు. కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చుచేస్తూ లక్ష్యాలను చేరుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. 2021-22 బడ్జెట్‌లో పాఠశాల విద్యకు 11735 కోట్ల రూపాయలు కేటాయిస్తే 2022-23 బడ్జెట్‌లో ఆ కేటాయింపులను 13,725కోట్లకు పెంచారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగం వాటా 6.2శాతంగానే ఉంది. కాబట్టి రాష్ట్ర బడ్జెట్ ఏర్పాటు చేస్తారు. విద్యారంగానికి 10శాతం నిధులు కేటాయించి ఖర్చు చేసినప్పుడే ఆశించిన వాస్తవిక ఫలితాలు సాధించే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఎనిమిది సంవత్సరాల కాలంలో గురుకుల రెసిడెన్షియల్ విద్యాసంస్థలు ఏర్పాటే పెద్ద విజయంగా ప్రభుత్వం భావిస్తుంది. కానీ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయక వాటిలో సౌకర్యాలు కల్పించకపోవడం మరోకవైపు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీలను ప్రభుత్వం నియంత్రణ చేయలేకపోవడం వలన పేదలకు నాణ్యమైన ప్రాథమిక విద్యఅందని ద్రాక్షలాగే రాష్ట్రంలో మిగిలిపోయింది. పేదలకు కనీస నాణ్యమైన ప్రాథమిక విద్యను ప్రభుత్వరంగంలో అందించలేకపోతే ప్రభుత్వం చెబుతున్నట్లుగా రాష్ట్రంలో పెరిగిన సంపదకి జరిగిన అభివృద్ధికి అర్థంఏమి ఉంటుంది. 2020 నీతి ఆయోగ్ ప్రకటించిన సుస్థిరాభివృద్ధి సూచిక డాష్ బోర్డు నివేదిక ప్రకారంగా నాణ్యమైన విద్యను అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో 10వస్థానంలో ఉండటం గమనార్హం. ●

# రష్యా, ఉక్రెయిన్ శాంతిబాట పట్టాలి..

కనుమ ఎల్లారెడ్డి

దాదాపు పది నెలలకుపైగా యుద్ధ వాతావరణంలో రెండు దేశాలు ఉన్నాయి. అయితే రష్యా కాస్త మెత్తబడినట్లుగా కనిపిస్తోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా పర్యటనతో రష్యా ఆలోచనలోపడింది. దౌత్య మార్గాల ద్వారా యుద్ధాన్ని ముగిస్తామని పుతిన్ వ్యాఖ్యానించడం గమనార్హం. ఇప్పటికే రష్యా యుద్ధంలో చాలా నష్టపోయింది. ఇక ఉక్రెయిన్ సంగతి సరేసరి. నష్టపోయిన ప్రాంతాలను మరమ్మతులు చేయడం, రెండు దేశాలకు భారమే. రష్యా ఆర్థిక స్థితిలో ఉన్నా, ఎటొచ్చి ఉక్రెయిన్ పరిస్థితే అగమ్యగోచరం. అందు నిమిత్తమే జెలెన్‌స్కీ స్వయంగా అమెరికా వెళ్లి బైడెన్ సంప్రదించి అక్కడ సభలో మాట్లాడి అందరి అభిమానాన్నిపొందాడు. ఉక్రెయిన్‌కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, యుద్ధంలో దెబ్బతిన్న ప్రాంతాలకు మరమ్మతులు, వాటి నిర్వహణకు భారీగా నిధులు ఇవ్వనున్నామని ప్రకటించారు. ముఖ్యంగా ఉక్రెయిన్ రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తామని అందునిమిత్తం అమెరికా వారికి ఆయుధాలు సమకూర్చుతుందనేది నగ్న సత్యం. ఉక్రెయిన్ ఇంతవరకు లొంగకపోవడం అమెరికా చేస్తున్న సహాయసహకారాలే ఆ విషయం జెలెన్‌స్కీ అమెరికాలో పర్యటనతో తేటతెల్లం అయింది. అందుకు అమెరికా కూడా ఉక్రెయిన్‌కు భారీ సహాయం అందిస్తానని మాటఇచ్చింది. ఇవన్నీ నిశితంగా గమనించిన రష్యా, ఉక్రెయిన్‌తో యుద్ధం ఇప్పుడిప్పుడే ముగియదు అనుకున్నాడో ఏమో వెంటనే ఆయనలో మానవత్వం నిద్రలేచి యుద్ధాన్ని ముగిస్తానని చెప్పడం, అందుకు దేశాల దౌత్య మార్గాలే శరణ్యమని కీలక ప్రకటన చేశాడు. జెలెన్‌స్కీ అమెరికా కాంగ్రెస్‌లో మాట్లాడిన మాటలు పుతిన్ కళ్లు తెరిపించాయని భావించవచ్చు. నూతన సంవత్సరంలో కూడా అణుదాడులు ఉంటాయని చెప్పి వెంటనే మాట మార్చడం చూస్తుంటే పుతిన్ మెత్తబడినట్లుగా కనిపిస్తోంది. యుద్ధంలో రష్యా సైనికులు నానా బాధలు అనుభవిస్తున్నారు. పడరాని అగచాట్లు పడుతున్నారు. సైనికుల దీనగాథ వర్ణనాతీతం. ఇది చూసైనా పుతిన్ మనసు మారాలి. ఇప్పుడు అమెరికాతో సంభాషించే అవకాశం రష్యాకు వచ్చింది. యుద్ధం చేయాలనే కోరిక తమకులేదని, మా ఆందోళన, పరిస్థితి అమెరికా కాని పశ్చిమ దేశాలు కాని సరైనరీతిలో అర్థం చేసుకోలేదని అందుకే యుద్ధం ఉధృతమైందని పుతిన్ వ్యాఖ్యానించారు. కనీసం మా మాట వినడానికి కూడా వాళ్లు ఇష్టపడటం లేదని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోన్ తెలిపారు. యుద్ధం వల్ల నష్టం అని మాకు తెలుసు అయినా ఉక్రెయిన్ దేశాల సహాయం ఆర్థించి యుద్ధం ఉధృతం చేసింది. ఇప్పటికీ మేము చర్చలకు సిద్ధంగా ఉన్నామని అయినా ఉక్రెయిన్ వాటి మిత్రపక్షాలు రష్యాను దెబ్బతీయాలని లక్ష్యంతో పనిచేశాయని అందుకే యుద్ధం భీకరంగా తయారైందని రష్యా ఆరోపణ. యుద్ధం ముగింపునకు తాము కిడ్స్‌కోరుకుంటున్నామని ఇదే మాట భారత ప్రధాని నరేంద్రమోడీతో నేను చెప్పానని ఈ సందర్భంగా పుతిన్ వ్యాఖ్యానించారు. రష్యా యుద్ధం ముగించాలంటే దౌత్యమార్గం ద్వారా రెండు దేశాలు అర్థవంతమైన చర్చలు జరపాలి అనే వ్యాఖ్య ద్వారా అమెరికా స్పందించింది. పుతిన్‌తో మాట్లాడేందుకు బైడెన్ సిద్ధంగా ఉన్నారని అమెరికా అధికార ప్రతినిధి కీర్బి వెల్లడించారు. యుద్ధం ఇంతవరకు రావడం రష్యా చేసిన క్రియలే కారణం. రష్యా తేలికగా ఉక్రెయిన్‌ను లొంగదీసుకోవచ్చు అనే మిషతో ఉంది.కాని అందుకు విరుద్ధంగా ఉక్రెయిన్ పోరాడటం రష్యాను ఆలోచనలో పడవేసింది. తరచి చూస్తే ఉక్రెయిన్ ధైర్యమంతా అమెరికానే. అమెరికా అండతోనే అది ముందుకు సాగింది. అమెరికాతోపాటు అనేక దేశాలు ఉక్రెయిన్‌కు అండగా నిలిచాయి. ఉక్రెయిన్ దెబ్బ తిన్నా చాలినన్ని ఆర్థిక సహకారం, అంతేస్థాయిలో ఆయుధాలు అందుకున్నారు. అది గ్రహించే పుతిన్ ఇక యుద్ధం కొనసాగించ కూడదు అని నిర్ణయించుకున్నారు. ఇప్పుడు రష్యా ఒక అడుగు ముందు వేయాలి. యుద్ధానికి ముగింపు దౌత్య మార్గాల ద్వారా సాధ్యమనే విషయాన్ని గ్రహించి అమెరికాతో ఫలవంతమైన చర్చలు జరిపితే సత్ఫలితాలు వస్తాయి. ఇక కొద్ది రోజులలో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న దరిమిలా రష్యా పంతాలు, ఆధిపత్య ధోరణులు విడనాడి శాంతితో అడుగు ముందుకు వేయాలి. అదే రష్యా చేస్తే ఖచ్చితంగా సత్ఫలితాలు ఉంటాయి. రష్యా, ఉక్రెయిన్ పౌరులు కూడా సంతోషిస్తారు. ప్రస్తుత తరుణంలో దేశాలు ఐక్యతతో ఉండాలి. సమస్యలు ఉత్పన్నం కాకూడదు. కలిసికట్టుగా ఉంటేనే మంచిది అని తలంచి రెండు దేశాలు అడుగు ముందుకు వేయాలి. ఇప్పుడు రష్యా నుంచే శాంతి చర్చల మాట వినిపిస్తోంది. కాబట్టి ఉక్రెయిన్ దీనిని అవకాశంగా తీసుకుని చర్చలు ప్రారంభించాలి. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య అమెరికా సహా దేశాలు, ఆ దేశ ప్రజల భద్రత గురించి నిర్ణయాలు తీసుకుంటే మంచిది. రెండు దేశాలు తీవ్రంగా నష్టపోయాయి. రెండు దేశాల సైనికులు కూడా యుద్ధంపట్ల ముభావంగా ఉన్నారు. కనుక కొత్త సంవత్సరంలో విశ్వశాంతికి అడుగుపడుతుందని రష్యా, ఉక్రెయిన్ యుద్ధం పరిసమాప్తి కావడం ప్రపంచ దేశాలకు నూతన సంవత్సరం కానుకగా ఉండాలి. ●

# మాతృభాష పరిరక్షణ ఎన్నికల వాగ్దానమేనా?

ఒబ్బిని సన్యాసిరావు

తమిళనాడులోని సాలెంలో డి.ఎమ్.కె.పార్టీకి చెందిన ఓ 85 ఏళ్ల కార్యకర్త, కేంద్ర ప్రభుత్వం హిందీని తమిళనాడులో అమలుకి పూనుకున్నందుకు నిరసనగా ఆత్మహత్య చేసుకున్నాడన్న వార్త తమిళ భాషాభిమానులు అప్రతిహతంగా తమ భాషా పరిరక్షణా ఉద్యమంలో భాగంగా కొనసాగిస్తున్న దృఢమైన నిబద్ధత గల నిరసనలకు తార్కాణమని చెప్పవచ్చు. అలాగే తమిళ ప్రజలు భాషని ఎంత పవిత్రంగా ఆరాధిస్తారో, పూజిస్తారో అన్నది ఈ సంఘటన తెలియచేస్తుంది. ఎన్నికల రుతువు ఆగమన వేళ, తాజాగా ఇక్కడ తెలుగుజాతి, తెలుగు ప్రజలు అన్న పదాలు రాజకీయ పక్షాల సభల్లో ప్రతిధ్వనిస్తుంది. ఓ పక్క తెలుగువారి తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడిన రాజకీయ పార్టీ తెలంగాణ పదాన్ని భారత్‌గా మార్చుకున్నా సరే. రాజకీయ పక్షాలన్నీ రకరకాలుగా ప్రచార వాహన సామగ్రి సమకూర్చుకోవడం, రకరకాల నినాదాలు సిద్ధం చేసుకోవడం,నానా విధాల ఎత్తుగడలు ప్రదర్శించడం ఉధృతిగా జరుగుతున్నాయి. అయితే ఏ కోశానా ఈ మొత్తం రాజకీయ పక్షాల్లో తెలుగుజాతి భాషా సంస్కృతుల మనుగడ గురించి గాని, ఉనికి గురించి కాని, వాటి పరిరక్షణ గురించి కాని ఎటువంటి ప్రస్తావన రావడం లేదు. తేటతెల్లంగా మాతృభాష మునిగిపోతున్న దృశ్యాలు కళ్లముందు కదలాడుతున్నా సరే. జాతి గౌరవం గురించి, చరిత్ర గురించి కాని ఇసుమంతైనా స్పృహలేదు. వేదన లేదు. తమ సొంత భాషలో ఘనమైన పుట్టుదెప్పులతో పరస్పర వాగ్బాణాలతో గెలుపు ప్రయోజనాల దిశగా సాగిపోతుంటారు. వర్తమానమంతా రాజకీయ పక్షాల ఆర్థిక నేరారోపణల రుతువుగానే ప్రదర్శించబడుతుంది. సాధారణంగా పాత్రికేయ వృత్తిలో భాగంగా ఎంతో మంది రాజకీయ నాయకులని కులుస్తున్నప్పటికీ, వాళ్లని వెంటాడే దృశ్యం ఏమిటంటే, ఎంతగా రాజకీయ నాయకులు విదేశాలలో నివసించడం జరిగినా, దేశ, దేశాలు చుట్టుముట్టినా, తప్పనిసరిగా ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొని, వాళ్లందరూ తిరిగి తమ స్వదేశాలకు, సొంత ప్రాంతాలకు తిరిగి వచ్చేస్తుంటారని, అలాకాకపోతే ఆ నాయకులు, ప్రజల మధ్య లేక శక్తులు ఉడిగిన వారైపోతుంటారని ఓ పాత్రికేయుడు తన అనుభవాన్ని వివరించడం జరిగింది. ఈ నేపథ్యం దృష్ట్యానైనా పాలకులు తమ సొంత



ప్రాంత జాతిభాషా సంస్కృతుల మనుగడనీ, ఉనికినీ కాపాడవలసిన నైతిక బాధ్యత వహించవలసి ఉంది. ఇటీవల హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఎన్నికలలో హిందుత్వం మీద హిమాచలత్వం గెలిచిందని అక్కడి విశ్లేషకులు నిఖార్సుగా అభిప్రాయపడ్డారు. అక్కడి ప్రజలు తమ ప్రాంత భాషా సంస్కృతులు, వేషభాషలు, ఆహార విహారాలు, పండుగలూ, పబ్బాలు మొదలైన వాటికి ప్రాధాన్యమిచ్చి బయటి వాతావరణ ప్రలోభాలకి లోనుకాకుండా సొంత నేల సంస్కృతికి విలువిచ్చి ఓట్లు వేశారని తెలిసింది. ఈనేపథ్యంలో కూడా తెలుగు పాలకులు తెలుగుజాతి సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉంది. ఇటీవలి కాలంలో భారతీయ నర్సుల విశిష్టమైన సేవలను గుర్తించి తమ దేశానికి ఆహ్వానించిన సందర్భంగా ఫిన్లాండ్ దేశం కుటుంబాలతో ఆ దేశం వలస వెళ్లిన వాళ్లకి, వివిధ సదుపాయాల కల్పనలో భాగంగా పిల్లల పగటి సంరక్షణతోపాటు, అక్కడి స్థానిక భాష నేర్చుకోవడానికి అయ్యే ఖర్చులో సగభాగం భరిస్తుందని చెప్పుకొచ్చారు. ఇలా ప్రతిచోటా, ప్రతి సన్నివేశంతో స్థానికతతోపాటు, జాతి ఆచార వ్యవహారాలతోపాటు భాషా సంస్కృతుల పరిరక్షణలు కూడా మనకి ద్యోతకమవుతున్నాయి. దేశ సాంస్కృతిక విజ్ఞాన వారసత్వ సంపదని పరిచయం చేయడంతోపాటు పునరుద్ధరించాలన్న సంకల్పంతో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కూడా నూతన విద్యా విధానంలో భాగంగా కొత్త కోర్సులు రూపకల్పనచేస్తుంది ఇంగ్లీష్ తోపాటు ఆధునిక భారతీయ భాషల్లో. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఓ తీర్పులో ప్రతీ ఒక్కరి చిన్న చిన్న మూలుగులని కూడా వింటుందని అన్నారు. వ్యక్తి స్వేచ్ఛ, ప్రాథమిక హక్కుల పరిరక్షణలో భాగంగా వ్యక్తి స్వేచ్ఛా హక్కు చాలా విలువైనదని, తోసిపుచ్చడానికి వీలులేదని, మన రాజ్యాంగం గుర్తించిందని కూడా వక్కాణించారు. సాంకేతికంగా చూస్తే ఆర్టిఫిషియల్ మేధస్సుతో గూగుల్, వందకిపైగా భారతీయ భాషలలో ఇంటర్నెట్‌ని కూడా అభివృద్ధి చేస్తున్నది. ఆరంభశూరత్వం అపవాదుని తొలగించుకొని తెలుగు రాష్ట్రాలు, మృగ్యమైపోతున్న తమ మాతృభాషని పరిరక్షించుకోవడం అన్నది నిర్వివాదాంశం. అందుకు అన్ని రాజకీయ పక్షాలు తమతమ ఎన్నికల వాగ్దానాలలో భాగంగా తెలుగు భాషా పరిరక్షణని తప్పనిసరి చేయాలి. ఉద్యమ గాలులు వీస్తూనే ఉన్నాయి. మాటలు మూగబోయి పిడుగులు పడేవరకు తాత్సారం చేయకూడదు. ●

# కరెన్సీ నోట్లపై బాపూజీ బొమ్మను తీసేయండి: గాంధీ ముని మనవడు



**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** ఇటీవలే సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీని ఆర్‌బిఐ విడుదల చేసింది. దీన్ని రిటైల్, హోల్‌సేల్ లావాదేవీలకు వినియోగిస్తూ, ప్రయోగాత్మకంగా కొన్ని పట్టణాల్లో పరీక్షిస్తున్నారు. ఈ రూపీపై మహాత్మా గాంధీ ఫోటో లేకపోవడంతో గాంధీ ముని మనవడు తుషార్ అరుణ్ గాంధీ తన అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యంగ్య ధోరణిలో వ్యక్తంచేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ కరెన్సీపై బాపై బొమ్మ వేయనందుకు ఆర్‌బిఐకి, భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఇప్పుడు దయచేసి ఆయన ఫోటోని పేపర్ కరెన్సీపైనా తొలగించండి అంటూ ఆయన ట్విట్టర్లో పేర్కొన్నారు. తుషార్ గాంధీ ట్వీట్‌పై కేంద్ర ప్రభుత్వం స్పందిస్తుందో, లేదో చూడాల్సి ఉంది. కానీ ఎక్కువ మంది ట్విట్టర్ యూజర్లు తుషార్ గాంధీకి వ్యతిరేక కామెంట్లు చేయడం గమనించొచ్చు. ఒక్క గాంధీ ఫోటోనే ఎందుకు వేయాలి సర్, ఆ మాటకొస్తే కరెన్సీ నోట్లు, కాయిన్లపై అందరు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలను వేయాల్సిందేనంటూ ఓ యూజర్ స్పందించాడు. పేపర్ కరెన్సీ వినియోగానికి ప్రత్యామ్నాయంగా డిజిటల్ కరెన్సీని సిబిడిసి పేరుతో ఆర్‌బిఐ తీసుకొచ్చింది.

దీని వల్ల ఎన్నో వ్యయాలు ఆదా అవ్వడంతో పాటు, నగదు నిర్వహణ రూపంలో ఉన్న సమస్యలను పరిష్కారం లభించనుంది.

ప్రస్తుతం వినియోగంలో ఉన్న అన్ని రకాల కరెన్సీ నోట్ల డినామినేషన్లలో ఈ-రూపీ కూడా అందుబాటులోకి రానుంది. ఈ రూపీ వచ్చినా భౌతిక కరెన్సీ నోట్లు కూడా చలామణిలో ఉంటాయి.

# అమెరికాలో 60 దాటిన ‘మంచు’ మరణాలు



**వాషింగ్టన్, డిసెంబర్ 27:** వాతావరణంలో నెలకొన్న విపత్కర పరిస్థితుల వల్ల అమెరికా, కెనడాల్లో బాంబు సైక్లోన్ ఏర్పడింది. వేగంగా వీచే చలిగాలులు, భారీగా మంచు కురియడం బాంబు సైక్లోన్ లక్షణాలుగా భావిస్తారు. దాంతో, రహదారులు, భవనాలు, కాలనీలు మంచులో కూరుకుపోతాయి. జనం ఎటూ కదల్లేని స్థితి ఏర్పడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో వాహనాల్లో రహదారులపైకి వెళ్లినవారు మంచులో కూరుకుపోయి మరణిస్తున్న ఘటనలు నమోదవుతున్నాయి. బాంబు సైక్లోన్ వల్ల అమెరికాలో ఇప్పటికే 60మందికిపైగా మరణించారు. కెనడాలోనూ మంచు తుఫాన్ ధాటికి మరణిస్తున్నవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.. అమెరికా, కెనడాలను బాంబు సైక్లోన్ వణికిస్తోంది. అమెరికాలోని పలు రాష్ట్రాల్లో మంచు పేరుకుపోయింది. రహదారులపై వాహనాలు కూడా కనిపించనంతగా మంచు కురుస్తోంది. అమెరికాలోని 48 రాష్ట్రాల్లో మైనస్ డిగ్రీలు నమోదవుతున్నాయి. పలు నగరాల్లో మైనస్ 40 డిగ్రీలకన్నా తక్కువ ఉష్ణోగ్రత నమోదవుతోంది. నప్లెప్‌లో మైనస్ 52, మియామీలో మైనస్ 50 డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోయింది. బఫెల్లో ప్రాంతంలో రోజున్నరపాటు నిరంతరాయంగా మంచు కురిసింది. గంటకు 71 మైళ్ల వేగంతో చలి గాలులు వీయడంతో బీభత్స వాతావరణం నెలకొంది. న్యూయార్క్‌లోని స్నైడర్‌లో 56 అంగుళాలు, వాటర్‌టౌన్‌లో 34 అంగుళాలు, మిషిగన్‌లోని బరగాలో 42 అంగుళాలమేర మంచు కురిసింది. మంచు తుఫాన్ వల్ల అమెరికాలో మృతిచెందినవారి సంఖ్య 60 దాటింది. ఒక్క న్యూయార్క్‌లోనే మృతుల సంఖ్య 28కి చేరింది. పశ్చిమ న్యూయార్క్‌లోని కొన్ని ప్రాంతాలు 8 అడుగులమేర మంచులో కూరుకుపోయాయి. ఏకధాటిగా మంచు కురుస్తుండటంతో జనం రోడ్లమీదికి రాలేకపోతున్నారని న్యూయార్క్ గవర్నర్ తెలిపారు.

**మైనస్ 40 డిగ్రీలకు చేరిన శీతల వాతావరణం**

**కెనడాలోనూ ముదిరిన మంచు తుఫాను**

**పలు ఎయిర్‌పోర్టులు మూసివేత**

**16 వేల విమాన సర్వీసులు రద్దు**

అమెరికాలోని తూర్పు రాష్ట్రాలన్నీ డీప్ ఫ్రిజ్‌లో పెట్టినట్లుగా ఉన్నాయని ఆ దేశ నేషనల్ వెదర్ సర్వీసెస్(ఎన్‌డబ్ల్యూఎస్) పేర్కొంది. అమెరికాలోని పది రాష్ట్రాలకు తుఫాన్ హెచ్చరికలు జారీ చేశారు. వీటిలో మాంటెన్నా, నార్త్ డకోటా, సౌత్ డకోటా, మిన్నెసోట, ఇండియానా, మిషిగాన్, నెబ్రాస్కా, ఐయోవా, విస్కన్సన్, న్యూయార్క్ ఉన్నాయి. అమెరికాలోని 20 కోట్లమందిపై బాంబు సైక్లోన్ ప్రభావం ఉంది. అంటే అమెరికా జనాభాలోని 60 శాతం ప్రజలు దీని ప్రభావంలో ఉన్నారని అర్థం. దాదాపు 15 లక్షలమంది విద్యుత్ సరఫరా లేక ఇబ్బందిపడుతున్నారు. గురువారం నుంచి సోమవారం వరకు 16,000 విమాన సర్వీసులను రద్దు చేశారు. పలు ఎయిర్‌పోర్టులను మూసివేశారు. న్యూయార్క్‌లోని బఫెల్లో ప్రాంతంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. వాహనాల్లో ప్రయాణిస్తున్నవారిపై విపరీతంగా మంచు కురుస్తుండటంతో మృతి చెందిన ఘటనలు నమోదయ్యాయి. విద్యుత్ సబ్‌స్టేషన్లు 18 అడుగుల మంచులో కూరుకుపోవడంతో కరెంట్ సరఫరా నిలిపివేశారు. అమెరికాలోని 12 రాష్ట్రాల్లో మరణాలు నమోదయ్యాయి. బాంబు సైక్లోన్ కెనడాలోనూ బీభత్సం సృష్టిస్తోంది. ఒంటారియో, క్యూబెక్ రాష్ట్రాలో వేలాదిమంది విద్యుత్ సరఫరా లేక చీకట్లో మగ్గుతున్నారు. భారీగా మంచు కురియడంతో వాంకోవర్, టొరొంటో, మాంట్రియల్ ఎయిర్ పోర్టుల్ని మూసివేశారు. సాస్కచ్చేవాన్ రాష్ట్రంలో ఉష్ణోగ్రత మైనస్ 50 డిగ్రీలకు పడిపోయింది. బ్రిటీష్ కొలంబియా మొదలుకొని న్యూఫౌండ్‌ల్యాండ్ వరకూ కెనడాలోని మిగతా ప్రాంతాలు కూడా బాంబు సైక్లోన్ ప్రభావంతో గజగజా వణికిపోతున్నాయి.

మంచు తుఫాన్ ధాటికి కెనడాలోనూ ఇప్పటికే కొన్ని మరణాలు నమోదయ్యాయి. కెనడా సమీపంలోని గ్రేట్ లేక్స్ నుంచి మెక్సికో సరిహద్దు సమీపంలోని రియో గ్రాండే వరకూ ఈ బాంబు సైక్లోన్ ప్రభావం చూపుతున్నదని వాతావరణ నిపుణులు తెలిపారు.

# టెన్షన్ పెడుతున్న చైనా - తైవాన్ కీలక నిర్ణయం



**తైపీ, డిసెంబరు 27:** చైనా నుంచి యుద్ధం, ఆక్రమణల ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో తైవాన్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో యేడాది మిలిటరీ సర్వీసును తప్పనిసరి చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీచేసింది. చైనా నుంచి ఏనాటికైనా ఆక్రమణ తప్పదనే భయాందోళనలో ఉండింది ఈ చిన్న ద్వీపదేశం. ఈ నేపథ్యంలో అధ్యక్షురాలు సాయ్ ఇంగ్ - వెన్ స్వయంగా ఈ ప్రకటన చేయడం విశేషం. తైవాన్‌పై చైనా బెదిరింపులు తీవ్రంగా కనిపిస్తున్నాయి. యుద్ధం కావాలని ఎవరూ కోరుకోరు. కానీ, నా టోలి పౌరులాలా, శాంతి ఆకాశం నుంచి ఊడిపడదని గుర్తించాలి అంటూ ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. సరిహద్దులో త్వరగతిన మారుతున్న పరిస్థితుల ఆధారంగా, నాలుగు నెలల మిలిటరీ సర్వీస్ సరిపోదు. అందుకే దానికి ఏడాదికి పొడిగించాలని నిర్ణయించాం. 2024 నుంచి యేడాది మిలిటరీ సర్వీస్ తప్పనిసరి కానుంది. 2005 జనవరి 1వ తేదీ తర్వాత జన్మించిన వాళ్లందరికీ కొత్త కొనసాగింపు వర్తిస్తుందని సామ్ ఇంగ్ వెన్ ప్రకటించారు. రెండు రోజులు కిందట తైవాన్ సమీపంలో చైనా సైనిక విన్యాసాలు నిర్వహించింది,. వాషింగ్టన్, తైపీలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నాయని, సైనిక విన్యాసాలను చైనా సమర్థించుకుంది కూడా తైవాన్‌లో ఒకప్పుడు యేడాది మిలిటరీ సర్వీస్ నిబంధన ఉండేది. కానీ తర్వాతి కాలంలో దానిని నాలుగు నెలల కాలపరిమితికి కుదించారు. అయితే సరిహద్దులో సైనిక చర్యల ద్వారా చైనా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో డ్రాగన్ కంట్రీ నుంచి ఏనాటికైనా యుద్ధం తప్పదనే భావనలోకి చేరుకుంది తైవాన్. తమను తాము స్వపరిపాలన, ప్రజాస్వామిక దేశంగా తైవాన్ ప్రకటించుకుంది. కానీ తైవాన్ తమ భూభాగానికే చెందుతుందని డ్రాగన్ కంట్రీ ప్రకటించుకుంటూ వస్తోంది. ఈ నేపథ్యంలో తైవాన్‌కు అండగా అమెరికా ప్రకటనలు ఇవ్వడం, అక్కడి ప్రతినిధులు తైవాన్ గడ్డపై పర్యటించడం చైనాకు కోసం తెప్పిస్తోంది. ఈ పరిస్థితులకు తోడు చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఈ మధ్యకాలంలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. తైవాన్ సరిహద్దులో వరుసపెట్టి మిలిటరీ ఆపరేషన్స్ నిర్వహిస్తుండడంతో తరచుగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా తరహాలో చైనా కూడా తమ భభ్భాగంపై దురాక్రమణకు పాల్పడవచ్చనే ఆందోళన వ్యక్తం చేస్తోంది తైవాన్.

# చిరుత పులి దాడి 15 మందికి గాయాలు

**డిస్పూర్, డిసెంబరు 27:** ఇటీవల కాలంలో నగరలు, పట్టణాల్లో చిరుతపులుల సంచారం పెరిగిపోయింది. తాజాగా అస్సాంలోని జోర్హాట్‌లో ఓ చిరుతపులి దాడులతో ప్రజలను భయాందోళనకు గురిచేసింది. ఈ దాడుల్లో 15 మంది గాయపడగా, వీరిలో ఐదుగురు అటవీశాఖ సిబ్బంది కూడా ఉన్నారు. గత 24 గంటల్లో ఇక్కడి రెయిన్ పారెస్ట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఆర్‌ఎఫ్‌ఆర్‌ఐ) నివాసితులతో పాటు పరిసర ప్రాంతాల్లోని మహిళలు, చిన్నారులపై చిరుత దాడి చేసింది. ఈ చిరుతకు సంబంధించిన కొన్ని విడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆర్‌ఎఫ్‌ఆర్‌ఐ క్యాంపస్‌లో సంచరిస్తున్న ఆ చిరుతపులి, కంచె దూకి ఓ వ్యాన్‌పై దాడి చేసింది. ఓ కారులోంచి ఈ విడియోను తీసిన కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. చిరుతదాడిలో ముగ్గురు అటవీ సిబ్బందితో పాటు 13 మంది గాయపడ్డారని జోర్హాట్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ మోహన్ లాల్ మీనా తెలిపారు. గాయపడిన వారందరినీ స్థానిక ఆసుపత్రిలో చేర్చారు. వారు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఎస్పీ తెలిపారు.' మా బృందం ఆ ప్రాంతానికి చేరుకున్న సమయంలో చిరుతపులి మా ఇద్దరు సిబ్బందిపై దాడి చేసింది. మా రెండవ బృందం కూడా సంఘటనా స్థలానికి చేరుకుంది. మేము పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాము. చిరుతపులిని శాంతింపచేసేందుకు ప్రయత్నిస్తున్నాము. మా మూడు బృందాలు ఇప్పుడు ఇక్కడకు చేరుకున్నాము అని అటవీ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

# బిఎఫ్7 వేరియంట్ తీవ్రత తక్కువే

**బెంగళూరు, డిసెంబరు 27:** దేశంలో కలవరం రేపుతోన్న బిఎం7 వేరియంట్ తీవ్రత తక్కువగానే ఉన్నప్పటికీ సీనియర్ సిటిజన్లు, చిన్నారులు, గర్భిణులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని కర్ణాటక ఆరోగ్యమంత్రి డాక్టర్ కె.సుధాకర్ విజ్ఞప్తి చేశారు. చైనా, జపాన్, అమెరికా సహా పలు ప్రపంచదేశాల్లో కరోనా కేసులు విజృంభిస్తున్న నేపథ్యంలో కరోనాను ఎదుర్కొనేందుకు సన్నద్ధతలో భాగంగా ఏర్పాటు చేసిన మాక్‌డ్రిల్ కార్యక్రమం సందర్భంగా బెళగావిలో మంత్రి మాట్లాడారు. కరోనా కేసులు పెరిగితే ఎదుర్కొనే అంశంపై సన్నద్ధతలో భాగంగా అన్ని జిల్లాలు, తాలుకాల్లో ఈ మాక్ డ్రిల్స్ నిర్వహించినట్లు తెలిపారు. బిఎఫ్7 వేరియంట్ అనేది ఒమిక్రాన్‌కు ఉపరకం. ఇతర వేరియంట్‌లతో పోలిస్తే దీని వ్యాప్తి రేటు అధికంగా ఉన్నప్పటికీ తీవ్రత కాస్త అధికంగానే ఉన్నట్లు సూచిస్తున్నాయి. నిన్న కర్ణాటకప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయడానికి కారణం కూడా అదే. వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్యంతో ఉన్నవారు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. జనంతో ఎక్కువ రద్దీ ఉండే ప్రాంతాలు, కార్యక్రమాలకు దూరంగా ఉండాలి. ఒకవేళ తప్పనిసరిగా వెళ్లాల్సిన పరిస్థితి వస్తే మాస్కులు ధరించాలి. చిన్నారులు, గర్భిణులూ ఇదే రకమైన జాగ్రత్తలు పాటించాలి అని మంత్రి విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ ప్రయాణికులపై నిఘా ఉంచాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. అంతర్జాతీయ ప్రయాణికులకు తమ రాష్ట్రంలో ఎంట్రీ పాయింట్లు బెంగళూరు, మంగళూరు ఉన్నాయని, అక్కడ గట్టి నిఘా ఉంచామని చెప్పారు. అంతర్జాతీయ ప్రయాణికులపై నిఘా ఉంచడానికి తీసుకున్న చర్యల్ని పరిశీలించేందుకు త్వరలోనే తాను ఆయా ప్రాంతాలకు వెళతానని మంత్రి చెప్పారు. మరోవైపు, పలు దేశాల్లో కొవిడ్ కేసులు విజృంభిస్తుండటంతో కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే అప్రమత్తమైంది. ఇందులో భాగంగా కొవిడ్ కట్టడికి పలు మార్గదర్శకాలు విడుదల చేసింది. అలాగే వృద్ధులు రద్దీ ప్రదేశాల్లో తిరగవద్దని కోరింది. బార్లు, రెస్టారెంట్లు, పబ్‌లలోకి వెళ్లే వారికి రెండు డోసుల వ్యాక్సినేషన్ తప్పనిసరి. సీటింగ్ సామర్థ్యానికి మించి లోపలికి అనుమతించరాదని హెచ్చరించింది. డిసెంబర్ 31న కొత్త సంవత్సర వేడుకల సమయాన్ని రాత్రి 1 గంటలకు కుదించిన విషయం తెలిసిందే.



**అయినప్పటికీ వృద్ధులు, పిల్లల పట్ల జాగ్రత్త**

**హెచ్చరించిన కర్ణాటక ఆరోగ్య మంత్రి డాక్టర్ సుధాకర్**

# పుతిన్ విమర్శకుడు, రష్యన్ కోటీశ్వరుడి అనుమానాస్పద మృతి



**న్యూఢిల్లీ, డిసెంబర్ 27:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విమర్శకుడు, కోటీశ్వరుడైన పావెల్ ఆంటనోవ్ అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఒడిషాలోని ఓ త్రీస్టార్ హోటల్ కిటికీలోంచి కిందికి జారి పడిపోవడంతో మరణించినట్లు చెబుతున్నారు. ఇదే హోటల్‌లో వ్లాదిమిర్ బిడెనోవ్ అనే ఆయన స్నేహితుడు కూడా మరణించారు. పావెల్ ఈ నెల 25న మరణించగా, బిడెనోవ్ 22న మరణించారు. పావెల్ తన 65వ జన్మదినోత్సవం జరుపుకునేందుకు ఒడిషాలోని రాయగడకు వచ్చారని తెలుస్తోంది. రాయగడ ఎస్పి వివేకానందశర్మ వెల్లడించిన వివరాల ప్రకారం..ఈ హోటల్‌లో ఈ నెల 21న నలుగురు వ్యక్తులు దిగారు. డిసెంబర్ 22న బిడెనోవ్ మరణించారు. పోస్టుమార్టం నివేదికనుబట్టి ఆయన గుండెపోటుతో మరణించారు. ఆయన అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. స్నేహితుడి మరణంతో పావెల్ మానసికంగా కృంగిపోయినట్లు భావిస్తున్నారు. ఈ నెల 25న పావెల్ మరణించారు. అయితే, ఆయన ప్రమాదవశాత్తు కిందపడి మరణించారా..? ఆత్మహత్యకు పాల్పడ్డారా..? అన్నది స్పష్టం కావాల్సి ఉన్నది. మరో అనుమానం కూడా కొందరి నుంచి వ్యక్తమవుతోంది. గతంలో పుతిన్‌ను విమర్శించిన కొందరు ఇలాగే అనుమానాస్పదంగా మృతి చెందారని చెబుతున్నారు. దాంతో, ఆ కోణంలోనూ పావెల్ మరణం గురించి ఆలోచిస్తున్నారు. వీరి మరణాలపై దర్యాప్తు జరుపుతామని ఒడిషా పోలీసులు కూడా తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 156

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,77,459

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 156 కేసులు నమోదయ్యాయి. మృతి లేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడి న మొత్తం బాధితుల సంఖ్య 4,46, 77,459కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,43,342 మంది కోలుకోగా 3421మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,696కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,526కి చేరగా,79,87,957మంది వరకు కోలుకున్నారు. 1,48,415మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,107కి చేరింది.అందులో 67,55,185మంది కోలుకున్నారు.71,551మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,821కి చేరింది.అందులో 40,30,285మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,367కి చేరింది.అందులో 35,56.267 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# మరింత ముదిరిన మహా, కర్ణాటక సరిహద్దు వివాదం




**ముంబై, డిసెంబరు 27:** మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల మధ్య బార్డర్ వివాదం మరింత ముదురుతోంది. సరిహద్దులో ఉన్న గ్రామాలు తమవంటే తమవే అని ఇరు రాష్ట్రాలు వాదించుకుంటున్న నేపథ్యంలో మంగళవారం మహారాష్ట్ర అసెంబ్లీ కీలక తీర్మానానికి ఆమోద ముద్రవేసింది. కర్ణాటక సరిహద్దుపై మంగళవారం మహారాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తీర్మానం ప్రవేశపెట్టారు. బెల్గాం, బీదర్ సహా మరాఠీ మాట్లాడే 865 గ్రామాల్లోని ప్రతి అంగుళం మహారాష్ట్రకే చెందుతుందని తీర్మానం చేశారు. సిఎం ప్రవేశపెట్టిన ఈ తీర్మానం అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. బెల్గాం, కార్వార్, బీదర్, నిపానీ, భాల్కీలోని ప్రతి అంగుళం మహారాష్ట్రలో భాగమని ఇందుకోసం అవసరం అయితే సుప్రీంకోర్టులోనూ పోరాటం చేస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే వచ్చే యేడాది కర్ణాటక అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఇష్యూపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకున్నప్పటికీ, బిజెపి ప్రభుత్వాలు అధికారంలో ఉన్న ఈ రెండు రాష్ట్రాల మధ్య వివాదం మరింత తీవ్రం కావడం రాజకీయంగా దుమారం రేపుతోంది. కాగా సరిహద్దు విషయంలో మహారాష్ట్ర అనవసరంగా వివాదాలు సృష్టిస్తోందని కర్ణాటక సిఎం ఇప్పటికే ఎటాక్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నామని గత వారం కర్ణాటక ప్రభుత్వం కూడా తీర్మానం చేసింది. ఈ నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య ఏర్పడిన సరిహద్దు వివాదం చలికాలంలోనూ రాజకీయ వేడి రాజేస్తోంది. ఈ ఇష్యూ చివరకు ఎటువైపు దారితీస్తుందో అనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

మరోవైపు ఈ వివాదంపై బిజెపి ప్రభుత్వాలను ఇరు రాష్ట్రాల్లోని ప్రతిపక్షాలు కార్నర్ చేస్తున్నాయి.

# బ్రెయిన్ తినే అమీబాతో తొలి మరణం

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మాయదారి కరోనా రోగం మళ్లీ ప్రపంచాన్ని భయపెడుతోంది. ఇప్పటికే చాలా దేశాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. ఇదిలా ఉండగా మరో రోగం ప్రజలను భయాందోళనకు గురి చేస్తోంది. మనిషి మెదడుపై నేరుగా ప్రభావం చూపే నెగ్లెరియా ఫోవ్లేరి అనే వ్యాధి ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. అమిబా జాతికి చెందిన ఈ సూక్ష్మజీవి మనిషి మెదడును తినేస్తుంది. ప్రపంచంలోని పలు దేశాల్లో ఇప్పటికే ఈ కేసులు నమోదు కాగా తాజాగా తొలి మరణం సంభవించింది. దక్షిణ కొరియాలో ఈ వ్యాధితో బాధపడుతోన్న ఓ వ్యక్తి మరణించాడు. కొరియా డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ఏజెన్సీ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. థాయిలాండ్ నుంచి తిరిగి వచ్చిన 50యేళ్ల కొరియన్ వ్యక్తి ఈ వ్యాధితో బాధ పడుతున్నట్లు గుర్తిం చారు.



దక్షిణ కొరియాలో నమోదైన తొలి నెగ్లెరియా కేసు ఇదే. నాలుగు రోజుల పాటు థాయ్‌లాండ్‌లో ఉన్న తర్వాత ఆ వ్యక్తి డిసెంబర్ 10వ తేదీన కొరియాకు వచ్చాడని, ఆ మరుసటి రోజు ఆసుపత్రిలో చేరాడని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా, ఈ వ్యాధి తొలిసారి 1937లో అమెరికాలో వెలుగులోకి వచ్చింది. సాధారణంగా ఈ అమీబా మంచినీటి సరస్సులు, నదులు, కాలువల్లో నివసిస్తుంటాయి. ఆ నీటిని తాగిన సమయంలో అమీబా శరీరంలోకి ప్రవేశించి మెదడును చేరుకుంటుంది. మెదడును లక్ష్యంగా చేసుకొని ఈ అమీబా అటాక్ చేస్తుంది. ఈ వ్యాధి బారినపడిన వారిలో తొలుత తలనొప్పి, వికారం, వాంతులు వంటి ప్రారంభ లక్షణాలు కనిపిస్తాయి. తర్వాత క్రమేపి జ్వరం, వాంతులు, మెడ గట్టిగా మారడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. శుభ్రమైన నీటిని తాగాలని కొరియా డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ఏజెన్సీ సూచిస్తోంది. ఇదిలా ఉండగా, ఈ మహమ్మారికి సంబంధించిన కేసులు భారత్‌లోనూ నమోదయ్యాయి. అమెరికా, భారత్, థాయ్‌లాండ్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా 2018 నాటికి మొత్తం 381 కేసులు వెలుగులోకి వచ్చాయి. అమెరికాలో అత్యధికంగా 1962 నుంచి 2021 వరకు 154 కేసులు నమోదయ్యాయి. అయితే ఈ వ్యాధి బారినపడిన వారిలో మరణాల రేటు 97 శాతంగా ఉండడం భయాందోళన కలిగించే అంశంగా చెప్పొచ్చు.

### ఎఐఎడిఎంకె పార్టీ అంతర్గత వ్యవహారాల్లో

# బిజెపి జోక్యానికి తావు లేదు

**పార్టీ సమావేశంలో కె. పళనిస్వామి**

**చెన్నై, డిసెంబరు 27:** ఎఐఎడిఎంకె పార్టీ అంతర్గత వ్యవహారాల్లో బిజెపి జోక్యం చేసుకోలేదని పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె. పళనిస్వామి మంగళవారం అన్నారు. చెన్నైలోని ఎఐఎడిఎంకె పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, పార్టీ అధికార ప్రతినిధులు, పార్టీ జిల్లా కార్యదర్శులు, సీనియర్ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ మేరకు సూచించారు. పార్టీ ముఖ్యులతో ఈ సమావేశం దాదాపు గంటకుపైగా నిర్వహించారు. పార్టీపై పళనిస్వామి చేసిన పరిశీలన ఓ సూచన వంటిదని పార్టీ వగ్గాలు వెల్లడించాయి. ఎఐఎడిఎంకె పార్టీ జాతీయ పార్టీ బిజెపితో తనకు తానే దూరంగా ఉంటున్నదని మీడియాలో కథనాలు వచ్చిన దృష్ట్యా పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి పళనిస్వామి సూచన ప్రధాన్యత సంతరించుకున్నది. అంతేకాకుండా.. దాదాపు పది రోజుల క్రితం కడలూరులో జరిగిన నిరసన ప్రదర్శనలో సివి షణ్ముగం మాట్లాడుతూ డిఎంకె తన మిత్రపక్షాలను వదిలేసి బిజెపితో జత కడుతున్నదని అన్నారు. ఓ భారీ సదస్సు నిర్వహించే విషయమై పళనిస్వామి మాట్లాడుతూ.. పార్టీ సీనియర్ నాయకులతో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ప్రిసీడియం చైర్మన్ తమిళ్‌మాగన్ హుస్సేన్, పార్టీ సీనియర్ నాయకులు కె.పి.మునుస్వామి, నాథన్ ఆర్.విశ్వనాథన్, దిండిగల్ సి.శ్రీనివాసన్ మాట్లాడారు. అయితే ఈ సమావేశంలో ఇతర అంశాలతోపాటు 2024లో నిర్వహించనున్న లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధమవడం, బూత్‌స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం వీటితోపాటు సామాజిక మాధ్యమాల్లో క్రియాశీలకంగా ఉండాల్సిన ప్రాముఖ్యతపై కూడా చర్చించారు. సమావేశంలో జరిగిన చర్చల గురించి మాజీ మంత్రి, ఆర్గనైజేషన్ కార్యదర్శి డి. జయకుమార్ మీడియాకు వివరించారు. ఈ సమావేశంలో ఎఎంఎంకె ప్రధాన కార్యదర్శి టిటిబి దినకరన్, వి.కె.శశికళ, మాజీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి ఓ. పనీ ్నర్‌సెల్వం గురుంచి ఎటువంటి చర్చ జరగలేదన్నారు. ఇకపోతే.. ఎన్నికల్లో పొత్తు పెట్టుకొనే అంశం చర్చించడాని కి చాలా సమయముందని, తగిన సమయంలో పార్టీ వాటి గురించి నిర్ణయం తీసుకుంటుందని వారు అన్నారు.

# పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదాన్ని తరిమికొడతా

## పిఎం షెహబాజ్ షరీఫ్




**ఇస్లామాబాద్, డిసెంబరు 27:** పాకిస్తాన్ నుంచి ఉగ్రవాదాన్ని తరిమికొడతామని ఆ దేశ ప్రధాని షెహబాజ్‌షరీఫ్ ప్రకటించారు. పాక్‌లో ఇటీవల ఉగ్రదాడులు పెరిగిపోయిన నేపథ్యంలో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పాక్‌లోని డేరా ఇస్మాయిల్‌ఖాన్ జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదం పెరుగుతోందని, అతి త్వరలోనే దానిని పూర్తిగా అణచివేస్తామని షెహబాజ్ పేర్కొన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా దళాలు కలిసి పనిచేసి దానిని నిర్మూలిస్తాయన్నారు. దేశంలో ఉగ్రవాదం పరిస్థితిపై షరీఫ్ త్వరలో నేషనల్ సెక్యూరిటీ కమిటీ మీటింగ్‌కు పిలుపునిచ్చారు. బన్ను దాడి ఘటనతో తన హృదయం బద్దలైందన్నారు. ఈ కాంపౌండ్‌లోకి చొరబడిన ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయని చెప్పారు. దేశ ఆర్థిక పరిస్థితిపై షరీఫ్ మాట్లాడుతూ ఆర్థిక కష్టాల నుంచి దేశాన్ని బయటపడేయాలని ఫెడరల్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపెక్‌లో భాగంగా నిర్మించిన 50 కిలోమీటర్ల రోడ్డును, చష్మా హైడల్ పవర్ ప్రాజెక్టు వంటి వాటిని ప్రారంభించారు. మరోవైపు షరీఫ్ ప్రభుత్వంపై పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ తీవ్ర విమర్శలు చేశారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని పూర్తిగా నియంత్రించిందన్నారు. లాహోర్‌లోని జమాన్ పార్క్‌లో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తన హయాంలో దేశాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యాటక ప్రాంతంగా మార్చినట్లు ఇమ్రాన్ ప్రకటించారు.

## పడాలపుట్‌లో గ్రామసభ



**ముంచంగిపుట్టు, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా ముంచంగిపుట్ మండలం కీలగాడ గ్రామ పంచాయితీ పడాలపుట్ గ్రామంలో జగన్నన భూ రీసర్వే గ్రామపంచాయితీ సర్పంచ్ కె శివశంకర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ పైనుంచి వచ్చినటువంటి సర్వే అధి కారులను ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా ఏమైన ఇబ్బందులు ఉంటే వీఆర్వోకి సర్వేయర్‌కి, సర్పంచ్‌కి తెలియజేయాలన్నారు. ప్రతి రైతు ఆమోదంతోనే ఈ సర్వే జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులందరు వినియోగించుకోవాలని అన్నారు. గ్రామపంచాయితీ సర్వేయర్ నారా యణ విఆర్వో కేశవకుమారి వార్డు మెంబర్ కిరణ్ కుమార్ వాలంటీర్ కె మత్స్యరాజు కె ఉబ్బాన్నా డోంబు భాగవాన్ ఆనంద్ భాగాత్రం బాబూరావు క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

## క్రీస్తు దీవెనలే ఈ లోకానికి రక్ష


### క్రిస్మస్ వేడుకల్లో దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 27 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ దారెల గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా సర్పంచ్ పాండురంగస్వామి పాల్గొని మాట్లాడుతూ క్రీస్తును నమ్మిన వారు మంచి మార్గంలో నడుస్తారని, శాంతి సమాధానం క్రీస్తు ద్వారానే సాధ్యమని, ఈ లోకానికి రక్షించే దేవుడు యేసు క్రీస్తు ఒక్కడే అని, భూలోకంలో పాపం పెరిగినప్పుడు రెండో రాకడా వస్తుందని, ప్రతి మనిషి నీతి నిజాయితీతో బ్రతక గలిగినప్పుడే పర లోక రాజ్యానికి అర్హులని, అలాగే ప్రతి కుటుంబానికి క్రీస్తు దీవెనలు ఉండాలని క్రీస్తును వేడుకొంటున్నాని అన్నారు. సంఘ పెద్దలు స్థానిక సర్పంచ్ పాండురంగస్వామిని సన్మానించారు. చర్చ్ పాస్టర్ కే.అర్జున్, రత్నం అర్జున్, శాంతరావు పాస్టర్, సంఘ పెద్దలు ఈశ్వర్‌రావు, రామకృష్ణ రామన్న, రామదాసు, రాంబాబు పాల్గొన్నారు.

## గోవాడ సచివాలయం కార్యదర్శి మృతి



**చోడవరం, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

విధి నిర్వహణలో ఓ గ్రామ కార్యదర్శి మృతి చెందిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం గోవాడలో జరిగింది. గోవాడ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఎన్ జగన్నాధరావు యదా ప్రకారం మంగళవారం కూడా విధులకు హాజరయ్యారు. అయితే మధ్యాహ్నం రెండు గంటల సమయంలో చాతిలో నొప్పి రావడంతో చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో గ్రామ సర్పంచ్ సహచరు ఉద్యోగులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ గల వ్యక్తిగా అతనిని కొనియాడారు. ఈ సంఘటన దురదృష్టకరమంటూ పలువురు విచారణ చేశారు.

## త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ

**చోడవరం, డిసెంబర్ 27 ప్రభాతవార్త**



త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు పోస్టర్ను వైఎస్సార్సీపి పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ అనకాపల్లి జిల్లా వైఎస్ ఆర్సిపి పార్టీ అధ్యక్షులు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ ఆవిష్కరించారు. జనవరి 4,5,6 తేదీలలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు స్థానిక స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి దేవాలయంలో జరుగుతాయని తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాకు సత్యారావు, చోడవరం వైఎస్ఆర్సిపి మండల పార్టీ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ బాబు సంగీత పాఠశాల చైర్మన్ రాయవరపు నానాజీ వైస్ ప్రెసిడెంట్ పుల్లేటి సతీష్, వైస్ ఎంపీపీ పైన కుమారి ఈశ్వరరావు, అప్పారావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్లు జాబితా ఫిర్యాదులపై ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 18004256826

### జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్

**పాడేరు, డిసెంబర్ 27,ప్రభాతవార్త**

ఓటర్ల జాబితాపై సందేహ నివృత్తికి, ఫిర్యాదుల పరిష్కారానికి కలెక్టరేట్ ఎన్నికల విభాగంలో ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 18004256826ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు. ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చట మార్చటం తొలగించుట ఫోటో మార్పు, పోలింగ్ కేంద్రాల మార్పు, పోలింగ్ కేంద్రాల బదలాయింపు మొదలగు అంశాలకు సంబంధించి ఫారం 6,7,8లలో దరఖాస్తులు స్వీకరించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఆ దరఖాస్తులపై తీసుకున్న చర్యలు, వాటి పరిష్కారం, వాటి పరిశీలన ఏ స్థాయిలో ఉన్నదో తెలుసుకోవటానికి, ఎపిక్ కార్డుల వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 18004256826 నంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని కలెక్టర్ వివరించారు.

## 9వరోజు చేరుకున్నా రిలే నిరాహార దీక్ష

### రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలి -విద్యార్థి, మహిళ, కార్మిక, గిరిజన ప్రజా సంఘాలు డిమాండ్

**పాడేరు, డిసెంబర్27,ప్రభాతవార్త**



గిరిజన వ్యతిరేకమైన పాడేరు ఐటిడిఎ పీవో రోణంకి గోపాలకృష్ణను తక్షణమే సరెండర్ చేయాలని, ఐటీడీఏ వద్ద నిరాహార దీక్షలు తొమ్మిదవ రోజుకు చేరుకుంది. ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్, ప్రజాసంఘాల వేదిక కన్వీనర్ కె.రాధాకృష్ణ మీడియాతో మాట్లాడుతూ విద్యార్థి, మహిళ, కార్మిక, గిరిజన ప్రజా సంఘాలు చేస్తున్న నిరాహార దీక్షలను, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, రిలే నిరాహార దీక్షలు పాడేరు ఐటీడీఏ గేటు ఎదుట తొమ్మిదో రోజులు గా దీక్షలు చేస్తున్నప్పటికీ కనీసం రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దుర్మార్గమని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, విద్యార్థులను, గిరిజనుల మహిళలు, గిరిజన ఉద్యోగులు, గిరిజన ప్రజా ప్రతినిధులు పట్ల గౌరవం లేని పాడేరు ఐటీడీఏ పీఓను తక్షణమే సరెండర్ చేయాలని అన్నారు. ప్రజా సంఘాల వేదిక కో-కన్వీనర్ ముచ్చాల లక్ష్మణ్, ప్రసాద్, మహిళ సంఘం నాయ కురాలు కె.లతకుమారి, ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్నారావు, బత్తిరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖలో పౌర సేవలకు పరివాహన్ వెబ్‌సైట్ వినియోగించుకోండి

### జిల్లా రవాణా శాఖ అధికారి లీలాప్రసాద్


**పాడేరు, డిసెంబర్ 27,ప్రభాతవార్త**



రవాణా శాఖలో అందిస్తున్న పౌర సేవలు పొందటానికి పరివాహన్ వెబ్‌సైట్ వినియోగించుకోవాలని జిల్లా రవాణా అధికారి ఎస్.లీలా ప్రసాద్ తెలిపారు. ఇదివరకు ఉన్న హెచ్‌టిటిపిఎస్://సీఎఫ్‌ఎస్టి సిటిజెన్.ఏపీట్రాన్స్.ఓఆర్జీకి బదులుగా హెచ్‌టిటిపిఎస్:// పరివాహన్.జీఓవి.ఇన్ అనే వెబ్‌సైట్‌కు మైగ్రేట్ అయినందున, రవాణా శాఖ వినియోగదారులు గుర్తించి పౌరసేవలు, రుసుములు చెల్లింపులు, లావాదేవీలు నూతన వెబ్‌సైట్ ద్వారా చేసుకోవాలని జిల్లా రవాణా అధికారి వివరించారు. ద్విచక్ర వాహనం నాలుగు చక్రాల వాహనం లెర్నింగ్ లైసెన్స్ కోసం రూ.250లు, రెండింటికి అయితే రూ.410లు, ద్విచక్ర నాలుగు చక్రాల డ్రైవింగ్ లైసెన్స్ కోసం రూ.960లు రెండింటికి అయితే రూ.1260లు, డ్రైవింగ్ లైసెన్స్ ఎండార్స్‌మెంట్ కోసం రూ.1260లు, డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్‌కు రూ.660, గ్రేస్ పీరియడ్ తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ వరకు రూ.960లు, రిజిస్ట్రేషన్ రెన్యువల్‌కు వాహనాన్ని బట్టి రూ.835లు, రూ.6,535లు, ఫిట్నెస్ సర్టిఫికెట్‌కు వాహనాన్ని బట్టి రూ.620లు, రూ.1320లు, 15సం.ల తర్వాత ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసం వాహనాన్ని బట్టి రూ.1620లు, రూ.14,120లు, ఓనర్ షిప్ బదిలీకి వాహనాన్ని బట్టి రూ.525లు, రూ.2,800లుగా ఫీజులు నిర్ణయించినట్లు జిల్లా రవాణా శాఖ అధికారి వివరించారు. దీనికి అదనంగా ఆ సమయంలో ఉన్న ఇన్సూరెన్స్, పియుసి, గ్రీన్ ట్యాక్స్ ఉంటుందని, సకాలంలో కట్టని వినియోగదారులు అదనపు ఆలస్య రుసుం కూడా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

## ఘనంగా లక్ష్మీ గణపతి హెూమం

**చోడవరం డిసెంబర్ 27 ప్రభాతవార్త**



మార్గశిర బహుళ చవితి సంకట హర చతుర్థి సందర్భంగా మంగళవారం చోడవరం శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో సామూహిక లక్ష్మీ గణపతి హెూమం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో అర్చక బృందం ఈ హెూమాది కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణం లో గల అనేకమంది భక్తులు స్వామివారి దర్శించుకుని హెూమాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## క్రీస్తు జన్మదినం ప్రపంచ మానవాళికి శాంతి సందేశం



**జి.మాడుగుల, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

క్రీస్తు జన్మదినం ప్రపంచ మానవాళికి శాంతి సందేశం అని జి.మాడుగుల జెడ్పీటీసీ, వైస్సార్సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షురాలు మత్స్యరాసా వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పలు చర్చిలను ఆమె కేకేలను పంపిణీ చేశారు. ఆమె క్రిస్మస్ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. క్రీస్తు బోధనలను ప్రపంచ సంక్షేమానికి ఎన్నో ఉపయోగపడతాయి శాంతి నెలకొన్నాయని ఆమె అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మత్స్యరాసా బాలరాజు, మాజీ ఎంపీపీ వెంకట గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి తక్షణ సాయం అందజేత

**మాడుగుల డిసెంబరు 27 ప్రభాతవార్త**



వైఎస్ఆర్ బీమా పథకం కింద మృతుని కుటుంబానికి మంగళవారం తక్షణ సాయం గా రూ.10000లను అందజేశారు. మాడుగుల రెండో వార్డు గణేష్ కాలనీ చెందిన ఆదిన వెంకటరమణ ఈనెల 26న మృతి చెందడంతో అతను భార్య ఆదిన లక్ష్మికి తక్షణ సాయం కింద ఎంపీపీ వి.రామధర్మజ ఆధ్వర్యంలో సర్పంచ్ ఎడ్ల కళావతి పదివేల రూపాయలను అందజేశారు. రూ.90000 ఖాతాలో జమ అవుతుందని ఎంపీపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పీ విజయలక్ష్మి, పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి సిహెచ్ నాయుడు, ఆర్‌బికే చైర్మన్ కే శ్రీధర్, వైసీపీ నాయకులు వి గణేష్,వై హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాలకు బహిరంగ వేలం.. మరికొన్ని దుకాణాలకు వాయిదా



**చోడవరం డిసెంబరు 27 ప్రభాతవార్త**

చోడవరం ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న దేవాదాయ ధర్మాదాయశాఖ చెందిన హార్డింజ్ రెస్ట్ హౌస్ స్థలంలో దుకాణ సముదాయంలో నిర్మించి వ్యాపారులకు అద్దెకు ఇచ్చేందుకు మంగళవారం దుకాణ సముదాయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. గతంలో ఈ స్థలంలో కొందరు చిల్లర వ్యాపారాలు చిన్న చిన్న దుకాణాలు నిర్వహించుకునేవారు. అయితే ఈ స్థలాన్ని చదును చేసి 40 దుకాణాలతో ఒక సముదాయం నిర్మించాలని నిర్ణయించారు. దీంతో ఒక దుకాణానికి 20 నుంచి 25 రూపాయలు వరకు అద్దె నిర్ణయించే విధంగా పాటలు నిర్వహించారు. అయితే పన్నెండు దుకాణాలకు మాత్రమే పాట నిర్వహణ జరిగింది. మిగిలిన దుకాణాలకు మరో రోజు ఆటో నిర్వహిస్తామని దేవాదాయశాఖ కార్య నిర్వహణ అధికారి సత్యనారాయణమూర్తి చెప్పారు. మంగళవారం జరిగిన వేలంపాటలో 12 దుకాణాలకు 20 నుంచి 25 రూపాయల వరకు పాట జరిగిందని చెప్పారు. పాటలో పాల్గొన్నవారు ముందుగా 50 వేల రూపాయలు ప్రవేశం చెల్లించి పాట నిర్ణయించిన తర్వాత వారం పది రోజుల్లో ఒక్కో షాపుకి ప్రాధాన్యతను బట్టి ఐదు లక్షల రూపాయల వరకు ముందస్తు డిపాజిట్ స్వీకరిస్తున్నారు. అయితే ఇంత పెద్ద మొత్తం ముందస్తు డిపాజిట్ చెల్లించేందుకు వ్యాపారులు విముఖత చెప్పడం లేదు. అయితే ఈ మొత్తాన్ని నెలవారి అద్దెలలో మినహాయింపు జరుగుతుందని ఈవో చెప్పారు. అయితే గతంలో ఇక్కడ చిల్లర వ్యాపారాలు సాగించిన వారికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పిన మీదట మంగళవారం వారంతా వేలంపాట వద్దకు వచ్చి అధికారులను కోరగా, తగు చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు.

## విఆర్వో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రామునాయుడు

**మాడుగుల డిసెంబర్ 27 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా వీఆర్వోలు సంఘ ఉపాధ్యక్షుడిగా మాడుగుల మండలం విఆర్ఓగా పనిచేస్తున్న కాలింగ రామునాయుడు ఎన్నికయ్యారు. అనకాపల్లిలో జరిగిన జిల్లా విఆర్వోల సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్టు రామ్ నాయుడు చెప్పారు. మొత్తం 22 మంది సభ్యులు గల ఈ సంఘానికి అధ్యక్షునిగా సబ్బవరం మండలానికి చెందిన రావులమ్మపాలెం విఆర్ఓ సబ్బవరపు త్రినాధ్, రామకాశి, కార్యదర్శిగా అనకాపల్లి మండలానికి చెందిన వీఆర్వో అనంతరామయ్య ఎన్నికయ్యారనీ చెప్పారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా రామునాయుడు ఎన్నిక పట్ల మాడుగుల మండల వీఆర్వో సంఘ అధ్యక్షుడు మోసూరి వెంకట రామారావు కార్యదర్శి జాజి మొగ్గల సత్యనారాయణ సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## అల్లూరి జిల్లా పీఆర్‌టీయు నూతన కార్యవర్గం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నిక



**పాడేరు, డిసెంబర్27,ప్రభాతవార్త**

అల్లూరిశీతారామరాజు జిల్లా పిఆర్‌టియు నూతన కార్యవర్గం ఎన్నికలు పాడేరు గిరిజన ఉద్యోగుల సంఘ భవనంలో మంగళవారం జరిగాయి. జిల్లా పిఆర్‌టియు నూతన అధ్యక్షులుగా యువి గిరి(చింతపల్లి) జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్.అప్పలరాజు (డుంబ్రిగూడ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు రాష్ట్ర పిఆర్‌టియు ఆడిట్ కమిటీ కన్వీనర్ డి గోపీనాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే దేవుళ్ళ నాయుడు సమక్షంలో జరిగాయి. ఈ సందర్భంగా పిఆర్టియు రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ డిజి నాథ్ మాట్లాడుతూ కోర్టు తీర్పు అనంతరం బదిలీలు పారదర్శకంగా అందరికీ న్యాయం జరిగేటట్లు, సిపిఎస్ రద్దు చేయాలని పెండింగ్‌లో ఉన్న డిఏలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.మురళీమోహన్, ఏ.పోతు రాజు, మధు, సత్యరావు, పిఆర్టియు సభ్యులు పాల్గొన్నారు.

## వాకింగ్ ట్రాక్ నిర్మాణం కోసమే చెరువు అభివృద్ధి

**యలమంచిలి, డిసెంబర్ 27 ప్రభాతవార్త**




పట్టణ ప్రజల సౌలభ్యం కోసం ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా స్థానిక యూ.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు) ప్రధాన రహదారి పక్కన గల సన్యాసమ్మ చెరువు వద్ద వాకింగ్ ట్రాక్ నిర్మాణానికై భూమి పూజ చేసిన విషయం విదితమే. భూమి పూజ అనంతరం మున్సిపల్ అధికారులు, పాలక వర్గం వారి పర్యవేక్షణలో గత మూడు రోజుల నుంచి చెరువులో పేరుకుపోయిన సిల్టు తీస్తూ చెరువుకు చుట్టూ ట్రాక్ నిర్మాణం కోసం చదును చేయిస్తున్నారు. ఎట్టకేలకు పట్టణంలో చెరువుల అభివృద్ధితో పాటుగా ప్రజలకు సాయంత్రం సమయాలలో సేద తీరుటకు, పని ఒత్తిడి నుంచి విశ్రాంతి కోసం పిల్లలతో బయటకు వచ్చి ఆహ్లాదకరమైన వాతావరణంలో గడుపుటకు ఇదొక మంచి ప్రదేశంగా భావించవచ్చు. ఈ సందర్భంగా వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలించిన కమీషనర్ టి.కృష్ణవేణి మాట్లాడుతూ చెరువులను కప్పడం తమ ఉద్దేశ్యం కాదని, పట్టణంలో గల చెరువులలో పెరులుపోయిన సిల్టు తొలగించి సుందరంగా తీర్చిదిద్ది పట్టణ ప్రజలకు అందించడమే ముఖ్య ఉద్దేశ్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.

## వాహనాల బహిరంగ వేలం

**యలమంచిలి, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో యలమంచిలి స్టేషన్ ఆవరణలో ఈనెల 29న ఉదయం 10గం.కు డ్యూటీ కమిషనర్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విశాఖపట్నం ఆదేశాలు ప్రకారం అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ అనకాపల్లి ఆధ్వర్యంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ యలమంచిలి నందు నాటు సారా అక్రమ మద్యం కేసుల్లో పట్టుబడిన 5 వాహనాలను బహిరంగ వేలం వేయబడునని, కావున ఆసక్తి కలిగిన వ్యక్తులు వేలంపాటలో పాల్గొనదలిచినవారు ఈనెల 28వ తారీకు సాయంత్రం ఐదు గంటల లోపు రూ.3వేలు చెల్లించి పేరు నమోదు చేయించుకోవాలని యలమంచిలి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్స్పెక్టర్ జనార్దన్ రావు తెలిపారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎంపిపి గోవింద్



**యలమంచిలి, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

మండలంలో పులపర్తి, పేట బయ్యవరం, ఏటికొప్పాక గ్రామాలలో మంగళవారం స్థానిక ఎంపిపి గోవింద్ చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బైజ్యూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి బోదెపు గోవింద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యకు పెద్ద పీట వేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి రాము, సర్పంచ్‌లు జి.శివ, ఎమ్.రాజు, వి.గాంధీ, ఎంపిటిసి సోమేశ్వరరావు, అచ్చినాయుడు, వాసు, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హాకీ పోటీలలో పాల్గొనున్న జిల్లా టీమ్

**యలమంచిలి, డిసెంబర్ 27 ప్రభాతవార్త**



విశాఖపట్నం హాకీ ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో ఈ నెల 28 నుండి 30 వరకు జరుగనున్న 12వ హాకీ ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల సబ్ జూనియర్ మెన్ పోటీలలో మొట్టమెదటి సారిగా అనకాపల్లి జిల్లా నుండి హాకీ జట్టు పాల్గొంటుందని మంగళవారం జిల్లా హాకీ అసోసియేషన్ అడ్ హాక్ కమిటీ కోఆర్డినేటర్ కొఠారు నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో పాల్గొనబోతున్న క్రీడాకారులకు టీ షర్ట్స్, యూనిఫామ్స్‌ని స్థానిక రామవర నర్సింగ్ హెూమ్ చీఫ్ డాక్టర్ మెహతాజీ చేతుల మీదగా అందజేశారు. మొదటిసారిగా అనకాపల్లి జిల్లా పేరు మీద ఆడుతున్న టీం కుశుభాకాంక్షలు పోటీలలో గెలుపొందాలని ఆకాంక్షించారు. అనకాపల్లి జిల్లా హాకీ జట్టుకు మేనేజర్‌గా పందిరి శివ, కడప జిల్లా పులివెందులలో ఖేలో ఇండియా అకాడమీలో కోచ్‌గా చేస్తున్న యలమంచిలి సీనియర్ క్రీడాకారులు రవి ఈ జట్టుకు కోచ్‌గా వ్యవహరించనున్నారన్నారు.

## 30న పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో ఉచిత మెగా వైద్యశిబిరం

**పాడేరు, డిసెంబర్27,ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జనసేనపార్టీ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో అనిల్ నీరుకొండ హాస్పిటల్ సౌజన్యంతో ఈ నెల 30న (శుక్రవారం) పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రక్కన ఉన్న జన సేనపార్టీ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించను న్నామని జనసేన అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ డా.వంపూరి గంగులయ్య పేర్కొన్నారు. ఈ వైద్యశిబిరానికి సాధారణ వైద్యవిభాగం ఎముకలు కీళ్ల వైద్యవిభాగం, చిన్నపిల్లల వైద్య విభాగం, కంటి వైద్యవిభాగం, సాధారణ శస్త్ర చికిత్స, మహిళ గైనకాలజీ స్పెషలిస్ట్ ఈ ఉచిత వైద్యశిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించనున్నారని గంగులయ్య తెలిపారు. వైద్యశిబిరానికి వచ్చిన రోగులకు తనిఖీలు చేసి బీపీ, షుగర్, టెస్టులు చేసి ఉచితంగా మందులు ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. అలాగే ఈ వైద్యశిబిరంలో శస్త్రచికిత్సలు కోసం గుర్తించిన పేసేంట్స్ కోసం మరుసటి రోజున ఉచితంగా బస్ సౌకర్యం కల్పించి అనిల్ నీరు కొండ హాస్పిటల్ అడ్మిట్ అయిన పేసేంట్స్ కోసం అవసరమైన టెస్టులు, స్కానింగ్లు, ఎక్స్‌రేలు చేసి ఉచితంగా శస్త్రచికిత్సలు చేసి తిరిగి వారిగ్రామంలో బస్‌లలో డ్రాప్ చేయడం జరుగుతుంద న్నారు. అలాగే ఈ మెగా వైద్యశిబిరానికి వచ్చిన పేసేంట్స్ కోసం భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరం 30వ తేదీ ఉదయం 10గం.ల నుంచి ప్రారంభం అయి సాయంత్రం 4గం.ల వరకు జనసేన పార్టీ కార్యాలయంలో జరగ నుందని ఈ మెగా వైద్య శిబిరాన్ని సద్వియోగం చేసుకోవాలని డా.గంగులయ్య పిలుపు నిచ్చారు.

## విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

**భీమునిపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**



స్థానిక పండిట్ నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ కంటెంట్ అప్లోడ్ చేసిన టాబ్స్‌ను విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంటా అప్పలకొండ మూడో డివిజన్ కార్పొరేటర్ హాజరు అయ్యారు. ప్రధానవక్తలుగా మైలపల్లి షణ్ముఖరావు మూడవ డివిజన్ వైఎస్ఆర్సిపి ఇన్‌చార్జి, అక్రమాన్న రామ్ నాయుడు ఏపీసీఎస్ చైర్మన్, విశాఖ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసి డెంట్ హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని తిరుమల శ్రీదేవి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా స్కూల్ కమిటీ చైర్ పర్సన్ ఈశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని చదువులో ముందుకు సాగాలని తెలియచెప్పారు. మైలపల్లి షణ్ముఖరావు, అక్రమాన్ని అప్పలనాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా ర్థులకు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నారని నాడు నేడు కార్యక్రమం ద్వారా మంచి స్కూల్స్‌ను టాయిలెట్ ఫెసిలిటీసు అలాగే వాటర్ కోసం ఆర్ఓ ప్లాంట్స్‌ను ఇవ్వడం జరిగిందని ప్రతి విద్యార్థి ఉన్నత స్థితికి చేరుకోవాలంటే అవసరమైన మౌళిక వసతులు కల్పించడం ద్వారా విద్యార్థులు ఎంతో పురోభివృద్ధి సాధించి దేశం గర్వించదగ్గ పౌరులుగా తీర్చిదిద్దబడాలంటే విద్యార్థులకు విద్యార్థి దశలోనే అన్ని వసతులతో కూడిన విద్యను అందించినప్పుడు సమాజానికి అవసరమైన డాక్టర్స్ గానీ, లాయర్స్ గాని, రాజకీయ నాయకులు గానీ, ఇంజనీర్స్ గాని తయారవుతారని చెప్పారు. అంతేకాకుండా రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్న సమాజంలో టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో విద్యార్థులు కూడా ముందుకు సాగాలన్న సదుద్దేశంతో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్స్‌ను అందించడం యొక్క ముఖ్య ఉద్దేశమని తద్వారా ప్రపంచ జ్ఞానాన్ని క్లాస్ రూమ్ లోనే అందిపుచ్చుకోవచ్చని తెలియచెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నారని మరీ ప్రత్యేకంగా విద్యార్థుల ఉన్నత స్థితికి ఎంతో కృషి చేస్తున్నారని ప్రతి ఒక్క విద్యార్థి తమ యొక్క భవిష్యత్తుకు మంచి పునాదులు వేయ డంలో ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగిం చుకుని గౌరవప్రదంగా మెలగాలని తెలియచెప్పారు. ముఖ్య అతిది గంట అప్పలకొండ మాట్లా డుతూ బాయ్ జ్యూస్ కంటెంట్ చాలా ఖర్చుతో కూడుకున్నదని అలాంటిది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా అందించడం మనందరం గర్వించదగ్గ విషయమని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని అందుకు ఉపాధ్యా యులు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తుకు మంచి బాట వేయాలంటే టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు 8 తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## 29న వాహనాల బహిరంగ వేలం

**భీమునిపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

స్థానిక ఎస్.ఇ.బి. స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన 5 ద్విచక్రవాహనాలు, 02 ఆటోలు, ఒక కారు మొత్తం 8 వాహనాలను 29న గురువారం సాయంత్రం 4గం.కు భీమునిపట్నం ఎస్.ఇ.బి.స్టేషన్ ఆవరణలో, అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యంలో బహిరంగ వేలం వేయబడునని తెలిపారు. కావున బహిరంగ వేలంలో పాల్గొనేవారు ముందుగా ధరావతు చెల్లించి వేలంలో పాల్గొనవలసందిగా కోరుచున్నారు. ఈ వేలంలో హెచ్చు పాట దారుడు పాటలో పాడిన సొమ్ము, 18% జీఎస్టీ కలిపి వెంటనే చెల్లించవలెనని ఇన్‌స్పెక్టర్, ఎస్.ఇ.బి. స్టేషన్, భీమునిపట్నం తెలిపారు.

## చిత్రలేఖనం పోటీలలో విజేతలకు అభినందనలు

**భీమునిపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**



సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ గవర్న మెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి, అవగాహనపై ఏర్పా టు చేసిన ఎగ్జిబిషన్ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో ప్రభుత్వం జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నంలో చదువుతున్న చాత్రోపాధ్యాయులు ప్రథమ (ఎస్.కె. లతీఫా), ద్వితీయ (పి.స్వప్నదుర్గ), తృతీయ (పి.పవిత్ర) స్థానంలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా డైట్ కళాశాల ప్రిన్సిపాల్ యు.మాణిక్యంనాయుడు విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జి.నాగేశ్వరరావు, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగాదేవి మహెూత్సవం

**భీమునిపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**



స్థానిక బోయ వీధి గ్రామంలో గంగాదేవి మహెూత్సవం సందర్భంగా తెడ్డు రామదాసు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళల యావన్మందితో సముద్రం వద్దకు వెళ్లి గంగమ్మ తల్లికి పాలు పొంగించి పూజలు చేసి సముద్రంలో అర్పించడం జరిగింది. కుటుంబ పెద్దయినటువంటి తెడ్డు నాగతాత, తెడ్డు అప్పన్న, తెడ్డు రామదాసు, తెడ్డు సింహాద్రి కుటుంబ సభ్యులతో పాటు ఆడపడుచులు గ్రామంలో మహిళలు యావన్మంది పాల్గొనారు.

## పంట నీరు ప్రణాళికపై అవగాహనా సదస్సు

**ఆనందపురం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**



పంటలకు సాగునీరు ఆధారంగా పంటలు వేసుకున్నట్లయితే అధిక దిగుబడులు సాధించ వచ్చునని భూగర్భ జలవనరుల శాఖ జిల్లా అధికారి డి.లక్ష్మణరావు పేర్కొన్నారు. మంగళవారం ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ సమీకృత సాగునీరు వ్యవసాయ పరివర్తన పథకంలో భాగంగా ఆయకట్టు రైతులకు భూగర్భ జలవనరుల శాఖ వారు శారద వాలి డెవలప్మెంట్ సమితి సమన్వయంతో పంట నీరు ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నీరు ప్రణాళిక ప్రతి ఏడాది ఖరీఫ్ పంట పూర్తికాగానే రబీ పంటలు ప్రారంభ సమయంలో నీటి ప్రణాళికలు తయారు చేసు కోవాలన్నారు. పంటల ప్రణాళికలు ఏవిధంగా తయారు చేసుకోవాలో రైతులకు శిక్షణ ఇచ్చారు. అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రమేష్ బాబు మాట్లాడుతూ రబీ పంటల ప్రణాళిక ప్రకారం ఏయే పంటలకు సరిపడా నీరు లభ్యమవుతుందో ముందుగా ప్రణాళికలు వేసుకోవాలన్నారు. భాస్కర దేవ్ మాట్లాడుతూ ఆరుతడి పంటలు వాణిజ్య పంటలు కూరగాయలు వేసుకొని ఆర్థికంగా అభి వృద్ధి చెందాలన్నారు. రైతులకు సూచించారు. జలవనరుల శాఖ అసిస్టెం ట్ ఇంజనీర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పథకానికి ప్రపంచ బ్యాంకు సహకారంతో చింతల చెరువు పనులు చ్నున్న పనుల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఏ.ఈ రమణమూర్తి అధికారి హార్టికల్చర్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్, గ్రామ సచివాలయం సిబ్బంది, వ్యవసాయ అధికారి ఆయకట్టు రైతులు గ్రామ పెద్దలు, శారదావాలి డెవలప్మెంట్ సమితి సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం 28 డిసెంబర్ 2022


## నర్సీపట్నంలో సీఎం పర్యటన వాయిదా



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఈనెల 28న (బుధవారం) నర్సీపట్నంలో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన వాయిదా పడినట్టు వైసీపీ పార్టీ వర్గాలు తెలిపారు. ముఖ్యమంత్రికి బుధవారం ఢిల్లీ పర్యటన ఖరారు అయిన నేపధ్యంలో నర్సీపట్నం 30న (శుక్రవారం) రానున్నట్లు వెల్లడించారు. సుమారు రూ.1000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి నర్సీపట్నం వస్తున్నారు.

## 5జీ సేవలు రాష్ట్రం నలుమూలలా విస్తరించాలి

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

రిలయన్స్ సంస్థ 6500 కోట్ల భారీ పెట్టుబడితో విశాఖ, విజయవాడ, గుంటూరు, తిరుమల ప్రాం తాల్లో జియో నెట్ వర్క్ 5జీ సేవలు ప్రారం భించడం రాష్ట్రంపై ఆ సంస్థకున్న నిబద్ధతను తెలియజేస్తుందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా మంగళవారం పలు అంశాలు వెల్లడించారు. 5జీ సేవలు రాష్ట్ర నలు మూలలా విస్తరింప చేయాలని రిలయన్స్ సంస్థను కోరుతున్నానని, అలాగే ఇతర టెలికాం ఆపరేటర్లు ఏపీలో ప్రారంభమైన 5జీ విప్లవంలో భాగస్వాములు కావాలని కోరారు. పరవాడ ఫార్మా సిటీ ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, మిగతా11లో

## యలమంచిలి నియోజకవర్గంలో వైసీపీ నాయకుల సమన్వయ భేటీ

### యలమంచిలి ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి రొంగలి



విశాఖపట్నం డిసెంబర్ 27, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకుల సమన్వయ భేటీ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపీ యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, ఎమ్మెల్యే యువి రమణమూర్తి, గవర కార్పొరేషన్ చైర్మన్, గాజువాక నియోజకవర్గం పరిశీలకులు బొడ్డేటి ప్రసాద్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో యలమంచిలి నియోజకవర్గంలో ప్రతిపక్షాలు గాని స్వపక్షంలో గాని వార్తాపత్రికలు గానీ టీవీ ఛానల్స్ గాని, నియోజకవర్గంలో తారతమ్యాలు ఉన్నాయని, వర్గ విభేదాలు ఉన్నాయని వార్తలు రావడం జరుగుతుందని ఈ సమావేశంలో రొంగలి జగన్నాథం మాట్లాడుతూ తారతమ్యాలు గాని, వర్గ విభేదాలు గానీ, లేవని ఏవైనా చిన్నచిన్న సమస్యలు ఉంటే అవన్నీ నేటితో తొలగిపోయాయని అందరూ కలసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కలలు కన్నట్టు 175కి 175 సీట్లు ఎమ్మెల్యేలు గెలిపించడంలో మొట్టమొదటిగా యలమంచిలి నియోజకవర్గం ఉంటుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలని రొంగలి జగన్నాధం వారందరినీ సమన్వయపరిచి అందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి ఎటువంటి వర్గ విభేధాలు లేకుండా చేయడం జరిగింది. అంతేకాకుండా ఇంకేమైనా చిన్నచిన్న సమస్యలు ఉంటే నియోజకవర్గం మొత్తం తిరిగి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు మాట్లాడుతూ చిన్న చిన్న మనస్పర్థలు, గొడవలు, వర్గ విభేదాలు గాని ఉండేవని అవన్నీ నేటితో తొలగిపోయాయని ఇప్పుడు మా మధ్య ఎటువంటి పొరపత్యాలు గాని తారతమ్యాలు గాని లేవని ఇకపై అందరూ కలిసికట్టుగా పని చేస్తామని, ఇక నుంచి అందరూ కలిసి వైయస్ జగన్మోహన్‌రెడ్డి వర్గం కింద పనిచేస్తామని 2024లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయడానికి పనిచేస్తామని మిగతా11లో

## వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 5జి సేవలు

### బీచ్ ఐటి డెస్టినీగా విశాఖపట్నం-స్టార్టప్‌కు ప్రభుత్వ మరింత ప్రోత్సాహం -పింటెక్ ఇన్నోవేషన్ చాలెంజస్ 2022 సమావేశంలో మంత్రి అమర్నాథ్ వెల్లడి



విశాఖపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 5జి సేవలు అందుబాటులోకి వస్తాయని, గిరిజన ప్రాంతాలకు కూడా ఈ సౌలభ్యం లభిస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ఫింటెక్ ఇన్నోవేషన్ ఛాలెంజస్-2022 సమావేశం ఋషికొండ ఐటీసెజ్‌లో మంగళవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం కొత్తపుంతలు తొక్కుతుందని అన్నారు. వివిధ సమస్యలకు పరిష్కారం కనుగొనడంలో యువత సఫలీకృతులు అవుతున్నారని అన్నారు. సాంకేతికంగా ప్రభుత్వం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను కూడా వీరు పరిష్కార మార్గాలను కనుగొన్నారని మంత్రి చెబుతూ, స్టార్టప్‌ల ద్వారానే చాలా సమస్యలకు పరిష్కార మార్గాలు చూపించారని ఇందులోంచి ఉద్భవించిన ఫ్లిప్‌కార్ట్, బైజూస్, స్విగ్గి, పేటీఎం అని మంత్రి అమర్‌నాథ్ అన్నారు. ఈ యాప్‌లు మనదైనందిన జీవితంలో ఒక భాగం అయిపోయాయని ఆయన అన్నారు. ప్రభుత్వ శాఖలు ఎదుర్కొంటున్న అనేక సాంకేతిక సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడంతోపాటు, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రభుత్వానికి అందించే విధంగా ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ కృషి చేసిందని మంత్రి అమర్‌నాథ్ వివరించారు. ఫింటెక్ ఇన్నోవేషన్ నేషనల్ ఓపెన్ ఇన్నోవేషన్ చాలెంజ్ కోసం ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ



పిలుపుమేరకు ఈ పోటీల్లో పాల్గొనేందుకు 38 స్టార్టప్‌లను ఎంపిక చేశారని ఇందులో 16 స్టార్టప్‌లు ప్రతిభ పాటవాలు చూపి విజయం సాధించాయని, ఇందులో విజయం సాధించిన వారితో పాటు, పాల్గొన్న వారికి కూడా మంత్రి అభినందనలు తెలియజేశారు. ఈ పోటీల వలన యువతలో అంతర్లీనంగా ఉన్న మేధస్సు, బహిర్గతమైందని కొనియాడారు. అలాగే విజేతలుగా నిలిచిన స్టార్టప్ కంపెనీలకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి అమర్‌నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖలో ఐటీ పరిశ్రమలకు బీజం వేశారని అది ఇప్పుడు మహావృక్షమై వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. ఇప్పటికే పెద్ద పెద్ద ఐటీ పరిశ్రమలు విశాఖకు తరలిరావడానికి సిద్ధంగా ఉన్నాయని ఇన్ఫోసిస్ కంపెనీకూడా ఒకటి, రెండు నెలల్లో విశాఖ నుంచి కార్యకలాపాలు ప్రారంభించడం ఉందని ఆయన చెప్పారు. పారిశ్రామిక, మిగతా11లో

## ఏయూలో గ్రామీణ స్వయం సేవక సంఘాల చేనేత హస్తకళలు ప్రదర్శన





11లో

## ఎస్ఈజెడ్ ఫార్మా సిటీలోని లారెన్స్ ఫార్మా యూనిట్‌లో ప్రమాదం

### కేజీహెచ్ వద్ద ఆర్తనాదాలు- ఫార్మా సిటీలో వరస ప్రమాదాలు





విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

పరవాడ ఎస్ఈజెడ్ ఫార్మా సిటీలోని లారెన్స్ ఫార్మా యూనిట్ -3లో సోమవారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదం ఐదు కుటుంబాల్లో అంతులేని వ్యధ నింపింది. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా మిగతా11లో

## అవినీతి రహిత పాలన అందాలనే లక్ష్యంతో శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

### విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు



విశాఖపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాల విషయంలో ప్రజలకు అవినీతి రహిత పాలన అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు అన్నారు. ఈమేరకు మాధవధార మాధవస్వామి కళ్యాణ మండపంలో మంగళవారం మధ్యాహ్నం నిర్వహించిన సచివాలయం కన్వీనర్‌ల పరిచయ వేదిక కార్యక్రమంలో కెకె రాజు పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలో 46,47, 48,49,50,51,53,54 వార్డులకు సంబంధించి ఆయా వార్డులకు నూతనంగా ఎంపిక చేసిన సచివాలయ కన్వీనర్‌లను సచివాలయ సిబ్బందితో పాటుగా వాలంటీర్‌లకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ అవినీతి రహిత పాలన ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు చేయూతనిచ్చే విధంగా అనేక సంక్షేమ పథకం అమలు చేస్తూ ఆయా పథకాల అమలు తీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలనే ఉద్దేశ్యంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి రూపకల్పన చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలకు సంబంధించి నేరుగా పర్యవేక్షించే విధంగా సచివాలయ కన్వీనర్‌లను నియమించినట్టు వెల్లడించారు. ప్రజల శ్రేయస్సుకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ ఫలాలు, సేవలు ప్రతి గడపకు చేరాలని ఆకాంక్షించారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి 17 వార్డులకు సంబంధించి 87 సచివాలయాలు ఉన్నాయని ఆయా సచివాలయాలకు 260 మంది కన్వీనర్‌లను వారి అభీష్టం మేరకు ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. అదేవిధంగా జనవరి 5వ తేది నుంచి 20వ తేదీ వరకు మిగతా11లో

## చెత్తపన్ను వసూళ్లలో సెక్రటరీల భోజ్యం...!

### పారదర్శక వసూళ్లకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్, ప్రత్యేక సర్వే పారిశుధ్య నిర్వహణపై మూడు ప్రత్యేక స్క్వాడ్‌లు

### జీవీఎంసీ వార్షిక నివేదిక వినిపించిన మేయర్

### వచ్చే ఏడాది మరింత ముందుకు : కమిషనర్



విశాఖపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

చెత్త పన్ను వసూళ్లలో వార్డు సచివాలయాల కార్యదర్శులు రాజ్య మేలుతున్నారు. పన్ను వసూలు చేసి రెమిటెన్స్ చేయకుండా సొంతానికి వాడుకుంటున్నారు. ఇప్పటి వరకూ సుమారు రూ.6లక్షల వరకు సొమ్ము పక్కదారి పట్టింది. ఇది కేవలం ఉదాహరణ మాత్రమే లెక్కలోకి రాని సొమ్ము మరెంతో... ఈ విషయాన్ని సాక్ష్యాత్తూ జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు మీడియా వేదికగా వెల్లడించారు. అంతే కాకుండా ఈ ఏడాది రెవెన్యూ లక్ష్య సాధనలో భాగంగా రూ.383 కోట్లు టార్గెట్ (బకాయిలతో కలిపి) ఇప్పటి వరకు సుమారు రూ.228కోట్లు వసూలైందని, గతేడాదితో పోల్చితే 60 నుంచి 70 శాతం వరకు మెరుగుతదల కనిపించిందని కమిషనర్ స్పష్టం చేశారు. మొండి బకాయిలు రూ.100 కోట్ల వరకు ఉంటే అందులో రూ.30 కోట్ల వరకూ వసూలు చేశామని చెప్పుకొచ్చారు. అదే విధంగా యూజీడీ సమస్యల మిగతా11లో

## ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో అవంతి



11లో

భీమునిపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

భీమిలీ ఎగువపేటలో ఏఆర్పటు చేసిన ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పలు రకాలైన స్టాల్స్‌లను ప్రారంభోత్సవం చేసి వాటిని పరిశీలించి అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న ఈ ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సం పూర్తి అయిన సందర్భంగా నిర్వహించడం జరుగుతుందని దీని ముఖ్య ఉద్దేశ్యం దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచన ఒకటే దేశంలో ప్రతీ పేదవాడు బాగుండాలని దేశం కూడా ప్రపంచ దేశాలతో పాటు పోటీ పడి ముందుకు సాగి అభివృద్ధి పథంలో అగ్రగామిగా ఉండాలని ఈ దేశం మనది ఈ రాష్ట్రం మనది ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతీ పైసా మనకోసమే కరోనా సమయంలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన ప్రజల పక్షపాతి అని ఒకరు దేశం మరొకరు రాష్ట్రం బాగుపడాలని కోరుకునే నాయకులని ఈ ఆజాద్ కా మిగతా11లో

## పద్మనాభంలో రూ.46లక్షల నిధులతో సామాజిక భవన నిర్మాణానికి భీమిలీ ఎమ్మెల్యే శంకుస్థాన



9లో

## ప్రతీ పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది



11లో

## జాతీయ స్థాయిలో రాణిస్తున్న నగర విద్యార్థులు

### - విద్యార్థులకు మార్గదర్శకం అందిస్తున్న ఏయూ ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ -విద్యార్థులను అభినందించిన ఏయూ వీసీ ప్రసాదరెడ్డి



విశాఖపట్నం , డిసెంబర్ 27, ప్రభాతవార్త

జాతీయ స్థాయిలో నగరానికి చెందిన చిన్నారులు రాణిస్తున్నారు. రేసవానిపాలెంలోని శ్రీశారదా విద్యాలయంకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో మూడు పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి వెల్లడించారు. నీతి ఆయోగ్ ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకుంటూ శ్రీ శారద విద్యానిలయం విద్యార్థులు మూడు జాతీయస్థాయి సాంకేతిక పోటీలకు అర్హత సాధించినట్టు తెలిపారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ మిగతా11లో

## స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ప్రజా ఉద్యమం కావాలి



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

కేంద్ర బిజేపి ప్రభుత్వం నుంచి స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకునేందుకు జరుగుతున్న ఉద్యమం ప్రజా ఉద్యమం కావాలని సీపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు పిలుపునిచ్చారు. అశేష త్యాగాలతో సాదించబడిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రజల సంపద దీనిని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం పూనుకుంది దీనికి వ్యతిరేకంగా గత రెండు సంవత్సరాలుగా స్టీల్‌ప్లాంట్ కార్మికులు, విశాఖ కార్మికులు ప్రజా సంఘాలు చేస్తున్న పోరాటలు అభినందనీయమని పోరాడే శక్తులకు ఆదర్శమని బాబూరావు కొనియాడారు. అయినా మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు ప్లాంటును దోచిపెట్టడానికి పావులు కదుపుతోంది. ప్రజల ఆస్థి అయినా ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా తన అనుయాయులైన కార్పొరేట్లకు కట్టబెట్టడమే దాని విధానం పార్లమెంట్‌లో రాజకీయాలకు అతీతంగా రాజకీయ పార్టీలన్ని బిజెపిని నిలదీయాలి ప్లాంట్ అమ్మకాన్ని నిలువరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్లాంట్ రక్షణకు జరుగుతున్న పోరాటం ప్రజా ఉద్యమంగా మలచాలి, ఇందుకు సిపిఎం పార్టీ శ్రేణులు కార్మిక, ప్రజా సంఘాల పోరాటానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రజలను భాగస్వాములను చేయాలని కోరారు.

## లారస్ ఫార్మా కంపెనీలో ప్రమాదంపై మంత్రి అమర్నాథ్ దిగ్భ్రాంతి

### ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు చొప్పున పరిహారం



విశాఖపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

పరవాడలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మసిటీలో లారస్ ఫార్మా కంపెనీలో సోమవారం జరిగిన ప్రమాదంపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు కార్మికులు మరణించగా, మరొక కార్మికునికి తీవ్రంగా గాయమై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద వివరాలను తెలుసుకున్న మిగతా11లో

## సీఎంకు వినతిపత్రాలు ఇచ్చే హక్కులేదా

మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు



వార్త 11లో

## అశ్వవాహనంపై స్వామివారి తిరువీధి సేవ



**నక్కపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

నక్కపల్లి మండలం ఉపమాక క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం అశ్వ వాహనంపై స్వామివారి తిరువీదిసేవ ఘనంగా జరిగింది. ఉభయ దేవేరులతోఉన్న స్వామివారు అశ్వవాహనంపైన గోదాదేవి అమ్మవారు పల్లకీలోనూ మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయంలో తిరుప్పావై 12వ రోజు కనైత్తుళం కత్తిరుమై పాశురం విన్నపంచేసారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అంతకుముందు ఆలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు నిత్యహోమాలు నిర్వహించారు. ఇందులో ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు, నండూరివెంకట రాజగోపాలాచార్యులు, శివాలయంచైర్మన్ చెరుకూరివెంకటేశ్వరరావు, సిద్ధాంతి గోర్స అప్పలాచారి, సిద్దాబత్తులకృష్ణ, గురుభవానీ దవరసింగురాంబాబు, శ్రీవారిసేవకులు తాడేలురవి, వెలగారాజేష్, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.




## సత్యవరం గ్రామంలో ఉచిత వైద్యశిబిరం

**పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఎయిడ్సు కంట్రోల్ సొసైటీ అలాగే జిల్లా ఎయిడ్సు నియంత్రణసంస్థ ఆదేశాలమేరకు లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో పాయకరావుపేట మండలం సత్యవరంగ్రామంలో మంగళవారం ఉచితవైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ద్వారా 150మంది అవ సరార్డులకు వైద్యాదికారులు వైద్యపరీక్షలు నిర్వహించి తగిన విధంగా మందులు అందజేశారు. ఈ కార్య క్రమంలో మెఢికల్ ఆఫీసర్ స్వరాజ్యం, సర్పంచ్ సఖిలేటిరాము, హెల్తుసూఫర్వైజర్ శ్రీనివాసరావు, ఏఎన్ఎం లక్ష్మిదుర్గ, తులసవైద్యసిబ్బంది, జిల్లారిసోర్సు పర్సన్ ఎస్‌గోవిందు, లింక్‌వర్కర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## పరశురామావతారంలో శ్రీపాండురంగడు

**పాయకరావుపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

పాయకరావుపేట శ్రీరాధారుక్మిణీసమేత శ్రీపాండురంగదేవస్థానంలో ధనుర్మాస వ్రతమహోత్సవాలను పురస్కరించుకుని స్వామి దశావతారాలలో భాగంగా 12వరోజు మంగళవారం పరశురామావతారంలో అలంకరించిన శ్రీపాండురంగడ్ని భక్తు లు విశేషంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఇవో నరిశేవెంకటాద్రి ఆదేశాలు సూచనలతో ప్రధానఅర్చకులు యియ్యణ్ణి కృష్ణస్వామి ఇందుకు సంభందించిన పూజలను శాస్త్రోక్తకంగా నిర్వహించారు.

## వాలంట్రీల విధినిర్వహణ భేష్:ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



**పాయకరావుపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

సచివాలయంలో ఉన్న సమన్వయకర్తలు పెంచిన పెన్సన్‌లను జనవరి 1వతేదీనుంచి అర్హులు అందరికీ పంపిణీ చేయాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలను తూచాతప్పకుండాపాటించాలని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. మంగళవారం పాయకరావుపేట జెడ్‌పి అతిధిగృహం వద్ద ఈ సంధర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ శాసనసభ్యులు అందరితో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆ సమావేశంలో చక్కని కార్యక్రమం దిశగా ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి గ్రామసచివాలయంలో ముగ్గురు చొప్పున సమన్వయకర్తలను ఎంపికచేసి ఆయొక్క ముగ్గురిలో పురుషులు ఒక మహిళ ప్రతి గ్రామసచివాలయంలో ఉండేటట్లు ఎంపికచేయాలని చెప్పడం జరిగిందని 95 శాతం ఎంపిక పూర్తయ్యిందన్నారు. ఈ సమావేశానికి ప్రత్యేక అతిధిగా వచ్చిన నియోజకవర్గ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యేను చింతలపూడి వెంకట్రామయ్యను అందరికీ పరిచయం చేశారు. 31వ తేదీ నాటికల్లా ప్రతి అర్హుల ఇంటికి వెళ్ళి వాలంట్రీలు తలుపులు కొట్టి పెన్సన్‌లను అ ందచేయడం అభినందనీయమన్నారు. వచ్చేరోజుల్లో వాలంట్రీల పాత్ర చాలాకీలకంగా ఉండబోతుందన్నారు. గడపగడప కార్యక్రమంలో సమన్వయకర్తలు అధికారులు అంతా సమిష్టిగా తిరుగుదామన్నారు. చేదోడువాదోడుగా ఉండేవిధంగా కార్యక్రమం రూపకల్పన చేయడం జరిగిందన్నారు. గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో తాను అనేక గ్రామాలు తిరుగుతున్నానని అన్నారు. ఉన్నతచదువులు చదువుకున్న వాలంట్రీలు విదినిర్వహణ చక్కగా చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు. వాలంట్రీలకు అండగా ప్రభుత్వం ఉంటుందన్నారు. సేవామిత్ర సేవారత్న బిరుదులతో సత్కరిస్తుందన్నారు. ప్రభుత్వ అధికారులు, సెక్రటరీలు పనిభేష్‌గా ఉంటున్నారు. ఎండీఓ సాంఘిక సంక్షేమ సమస్యలపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లంకసూరిబాబు, ధనిశెట్టిబాబూరావు, దగ్గుపల్లి సాయి బాబా, గూటూరుశ్రీనివాస్, గారాప్రసాద్, జగతాశ్రీను, ఐసరపుతాతారావు, బోడిపల్లిశ్రీను, కేశనకుర్తిసత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 30న పేట ఐటిఐలో జాబ్‌మేళా

**పాయకరావుపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త**

పాయకరావుపేట ప్రభుత్వఐటిఐ వద్ద ఈనెల 30వ తేదీన జాబ్‌మేళా జరుగుతున్నట్లు ప్రిన్సిపాల్ కెసత్యనారాయణ తెలియచేసారు. ఈ జాబ్‌మేళానందు కలెక్ట్ పాలిమెటల్ఇండియా లిమిటెడ్ తెలుపుతలోగల మల్టీనేషనల్ కంపెనీనందు ఉద్యోగఖాళీలు ఉన్నాయని నిమ్‌టెక్ ఉత్తీర్ణులైన ఐటిఐ ఉత్తీర్ణత పొంది 18నుండి 24వ యోపరిమితి జీతం నెలకు 12వేల300 తెలిపారు. ఆసక్తిఅర్హతగల అభ్యర్థులు ఈనెల 30వ తేదీఉదయం 9గంటలకు ఆధార్‌కార్డు, డేటాఆఫ్‌బర్తు ఒరిజినల్ సర్టిఫికేట్లుజిరాక్స్ కాపీలతో ప్రభుత్వ ఐటిఐనందు జరుగుతున్న జాబ్‌మేళాకు హాజరుకావలసిందిగా ప్రిన్సిపాల్ కెసత్యనారాయణ తెలియచేసారు.

## వెంకటనగరంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టు క్లినిక్

**పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త**



పాయకరావుపేట మండలం శ్రీరాంపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధి వెంకటనగరం గ్రామసచివాలయంలో మంగళవారం నిర్వహించిన ఫ్యామిలీడాక్టర్‌కాన్సెప్టు క్లినిక్ నందు గర్భిణీమహిళలు బాలింతలు పిల్లలకు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన టిబి, షుగర్‌థైరాయిడ్‌ఫిట్సు పక్షవాతము గుండెజబ్బులు లెప్రసీ, విషజ్వరం బారినపడి వారందరికీవైద్యాధికారులు పిలావు, 104 మెడికల్ ఆఫీసర్ రత్నశేఖర్ సంయుక్తంగాపరీక్షలు చేసి రక్తపరీక్షలు నిర్వహించి వ్యాదులకు తగిన విధంగా మందులనుఅందచేశారు. దీర్ఘకాలిక వ్యాదుల బారినపడి మంచానికి పరిమితమైన ఉన్న వ్యాధిగ్రస్తులను పరీక్షించి మెడికల్ ఆఫీసర్లు బృందం సూచనలు సలహాలను అందచేసారు. ఈకార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణఅధికారి బాలాజీరావ్, హెల్తుసూఫర్వైజర్ దిసూర్యనారాయణ, కాంట్రాక్టు వాల్యుఅసిస్టెంటు మలేరియా ఇంచార్జిలోకల్ ఆఫీసర్ పిఎస్ఎస్ ప్రసాద్, కమ్యూనిటీహెల్తు ఆఫీసర్ జివెంక టలక్ష్మి, స్థానికసచివాలయం హెల్తుసెక్రటరీ గంపలక్ష్మి, 104డిఈఓ దివిజలక్ష్మి, 104 వాహనపైలెట్‌రాజు, ఆశా కార్యకర్తలు, గ్రామసర్పంచ్ వంకరమణ, పంచాయితీకార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 1.50 కోట్ల ఉపాధి పనిదినాల కల్పన లక్ష్యం

**:జిల్లా డ్వామా పిడి డా.రమేష్‌రామన్**



**రాజవొమ్మంగి, డిసెంబరు 27, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో 2022.23 సం.లో భాగంగా 1.50 కోట్లు ఉపాధిహామీ పనిదినాల కల్పన లక్ష్యంలో 93 లక్షల పనిదినాలు పూర్తి అయ్యా యని జిల్లా డ్వామా పిడి డా.రమేష్‌రామన్ అన్నారు. మంగళవారం రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సమావేశానికి ఆకస్మికంగా ఆయన వచ్చారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ రూ. 375 కోట్లు విలువైన ఉపాధిహామీ పనుల్లో రూ.200 కోట్లు మెటీరియల్ పని ఉందన్నారు. ఉపాధిహామీ జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం లేకపోతే వేతనం ఇవ్వబడదని అన్నారు. జిల్లాలో 2.18 లక్షల జాబ్‌కార్డులు ఉన్నాయని వెల్లడించారు. డిసెంబరు నెల 11 తేదీ వరకూ రూ.60 కోట్లు వేతనదారులకు పనిచేసినందుకు వెల్లించడం జరిగిందన్నారు. 4లక్షల 65 వేల మంది వేతనదారులు ఉన్నారన్నారు. అమృత సరోవర్ పథకంలో జిల్లాలో 75 చెర్వుల అభివృద్ధి పనులు చేయాల్సి ఉండగా, 44 చెర్వుల పూర్తి అయ్యాయన్నారు. ఒకొక్క చెర్వుకు రూ.10 లక్షలు ఉపాధిహామీ నిధులను వెచ్చించడం జరిగిందన్నారు. ఉపాధిహామీ కొత్తగా వినియోగిస్తున్న యాప్ ను జనవరి ఒకటో తేదీ నుండి తప్పనిసరిగా వినియోగించాలన్నారు. సుస్థిర ఉపాధి ఆస్తుల కల్పనలో భాగంగా మట్టి రహదారులు, పంటకోర్డు పనులు చేస్తున్నట్లు వివరించారు. వేతనదారులకు ఆధార్ అనుసంధానం లేకపోతే వేతనం వెల్లడం మాస్సూడ్ లక్ష్యంతో రంపచోడవరం డివిజన్‌లో ముంగన, పాడేరు డివిజన్‌లో కాఫీ, సిల్వర్ పాంట్స్, పనస కావాలని వేతనదారులు అడుగుతున్నారన్నారు. అన్ని ప్రాంతాల్లో జీడిమామిడి మొక్కలు కావాలంటున్నారని తెలిపారు. అన్ని రకాల మొక్కలు కలిపి సుమారు 3 లక్షల మొక్కల వేతదారులకు అందించడానికి నర్సరీలను సిద్ధం చేసి రానున్న సంవత్సరానికి ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ శ్రీనివాస్‌రెడ్డి, టిఏలు సుబ్బారెడ్డి, లక్ష్మమ్మ, పెంటన్నదొర, దుర్గాశ్రీను, రాజబాబు, లోవకుమారి, తులసి తేజస్విని పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



**గాజువాక, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

అమ్మఒడి, నాడు-నేడు, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద లాంటి పథకాలతో పాటు ఇప్పుడు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌ల పంపిణీ ఇలా విద్యార్థుల బంగారు భవిష్యత్తుకై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న అద్భుత అవకాశాలను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని జగనన్న ఆశయాలను, మీ ఆటంకాలను నెరవేర్చుకోవాలని 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష కోరారు. మింది ప్రభుత్వ జిల్లాపరిషత్ పాఠశాలలో మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. కార్యక్రమంలో వార్డు వైసిపి ఇంచార్జి గుడివాడ లతీష్, ప్రధాన ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, విద్యార్థులు, తల్లిదండ్రులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి : జిల్లా డ్వామా పిడి రమేష్‌రామన్

**రాజవొమ్మంగి, డిసెంబరు 27, ప్రభాతవార్త**



ఉపాధిహామీ జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని అల్లూరి సీతారామరాజు జిల్లా డ్వామా పిడి రమేష్‌రామన్ ఫీల్డ్‌అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లుకు సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఉపాధిహామీ సమావేశానికి ఆకస్మికంగా ఆయన వచ్చారు. ఈసందర్భంగా పిడి మాట్లాడుతూ ఆధార్ అనుసంధానం కాకపోతే వేతనం రాదన్నారు. కనీస వేతన పనిని ఉపాధిహామీ వేతనదారులకు కల్పించాలన్నారు. వేతనాలు పెండింగ్ ఉంటే తెలుపాలన్నారు. సామాజిక తనిఖీకి రికార్డులను సిద్ధం చేయాలని అన్నారు. అనంతరం పాత్రికేయులుతో మాట్లాడుతూ జిల్లాలో 1.50 కోట్లు పనిదినాల కల్పనలో భాగంగా 93 లక్షలు పూర్తి అయ్యాయని, మార్చి నెలాఖరుకి అవుతుందన్నారు. 2లక్షల 18 వేల జాబ్‌కార్డులకు చెందిన 4 లక్షల 65 వేల మంది వేతనదారులకు పనిని కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో అమృత సరోవర్ పథకంలో 75 చెర్వుల్లో 44 చెర్వుల అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ఒకొక్క చెర్వుకు రూ.10 లక్షలు ఉపాధిహామీ నిధులను వెచ్చించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి ఉపాధిహామీ ఏపిఓ సురేష్‌కుమార్, .జెఇ శ్రీని వాస్‌రెడ్డి, టిఏలు సుబ్బారెడ్డి, పెంటన్నదొర, దుర్గాశ్రీను, తులసి తేజస్విని, లోవకుమారి, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అర్హత గల ప్రతీ ఒక్కరూ పింఛను పొందాలి : ఎంపిడిఓ కోసు బాపన్నదొర



**రాజవొమ్మంగి, డిసెంబరు 27, ప్రభాతవార్త**

అర్హత గల ప్రతీ ఒక్కరూ పించను పొందాలని రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర సచివాలయ ఉద్యోగులకు సూచించారు. చెరుకుంపాలెం పంచాయతీలో 8 పించన్లు వివిధ శాంకేతిక కారణాలతో నిలుపుదల జరిగాయని సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు పిర్యాదుపై యంపిడిఓ సచివాలయానికి వెళ్ళి సమస్యను తెలుసుకుని, మరలా ఆన్‌లైన్ చేయాలని యంపిడిఓ సిబ్బందికి సూచించారు. జెడ్డంగి సచివాలయంను తనిఖీ చేసి పించన్లు సమస్యను తెలుసుకున్నారు. అనంతరం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ రాజవొమ్మంగి మండలంలో 6,310 మంది పించన్లను పొందుతున్నారని అన్నారు. వారిలో 136 పించనుదారులకు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. భూమి ఎక్కువ, ఆధాయపుపన్ను, విద్యుత్ వాడకం, ప్రభుత్వ ఉద్యోగులు రేషన్‌కార్డులో ఉండటం, నాలుగు చక్రాల వాహన వినియోగం, రేషన్‌కార్డు వంటి సమస్యలుతో ఉన్నట్లుగా నోటీసులు ఇవ్వడం జరిగిందని అన్నారు. సమస్యను పరిష్కారం చేయడానికి సచివాలయ వేల్ఫేర్ అసిస్టెంట్లుకు దిశానిర్ధేశం చేసామన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ కె.బాపన్నదొర, సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, డిఏలు చెక్కా రమేష్, ప్రసన్న, వెల్ఫేర్ అసిస్టెంట్లు ఆశ, మాడెం ఆనంద్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నాగూర్‌వల్లీ, గొల్లపల్లి తేజశ్రీ, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## గాజువాక ట్రాఫిక్‌ను పర్యవేక్షించిన ఉన్నతాధికారులు

**గాజువాక, డిసెంబర్ 27, ప్రభాతవార్త**



విశాఖపట్నం సిటీ ట్రాఫిక్ పోలీస్ విభాగం ఉన్నతాధికారులు ఏడీసీపీ ఆరిపుల్ల, జోన్-1 ఏసీపీ కుమారస్వామి గాజువాక ట్రాఫిక్ సీఐ సత్యనారాయణరెడ్డి పర్యవేక్షణలో జాతీయ రహదారి పై పాత గాజువాక కూడలి వద్ద గల 4వందల బస్టాప్ వద్ద, 38బస్టాప్, అనకాపల్లి బస్టాప్ ప్రాంతాలను సందర్శించి అక్కడ ఏర్పడుతున్న ట్రాఫిక్ సంభందిత సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలను తెలిపారు. 4వందల బస్టాప్ వద్ద ఆర్టీసీ బస్సులు ఎక్కువ సేపు నిలపకుండా ప్యాసింజర్లను ఎక్కించుకొని వెంటనే వెళ్లిపోయేటట్లుగా, అలాగే ఆటోడ్రైవర్లు ఆటోలను బస్టాప్ పరిసర ప్రాంతంలో పార్క్ చేయకుండా వారికి సంభందించిన ఆటోస్టాండ్‌లో మాత్రమే పార్కింగ్ పెట్టుకునేటట్లుగా, ద్విచక్రవాహనదారులు బస్టాప్ పరిసర ప్రాంతాల్లో పార్కింగ్ ఎక్కువ సమయం పాటు ఆపవల్సిన పరిస్థితి వస్తే అటువంటి బస్సులను అంక వారి మైదానం వద్ద గల ఆర్టీసీకి సంభందించిన ప్రదేశమునకు వెళ్లి ఆగేటట్లుగా తగు చర్యలు తీసుకొనవలసిందిగా గాజువాక సీఐకి ఉత్తర్వులు ఇచ్చారు. పై ఉత్తర్వులను ఉల్లంఘించిన వాహనదారుల వాహనాలను టోయింగ్ వెహికల్ సహాయంతో తొలగించి అటి వాహనాలపై జరిమానా విధించాలని కూడా ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇచ్చారని సీఐ తెలిపారు.



## ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

**గాజువాక, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

ఆంధ్ర రాష్ట్రానికి ఇదేం కర్మ అంటూ జీవీఎంసీ 87వ వార్డులో టీడీపీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వార్డు టీడీపీ అధ్యక్షులు బి.రాజన్‌రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు పరిధి దుగ్గవానిపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ వచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధిలో కాకుండా అప్పులలో మొదటి స్థానంలో నిలబెట్టిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానిదేనని పేద ప్రజల పథకాలు అంటూ ప్రజల్ని మభ్య పెట్టి మోసం చేసారని ఇటువంటి కర్మ ఏ రాష్ట్రానికి రాకూడదని అన్నారు. కార్యక్రమంలో విజయరామరాజు, డీవీ అప్పారావు, సత్తిబాబు, కళ్లేపల్లి శ్రీనివాస్, వర్మ, దానయ్య, ద్రోణాద్రి అప్పలనాయుడు, రమణమూర్తి, దుగ్గపు రాజేంద్ర, గెద్దాడ అప్పారావు, కడుపుట్ల శ్రీను, ప్రగడ శ్రీను, అప్పారావు, నాగేశ్వరరావు, డీవీ నర్సింగ్, దేముళ్ళు, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కార్తీకమాస మండల నిత్యఅన్నసమారాధన కార్యక్రమం

**గాజువాక, డిసెంబర్ 27, ప్రభాతవార్త**



షీలానగర్ అయ్యప్ప ఆలయంలో శ్రీస్వామి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాసం మొదటి రోజున ప్రారంభమయిన నిత్య అన్నసమారాధన కార్యక్రమం మంగళవారంతో 60 రోజులు నిర్విరామంగా పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు. గురుస్వామి ఆదపాక వెంకటరమణను సేవా సంఘ ప్రతినిధులు శాలువాతో సత్కరించి వెండి పళ్లెంను బహుకరించారు. నిరంతరం స్వాముల భిక్ష కోసం సేవలందించిన గురుస్వామిని సత్కరించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సంఘం తరుపున సేవలందించిన సభ్యులకు, మీడియా ప్రతినిధులకు మెమెంటోతో సత్కారం చేశారు. కార్యక్రమంలో ఆళ్ల భూలిరాజు, పోల మరశెట్టి భూలిరాజు, సీహెచ్ మురళీశ్వరరావు, తమటపు అప్పలనాయుడు, చిరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొన్న సంఘటనలో యువకునికి గాయాలు

**పాయకరావుపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త**



గుర్తుతెలియని లారీ వెనుకనుండి ఢీకొన్న సంఘటనలో ఒక యువకునికి తీవ్రగాయాలయ్యాయి. పాయకరావుపేట జాతీయరహదారి వైజంక్షన్ వద్ద ద్విచక్రవాహనంపై విశాఖపట్నంనుండి అన్నవరం వైపుగా వెళుతున్న లోవరాజు (30) అనే యువకుడ్ని గుర్తుతెలియని లారీ వెనుకనుండి బలంగా ఢీకొట్టింది. ఈసంఘటనలో లోవరాజు తలకు తీవ్రంగా గాయలు కావడంతో 108 సిబ్బంది ఈఎంటిగౌరి, పైలెట్ నాగా ర్జున ప్రధమచికిత్స నిర్వహించి తుని ఏరియా ఆసుపత్రికితరలించగా అక్క డనుండి కాకినాడప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్ళారు. కాగా లారీప్రమాదంలో గాయపడిన యువకుడు శంఖవరం మండలం శరభవరం గ్రామానికి చెందిన వ్యక్తిగా తెలిసింది.



## తాగునీరు కొళాయి మరామ్మత్తు

**గొలుగొండ, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

పాలమల్లంపేట పంచాయితీ ద్వారకానగరంలో తాగునీరు కోళాయిలు మరామ్మత్తు పనులు మంగళవారం సర్పంచ్ మామిడి అదిలక్ష్మి మామ నానాజీ చేపట్టారు. కొంతకాలంగా కొళాయి కనెక్షన్లు మరామ్మత్తుకు గురై తాగునీరు వృధాగా పోవడంపై గుర్తించి పనులు నిర్వహించారు. కొళాయి కనెక్షన్లు ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్నవే మరమత్తుకు గురవుతూ వస్తున్నాయని వెంటనే వాటిని సరిచేస్తున్నామని అన్నారు. ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకోస్తే తక్షణం సరిచేస్తామని అన్నారు. స్థానికులు సహకారం అందించారు

## వివిధ నేరాల్లో పటుబడిన వాహనాలు వేలం

**ఎక్సైజ్ సిఐ రాజారావు**

**గొలుగొండ డిసెంబర్ 27,ప్రభాతవార్త**

గొలుగొండ ఎస్ఇబి స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈనెల 29న వేలం వేస్తున్నట్టు ఎక్సైజ్ సిఐ రాజారావు తెలిపారు. స్టేషన్‌లో పట్టుబడి 3 వాహనాలను 29న ఉదయం 10 గంటలకు నర్సీపట్నం ఎక్సైజ్ శాఖ పోలీస్ స్టేషన్‌లో వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనకాపల్లి అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ భ్యూరో రవికుమార్ పర్యవేక్షణలో జప్తుచేయబడిన వాహనాలకు ఎంవిఐ నిర్ధారణ అనతరం ధర నిర్ణయించి బహిరంగ వేలం వేస్తారని తెలిపారు. వేలాంలో పాడుకున్న వాహనాలకు నిర్ధారించన ధరతోపాటు జిఎస్టీ చెల్లించాల్సి ఉంటుదన్నారు. పాటలో పాల్గొనే వారు ముందుగా ఐదు వేలు ప్రవేశ రుసుం చెల్లించి టోకెన్లు పొందిన అనంతరం పాటలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. వేలంలో వాహనాలు దక్కించుకొని వారికి డిపాజిట్లు తిరిగి చెల్లిస్తామని, ఆశక్తి ఉన్న వారు వేలంలో పాల్గొవాలని కోరారు. అన్ని నిర్ణయాలు అధికారికంగా నిర్ధారణ అనంతరం ప్రకటించడం జరుగుతుందని తెలియజేశారు.



## నూతన సంవత్సరం సందర్భంగా ముగ్గులు, పాటలు, డ్యాన్స్ పోటీలు

**కొయ్యూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

ఎన్నోఏళ్లనుండి సాగుతన్న ఆచారంలోభాగంగా నూతన సంవత్సరం సంధర్భంగా 1జనవరి, 2023న మండలకేంద్రంలో యువతకు ముగ్గులు,పాటలు,డ్యాన్స్ పోటీలు నిర్వహించనున్నట్టు కొయ్యూరు ఎంపిపి బడుగురమేష్ మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. గడిచిన సంవత్సరానికి వీడ్కోలుపలికి, నూతనసంవత్సరానికి ఆహ్వానం పలికే ఈ సమయంలో యువతలో ఉత్సాహాన్ని నింపడమే లక్ష్యంగా నిర్వహించే ఈ పోటీల్లో పాఠశాలల విద్యార్థులు, చుట్టుప్రక్కలగ్రామాల యువత పెద్దఎత్తున పాల్గొనాలని ఎంపిపి కోరారు.

## నేడు సీజ్ చేసిన వాహనాలను పాడేరు ఎస్‌ఈబి స్టేషన్ వద్దవేలం పాట

**పాడేరు,డిసెంబర్ 27,ప్రభాతవార్త**

అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో సారాయి,ఇతర నేరాలకు సంబందించిన సీజ్ చేసిన వాహనాలను విశాఖ ఎస్ఈబి డిప్యూటీ కమీషనర్ ఉత్తర్వులు మేరకు అల్లూరి జిల్లా పాడేరు ఎఎస్పి తుహిన్ సిన్హా పర్యవేక్షణలో మరియు ఎస్ఈబి అసిస్టెంట్ ఎన్ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పాడేరు ఎస్ఈబి స్టేషన్ వద్ద బహిరంగ వేలం పాట నిర్వహించనున్నామని ఎస్ఈబి స్టేషన్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ ఎ.సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావునా ఆసక్తి గల వారు సీజ్ చేసిన వాహనాలు వేలంపాటలో పాల్గొనాలని సిఐ తెలిపారు. వేలం పాటలో పాల్గోన దలచిన వారు ఆధార్‌కార్డు వెంట తీసుకురావాలన్నారు. బయానా సొమ్ముగా రూ/-5 వేల రూపాయలు వాపసుచేయబడే సొమ్ము చెలించలాని సిఐ సంతోష్ తెలిపారు.వేలం పాటలో అత్యధికంగా పాడే వ్యక్తి పూర్తి సొమ్మును జిఎస్‌టితో పాటు అదే రోజు తప్పని సరిగా చెల్లించాలని సిఐ స్పష్టం చేసారు.ఈ వేలం పాటలో బజాజ్ పల్సర్,హీరో హోండా గ్లామర్,బజాజ్ ఆటో, మోటార్ సైకిల్,బజాజ్ పల్సర్ 150 వాహనాలను వేలం పాటలో ఉంటాయని.ఈ వేలం పాల ప్రభుత్వ షరతులకు లోబడి ఉంటాయని సిఐ సంతోష్ స్పష్టం చేశారు.

## భూములు రీ సర్వేను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**మండల తహాశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు పిలుపు**

**పాడేరు, డిసెంబర్ 27,ప్రభాతవార్త**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వేలో ప్రతీ ఒక్కరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పాడేరు మండల తహాశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు సూచించారు.మంగళవారం పాడే రు మండలం ఐనాడ గ్రామంలో మండల తహాశీల్దార్ త్రినాధనాయుడు అధ్యక్షతన గ్రామ సభ నిర్వ హిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు రీ సర్వేను అందరూ వినియోగించుకుని భూ సమ స్యలు లేకుండా చేసుకోవాలని తహాశీల్దార్ త్రినాథ్‌నాయుడు సూచించారు.ఈ గ్రామ సభలో సర్వే ఎడి,డిఎల్ఒ,రెవెన్యూ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయ మండలంలో ముమ్మరంగా భూ రీసర్వే



**ఏఎస్ఆర్ సబ్ కలెక్టర్ వి.అభిషేక్**

**అరకులోయ, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ రీ సర్వే కార్యక్రమంలో అరకులోయ మండలంలో ముమ్మరంగా జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా సబ్ కలెక్టర్ వి అభిషేక్ తెలిపారు. మంగళవారం అరకలోయకు విచ్చేసిన సబ్ కలెక్టర్ అభిషేక్ స్థానిక తహాసీల్దారు కార్యాలయంలో భూ రీ సర్వే కు సంబంధించి విఆర్ఓలో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో భూ రీ సర్వే కార్యక్రమంను ముమ్మరంగా చేపడుతున్నట్లు తెలిపారు. పాడేరు డివిజన్ పరిదిలో భూ రీ సర్వే కార్యక్రమం ఒకేసారి మొదలు పెడుతున్నామన్నారు. దీనిలో బాగంగా అరకులోయ మండలంలో 53 వేల 233 ఎకరాల్లో భూ రీసర్వే చేపట్టాల్సి ఉండగా, ఇప్పటికీ 1226 ఎకరాల్లో కార్యక్రమం జరిగిందని చెప్పారు. ప్రతి గ్రామం లోనూ రీ సర్వే చేయడం మొదలు పెట్టామన్నారు. మైదాన ప్రాంతంలో పెద్ద పెద్ద మోఘాలు, చెట్లు ఉండవు కాబట్టి డ్రోన్ లతో భూ రీ సర్వే చేసారని, కానీ ఏజెన్సీ ప్రాంతంలో వాతావరణం బిన్నంగా ఉంటుందని, ఇక్కడ నేలమీదే మోఘలు ఉంటాయి కాబట్టి , ఈ ప్రాంతంలో భిన్నంగా విఆర్ఓ తో పాటు ప్రయివేటు ఏజెన్సీ సహకారంతో భూ రీ సర్వే జరుగుతుందన్నారు. భూ రీ సర్వే సిఎం ఆదేశాలతో 6 నెలల్లో పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో పర్యటించి అక్కడి పొలాల్లో పాయింట్లు సేకరిస్తామని చెప్పారు. అనంతరం గ్రామానికి మ్యాప్ తయారీ చేసి, పిఒఎల్ఆర్ చేస్తామన్నారు. ఈ రెండింటి తో గ్రౌట్ ట్రూతింగ్ చేస్తామని తెలిపారు. భూ రీ సర్వే పూర్తయితే ఎలాంటి తగాదాలు ఉండవని, కబ్జాలకు తావుండదన్నారు. ఈ సమావేశంలో తహాసీల్ధారు వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఆదివాసీజం దండకారణ్య విమోచన సమితి సిద్ధాంతం

**డిఎల్ఓ వ్యవస్థాపకులు - చెండా ఏలియా -ఘనంగా డిఎల్ఓ 28 వ ఆవిర్భావ దినోత్సవం**




**అరకులోయ, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**

ఆదివాసీజం దండకారణ్య విమోచన సమితి సిద్దాంతమని, స్వయం పాలన అధికారం గల ప్రత్యేక దండకారణ్య రా ష్ట్రాల సాధనే డిఎల్ఓ లక్ష్యమని దండకారణ్య విమోచన సమితి వ్యవస్థాపకులు చెండా ఏలియా తెలిపారు. మంగళవారం మండలంలోని పద్మాపురం పంచాయతీ రణజిల్లెడ గ్రామ సమీపంలోని ఓ ప్రయివేటు అతిది గృహంలో దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షులు సమరెడ్డి మాణిక్యం సభాధ్యక్షతన డిఎల్ఓ 28 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చెండా ఏలియా మాట్లాడుతూ స్వయం పాలన అధికారం గత ప్రత్యేక దండకారణ్య రాష్ట్రాల సాధనే డిఎల్ఓ లక్ష్యమని, ఈ నేపధ ంలోనే డిఎల్ఓ ను స్థాపించడం జరిగిందని తెలిపారు. ఆదివాసీజం డిఎల్ఓ సిద్దాంతమని, భారత దేశం ఆదివాసీలదేనని ఆయన అన్నారు. ఆదివాసులు ఎదుర్కొంటున్న సకల సమస్యలు పరిష్కారం కావాలంటే ఆదివాసులకు రాజ్యాధికారం కావాలన్నారు. ఆదివాసీ ప్రత్యేక స్వయం పాలన కలిగిన దండకారణ్య రాష్ట్రాలు ప్రకటించాలని, జిఓ నెంబర్ 3 రద్దు చేసినందున 5 వ షెడ్యూల్ ప్రాంతంలో నూటికి నూరు శాతం ఆదివాసులకు రిజర్వేషన్ కల్పిస్తూ నూతన జిఓ ను విడుద చేయాలని,సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి తో పాటు , ఇతర ఉన్నత పదవుల్లో ఆదివాసీలను నియమించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. ఆదివాసులు నివాసముంటున్న అన్ని నాన్ షెడ్యూల్ ఏరియాలను షెడ్యూల్ ఏరియా జాబితా లో చేర్పించాలన్నారు. ప్రభుత్వాలకు 80 శాతం ఆదాయం దండకారణ్యం ద్వారానే వెళ్తుందని చెప్పారు. అయితే ప్రభుత్వాలు మాత్రం ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నాయన్నారు. ప్రభత్వాల్లో ఆదివాసీలకు కీలక పదవులు ఇవ్వడం లేదని, ముఖ్యమైన ఆర్థిక శాఖ, హోం శాఖ ల్లో ఆదివాసీలకు కేటాయించడం లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు. ఆదివాసీలు ఒక వైపు ఉద్యమాలు చేస్తుంటే, మరో వైపు ఏజెన్సీ ప్రాంతాల్లో దురాక్రమలు జరుగుతున్నాతయని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ నేపధ ్యంలో ఆదివాసీల మేలు కోరుతూ త్వరలో ఆదివాసీ జాతీయ పార్టీని ప్రకటించబోతున్నట్టు ఆయన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు మాట్లాడుతూ గతం నుండి ఆదివాసీలకు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. ఆదివాసీల సమస్యలపై ప్రతి ఒక్కరూ పోరాడాలని, అలాగే ప్రశ్నించాలని ఆయన పిలుపు నిచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష ్కరించే దిశగా చర ్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆదివాసీల రక్షణ కొరకు ప్రత్యేకంగా పనిచేస్తానని స్ప ష్టం చేసారు. కార్యక్రమంలో ముఖ్యఅతిదులు పాల్గొన్న ఒడిషా మరియు కేంద్ర కమిటీ అధ్యక్షులు జయరాం పాండే, ఇతర ముఖ్య నాయకులు బాస్కర్ పడాల్, చిట్టపులి శ్రీనువాస్ పడాల్, పి పురుషోత్తం, కోడా ఆనంద్, లచ్చిరెడ్డి, దామోదర్ తిలక్, రంజిత్ కుమార్, ఎల్‌బి కామేశ్వరావు, మత ్యరాస విశ్వేశ్వర రాజు, జంపరంగి లిల్లి తదితరులు మాట్లాడుతూ ఆదివాసుల ప్రత్యేక స్వయం పాలన రాష్ట్రాల ఆవశ్యకత గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెండా కేశవ్, రాజబాబు, సూర్యప్రకాష్, సుమన్, భాను, కొండబాబు, తలయారాజబాబు, బిఎస్ఎన్ పడాల్, ఎన్ మల్లేశ్వరరావు, భీమ రాజు, రంజిత్, కె శ్రీనివాసు, ఉమామహేష్, కాంతారావు, ప్రసన్న, ఎం రమేష్ కుమార్, కృష్ణ, అప్పారావు, నన్ని జాన్, కొర్రా ప్రసన్న, అంజలిరావు, వెంకట్, రాము, ప్రవీణ్, కాసులమ్మ, వెంకయమ్మ, ఓ సత్యన్నారాయణ, మెడికల్ బోర్డు చైర్మన్ తమర్బ నర్సింగరావు, వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధర స్వామి, జనసేన పార్టీ నాయకుడు శ్రీరాం, యాత కార్పోరేషన్ డైరెక్టర్ పోలవరపు అప్పారావు, వైసీపీ నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించండి

**సర్పంచ్‌ల సంక్షేమ సంఘం అధ్యక్షులు -చిలకపూడి పాపారావు డిమాండ్**

**అరకులోయ, డిసెంబర్ 27, ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించాలని గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లా సర్పంచ్‌ల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలకపూడి పాపారావు డిమాండ్ చేశారు. మంగళవారం అరకులోయలో అల్లూరి సీతారామరాజు జిల్లా సర్పంచ్‌ల సంక్షేమ సంఘం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో ముఖ్యఅతిదిగా పాల్గొన్న పాపారావు మాట్లాడుతూ సర ్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ లకు గౌరవ వేతనం కింద 15వేల రూపాయిలు ఇవ్వాలని, గ్రామ పంచాయతీ లలో గ్రీన్ అంబాసిడార్ జీతాలు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, గ్రామ సర్పంచ్‌ల ఆధీనంలోనే గ్రామ సచివాలయముల కార్యక్రలాపాలు జరగాలని, 15వ ఆర్థిక సంఘం నిధులు పిఎంఎఫ్ఎస్ లింకేజి ఉన్న కొత్త బ్యాంకు ఖాతాలలోనే డైరెక్టుగా కేంద్రం ప్రతి పంచాయతీ కొత్త ఖాతాలలోనే వేయాలని డిమాండ్ చేశారు. గడప గడపకు ప్రోగ్రామ్ కింద ప్రతి సమస్యల పరిష్కారానికి విడుదల చేస్తున్న 20 లక్షల నిధులు సర్పంచ్‌ల పరిదిలో జరిగే విదంగా ఆదేశాలు జారీ చేయాలని, మైనర్ పంచాయతీ కరెంటు బిల్లులు, తాగునీటి సరఫరా, వీధి లైట్లుకు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, ఉచితంగా కరెంటు ఇవ్వాలన్నారు. అదేవిదంగా రాష్ట్రంలోని సర్పంచ్‌లకు ఏడాదిలో ఒక ్క రోజు వారి కుటుంబ సభ ్యలతో తిరుమల వేంకటేశ్వర స్వామి విఐపి బ్రేక్ దర్శనం కల్పించాలని డిమాండ్ చేసారు. వచ్చే ఏడాది జనవరి నెల 5 వ తేదీన విజయవాడ లోని తాడేపల్లి లో ఉన్న సిఎస్ఆర్ కల్యాణ మండలంలో రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ కార్యదర్శి డాక్టర్ జాస్త వీరాంజనేయులు, గుంటూరు జిల్లా తోకల వాని పాలెం సర్పంచ్ టి కృష్ణ మోహన్, పశ్చిమ గోదావరి జిల్లా సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు కొలకలూరి ధర్మరాజు, గుంటూరు జిల్లా సర ్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు అరుదల సాంభ శివరావు, పల్నాడు జిల్లా సర్పంచ్ ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అల్లా భక్షు, అల్లూరి జిల్లా సర్పంచ్‌లు కె హరి, రామకృష్ణ, కిల్లో మొస్య, పాంగి సునీత, చినబాబు, పూర్ణిమ, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు

## అవకాశాన్ని సద్వినియోగపర్చుకుంటా

**చింతపల్లి మార్కెట్‌యార్డు కమిటీ నూతన చైర్మన్ రాజులమ్మ**

**కొయ్యూరు, డిసెంబర్27, ప్రభాతవార్త**



సిఎంజగన్, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి తనను గుర్తించి తనకిచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలకు సేవచేయడంద్వారా సద్వినియోగపర్చుకుంటానని చింతపల్లి ఎఎంసిచైర్మన్‌గా నూతనంగా నియమింపడిన రాజులమ్మ అన్నారు. మంగళదారం ఆమెను నల్లగొండపంచాయితీ వితర్పీలు సుర్లదేవుడురాజు, మాదల గంగరాజు, నల్లగొండగ్రామసంఘం అధ్యక్షురాలు అరుణకుమారి, ఉపసర్పంచ్ భవాని, వార్డుమెంబర్ రాజేశ్వరి,శివ, వాలంటీర్లు నాగరాజు, ఝాన్సీ, సెగ్గెశ్రీను తదితరులు ప్రత్యేకకార్యక్రమం ఏర్పాటుచేసి అభినందించారు. ఈ సంధర్భంగా రాజులమ్మ మాట్లాడుతూ-మార్కెట్‌యార్డు అభవృద్ధికి తనవంతు కృషిచేసి, తద్వారా ప్రభుత్వానికి పేరుతీసుకువస్తానన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు తెలిసేలా చేయండి

### ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం షాదీఖానా కళ్యాణ మండపంలో 14, 24, 25, 26, 42, 43, 44, 45 వార్డులకు సంబంధించిన సచివాలయం కన్వీనర్లు మరియు వార్డు వాలంటీర్లతో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతి సంక్షేమ పథకం ప్రజలు ముంగిటకే పారదర్శకంగా ఎటువంటి అవినీతి లేకుండా స్వయంగా చేరాలని సదుద్దేశ్యంతో సచివాలయం వ్యవస్థ, వార్డు వాలంటీర్లు వ్యవస్థను ఏర్పాటు చేయటం జరిగిందని తద్వారా ప్రజలకు అనేక విధాలుగా లబ్ధిచేకూరిందని అన్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత అర్హత కలిగినప్రతి ఒక్కరికి ఎటువంటి అవినీతి తావు లేకుండా ప్రతి ఒక్క లబ్దిదారుడికి డిబిటి ద్వారా నేరుగా వాళ్ళ అకౌంట్స్‌లోకి జమ చేయడం జరిగిందన్నారు. మన ప్రభుత్వం చేపిట్టిన సంక్షేమ పథఖాలను అభివృద్ధి పనులను ప్రజల దృష్టికి తీసుకువెళ్లానని తద్వారా వచ్చే ఎన్నికల్లో మన నాయుకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామారావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హునుక్, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద్, కార్పొరేటర్లు, కె అనిల్‌కుమార్‌రాజు సాడి పద్మరెడ్డి, ఆళ్ళ లీలావతిశ్రీనివాస్, ఉషశ్రీ, మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, పోతు సత్యనారాయణ, జి వి రమణి, పీలా వెంకటలక్ష్మీ, పైడి రమణ, అబ్బీబ్ సీనియర్ నాయకులు, డైరెక్టర్లు, బూత్ కన్వీనర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి సువర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం అష్టదళ పద్మారాధన 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం 7గంటల నుంచి 8గంటల వరకు నిర్వహించారు. ఈ పూజలో ఆరుగురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ రుసుము రూ.116/- ఈ పూజకు దంపతులను లేక ఇద్దరీ అనుమతించబడును ఈ పూజలకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తరోడ్డు అకౌంట్ నెంబర్ 060810011006691, ఐఎఫ్ఎస్ కోడ్ యుబిఐఎన్0806081లో చెల్లించి ఆన్‌లైన్ ద్వారా ట్రన్స్ ఫర్ చేసినప్పుడు మీ యొక్క ట్రాన్సాక్షన్ వివరములు పూజ జరిపించవలసిన వారి పేరు గోత్రనామాలు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబర్ ఈ క్రింది వట్సాప్ నెంబర్లు 8985515989, మెయిల్ ఐడి ఎన్‌డో-ఈటకనకయట్‌దిరేట్ఆఫ్‌జీవోవి.ఇన్ ద్వారా పంపవచ్చును లేదా ఏపిటెమిపిల్స్.ఏపి.జీవోవి.ఇన్ నందు బుక్ చేసుకోవలని దేవాలయం కార్యనిర్వహణాధికారి కె.శిరీషా తెలిపారు.

## శ్రీ శ్రీనివాస కళ్యాణోత్సవ పత్రికా ఆవిష్కరణ



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

విశాఖ నగరానికి చెందిన సాంస్కృతిక సంగీత సంస్థ శృతిలయ వారి ఆధ్వర్యంలో 2023 ఫిబ్రవరి 12న సీతమ్మధార శ్రీ లలితా నూకల కమేశ్వరి దర్రవిడ కళ్యాణ మండపంలో నిర్వహిచబోతున్న శ్రీ శ్రీనివాస్ కళ్యాణం ఆహ్వాన పత్రికను సీతమ్మధార అభయాంజనేయ స్వామి ఆలయంలో అన్నమాచార్య వంశీయులు తాళ్లపాక స్వామివారి నారాయణ చార్యులు ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తే లోక కళ్యాణానికి శాంతికి దోహదపడుతుందన్నారు. పరమ పవిత్రమైన కలియుడ వైకుంతంగా బాలిసుల్లుతున్న తిరుమల క్షేత్రంలో శ్రీనివాసునికి శాంతికి దోహదపడుతుందన్నారు. పరమ పవిత్రమైన తిరుమల క్షేత్రంలో శ్రీనివాసునికి కళ్యాణోత్సవం నిర్వహించేటప్పుడు అమ్మవార్ల తరపున కన్యాదానం చేసే భాగ్యం ఒక్క అన్నమాచార్య వంశీయులకే దక్కిందన్నారు. శ్రీ శ్రీనివాస కళ్యాణం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ సిహెచ్ సత్యనారాయణ, వి ప్రభాకర్, ఎంఎస్ మాధవ్ కొంతాలరాజు, వివిఆర్, భరేంద్ర మస్తాన్ రెడ్డి సిహెచ్ తిరుమలరావు, కోరుబిల్ ప్రసాద్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి శ్రీ జయేంద్ర సరస్వతిని దర్శించుకున్న పోతు సత్యనారాయణ



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

శంకరమఠంలో వేంచేసి యున్న కంచి కామకోటి పీఠాధిపతి స్వామి శ్రీజయేంద్ర సరస్వతి వారిని వైసీపీ నాయకులు పోతు సత్యనారాయణ దర్శించుకుని వారి ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారితో మాట్లాడుతూ దేశంలో స్వామివారితో మాట్లాడుతూ దేశంలో హిందూమతం జనాభా తగ్గిపోతున్నదని, హిందూ మతం నుంచి మాత్రమే మతమార్పిడులు ఎక్కువగా ప్రభుత్వ లెక్కలలో కన్నా హిందువేతర శాతం ఎక్కువగా పెరిగిందని మూలాలను కొనుగొని మత మార్పిడి నిరోధక చట్టం తీసుకువచ్చేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని స్వామీజీని కోరారు.

## ఫార్మా లారస్ పరిశ్రమ ప్రమాద మృతులకు నష్టపరిహారం

### మృతుల్లో స్కిల్డు వారికి 70 లక్షలు, అన్‌స్కిల్డు వారికి 42 లక్షల నష్టపరిహారం

పరవాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త



స్థానిక ఫార్మాసిటీలో గల లారస్ యూనిట్3లో పని ప్రదేశంలో ఉన్న కార్మికులు భద్రతా పరికరాలు ధరించి, భద్రతా చర్యలు మధ్య పనులు చేస్తుండగా రసాయన విస్ఫోటనం కారణంగా ప్రమాదం చోటు చేసుకుందని విచారణకు వచ్చిన ఫ్యాక్టరీస్ అధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా ఒకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన బి. రాంబాబు (32) అనకాపల్లి జిల్లా కోటపాడుకు చెందిన రాపేటి రామకృష్ణ, పోడవరకు చెందిన మజ్జి వెంకటరావు,గుంటూరుకు చెందిన తళశిల రాజేష్‌బాబు (36)లు మృతి చెందిన విషయం తెల్సిందే. తీవ్రంగా గాయపడిన సతీష్ అనే కార్మికుడు రంగారెడ్డి జిల్లాకు చెందిన వాడని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పటికి మంగళవారం రాత్రి వరకు పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన స్కిల్డు కార్మికుల కుటుంబాలకు పరిశ్రమ యాజమాన్యం 70 లక్షల రూపాయలు, అన్‌స్కిల్డు కాంట్రాక్టు కార్మికులకు 42 లక్షల రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించనున్నామని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. దహన సంస్కారాల ఖర్చును పరిశ్రమ యాజమాన్యమే భరించనుందని పరిశ్రమ యాజమాన్య ప్రతినిధి తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు వారి అర్హతకు తగ్గ ఉద్యోగం తమ పరిశ్రమలో ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. మరోవైపు ప్రమాదం జరిగిన పరిశ్రమను సిఐటియు, సిపిఐ, సిపిఎం, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు సందర్శించి మృతుల కుటుంబాలకు తగిన విధంగా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్‌చేశారు ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదం జరగకుండ తగిన చర్యలు తీసుకోవాలని తాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కార్మికసంఘాల నాయకులు గణిశెట్టి సత్యనారాయణ తదితరులు పరిశ్రమను సందర్శించిన వారిలో ఉన్నారు.

## న్యూబిఎండబ్ల్యూ ఎం340ఐ డ్రైవ్ విడుదల

విశాఖపట్నం డిసెంబర్ 27, ప్రభాతవార్త

రిఫ్రెష్ చేయబడిన డిజైన్, మరింత థ్రిల్లింగ్ డైనమిక్స్‌తో బిఎండబ్ల్యు ఇండియా నేడు దేశంలో కొత్త బిఎండబ్ల్యు ఎం 340ఐ డ్రైవ్ ని విడుదల చేసింది స్థానికంగా బిఎండబ్ల్యు గ్రూప్ ప్లాంట్ చెన్నైలో ఉత్పత్తి చేయబడిన ఈ కారు బిఎండబ్ల్యు డీలర్‌షిప్ నెట్‌వర్క్‌లో, సావ్.బిఎండబ్ల్యు.ఇన్ ద్వారా బుకింగ్‌లకు అందుబాటులో ఉంది జనవరి 2023 నుంచి డెలివరీస్ ప్రారంభమవుతాయి. భారతదేశంలో మార్కెట్ కోసం 2021లో ప్రత్యేకంగా పరిచయం చేసిన బిఎండబ్ల్యు ఎం340ఐ ఎక్స్ భారతదేశంలో తయారు చేయబడిన ఎం ఇంజిన్ కలిగిన మొదటి హై-పర్ఫార్మెన్స్ కలిగిన ఈ మోడల్ తన కమాండింగ్ పనితీరు, ఆకర్షణీయమైన డిజైన్ రిచ్ ఫీచర్ లిస్ట్, అది అందించే ప్రత్యేకమైన ఎం డ్రైవింగ్ అనుభవంతో తన సెగ్మెంట్లో బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది.బిఎండబ్ల్యు గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్ విక్రమ్ పవాహ్ మాట్లాడుతూ డ్రైవ్ కల్చరంగా విజేతగా నిలుస్తుంది, ఇది ఎం ఇంకా శక్తివంతమైన స్పోర్ట్స్ సెడాన్ కావాలనుకునే ఔత్సాహికులకు ఒక ప్రీమియమ్ సెడాన్ కావాలనుకునే ఒటోబాల్లా హాయిల కోరికలను తీరుస్తుందని తెలిపారు.ఈ కొత్త రిఫ్రెష్ అవతార్ ఎం 340ఐ ఆభ్యాసాన్ని మరింత పటిష్టం చేస్తుంది. మరింత మంది బ్రాండ్ అభిమానులు, ఎం ఔత్సాహికులను గెలుచుకుంటుంది.

## పద్మనాభంలో రూ.46 లక్షల నిధులతో సామాజిక భవన నిర్మాణానికి భీమిలి ఎమ్మెల్యే శంకుస్థాపన

పద్మనాభం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభంలో ఉన్న జిల్లా పరిషత్ అతిధి గృహం ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ శాఖ నిధులతో రూ.46లక్షల ఖర్చుతో చేపడుతున్న సామాజిక భవనం నిర్మాణానికి మంగళవారం భీమిలీ ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కె.లక్ష్మణ పాండ్రంగి పిఏసిఎస్ అధ్యక్షులు అప్పారావు, పద్మనాభం సర్పంచ్ టి పాప వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు టి.పద్దు ఎం అప్పలనాయుడు కృష్ణాపురం మాజీ సర్పంచ్ బొలె అప్పలనాయుడు సిరికాండం గ్రామ సర్పంచ్ పి.చిన్నారావు, రెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ సిరిగుడి ఆదిబాబు మండల వైసీపీ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడారి తులసిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత గుండెవ్యాధుల పరీక్షా వైద్యశిబిరం

విశాఖపట్నం, డిసెంబర్ 27,ప్రభాతవార్త



ఆడారితులసి రావు చారిటబుల్ ట్రస్ట్ (ఏటిఆర్ ట్రస్ట్) ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం ఉదయం 9గంటల నుంచి కుమారి కళ్యాణమండపం గోపాలపట్నం నందు ఆడారి తులసిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సౌజన్యంతో బెహరా భాస్కరరావు జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ పర్యవేక్షణలో ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్ష వైద్యశిబిరం నిర్వహించారు. కావున 91, 92 వార్డుల్లో ప్రజల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ శిబిరంలో అందించే సేవలన్ని పూర్తి ఉచితం వైట్ రేషన్‌కార్డు కలిగి ఉండాలని తెలిపారు

## పిఆర్ఎస్ఐ విశాఖ శాఖకు జాతీయ అవార్డు



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

భారత ప్రజాసంబంధాల సంఘం (పిఆర్ఎస్ఐ) విశాఖ శాఖ ఉత్తమ కార్యక్రమాల నిర్వహణకు గాను జాతీయ స్థాయి అవార్డు లభించింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతున్న 44వ జాతీయ పిఆర్ఎస్ఐ మంగళవారం జరిగిన ముగింపు సమావేశంలో ఈ అవార్డును పిఆర్ఎస్ఐ విశాఖ శాఖచైర్మన్ డాక్టర్ పిఎల్ కె మూర్తికి సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన మధ్యప్రదేశ్ గవర్నర్ మంగుభ్భాయ్ పటేల్ పిఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అజిత్ పాథక్ చేతులమీదుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యుడు రావు ఉదయ ప్రతాప్ సింగ్ ప్రత్యేక అతిధిగా పాల్గొన్నారు. పిఆర్ఎస్ఐ దక్షిణ భారత విభాగం ఉపాధ్యక్షుడు యు ఎస్ శర్మ, సెక్రటరీ జనరల్ వై బాబ్జీ ప్రత్యేక అతిధులుగా పాల్గొన్నారు. విశాఖపట్నం శాఖ నుంచి పిఆర్ఎస్ఐ సంయుక్త కార్యదర్శి ఎమ్ కె వి ఎల్ నరసింహం కోశాధికారి ఎన్ వి నరసింహం కార్యవర్గ సభ్యులు బి వి విజయప్రసాద్, శివసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ తన కుమారుని వివాహపత్రికను జీవీఎంసీ కమిషనర్, పోలీసు కమిషనర్లకు అందజేత





విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

జనవరి 27న బెంగళూరులో జరగనున్న తన కుమారుడు శరత్ వివాహానికి నగర పోలీసు కమిషనర్ శ్రీకాంత్, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబుని ఆహ్వానించిన విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ.

## అధికారులు గ్రామ సచివాలయ కన్వీనర్లకు సహకరించండి

### పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్



పరవాడ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

అధికారులు గ్రామ సచివాలయాల నూతన కన్వీనర్‌లు, వాలెంటీర్లుతో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్లెవిధంగా చూడాలని అంటు పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ అన్నారు. మంగళవారం వెన్నలపాలెం కళ్యాణమండపంలో పార్టీ మండల స్థాయి నాయకులు, అధికారులు,గ్రామ సచివాలయ సిబ్బంది, నూతనంగా నియమింపబడ్డ గ్రామ సచివాలయ కన్వీనర్‌లు, వాలెంటీర్లుతో యంఎల్‌సి వరుదు కళ్యాణి సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్, యంఎల్‌సి వరుదు కళ్యాణి తదితరులు మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి సామాన్యులకు ప్రభుత్వ సేవలు, పధకాలు వారి ముంగిటకే తీసుకువచ్చారని అన్నారు.ప్రజల సమస్యలు మరింతగా తీర్చడానికి గ్రామ కన్వీనర్‌ల వ్యవస్థను తీసుకు వచ్చారని వీరికి అధికారులు తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వ పధకాలు ప్రచారమే ముఖ్యంగా అందరు పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి పైల వెంకటపధ్మలక్ష్మి శ్రీనివాస్, జెడ్‌పిటిసి పియస్ రాజు,వైసిపి పెందుర్తి నియెజకవర్గ ఇన్‌చార్జి అజయ్‌రాజ్, వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసరావు, పలు గ్రామాల వైసిపి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, పలు శాఖల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రంగురాళ్లు తవ్వుతున్న ముగ్గురు వ్యక్తుల అరెస్టు

### 11మందిపై బైండోవర్ కేసుల - మంప ఎస్సై లోకేష్

కొయ్యూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని మంప పోలీసుస్టేషన్ పరిధిలోగల బాలరేవులశివారు కొండపై రంగురాళ్ల తవ్వకాలు జరుపుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకుని, వారిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్టు మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. పట్టుబడిన నిందితులు నాగేష్, వెంకటేశ్వర్రావు, చిన్నారావుగా వివరించారు. ఈ రంగురాళ్ల తవ్వకాలకు సహకరిస్తున్న బాలరేవుల గ్రామానికిచెందిన 11మందిపై బైండోవర్‌కేసులు నమోదు చేసినట్టు వివరించారు. అంతేగాక రంగురాళ్ల తవ్వకాలకై ఎవరైనా కొత్తవ్యక్తులు వస్తే సమాచారమివ్వాలని ఎస్ఐ లోకేష్ కోరారు. తవ్వకాలకు పాల్పడినవారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. కార్యక్రమంలో మంప పోలీసుస్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను దగా చేస్తున్న వైసిపి ప్రభుత్వం

### స్థానిక ప్రజాప్రతినిధులారా కళ్లుతెరవండి- టిడిపి నేత ఎంవివి



కొయ్యూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త

రైతుపక్షపాత ప్రభుత్వమంటూ గొప్పలు చెప్పుకుంటున్న వైసిపిప్రభుత్వం వాస్తవానికి రైతులను పూర్తిగా దగాచేస్తోందని టిడిపిఎస్టీసెల్ రాష్ట్రనేత, జిసిసి మాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ ధ్వజమెత్తారు. మంగళవారం మండలంలోని కొయ్యూరుశివారు వరిపొలాల్లో కొనుగోలుకునోచని ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. అటుపై ఆయన స్థానికనేతలతో కలిసి మాట్లాడుతూ ప్రతివరిగింజా కొనుగోలుచేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ఒక్క గింజకూడా కొనలేదన్నారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు దారిలేక వ్యాపారులకు విక్రయించకతప్పడంలేదన్నారు. దీనితో దళారులు తమకు నచ్చినరేటును మాత్రమే రైతులకు ముట్టజెప్పి ధాన్యాన్ని పట్టుకుపోతున్నారన్నారు. నాసిరకం విత్తనాలు ప్రభుత్వం ఇవ్వడంతో దిగుబడి పూర్తిగా తగ్గిపోయి ఇబ్బంది పడుతున్న రైతన్నలకు, కనీసం గిట్టుబాటుధర కూడా దక్కకపోవడం విచాకరమన్నారు. ప్రభుత్వం ధాన్యకొనుగోలు కేంద్రాలను నామమాత్రంగానే పెడుతోందని, దీనికి ఉదాహరణ మండలకేంద్రంలో కొనుగోలు కేంద్రం పెట్టకుండా, ఎం.మాకవరంలో పెట్టడమేనన్నారు. ఇంతజరుగుతున్నా స్థానిక వైసిపిప్రజాప్రతినిధులు ఏంచేస్తున్నారని ప్రశ్నించిన ఆయన, రైతన్నలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. టిడిపిప్రభుత్వంతోనే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు, టిడిపి నేతలు మేడిబోయినచిన్నా, ఖాన్ పాల్గొన్నారు.

## 41వ వార్డులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం

### దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జీ



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం మంగళవారం ఉదయం 39వ వార్డు, సాయంత్రం 41వ వార్డు జ్ఞానాపురంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జ్ గండి బాబ్జీ పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్తుంటే ప్రతి ఒక్కరు కూడా ఈ ప్రభుత్వం మీద తీవ్రమైన వ్యతిరేకత చెప్పున్నారు. రేషన్‌కార్డులు కట్ చేశారు. పెరిగిపోయిన రైతుల తోటి ఈ పెన్షన్ లేకపోవడంతో మీ చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రతి ఒక్కరూ చెప్పడం జరుగుతుంది. ప్రభుత్వం ఎప్పుడు దిగిపోతుందా చంద్రబాబునాయుడు ఎప్పుడు వస్తారా మా కష్టాలు అన్ని తీరుతాయా అనేసి చెప్పడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో 39వ వార్డు అధ్యక్షులు వాసుపల్లి దానేష్, బీసీ సెల్ అధ్యక్షులు మైలపల్లి శ్రీను, లడ్డుబాయ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ అనీఫ్ 41వ అధ్యక్షులు ఐతి, మధుబాబు, ఐతి రవిబాబు క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు పాత్రపల్లి రాజకుమార్, కిషోర్‌కుమార్, సీఎం రమణ, విళ్లురి డాక్టర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్‌ను ఎదుర్కొనే సామర్ధ్యం విమ్స్‌లో సిద్ధం

**- 100 నుంచి 600 పడకలతో పాటు ప్రతి పడకకు ఆక్సిజన్ సదుపాయం - 200 ఐసీయు పడకలతో రోగులకు అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు - రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నదే విమ్స్ లక్ష్యం : కోవిడ్ ఏర్పాట్లపై విమ్స్‌లో మాక్‌డ్రిల్‌లో విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు**

ఆరిలోవ, డిసెంబర్ 27, ప్రభాతవార్త



చైనా దేశాన్ని అతలాకుతలం చేస్తున్న కోవిడ్ బిఎఫ్-7 భారత్‌లో కూడా ప్రభావం చూపే అవకాశాలు ఉన్నట్టు నిపుణులు అంచనాలు వేస్తున్నారని, ఈ తరుణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు ఆసుపత్రులను సిద్ధం చేస్తున్నారని, అందులో భాగంగా మొదటి రెండు వేవ్‌ల్లో డెడికేటెడ్ కోవిడ్ ఆసుపత్రిగా నిలిచిన విమ్స్ ఆసుపత్రి ఇప్పుడు మూడో వైవ్‌ను సామర్ధవంతంగా ఎదుర్కొనే సామర్ధ్యం సిద్ధం చేశామని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె,రాంబాబు తెలిపారు. ఇందుకు సంబంధించి విమ్స్ ప్రాంగణంలో మంగళవారం మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ కోవిడ్ విజయవంతంగా ఎదుర్కొనేందుకు పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నామని,



అందులో భాగంగా కోవిడ్ రోగులకు అందించాల్సిన మందులు, ఆక్సిజన్ సరఫరాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తుగా నిల్వ చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం 100 పడకలను కేటాయించడం జరిగిందని, అవసరం బట్టి వాటి సంఖ్యను 600 పడకల వరకు పెంచుకుంటూ వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రతి పడకకు ఆక్సిజన్ సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 200 ఐసీయూ పడకలకు అందుబాటులోకి తీసుకుని రాగల సామర్ధ్యం విమ్స్ ఆసుపత్రిలో ఉందన్నారు. విమ్స్‌లో అందుబాటులో ఉన్న రెండు ఆక్సిజన్ ట్యాంకులు, రెండు ఆక్సిజన్ ప్లాంట్లు పరిశీలించి వాటి పని తీరును గమనించడం జరిగిందన్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలను సిద్ధం చేసినట్టు తెలిపారు. కోవిడ్‌ను ఎదుర్కొన్నందుకు ఎవరెవరు ఎటువంటి విధులు నిర్వర్తించాలనేది కేటయించడం జరిగిందన్నారు. అన్ని విభాగాల ఇబ్బంది సమన్వయంతో రోగులకు ఉత్తమ వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

**సాధారణ రోగులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక బ్లాకు ...**

విమ్స్ ఆసుపత్రి ప్రస్తుతం సాధారణ రోగులకు ఉత్తమ వైద్యం అందించడంలో నిమగ్నమై ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు కోవిడ్ లక్షణాలు అయినా జ్వరాలు ఓపీను ప్రత్యేక బ్లాకు తరలించడం జరిగిందన్నారు. అక్కడే రోగులకు పరీక్షించి కరోనా పాజిటివ్ అయితే కోవిడ్ వార్డుకు సాధారణ జ్వరం అయితే సాధారణ వార్డుకు తరలించడం జరుగుతుందన్నారు.

## 'ఇదేం ఖర్మ' సర్వే పత్రాలను ఎమ్మెల్యేకు అందజేత



ఆరిలోవ, డిసెంబర్ 27, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక 12వ వార్డులో గత కొన్ని రోజులుగా వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు నేతృత్వంలో నిర్వహించిన 'ఇదేం ఖర్మ' మనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటా నిర్వహించిన సర్వే పత్రాలను మంగళవారం తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబుకు అందజేశారు. సుమారుగా 2700 కుటుంబాల ప్రజా సమస్యలను తెలుసుకుని ఎమ్మెల్యేకు అందించడంతో వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజును ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం కాయమని, వైకాపా ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ విసిగెత్తి పోతున్నారని, జగన్ పాలనకు త్వరలోనే ప్రజలు బుద్ధిచెపుతారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, ఒమ్మి పోలరావు, ఏడువాక సన్యాసిరావు, పోతిన భరత్, బాదరు బాలరాజు, మగడ రాజారావు, వానపల్లి గణేష్, ఒమ్మి రాజు తదితరులు పాల్గొన్నారు.

## 29న ఘంటసాల స్వరార్చన

### పోస్టర్ ఆవిష్కరించిన సీయూ వీసీ

విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త



శతాబ్ది గాయకుడు ఘంటసాల శత జయంతి సందర్భంగా ఈనెల 29న ఘంటసాల స్వరార్చన పేరిట సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు ఘంటసాల స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు తెలిపారు. మంగళవారం జెఆర్ నగర్ లోని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జీఎస్ఎన్ రాజు తన నివాసంలో గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ ఈనెల 29న సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ప్రముఖ గాయినీ గాయకులు ఘంటసాల గీతాలు ఆలపిస్తామన్నారు. కళాకారులు కె బ్రహ్మాజీ, వి గోపాలకృష్ణ మూర్తి కీబోర్డు సోమేష్ , డా.కృష్ణ హారికలు ఘంటసాల స్మారక పురస్కారాలు అందజేస్తమని అందరూ హాజరుకావలని కోరారు. ఈకార్యక్రమంలో కళారంగ నిర్వాహకులు కొణతాల రాజు, మెలోడి సత్యనారాయణ, వి ప్రభాకర్, ఎన్ బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా అందజేత

ఆరిలోవ, డిసెంబర్ 27, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు ఆరిలోవ జైభీమ్ నగర్‌లో నివాసముంటున్న కదిరి మంగ అనే మహిళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ సోమవారం మృతిచెందింది. వైఎస్సాఆర్ బీమా పథకం ద్వారా మృతురాలు కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయంకు గాను తక్షణ సాయం కింద 10 వేల రూపాయలు నగదును వార్డు అధ్యక్షులు కెల్ల సత్య నారాయణ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ గణేష్, వాలంటీర్లు, పార్టీ నాయకులు బేదా దుర్గారావు, బి.వెంకటరెడ్డి, శ్రీను, పిల్లి వీర్రాజు, పోలా రావు. అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, SWAMI SURESH S/O Mailipilli Balaraju, R/O 2-5-B Umilada, Pedda Veedhi, Santhabommali, Srikakulam, Changing My Name From Swami Suresh To Mailipilli Suresh S/O Mailipilli Balaraju Henceforth Being Called As Mailipilli Suresh For All Purposes.

(Ro.No.46111)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## 51వ వార్డులో ప్లాస్టిక్‌పై అవగాహన



మాధవధార, డిసెంబర్ 27 (ప్రభాతవార్త)
ఆర్‌జివి కృష్ణ జేసీ-5, ఎస్.జనధన్, ఎస్ఎస్, కృష్ణ ఎస్‌వి, మలేరియా ఎస్‌వి తదితరులు 51వ వార్డు అంబేద్కర్ కాలనీలో మంగళవారం పర్యటించి స్థానికులకు ప్లాస్టిక్‌పై అవగాహన, విభజన ప్రచారం, ఎఎల్ఈ కార్యకలాపాలు, ఇంటింటికీ సేకరణ, వినియోగదారు ఛార్జీలు, క్లాప్ వాహనం తనిఖీ, డెంగ్యూ అవగాహన కల్పించారు. అనంతరం 51 వార్డు కార్యదర్శులు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు.

## యూజర్ చార్జీల సర్వే వేగవంతం చేయండి



విశాఖపట్నం, డిసెంబర్27 (ప్రభాతవార్త)
క్లాప్ పథకంలో భాగంగా యూజర్ చార్జీల సర్వే వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ పి.రాజా బాబు కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం ఆయన జోన్-3, 14వ వార్డు పరిధిలో సీతమ్మధార పలు ప్రాంతాలలో అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావుతో కలసి సందర్శించారు. కమిషనర్ మాట్లాడుతూ చెత్త నిర్వహణకు క్లాప్ పథకంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు యూజర్ చార్జీలను చెల్లించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మురుగు వాడలలోనూ, దారిద్ర రేఖకు పైన గల ప్రాంతాలలో ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం యూజర్ చార్జీల వసూలు వేగవంతం చేయాలని వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. యూజర్ చార్జీలపై ప్రజలకు అవగాహన కల్పించి వసూలు చేయాలని ఆదేశించారు. రోజూ ప్రతి ఇంటి నుండి విధిగా చెత్త సేకరించాలని, అలా చేసిన యెడల యూజర్ చార్జీలు ప్రజలు స్వచ్ఛందంగా కడతారని కమిషనర్ కార్యదర్శులకు తెలిపారు. సచివాలయంలో యూజర్ చార్జీలు రోజు వారి వివరాలు ఉండేలా చూడాలని, ఏ రోజు కారోజు కలక్షన్ వెంటవెంటనే నమోదు చేయాలని సూచించారు. కొన్ని గృహ సముదాయాల వారు యూజర్ చార్జీలను చెల్లించే విషయంలో ఒప్పుకోవడం లేదని, సాం కేతిక లోపం వలన యూజర్ చార్జీల వసూలు నమోదు అవడం లేదని కార్యదర్శులు కమిషనర్ దృష్టికి తీసుకు రాగా, వాటిని పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధాన వైద్యాధికారి డా.కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, పర్యవేక్షక ఇంజినీరు సత్యనారాయణ రాజు, కార్య నిర్వాహక ఇంజినీరు శ్రీనివాస్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## పండుగ సందర్భంగా ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, డిసెంబర్ 27 (ప్రభాతవార్త)
పండుగ సీజన్‌లో ప్రజల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, అదనపు రద్దీని క్లియర్ చేయడానికి, ఈస్ట్ కోస్ట్ రైల్వే వివిధ గమ్యస్థానాలకు వారపు ప్రత్యేక రైళ్ల సేవలను విస్తరించాలని నిర్ణయించింది. అన్ని రైళ్లు ఇప్పటికే ఉన్న మార్గం, సమయాలు, స్టాపేజ్‌లతో నడుస్తాయి. విశాఖపట్నం-సికింద్రాబాద్-విశాఖపట్నం ప్రత్యేక (08579/08580) రైలు నెం.08579 విశాఖపట్నం-సికింద్రాబాద్ వీక్లీ స్పెషల్ రైలు బుధవారం 19గం.కు విశాఖపట్నం నుండి బయలుదేరి 4 జనవరి నుండి 20న చేరుకుంటుంది. తిరుగు దిశలో రైలు నెం.08580 సికింద్రాబాద్-విశాఖ పట్నం వీక్లీ స్పెషల్ రైలు గురువారం 5 జనవరి నుండి 23 ఫిబ్రవరి వరకు 19.40గం.కు సికింద్రాబాద్ నుండి బయలుదేరి మరుసటి రోజు 6.40గం.కు విశాఖపట్నం చేరుకుంటుంది. 2వ ఏసీ-1, 3వ ఏసీ-5, స్లీపర్ క్లాస్-10, జనరల్ సెకండ్ క్లాస్-5, సెకండ్ క్లాస్ కమ్ లగేజ్, డిసేబుల్డ్ కోచ్‌లు-2 విశాఖపట్నం-మహబూబ్‌నగర్-విశాఖపట్నం స్పెషల్ (08585/08586) 85 రైలు విశాఖ పట్నం-మహబూబ్‌నగర్ వీక్లీ స్పెషల్ రైలు 3 జనవరి నుండి 28ఫిబ్రవరి వరకు మంగళవారాల్లో 17.35 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరుతుంది. ఇది మరుసటి రోజు 10.30గం.కు మహబూబ్‌నగర్ చేరుకుంటుంది. తిరుగు దిశలో రైలు నెం.08586 మహబూబ్‌నగర్ -విశాఖ పట్నం నుండి బయలుదేరుతుంది. 4 జనవరి నుండి 1 మార్చి వరకు బుధవారాల్లో 18.20 గంటలకు మరుసటి రోజు 9.50గం.కు విశాఖపట్నం చేరుకుంటుంది. 3వ ఏసీ-3, స్లీపర్ క్లాస్-10, జనరల్ సెకండ్ క్లాస్-6, సెకండ్ క్లాస్ కమ్ లగేజ్, డిసేబుల్డ్ కోచ్‌లు 2 ఉంటాయన్నారు. విశాఖపట్నం-తిరుపతి-విశాఖపట్నం ప్రత్యేక (08583/08584) రైలు నెం.08583 విశాఖపట్నం-తిరుపతి వీక్లీ స్పెషల్ రైలు సోమవారం 19.10గం.కు విశాఖపట్నంలో బయలుదేరుతుంది. ఇది 2 జనవరి నుండి 5వ తేదీ 20 ఫిబ్రవరి వరకు 1వ రోజు తిరుపతికి చేరుకుంటుంది. తిరుగు దిశలో రైలు నెం.08584 తిరుపతి-విశాఖపట్నం వీక్లీ స్పెషల్ రైలు 3 జనవరి నుండి 28 ఫిబ్రవరి వరకు మంగళవారాల్లో 21.55గం.కు తిరుపతిలో బయలుదేరి మరుసటి రోజు 10.15గం.కు విశాఖ పట్నం చేరుకుంటుంది. 2వ ఏసీ-1, 3వ ఏసీ-4, స్లీపర్ క్లాస్-10, జనరల్ సెకండ్ క్లాస్-5, సెకండ్ క్లాస్ కమ్ లగేజ్, డిసేబుల్డ్ కోచ్‌లు-2 ఉంటాయన్నారు. విశాఖపట్నం-బెంగళూరు కాంట్ విశాఖ పట్నం (08543/08544) రైలు నెం.08543 విశాఖపట్నం-బెంగళూరు కాంట్ సూపర్‌ఫాస్ట్ వీక్లీ స్పెషల్ రైలు విశాఖపట్నం నుండి ఆదివారం 15.55గం.కు బయలుదేరి 3 జనవరి నుండి 226 02301 వరకు 22602301 వరకు బెంగళూరు చేరుకుంటుంది. రోజు 9.15గం. తిరుగు దిశలో రైలు నెం.08544 బెంగళూరు కాంట్-విశాఖపట్నం సూపర్‌ఫాస్ట్ వీక్లీ స్పెషల్ రైలు సోమవారం 15.50 గంటలకు 2 జనవరి నుండి 27 ఫిబ్రవరి వరకు బెంగళూరు కాంట్ నుండి బయలుదేరి మరుసటి రోజు 11గం.కు విశాఖపట్నం చేరుకుంటుంది. 2వ ఏసీ-1, 3వ ఏసీ-5, స్లీపర్ క్లాస్-10, జనరల్ సెకండ్ క్లాస్-5, సెకండ్ క్లాస్ కమ్ లగేజ్, డిసేబుల్డ్ కోచ్‌లు-2 02809/02810 భువనేశ్వర్-తిరుపతి-భువనేశ్వర్-భువనేశ్వర్ వీక్లీ సూపర్‌ఫాస్ట్ 2008 ఎక్స్‌ప్రెస్ భువనేశ్వర్-తిరుపతి వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ 7జనవరి నుండి 25 ఫిబ్రవరి వరకు శనివారాల్లో 13.55 గం.కు భువనేశ్వర్‌లో బయలుదేరుతుంది. అదే రోజు విజయనగరం వద్ద 18.30గం.కు 18.40గం.కు బయలుదేరి విశాఖపట్నం చేరుకుంటుంది. దువ్వాడ 19.35గం.కు చేరుకుని 19.37 గం.కు బయలుదేరి ఆదివారం ఉదయం 7.50గం.కు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు దిశలో, రైలు నెం.02810 తిరుపతి-భువనేశ్వర్ వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఆదివారం 20.00గం.కు 8 జనవరి నుండి 26ఫిబ్రవరి వరకు తిరుపతిలో బయలుదేరుతుంది. ఇది సోమవారం దువ్వాడ 08.18 గంటలకు చేరుకుని 08.20 గంటలకు బయలుదేరుతుంది. విజయనగరం 10గం.కు చేరుకుని 10.10గం.కు బయలుదేరి సోమవారం 16.30గం.కు భువనేశ్వర్ చేరుకుంటుంది. 3వ ఏసీ-16, జనరేటర్ మోటార్ కార్లు-2 కలవని త్రిపాఠి, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ తెలిపారు.

## సత్య కళాశాల విద్యార్థికి జాతీయ స్థాయి భరతనాట్యం పోటీలలో ద్వితీయ, తృతీయ స్థానం



మాధవధార, డిసెంబర్ 27 (ప్రభాతవార్త)
సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి జి.పుష్పలత ఇటీవల తిరుపతిలో మహతి ఆడిటోరియంలో రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో జరిగిన 32వ జాతీయ స్థాయి నృత్య పోటీలలో గ్రూప్‌డ్యాన్స్‌లో ద్వితీయ స్థానం, సోలోలో తృతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంవి సాయిదేవమణి, అధ్యాపకులు, విద్యార్థులు పుష్పను అభినందించారు. పుష్ప భరతనాట్యంలో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని శిక్షణాధికారిణి ఆకాంక్షించారు.

## సింహాచలం పరిసర ప్రాంతంలో లవ్ వెర్సెస్ మనీ చిత్ర షూటింగ్ ప్రారంభం



విశాఖపట్నం, డిసెంబర్ 27 (ప్రభాతవార్త)
విశాఖపట్నంలో మంగళవారం నల్ల అక్షయకృష్ణ దర్శకత్వం వహిస్తున్న లవ్ వర్సెస్ మనీ సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవానికి జనసేన పార్టీ డాక్టర్స్ సెల్ వైస్ చైర్మన్ బొడ్డేపల్లి రఘు, స్టేట్ పైనాన్షియల్ కమిటీ మెంబర్ జనసేన పార్టీ పీలా రామకృష్ణ వైజాగ్ జనసేన పార్టీ లీడర్ సంకు వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథులుగా పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. క్లాప్ కొట్టి సినిమా షూటింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ఎం.డి ఇజాజ్ అహ్మద్, కో ప్రొడ్యూసర్ సనసల రవికుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ బొమ్మిడి కృష్ణారావు, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ బుస్సా బాలరాజు, ఏఆర్ మూవీ మేకర్స్ ప్రొడక్షన్స్ నెంబర్-2 నూతన చిత్రం లవ్ వర్సెస్ మనీ ఈ టాకీతో ఈ కథ మొదలవుతుంది. ఒక ఎన్నారై కుర్రోడు డబ్బుకు అలవాటు పడి కొంతమంది అమ్మాయిలను ట్రాప్ చేస్తూ జీవితానికి ఏ లక్ష్యం లేకుండా అలవాటుపడ్డ ఈతరం అబ్బాయి అమ్మాయిలకు ఈ కథ అంకితం చేస్తున్నామని కొవిడ్ హార్ర్ జోనల్లో సాగుతుందన్నారు. నటీనటులు సనసల రవికుమార్, హీరో ఆలీ అరవేటి, హీరోయిన్స్ రూప, జయశ్రీ, ఆకుల సున్ను, అందరూ నూతన నటీనటులు ఈ చిత్రం యూత్‌కి ఎంతో దగ్గరగా ఉంటుందని చిత్ర యూనిట్ చెప్పారు ఈ సినిమాని అందరూ ప్రేక్షకులు ఆదరిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి : ఎంపీపీ



దేవీపట్నం, డిసెంబర్ 27 (ప్రభాతవార్త)
యువత క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ సమాజ సేవ, తల్లిదండ్రుల పట్ల గౌరవం పెంచు కోవాలని యువత చెడు మార్గం లో నడవకుండా క్రీడల పట్ల ఎక్కువగా ఆసక్తి కలిగి ఉండాలని దేవీపట్నం ఎంపీపీ కుంజం మురళి అన్నారు. దేవీపట్నం మండలం వెలగపల్లి గ్రామంలో మూడో రోజు నిర్వహి స్తున్న వైఎస్ఆర్ యూత్ క్రికెట్ టోర్నమెంట్లు ఆయన సందర్శించి టోర్నమెంట్‌లో పాల్గొన్న యువతలను అభినందించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో క్రీడలతో యువతలో ఐక్యత భావం పెరగడమే కాకుండా, చెడు వ్యసనాలకు గురికాకుండా శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. క్రీడలతో పాటు చదువుల లో కూడా రాణించాలని ఆయన అన్నారు. వైస్ సర్పంచ్ పుసం పెద్ద, మడి రాజు, కోసు రామన్న దొర, వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా ప్రభుత్వ విద్యలో సమూల మార్పులు



చింతపల్లి డిసెంబరు 27(ప్రభాతవార్త)
పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యలో సమూల మార్పులను తీసుకొచ్చిందని పాడేరు శాసనసభ్యులు భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె చింతపల్లి మండలం కిన్నెర్ల ఎంపీపీ పాఠశాలలో టీడబ్ల్యూ బాలురు జిటిడబ్ల్యూ బాలికలు, లంబసింగి జిటిడబ్ల్యూ, బాలురు, కేజీబీవీ తాజంగి, జియుపిఎస్ తాజంగి, జిహెచ్ఎస్ లంబసింగి విద్యార్థులకు ఎమ్మెల్యే ట్యాబ్‌లను అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పన దగ్గర నుంచి విద్యాబోధన వరకూ అన్నింట్లోనూ సమూల మార్పులను తీసుకొచ్చినటువంటి ఏకైక ప్రభుత్వం తమదేనని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సాంకేతిక విద్యా అనుసంధానంలో భాగంగా ప్రభుత్వం బైజూస్ సంస్థతో ఒప్పందం చేసుకుందని, ఎనిమిదవ తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు అందజేస్తుందని చెప్పారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ ట్యాబ్‌లను విద్యార్థుల ఉపయోగించుకొని ఉత్తమ విద్యను పొందాలని సూచించారు. ఎంపిపి అనూషదేవి, స్థానిక సర్పంచ్ వనగల సోమరత్నం, స్థానిక ఎంపిటిసి మఠం రాజులమ్మ, వైస్ ఎంపీపీ శారద, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరిరవి, సీనియర్ నాయకుడు బెన్నుబాబు, ఎంఈఓ ప్రసాద్, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొలగించిన పింఛన్లు తక్షణమే పునరుద్ధరణ చెయ్యాలి

### సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కిల్లో సురేంద్ర వైసీపీ ప్రభుత్వానికి డిమాండ్



ముంచంగిపుట్టు, డిసెంబర్ 27 (ప్రభాతవార్త)
మండలంలో ఉన్న 375 గ్రామాలు, 14 సచివాలయాల పరిధిలో ఉన్న 23 గ్రామపంచాయితీకి చెందిన ఆదివాసీ గిరిజనులకు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన తరగతుల భరోసా కల్పించుచందుకు ఇచ్చే పింఛన్లు 400 పైన వైసీపీ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం తొలగించడం సరైంది కాదని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ స్థానిక సామాజిక భవనంలో పత్రిక విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పింఛనుదార్లకు అందరికి పింఛన్లు ఇస్తామని చెప్పి అబద్ధపు హామీలు ఇచ్చి ఇప్పుడు నిబంధనల పేరిట నాలుగు చక్రాల వాహనం ఉందని, 300 యూనిట్స్ విద్యుత్ వినియోగం భూమి అధికంగా ఉందని వైసీపీ ప్రభుత్వం కుంటి సాకులు చెప్పి ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. పింఛన్లు పునరుద్ధరణ చెయ్యకపోతే లబ్దిదారులదరితో మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సీపీఎం మండల కార్యదర్శి కిల్లో బేమరాజు కొర్ర త్రినాధ్ ఎం.ఎం.శ్రీను పాల్గొన్నారు.

## నేటి నుండి ఐటీడీఏ స్థాయి గిరి విజ్ఞాన సంబరాలు

### ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ



పాడేరు,డిసెంబర్ 27,ప్రభాతవార్త
గిరి విజ్ఞాన సంబరాలను విజయవంతంగా చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ ఆదేశిం చారు. తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమ పాఠశాలలో నిర్వహించనున్న గిరివిజ్ఞాన సంబ రాల ఏర్పాట్లను మంగళవారం పిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల28,29,30 తేదీలలో గిరివిజ్ఞాన సంబరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఐటీడీఏ స్థాయిలో జరుగుతున్న గిరి విజ్ఞాన సంబరాల్లో 122 స్కూల్స్ నుండి విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. ప్రతిరోజు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండల రావు, ఏటిడబ్ల్యూఓ ఎల్.రజని, హెచ్ఎం ఆర్.జాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీడీఎస్ రికవరీ భాధ్యత డిడిఓలదే

### టీడీఎస్ సక్రమంగా లేకుంటే నోటీసులు : ఆదాయ పన్ను అధికారి రేణుకాదేవి



పాడేరు, డిసెంబర్27,ప్రభాతవార్త
సిబ్బంది జీతభత్యాలు డ్రా చేస్తున్న కార్యాలయపు డ్రాయింగ్ అధికారి సిబ్బంది నుండి టిడిఎస్ రికవరీ చేసే భాధ్యత వహించాలని విశాఖపట్నం ఆదాయపు పన్ను అధికారి ఎన్.రేణుకాదేవి కోరారు. మంగళవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని డిడిఓలకు నిర్వహించిన టిడిఎస్ అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ, ప్రతి మూడు నెలలకు ఒకసారి టిడిఎస్ సరి చూసుకొని ఆదాయపు పన్ను శాఖకు తెలియపర్చాలన్నారు. సిబ్బందికి గత ఏడాది పడిన ఆదాయపు పన్నును పరిగణనలోకి తీసుకొని దాని ప్రకారం ప్రతి నెలా సిబ్బంది నుండి రికవరీ చేయటం ద్వారా సంవత్సరం చివరలో ఒకేసారి సిబ్బందిపై భారం పడకుండా చూడాలని ఆమె సూచించారు. వసూలు చేసిన టిడిఎస్ సకాలంలో కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి మాట్లాడుతూ డిడిఓలు అందరూ ఆదాయపు పన్నుపై పూర్తి అవగాహన కలిగించుకొని, సిబ్బందికి ఇబ్బంది లేకుండా ప్రతి నెల టిడిఎస్ రికవరీ చేయాలన్నారు. అదేవిధంగా సకాలంలో సంబంధిత సిబ్బంది చివరి నిమిషంలో హడావిడి పడకుండా సకాలంలో వ్యక్తిగత రిటర్న్ ఫైల్ చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా ఖజానాధికారి ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రతి శాఖా ట్యాన్ నంబరు పొందాలని, సిబ్బంది నుండి చేసే ఆదాయపు పన్ను రికవరీని ఆ నంబర్ ద్వారా చెల్లించినప్పుడే ఆ శాఖకు వస్తుందని, తద్వారా ఆ ట్యాన్ నంబర్లో ఆదాయపు పన్ను చెల్లింపుదారుల వివరా లతో రికన్సిల్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆదాయపు పన్ను ఇన్స్పెక్టర్లు కుమార్, ఉమామహేశ్వరరావు, రమేష్, బాబ్జి, శ్రీధర్‌లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆదాయపు పన్ను మదింపుపై వివిధ అంశాలను కూలంకషంగా వివరించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఐటిడిఎ పిఓ గోపాలకృష్ణను ప్రభుత్వానికి సరెండర్ చెయ్యాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు విద్యార్థి, గిరిజన, ఉద్యోగ, మహిళా, కార్మిక, ప్రజాసంఘాల వినతి



పాడేరు, డిసెంబర్27,ప్రభాతవార్త
గిరిజన వ్యతిరేకి పాడేరు ఐటిడిఏ పి.ఓ రోణంకి గోపాలక్రిష్ణని ప్రభుత్వానికి సరెండర్ చేయాలని కోరుతూ విద్యార్థి, గిరిజన, ఉద్యోగ, మహిళా, కార్మిక, ప్రజాసంఘాలు అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అంద జేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో ఉన్న కలెక్టర్ సుమిత్ కుమార్‌ను సంఘాల నాయకులు కలిసి పిఓ గోపాలకృష్ణపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ గిరిజన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు గిరిజన హక్కులు, చట్టాలు అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎన్నో అంశాలతో ఐటిడిఏకి వచ్చే గిరిజనులకు సమస్యలు పరిష్కారం అవుతుందో లేదో అర్థం అయ్యేలా చెప్పవలసిన బాధ్యత ఐటిడిఏ పీఓపై ఉందన్నారు. గిరిజనులకు ఐటిడిఏ పి.ఓ తం డ్రిలా వ్యవహరించాలని అయితే ప్రస్తుత పిఓ అందుకు భిన్నంగా ఉన్నారన్నారు. గిరిజన సంక్షే మమే ప్రధాన బాధ్యతగా మెలగాలి ఐటిడిఏ పి.ఓపై అనేక ఆశలు, ఆకాంక్షలను గతంలో ఐటిడిఏ పి.ఓలుగా పాడేరులో విధులు నిర్వహించిన అధికారులు కలిగించారన్నారు. ఐటిడిఏలో తం డోపతండోలుగా గిరిజనులు గ్రీవెన్సుకు వచ్చేవారని కానీ నేడు ఐటిడిఏ పట్ల గిరిజనులకు నమ్మ కం, విశ్వాసం కోల్పోతున్నారన్నారు. గిరిజన విద్యార్థుల మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ నిర్వహించాలని, మరణాలను అరికట్టడానికి ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్లను నియమించాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో అవినీతి, అక్రమాలను ప్రోత్సహించే విధంగా ఐటిడిఏ పి.ఓ, డి.డి కార్యాలయం నుండి ప్రత్యక్షంగా పరోక్షంగా తోడ్పాటునివ్వకూడదన్నారు. 3 నెలలపాటు హాస్టల్స్ నిర్వహణకు వార్డెన్ నియమాకంపై పాడేరు ఐటిడిఏ పి.ఓ జారీచేసిన సర్క్యులర్ను రద్దు చేయాలని, గిరిజన ఉద్యోగులపై వేధింపులను ఐటిడిఏ పి.ఓ నుండి నివారిం చాలని, గిరిజన ప్రజాప్రతినిధులను హేళన చేస్తున్న గిరిజన వ్యతిరేకి ఐటిడిఏ పి.ఓ రోణంకి గోపాలక్రిష్ణను సరెండర్ చేయాలని, గిరిజనులు అనుకూలమైన పి.ఓను నియమించాలని, కాఫీ హౌస్, పిఎంఆర్ మీటింగ్ హాళ్లను గిరిజన విద్యార్థి, ప్రజాసంఘాల సమావేశాలకు గతం మాదిరిగా ఉచితంగా ఇవ్వాలని, విద్యార్థి, గిరిజన, ఉద్యోగ, మహిళా, కార్మిక, ప్రజా సంఘాలతో సమ న్వయ సమావేశం నిర్వహించాలని, గిరిజన సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని పెదబయలు తహశీల్దార్ మృతిపై సమగ్ర విచారణ నిర్వహించాలని, పెదబయలు తహశీల్దార్ కార్యాలయం ఆర్.ఐ, సీనియర్ అసిస్టెంట్‌పై విధించిన సస్పెన్షన్ను రద్దుచేయాలని డిగ్రీ, ఇంటర్ గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన అడ్మిషన్, ట్యూషన్ ఫీజులను ఐటిడిఏ చెల్లించాలని, ఆశ్రమ పాఠశాలలలో ప్రజాసంఘాలను నిషేధిస్తూ గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి జారీచేసిన సర్క్యులర్ను రద్దుచేయాలని, పాఠశాలలో హెచ్ఎం మరియు వార్డెన్ అనుమతిలో ప్రవేశానికి అవకాశం కల్పించాలని, హాస్టల్స్ మెనూ సక్రమంగా అమలు చేయాలని, చర్మవ్యాధుల నివారణకు పటిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని, మాతృభాష విద్యావాలంటీర్లను రెన్యువల్ చేయాలని కలెక్టర్‌ను కోరినట్టు రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో కన్వీనర్లు చిన్నారావ్ ముప్వల లక్ష్మణరావు, సిఐటియు జిల్లా నాయకులు లింగేరి సుందర్‌రావు, నిరుద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కర్జ వై.కుమార్, రాజశేఖర్, బత్తిరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రవాణాశాఖలో మొక్కలు నాటే కార్యక్రమం



మాధవధార, డిసెంబర్ 27 ప్రభాతవార్త
రవాణా శాఖ కార్యాలయంలో మంగళవారం ఇండియా కో ఫౌండేషన్ వారి సహకారంతో డిటిసి రాజారత్నం సూచనలు మేరకు రవాణా శాఖ కార్యాలయ ఆవరణలో మొక్కలు ఆర్టీఓ రాం కుమార్ నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ తమవంతు కృషి చేయాలని కోరారు. ఇండియా కో ఫౌండేషన్ డైరెక్టర్ విజయచంద్ర, సహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస యాదవ్, నాగరాజు, రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పనితీరు మార్చుకోండి : సచివాల సిబ్బందికి ఎండిఓ హెచ్చరిక



మాడుగుల డిసెంబర్ 27 ప్రభాతవార్త
సచివాలయ సిబ్బంది తమ పనితీరును మెరుగు పరచుకోవాలని ఎండిఓ పీఎస్ఎల్వీ మీనా కుమారి ఆదేశించారు. మంగళవారం మాడుగుల మూడో సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె సచివాలయ సిబ్బంది పనితీరు మార్చుకొని పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యాలయ రికార్డులు పరిశీలించినప్పుడు అవి సక్రమంగా లేకపోవడంతో ఆమె అసంతృప్తి చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సాంకేతిక సహాయకులతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు.

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు తెలిసేలా చేయండి

### సచివాలయ కన్వీనర్లకు ప్రభుత్వం విప్ ధర్మశ్రీ సూచన



చోడవరం డిసెంబర్ 27 ప్రభాతవార్త
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు నేరుగా ప్రజలకు చేరవేయడంలో సచివాలయ కన్వీనర్లు ముఖ్య భూమిక పోషించాలని ప్రభుత్వ విప్ చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ సూచించారు. మంగళవారం చోడవరం నియోజకవర్గం పరిధిలో గల రావికమతం రోలుగుంట మండలాలకు సంబంధించి ఇటీవల నియమించిన సచివాలయ కన్వీనర్లతో కొత్తకోట రవి థియేటర్లోనూ, బుచ్చయ్యపేట చోడవరం మండలాలకు చెందిన కన్వీనర్లతో చోడవరం పార్టీ కార్యాలయంలో వేరువేరుగా నిర్వహించడం సమావేశంలో ఆయన పాల్గొని కన్వీనర్లకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ధర్మ శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతి సంక్షేమ పథకం ప్రజలు ముంగిటకే పారదర్శకంగా ఎటువంటి అవినీతి లేకుండా స్వయంగా చేరాలని సదుద్దేశంతో సచివాలయ వ్యవస్థ, వార్డు వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయటం జరిగిందని తద్వారా ప్రజలకు అనేక విధాలుగా లబ్ధి చేకూరిందని అన్నారు. మరింతగా క్షేత్రస్థాయిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి అల్లికపోయే విధంగా కృషి చేయడంలో నూతనంగా ఎంపికైన సచివాలయం కన్వీనర్లు కృషి చేయాలని కోరారు. త్వరలోనే ప్రతి సచివాలయం పరిధిలో ఎంపికైన ముగ్గురు కన్వీనర్లు ఆయా సచివాలయాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో వాలంటీర్లతో సమన్వయంతో పని చేస్తూ ప్రతి వాలంటీర్‌కు అనుబంధంగా ఇద్దరు గృహసారథులను నియమించాలని వారు ప్రతి 25 కుటుంబాలకు సంక్షేమ పథకాలను అందజేయడంలో బాధ్యత వహించాలని సూచించారు. అలాగే సచివాలయ కన్వీనర్లకు, గృహ సారథులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆరోగ్య బీమా సౌకర్యాన్ని ఉచితంగా కల్పిస్తుందని చెప్పారు. వైస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఎటువంటి అవినీతితావు లేకుండా ప్రతి ఒక్క లబ్ధిదారుడికి డీబిటి ద్వారా నేరుగా వాళ్ళ అకౌంట్స్‌లోకి జమ చేయడం జరిగిందన్నారు. అలాగే మన ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ది పనులను ప్రజల దృష్టికి తీసుకువెళ్లానని తద్వారా వచ్చే ఎన్నికల్లో మన నాయకుడు వైస్ జగన్మోహన్ రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కోల గురువులు కూడా మాట్లాడుతూ కన్వీనర్లకు పలు సూచనలు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రావికమతం ఎంపీపీ పైల రాజు రోలుగుంట ఎంపీపీ శ్రీనివాస్ బుచ్చయ్యపేట జడ్పిటిసి దొండ రాంబాబు, చోడవరం మాజీ జెడ్పిటిసి బి సూర్యనారాయణ, నాలుగు మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఎస్ఎన్‌సి ఉపప్రణాళికలో భాగంగా టిబి వ్యాధిగ్రస్తుల వివరాలు సేకరణ

గూడెంకొత్తవీధి డిసెంబర్ 27 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల పెదవలస గ్రామంలో ఎస్ఎన్‌సి ఉప జాతీయ ధృవీకరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి ఆదేశాల మేరకు పెదవలస గ్రామంలో కేంద్రంలో టీబి సర్వే బృందం ఆధ్వర్యంలో ఇంటింటికి గృహ సందర్శన చేసి ఆన్లైన్లో వారి వివరాలను నమోదు చేయడం జరిగిందన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు గల వ్యక్తుల గురించి వారి దగ్గర నుంచి కళ్ళే నమూనా పరీక్షలను నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో రోజుకి వీళ్ళు 50 ఇల్లు చొప్పున సర్వే బృందం సర్వే చేసి వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమం కొరకు పెదవలస పిహెచ్సి పరిధిలో పెదవలస, లక్కవరపేట గ్రామాలను ఎంపిక చేయడం చేసి సుమారు పది రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. కావున ప్రజలందరూ టీబి వ్యాధి లక్షణాలు గల రోగుల యొక్క వివరాలను సర్వే బృందానికి తెలియపరచి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేయవలసిందిగా వైద్యాధికారి ఆదేశించారు. డాక్టర్ సురేఖ శ్రీనివాసరావు హెల్త్ ఎడ్యుకేటర్, అశోక్ టిబి సూపర్‌వైజర్ మంగలక్ష్మి ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్ పంపిణీ

### విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలి: ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి డిసెంబర్ 27 ప్రభాతవార్త
గూడెంకొత్తవీధి మండలంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాల్గొని ఎనిమిదవ తరగతి విద్యార్థినులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అప్పుడే భవిష్యత్తు మెరుగుపరచుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొత్త కొత్త విధానాలు తీసుకువస్తూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. అనంతరం వాలంటీర్లతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న అన్ని సం క్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరేలాగా కృషి చేయాలని గిరిజన ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు. అధికారులు విధి నిర్వహణలో తూచా తప్పకుండా సమయపాలనతో పనిచేయాలని అన్నారు. ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పిటిసి కిముడు శివరత్నం, సర్పంచ్ కొర్ర సుభద్ర, కన్వీనర్లు, అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కృష్ణాపురం గ్రామపంచాయితీలో గడపగడపకు కార్యక్రమం



పద్మనాభం డిసెంబర్ 27ప్రభాతవార్త
విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామపంచాయితీలో గడపగడప కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే అమంతి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి యొక్క అభివృద్ధి కార్యక్రమాలను తెలియపరుస్తూ సంక్షేమ పథకాలు వివరాలను తెలియపరుస్తూ ప్రజలతో మమేకమయ్యారు. పార్టీలకతీతంగా నేరుగా లబ్దిదారునికే సంక్షేమ పథకం చేరువేయటలో ముఖ్యమంత్రికి ఎవరు సాటిరారని చెప్పారు. గ్రామంలో ఈనామ్ భూముల భూముల సమస్య పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరగా సమస్యను పరిష్కారం చేయాలని అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. గ్రామంలో అంబేద్కర్ సామాజిక భవనం అసంపూర్తిగా నిర్మాణం చేయుట జరిగిందని దానిని పూర్తిగా నిర్మాణం చేయాలని గ్రామస్తులు కోరారు. ఎస్సీ కాలనీలో 50 మంది దిగువ నిరుపేద కుటుంబీకులు ఉన్నారని వారికి జగనన్న ఇల్లు మంజూరయ్యాయని కట్టుకోలేని స్తోమతలో ఉన్నారని వారి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి స్థానిక సర్పంచ్ చెప్పారు. మహిళలకు మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని రెల్లిపేట కాలనీలో త్రాగునీటి వాటర్ నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే దృష్టికి తెలియపరిచారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఈ విషయంలో ముఖ్యమంత్రికి ఎవరు సరిరారని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో ఎమ్మెల్యేకు తెలియపరిచారు. గ్రామంలో ఎస్సీ కాలనీ వారికి స్మశాన వాటికకు దారి నిర్మాణాన్ని చూపించాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గ్రామంలో పారిశుధ్యంపై చేస్తున్న అభివృద్ధి గురించి స్థానిక సర్పంచు ఎమ్మెల్యే కొనియాడారు. ఎమ్మెల్యే పర్యటనలు పద్మనాభం ఎంపీపీ కే రాంబాబు పార్టీ అధ్యక్షులు కే.లక్ష్మణ సర్పంచ్ వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజలు మండల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టుబడిన అక్రమ మద్యం - కారు సీజ్

### - అదుపులో వ్యాపారి - కేసు నమోదు, దర్యాప్తు





నక్కపల్లి, డిసెంబర్27,ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు టోల్ ప్లాజా వద్ద మంగళవారం ఉదయం గుట్టు చప్పుడు కాకుండా తరలిపోతున్న అక్రమ మద్యాన్ని ఎస్.ఐ బి.శిరీషా ఆధ్వర్యంలో పట్టుకున్నారు. మంగళవారం తెల్లవారు రుమామున కోనకోట మండలం తాళ్లపాలెంకు చెందిన ఒక వ్యక్తి ఏపి 35 క్యూ 8223 నెంబరు గల కారు సుమారు 2లక్షల విలువచేసిన పాండిచ్చేరి రాష్ట్రం యానాం ప్రాంతానికి చెందిన మద్యం బాటిళ్లను తీసుకు వెలుతున్నారు. వాహనాలు తనిఖీల్లో భాగంగా వాహనంలో ఉన్న సరుకును గమనించిన పోలీసులు తనిఖీ చేయగా ఈ మద్యం దొరికింది. సుమారు 20 బాక్సుల్లో 1250 బాటిళ్లు ఉన్నాయి. విచారణ అనంతరం వ్యాపారిని అదుపులోకి తీసుకొని వాహనాన్ని సీజ్‌చేసి విచారణ చేపట్టారు. హెచ్.సి వెంకటరావు ఉన్నారు.

## మీ రుణం తీర్చుకోలేం - జెట్టీ స్థల సేకరణకు మత్స్యకారులు సహకరించండి - ఎమ్మెల్యే వినతి

నక్కపల్లి, డిసెంబర్27,ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో మత్స్య కారులు అభివృద్ధి కోసం రాజయ్యపేట వద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్ (జెట్టి) మంజూరు చేసిన విషయంలో సహకరించిన మీ రుణం తీర్చుకోలేనిదని మత్స్యకారులు ఎమ్మెల్యే గొల్లబాబూరావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పిటిసి గోసల కాసులమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే, అసెంబ్లీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ గొల్ల బాబూరావు క్యాంపు కార్యాలయంలో కలిశారు. జెట్టికి నిధులు మంజూరయ్యాయి గాని నిర్మాణానికి సంబంధించిన స్థల సమస్య ఉందని, గుర్తించిన స్థలం సీఆర్‌జెడ్ పరిధిలో ఉండటం వలన ఇబ్బందులు ఉన్నాయని ఈ విషయంపై దృష్టిపెట్టాలని కాసులమ్మ కోరారు. సుమారు 30వేలమంది మత్స్యకార కుటుంబాలు ఈ జెట్టి ఏర్పాటు వల్ల జీవనోపాధికి అవకాశం ఏర్పడుతుందని ఎమ్మెల్యేకు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సర్పంచ్ కుమారుడు పిక్కి కామేశ్వరరావు, దేముడు, నాగరాజు, మైలపల్లి సూరిబాబు తదితరులు ఉన్నారు.

## ఉన్నతంగా చదవాలి - గ్రామానికి పేరుతెండి



నక్కపల్లి, డిసెంబర్27,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చదువుకు ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి మంచిగా చదవాలని జెడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా 8వ తరగతి విద్యార్థులకు సిద్ధం చేసిన ట్యాబలను హెచ్ఎం ఆధ్వర్యంలో కాసులమ్మ చేతులమీదుగా మంగళవారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉచితంగా కల్పిస్తున్న సౌకర్యాలు వల్ల రానున్న కాలంలో ఎంతో ఉపయోగం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిక్కి అప్పలనర్స, కుమారుడు పిక్కి కామేశ్వర్రావు, పిక్కి పైడితల్లి తదితరులు ఉన్నారు.

## ప్రతీ పేద విద్యార్థి బాగా చదువుకోవాలి

### వైకాపా జిల్లా నేత అయినంపూడి మణిరాజు

నక్కపల్లి, డిసెంబర్27,ప్రభాతవార్త



ప్రతీ ఒక్క పేద విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమంగా చదువుకోవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి డిజిటల్ విద్యను తీసుకువచ్చారని, ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని జిల్లా వైకాపా నేత అయినంపూడి మణిరాజు అన్నారు. హెచ్ఎం కోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేంపాడు ఉన్నతపాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు అందజేసిన ట్యాబ్‌లను అర్హత కలిగిన విద్యార్థులకు అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనతోపాటే మణిరాజు మాట్లాడుతూ, ఉత్తమంగా చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ ట్యాబ్ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయని అన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలే మారిపోయాయని అది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచనని అన్నారు. అనంతరం 8వ తరగతి విద్యార్థులకు మణిరాజు చేతులమీదుగా ట్యాబ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏపిద సూరకత్నం, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, వైకాపా నాయకులు ఎం.శ్రీను, పామునాగేష్ ఉన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని రాజయ్యపేట హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. హెచ్ ఎం ఆధ్వర్యంలో వైకాపా నాయకులు ఎరిపల్లి నగేష్ చేతులమీదుగా అందజేశారు. సూరరాజు ఉన్నారు.

## శంకర్ ఫౌండేషన్‌కు పారిశ్రామిక పరిశోధన సంస్థగా గుర్తింపు

పిఎంపాలెం డిసెంబర్ 27 ప్రభాతవార్త

శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అండ్ ఇన్స్టిట్యూట్, నాయుడుతోట, విశాఖపట్నం కు కేంద్ర ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనా సంస్థ గా గుర్తింపు పొందిందని హాస్పిటల్ మీడియా విభాగం తెలిపింది. ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ, గ్రూప్ సీఈఓ. కె.బి.ఎన్ మహిమాల సంస్థకు లభించిన గుర్తింపుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. కంటి వైద్యంలో పలు పరిశోధనలు ప్రారంభించానున్నామని తెలియజేశారు.

## ఆర్‌టిపిసిఆర్ టెస్ట్‌పై అవగాహనా కార్యక్రమం



పిఎంపాలెం డిసెంబర్ 27 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో డా. పి.జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి అధ్యక్షతన వివిఆంఆర్ అనుమతి పొందిన ప్రైవేట్ ల్యాబ్ యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డా. పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ ప్రైవేట్ ల్యాబ్ వాళ్ల ందరూ కూడా ఆర్‌టిపిసిఆర్ టెస్ట్‌కు ఫీజు జి..ఓ.ఆర్.టి.సం.28, తేదీ 18.01.2022 ప్రకారం రూ. 350లు మాత్రమే చార్జి చేయాలని అధికంగా తీసుకోరాదని ఆదేశించారు. టెస్ట్ కి వచ్చే వారి పూర్తి ప్రస్తుత చిరునామా విపులంగా తీసుకోవాలని, శాంపిల్ ను కెజిహెచ్‌లో విఆర్‌డియల్ ల్యాబ్‌కి పంపించాలని తెలియజేశారు. ల్యాబ్‌లో అందరూ కోవిడ్ జాగ్రత్తలు పాటించాలని, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని తెలియజేశారు. కోవిడ్ పాజిటివ్ అపి తెలియగానే వారిని కెజిహెచ్, ఇఎన్‌టి హాస్పిటల్, చెస్ట్ హాస్పిటల్, సిహెచ్‌సీ గోపాలపట్నం,సిహెచ్‌సీ భీమునిపట్నం, సిహెచ్‌సీ అగనంపూడిలకు తరలించాలని ఆదేశించారు. ల్యాబ్‌లో రాపిడ్ టెస్ట్‌లు చేయరాదని తెలియజేస్తూ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్యోగశ్రీ కోఆర్డినేటర్ డా. రాజేష్, విమెన్ హెల్త్ ఆఫీసర్ డా. బి.ఉమావతి, బి.నాగేశ్వరరావు, డెమో ధర్మేంద్ర, హెచ్ఇఇఒ వి.నారాయణరావు, యంపిహెచ్ఇఒ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## లారస్ ఫార్మా కంపెనీలో ప్రమాదంపై మంత్రి అమర్నాథ్ దిగ్భ్రాంతి

7వపేజీ తరువాయి

ఆయన ఇక్కడ పరిస్థితి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలియజేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చనిపోయిన వారి కుటుంబాలకు 25 లక్షల రూపాయలు చొప్పున పరిహారం చెల్లించనున్నట్లు ప్రకటించారని తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న మరో కార్మికులకు వైద్య సహాయం అందిందాలని అమర్నాథ్ వైద్యాధికారులను ఆదేశించారు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవాలని మంత్రి అమర్‌నాథ్ జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు.

## ప్రతీ పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది

పాడేరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసి ప్రతీ పేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. నవ రత్నాలు,ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమాన్ని తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకారణం చేతనైనా పథకాలు అందకపోతే కంగారు పడొద్దని భరోసా ఇచ్చారు. అవినీతికి తావులేకుండా వివక్షత లేకుండా పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. గత 37 నెలల్లో డిబిటి ద్వారా రూ.1లక్ష 85 కోట్లు లబ్ధిదారుల ఖాతాల జమ చేయడం జరుగిందన్నారు. గతం ప్రభుత్వం హయాంలో 39 లక్షల మందికి పింఛన్లు ఇస్తే ఇప్పుడు 62 లక్షల 70వేల పింఛన్లు అందిస్తున్నామన్నారు. జూన్ నుంచి నవంబరు వరకు 2.79 లక్షల మందికి రూ.591కోట్లు లబ్ధిదారులు ఖాతాలకు నేరుగా జమ చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ నాకు కళ్లు, చెవుల వంటి వారని జిల్లా కలెక్టర్‌ను సిఎం అభినందించారు. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారని చెప్పారు. 3419 మంది లబ్ధిదారులకు రూ.5కోట్ల 29 లక్షల చెక్కులు పంపిణీ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 3419 మంది లబ్ధిదారులకు రూ.5కోట్ల 29 లక్షల లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. జగనన్న అమ్మఒడి 981, వైఎస్సార్ కాపు నేస్తం కింద 146 మందికి, వాహన మిత్ర 80 మంది, చేయూత కింద 628 మందికి, ఇబిసి నేస్తం 4, జగనన్న చేదోడు 2, వసతి దీవెన 274, జగనన్న విద్యాదీవెన 1304 మందికి జమ చేయడం జరిగిందన్నారు. కొత్తగా 5398 మందికి సామాజిక పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. డప్పు కళాకారులు 2 , దివ్యాంగులు 461, వృద్ధాప్య పింఛన్లు, 3709, ఒంటరి మహిళ 5, చెప్పులు కుట్టేవారు 1, నేత కార్మికులు 2, వితంతువులు 1219లకు పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బిఎస్ నంద్, డిఆర్‌డిఏపిడి మురళి, ఆర్‌టిసిడిఎఆర్‌ఎస్ నాయుడు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఏయూలో గ్రామీణ స్వయం సేవక సంఘాల చేనేత హస్తకళలు ప్రదర్శన

విశాఖపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఆంధ్రయూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం సేవక సంఘాలు తయారు చేసిన చేనేత హస్త కళలు ఆహార ఉత్పత్తుల ప్రదర్శన వాటి అమ్మకం, అఖిల భారత డ్వాక్రా బజార్‌ను ప్రారంభించిన పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి బూడి ముత్యాలనాయుడుతో పాటు ఏపీ డిసిఎంఎస్ చైర్మన్ పల్లా చిన్నతల్లి పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 5జి సేవలు

7వపేజీ తరవాయి

ఐటీ రంగాలకు విశాఖలో మంచి భవిష్యత్తు ఉందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ సీఈఓ అనిల్‌కుమార్, ఏపీ సిఎఫ్ఎస్ఎస్ సీటిఓ మనీష్ గుప్తా, పల్సస్ గ్రూపు లిమిటెడ్ సీఈవో గేదెల శ్రీనుబాబు, సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జీఎస్ఎన్‌రాజు, ఎస్‌టిపిఐ విశాఖపట్నం అడిషనల్ డైరెక్టర్ సురేష్ బాత, ఐటి ఏఏపి ప్రెసిడెంట్ శ్రీధర్ కొసరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ కంపెనీలు, ప్రభుత్వ సంస్థల అవగాహన ఒప్పందాలు కుదిరాయి.

## 5జీ సేవలు రాష్ట్రం నలుమూలలా విస్తరించాలి

7వపేజీ తరువాయి

ఈ దుర్ఘటనలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని విజయసాయిరెడ్డి తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు అస్వస్థతకు గురై న్యూఢిల్లీ ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని విజయసాయిరెడ్డి అన్నారు.

## యలమంచిలి నియోజకవర్గంలో వైసీపీ నాయకుల సమన్వయ భేటీ

7వపేజీ తరువయి

అన్నారు. గవర కార్పొరేషన్ చైర్మన్, గాజువాక నియోజకవర్గం పరిశీలకులు బొడ్డేటి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగినవన్నీ మర్చిపోదామని, ఇకపై ఇటువంటివి జరగవని అందరూ కలిసికట్టుగా పనిచేస్తామని ఎట్టి పరిస్థితుల్లో యలమంచిలి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని, తారతమ్యాలు, మనస్పర్థలు, వర్గ విభేదాలుఅన్ని పక్కన పెట్టి ఇకనుంచి ఒకే కుటుంబంలా ఉంటామని పార్టీనిమరింత ముందుకు తీసుకెళ్లి ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ముఖ్యంగా ఈ తారతమ్యాలన్ని తొలగిపోవడానికి ముఖ్యభూమిక పోషించిన యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు రొంగలి జగన్నాథం కృతజ్ఞతలు తెలుపుతూ ఇంత తక్కువ సమయంలో అందర్నీ ఒకే వేదిక పైకి తీసుకురావడం గొప్పగా భావిస్తు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారిరువురూ అన్నారు.

## ఎస్ఈజెడ్ ఫార్మా సిటీలోని లారెన్స్ ఫార్మా యూనిట్‌లో ప్రమాదం

7వపేజీ తరువాయి

ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు మృతి చెందిన విషయం తెలిసిందే. మరికొందరు కిమ్స్ ఐకాన్ అసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో మృతుల కుటుంబాల్లో విషాదం నెలకొంది. మరోవైపు మృతదేహాల్ని కేజీహెచ్‌కు తరలించడంతో అక్కడ గుండెలవిసేలా రోదనలు వినిపించాయి. ఐదు నిండు ప్రాణాల్ని బలి తీసుకున్న ఈ విషాద ఘటనలో కొల్లూరు వాసి ప్రస్తుతర చినగంట్యాడలో నివాసముంటున్న తలశిల రాజేష్‌బాబు, రంగారెడ్డి జిల్లాకు చెందిన యడ్ల సతీస్ (దిబ్బపాలెం, శ్రీనగర్) ఖమ్మం ప్రాంతానికి చెందిన బింగి రాంబాబు (గవరపాలెం, అనకాపల్లి) కోటపాడు మండలం గవరపేటకు చెందిన రాపేటి రామకృష్ణ, చోడవరం మండలానికి చెందిన మజ్జి వెంకట్రావు మృతి చెందారు. ఇదిలా ఉంటే విశాఖ ఫార్మా సిటీలో వరుస అగ్ని ప్రమాదాలు వెంటాడుతున్నాయి. గత ఘటనలు మరిచిపోకముందే మరో ప్రమాదం సంభవించింది. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే సంఘటనలు జరుగుతున్నాయని ప్రజా సంఘాలు మంగళవారం మండిపడ్డాయి. మృతుల కుటుంబాలకు భారీగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశాయి.

### రూ.కోటీ పరిహారం చెల్లించాలని సీఐటీయూ డిమాండ్

పరవాడ ఎస్ఈజెడ్ ఫార్మా సిటీ లారెన్స్ యూనిట్ 3లో జరిగిన ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉపాధి కల్పించాలని సీఐటీయూ విశాఖ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్‌వి కుమార్ ప్రభుత్వాన్ని లారస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం కేజీహెచ్ మార్చురీ వద్ద మృతుల కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫార్మాసిటీలో ప్రమాదాలు నిత్య కృత్యమయ్యాయన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత యాజమాన్యం ప్రభుత్వం హడావిడి చేసి ఎంతో కొంత నష్ట పరిహారం చెల్లించేసి చేతులు దులుపుకొంటున్నారని ప్రమాదాల నివారణకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఇప్పటి ప్రభుత్వం యాజమాన్యం తరపున కేజీహెచ్‌కు ఎవరూ రాకపోవడం విచారకరమని అన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ సీఐటియూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## జాతీయ స్థాయిలో రాణిస్తున్న నగర విద్యార్థులు

7వ పేజీ తరువాయి

బిజినెస్ (ఐఎస్‌బి), హైదరాబాద్ నిర్వహిస్తున్న అటల్ కేటలిస్ట్ ప్రోగ్రాంకు 4 బృందాలుగా 12మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. అటల్ టింకర్‌ప్యూనర్ 2022లో భాగంగా దీనిని నిర్వహిస్తున్నారు. బెంగళూరులో నిర్వహిస్తున్న అటల్ మారథాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న షిప్రూనర్స్ కార్యక్రమానికి ముగ్గురు సభ్యులు కలిగిన బాలిక బృందం ఎంపికయ్యారన్నారు. అత్యుత్తమ 30 టీంలలో ఒకటిగా విద్యార్థుల బృందం నిలిచిందన్నారు. హైస్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న హ్యాకతాన్ హాక్‌క్లబ్‌క్ష 13 మంది విద్యార్థులు భాగస్వాములు అవుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 175 మంది విద్యార్థులు పాల్గొని 42 గంటల నిర్విరామహ్యాకథాన్ డిసెంబర్ 30 నుంచి జనవరి 1వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరుగుతుంది. ఈ హ్యాకథాన్‌కు ఎలాన్ మాస్కక ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నారు. ఏయూలో గతంలో నిర్వహించిన ఐఐసీ రీజినల్ మీట్‌లో 20మంది విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించారన్నారు. ఏయూలో ఏర్పాటుచేసిన ఇన్‌స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్‌కి 4 స్టార్ ర్యాంకింగ్ దేశంలోనే మొదటి మూడు స్థానాలలో ఒకటిగా రావడం జరిగిందన్నారు. యువతకు పారిశ్రామిక వేత్తలుగా ఆవిష్కర్తలుగా నిలపడానికి ఐఐసి పనిచేస్తోందన్నారు. వీరికి అవసరమైన సహకారం మార్గదర్శకం అందించడం జరుగుతోందన్నారు. జాతీయ స్థాయిలో రాణిస్తున్న పాఠశాల విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి కృష్ణమోహన్, అటల్ టింకరింగ్ లాబ్స్ ఏపి రీజినల్ మెంటార్ వి రాజశేఖర్ ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సీఈఓ రవి ఈశ్వరరావు, శ్రీశరదా విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో అవంతి

7వపేజీ తరువయి

అమృత్ మహోత్సవ్ కార్యక్రమం రెండు రోజులుంటుందని దీనిని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని కోరుతూ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.అ నంతరం ఆటలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు , బహుమతులు అవంతి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమిలీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్ జోనల్ కమిషనర్ వెంకటరమణ, 3వ వార్డు, ఇన్‌చార్జి మైలపల్లి షణ్ముఖరావు, వార్డు ప్రెసిడెంట్ అల్లిపల్లి నర్సింగ్‌రావు, బాకి రమణరెడ్డి, సూరప్పడు, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ భాగం స్వాతి సుధాకర్ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత పాలన అందాలనే లక్ష్యంతో శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

7వపేజీ తరువాయి

గృహ సారథులను ఎన్నుకొనునట్లు ఈ సందర్భంగా కెకె రాజు తెలిపారు. ప్రతీ ఒక్క కన్వీనర్ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా కెకె రాజు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామారావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరారవు, స్టాండింగ్ కమిటీ మెంబర్ బర్కత్ అలీ, కార్పొరేటర్లు కె.కామేశ్వరి, వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, చల్లా రజిని, కో -ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, నీలి రవి, మాజీ కార్పొరేటర్ కె.వెంగలరావు, సీనియర్ నాయకులు భరణికాన రామారావు, తుల్లి చంద్రశేఖర్, డైరెక్టర్లు పైడి శ్రీను, ఎస్.రవికుమార్, దీడి రమేష్, ప్రసూనా రెడ్డి, బూత్ కన్వీనర్లు, సీనియర్ మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెత్తపన్ను వసూళ్లలో...

7వపేజీ తరువాయి

పరిష్కారంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణకు 98జోన్ల పరిధిలో మూడు స్క్వాడ్‌లు ఏర్పాటు చేశామని, అధికారులు సిబ్బంది కూడా ఈ బృందంలో ఉంటారన్నారు. రోడ్డు తవ్వకాలు, పూడ్చివేత విషయంలో గతంకంటే ఇప్పుడు మెరుగైన పరిస్థితులే ఉన్నాయన్నారు. చెత్త పన్ను వసూళ్లలో ఒత్తిళ్లేమి లేవని, జనంతో తాము నిత్యం మాట్లాడుతున్నామని తెలిపారు. వచ్చే ఏడాది మంచినీటి కొరత ఉండదని, ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తామని కొత్తగా ఇళ్లకు పన్ను వేసే విషయంలో ఇకపై నిర్లక్ష్యం ఉండదని, రెవెన్యూ విషయంలో కూడా వృధా లేకుండా చూస్తామని కొత్తేడాది మరింత పారదర్శకంగా జీవీఎంసీ ముందుకు పోతుందని కమిషనర్ స్పష్టం చేశారు.

### మేయర్ ఆధ్వర్యంలో

మేయర్ గొలగాని హరి వెంకటకుమారి ఆధ్వర్యంలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ వార్షిక నివేదికను చదివి వినిపించారు. తమ పనితీరుకు నిదర్శనంగా ఈ ఏడాది ఎన్నో అవార్డులు సాధించామని గుర్తు చేశారు. నాడు-నేడు వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 14వ ఆర్థిక సంఘం నిధులు, పార్కుల అభివృద్ధి, విద్యుత్ విభాగం, స్మార్ట్ సిటీ అభివృద్ధి, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, అమృత్ పథకం తొలి దశ, భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, స్మార్ట్ సిటీ నిధులు, నీటి సరఫరా విభాగం, ప్రజారోగ్య విభాగం, పట్టణ సామాజిక అభివృద్ధి, ఆర్థిక విభాగం, క్రీడా విభాగం, పట్టణ ప్రణాళికా విభాగం, విద్యా విభాగం, ఐటి విభాగం తదితర అంశాల్లో జీవీఎంసీ సాధించిన పురోగతిని మేయర్ తెలిపారు. అదే విధంగా లోటుపాట్లుంటే తమ దృష్టికి తీసుకురావాలని, కౌన్సిల్ సమయంలో ఇతరుల్ని అనుమతించబోమని, స్థాయి సంఘ సమావేశాల సమయంలో మీడియాను అనుమతిస్తామని స్పష్టం చేశారు. విశాఖ ప్రజల సహకారంతోనే ఏదైనా సాధ్యమవుతుందని, విశాఖ అభివృద్ధికి సీఎం జగన్ కట్టుబడి ఉన్నారన్నారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కటుమూరి సతీష్, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, అదనపు కమిషనర్లు డా.సన్యాసిరావు, వర్మ, చీఫ్ ఇంజనీర్ రవిరామకృష్ణంరాజు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే చెత్త పన్ను వసూళ్లకు సంబంధించి ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించామని, పేదలకు గతంలో రూ.120 పన్ను ఉంటే దాని స్థానంలో ఇప్పుడు రూ.60 వేయాల్సి వచ్చిందని అందుకు కొన్ని చోట్ల ఇబ్బందులు తప్పడం లేదన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి



ఆనందపురం డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని మంగళవారం పలు గ్రామాలలోని పాఠశాల విద్యార్థులకు బైజూస్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. వెంకటాపురం యూపీ స్కూల్‌లో ఎంపీపీ ఎం.శారదా ప్రియాంక 8వ తరగతి విద్యార్థులకు టాబ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు పి.వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్ రావు, స్థానిక సర్పంచ్ గంటా జగదీశ్వర్‌రావు, ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్ వర్మ, రూప జ్యోతిర్మయి, అపరంజి, జయభారతి తదితరులు పాల్గొన్నారు. రామవరంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎర్ర పైడిరాజు ఎంఈఓ పద్మావతి స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు రవీంద్రబాబు పాల్గొన్నారు. సిర్లపాలెం, బోని గ్రామంలో జరిగిన కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, సిర్లపాలెం సర్పంచ్ సిర్ల అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ శినగం అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం జెడ్‌పిహెచ్ స్కూల్లో బైజూస్ ట్యాబ్‌ల పంపిణీ

పద్మనాభం డిసెంబర్ 27 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న పద్మనాభం జడ్పీ హైస్కూల్లో మంగళవారం భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చదువుతోనే సుజ్ఞానంతో కూడిన భవిష్యత్తు ఉందని గతంలో ప్రభుత్వ పాఠశాలలంటే సమాజంలో చిన్నచూపు ఉండేదని జగనన్న ఆలోచనలతో విద్యా విధానంలో పలు సంస్కరణలను అమలు చేసి విద్యార్థులకు స్వర్ణయుగం తీసుకొచ్చారని అంతేగాక ప్రభుత్వ పాఠశాలలో అనుభవంతో కూడిన ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నా రని ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానాలలో ఉన్నారని నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవడం జరిగిందని ఆయన ఆలోచన విద్యకు ఉన్నత స్థానం కల్పించాలని తప్ప దీనిలో ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదని విద్యా సంస్థలలో నాడు నేడు పనుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూలుకు ధీటుగా సుందరీకరణ చేసి వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారని భీమిలి నియోజకవర్గంలో ఉన్న అన్ని స్కూళ్లలో 8వ తరగతి చదువుతున్న 2049 మంది బాలికలకు 2013 బాలురకు 280 ఉపాధ్యాయులను కలిపి 4442 ట్యాబులను అందజేయడం జరిగినదని అలాగే రాష్ట్రం మొత్తం మీద ఐదు లక్షల 18 వేల మంది విద్యార్థులకు అందులో విశాఖపట్నం జిల్లాకు 12,339 ట్యాబ్‌లను అందజేయటం జరిగిందని వీటిని విద్యార్థులు సక్రమమైన మార్గంలో ఉపయోగించుకోవాలని తెలియజేశారు. పద్మనాభం ఎంపీపీ కే రాంబాబు పద్మనాభం మండల పార్టీ అధ్యక్షులు కే లక్ష్మణ పద్మనాభం సర్పంచ్ టీ పాప పద్మనాభం ఎంపిటీసీ కే లక్ష్మి కృష్ణాపురం సర్పంచ్ ఎం అప్పలనాయుడు టీ పద్దు టి నర సింహ నాయుడు జి పద్మనాభ స్వామి రెడ్డిపల్లి సర్పంచ్ సిరుగుడి ఆదిబాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కాలనీలో నీటి కొళాయిలు ప్రారంభోత్సవం



పద్మనాభం డిసెంబర్ 27 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో పద్మనాభం గ్రామంలో ఉన్న ఎస్సీ ఎస్టీ కాలనీలో త్రాగునీటి సౌకర్యార్థము నీటి కొళాయిలను మంగళవారం భీమిలి ఎమ్మెల్యే ముత్యంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను మంత్రిగా ఉన్నప్పుడు పద్మనాభం సర్పంచ్ టి పాప కాలనీవాసుల త్రాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారని పద్మనాభం ఎంపిపి కే రాంబాబు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే నిధులను విడుదల చేసి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇకనుండి కాలనీవాసులకు త్రాగునీరుకి ఇబ్బంది పడకుండా అన్ని సౌకర్యాలతో పైప్ లైన్ నిర్మాణం జరుగుతుందని తెలియపరచారు. కాలనీవాసులతోపాటు పద్మనాభ గ్రామ సర్పంచ్ టీపాప ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ ఎంపీపీ రాంబాబు మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు వైసీపీ నాయకులు టి పద్దు ఎంపిటీసీ కే లక్ష్మి పాల్గొన్నారు.

## వృద్ధులకు పెన్షన్లు తొలగింపు అన్యాయం

### తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ

పద్మనాభం డిసెంబర్ 27 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయితీలలో పెన్షన్ మీద ఆధారపడుతున్న వృద్ధులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లను నిలుపుదల చేయుట అన్యాయమని ఆ పెన్షన్ల మీదనే బ్రతుకు ఈడ్చుతున్న వృద్ధులకు మనోవేదన వేదన కలిగిస్తుందని ఇలాంటి చర్యలను విరమించుకోవాలని లేదంటే పార్టీ పరంగా పోరాడుతామని పద్మనాభ మండల పార్టీ తెలుగుదేశం అధ్యక్షులు కోరాడ రమణ ఒక ప్రకటనలో తెలిపారు.

## పేదలకు వస్త్రాలు పంపిణీ.. ఘనంగా క్రిస్మస్


నక్కపల్లి, డిసెంబర్ 27ప్రభాతవార్త

క్రిస్మస్ సందర్భంగా నక్కపల్లి పట్టణంలోని అద్దాలు వీధిలో సోమవారం రాత్రి జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మండపేటకు చెందిన పాస్టర్ జాషువా ఆధ్వర్యంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీసం రామకృష్ణ మాట్లాడుతూ జీసస్ ప్రేమను పొందటం ఒక అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలినాటి వీరబాబు తదితరులు ఉన్నారు.

## సీపీఎంకు వినతిపత్రాలు ఇచ్చే హక్కు లేదా మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఈ నెల 30న నర్సీపట్నం వస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డికి పలు సమస్యలు, హామీలపై వినతి పత్రాలు ఇచ్చే హక్కు లేదా అని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. మంగళవారం మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. 2019న మార్చి 17న జగన్మోహన్‌రెడ్డి నర్సీపట్నం బహిరంగ సభలో ఎవరైనా రాజకీయ నాయకుడు హామీ ఇస్తే ఆ హామీని ఆ రాజకీయ నాయకుడు నెరవేర్చకపోతే రాజీనామా ఇచ్చి ఇంటికి పోవాలని, అవినీతి రహిత పాలన జగన్ మాత్రమే ఇవ్వగలడని ఎంతో ఆర్భాటంగా ప్రసంగాలు చేసిన వ్యక్తి ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో నర్సీపట్నం వస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత నర్సీపట్నంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదన్నారు. ప్రజలెవరూ సిఎంను కలవడానికి వీల్లేదని, బారికేడ్లు, పరదాలు కట్టేస్తున్నారన్నారు. సిఎంను కలిసి వినతిపత్రం ఇవ్వడానికి కూడా వీల్లేని పోలీసులు ఆంక్షలు పెడుతున్నారన్నారు. శారదానగర్ మొత్తం బడ్డీలను తొలగించారన్నారు. రెండు రోజుల వరకు దుకాణాలు తీయకూడదని అంటున్నారన్నారు. చిరువ్యాపారుల దుకాణాలు ఇప్పటికే మూసివేయించారన్నారు. సీఎం వస్తే ఆ ప్రాంతానికి పండగలా ఉండాలే కాని ఇంత ఘోరం ఎక్కడా చూడలేదన్నారు. రోజుకు నాలుగైదు గంటలు కరెంట్ ఎందుకు తీసేస్తున్నారో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. ప్రతీ ధాన్యం గింజ కొంటామని హామీ ఇచ్చిన సీఎం జగన్ ఎక్కడా ధాన్యం కొనుగోళ్లు చేయడం లేదన్నారు. జీడి మామిడికి, వ్యవసాయానికి గిట్టుబాటు ధరలేదన్నారు. చెరకు కొనే నాధుడే లేదన్నారు. జిల్లాలో తాండవ నీటిప్రాజెక్ట్, అనకాపల్లి సుగర్ ప్యాక్టరీలు మూసేశారన్నారు. దీంతో చెరకు పండించే రైతులు సీఎంను కలిసి వినతిపత్రం ఇద్దామంటే పోలీసులు ఆంక్షలు పెడుతున్నారన్నారు. గతంలో నర్సీపట్నంలో కరెంట్ మీటర్ రీడర్లు, ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వీరు కూడా కలిసి వినతిపత్రం ఇద్దామని అనుకుంటే ఆ మేరకు ఇవ్వడం లేదన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి 2లక్షల పోస్టులు ఇస్తామని చెప్పి మాట తప్పారన్నారు. సిపిఎస్ రద్దు అని చెప్పి ఉపాధ్యాయులను మోసం చేశారన్నారు. సీఎం జగన్ సభకు విద్యార్థులను వీరంతా రావాలని ఆంక్షలు పెడుతున్నారన్నారు. దీనిపై కలెక్టర్ దృష్టిసారించి ముఖ్యమంత్రికి ప్రజలు వినతులు ఇచ్చే విధంగా చూడాలని కోరారు.



నక్కపల్లిలో జరిగిన వార్డు వాలంటీర్లు సమన్వయ కర్తల సమావేశం అనంతరం రాజకీయ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్యను ఎమ్మెల్యే గొల్ల బాబూరావులను సత్కరించిన వైకాపా పార్టీ శ్రేణులు (నక్కపల్లి, ప్రభాతవార్త)

# కోలగట్ల కోరిక తీరేనా.. ఆశా నిరాశేనా..?!



**విజయనగరం (ప్రభాత వార్త) :**

వచ్చే ఎన్నికల్లో కూడా విజయనగరం స్థానాన్ని తన అధీనంలోకి తెచ్చుకుని మరో అయిదేళ్ల పాటు జిల్లా కేంద్రంలో మళ్లీ పట్టం తిప్పి 2029 నాటికి తన వారసురాలిని ఇక్కడ ప్రతిష్ఠించి విజయనగరం నియోజకవర్గంపై తన శాశ్వత ముద్ర వెయ్యాలని ఆదపడుతున్న కోలగట్ల వీరభద్రస్వామి తన వంతొన్ని ఏ మేరకు నెగ్గించుకోగలుగుతారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయన కల నెరవేరడం సాధ్యమేనా.. అదిలోనే హంసపాదు ఉంటుందేమో.. అసలు ఉపసభాపతిగా బాధ్యతలు చేపట్టిన కోలగట్ల వీరభద్ర స్వామి వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా.. ఒకవేళ స్వామి చెయ్యాలనుకున్నా పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆయనకు టికెట్ ఇస్తారా.. రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలోనైనాగాని వారసులకు టికెట్ ఇచ్చేది లేదని.. అన్ని చోట్లా అయితే ప్రస్తుత ఎమ్మెల్యేలే పోటీకి సిద్ధంగా ఉండాలని చెబుతున్న ముఖ్యమంత్రి కొన్ని నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలను కాదని కొత్త అభ్యర్థులను రంగంలోకి తెచ్చేందుకు వెనకాడబోరని ఈ మధ్య కాలంలో అవకాశం వచ్చినప్పుడల్లా.. సందర్భం దొరికినప్పుడల్లా చెబుతూనే ఉన్నారు. ఈ మాటలు కొన్ని సంచలనాలకు సంకేతాలు..!

**ఇది తథ్యం..**

విజయనగరం నియోజకవర్గంలో కోలగట్ల వీరభద్రస్వామి ఈసారి ఎన్నికల్లో పోటీ చేయాలన్న విషయంలో కొంత సందిగ్ధంలో ఉన్నమాట వాస్తవం.. 2024 ఎన్నికల్లో తనకు గాక తన కుమార్తె.. ప్రస్తుత డిప్యూటీ మేయర్ శ్రావణికి టికెట్ ఇప్పించాలన్నది ఆయన ఆలోచన. ఆ ఆలోచనతోనే ఆయన కుమార్తెను చాలా కాలం నుంచి తన వెంట తిప్పుకుంటూ మొన్న మునిసిపల్ ఎన్నికల్లో మేయర్ చేద్దామని ప్రయత్నించినా రిజర్వేషన్ కారణంగా కుదరక డిప్యూటీ మేయర్ పదవితో సరిపెట్టినా మేయర్ తన సొంత అభ్యర్థి గనక అమెను సైలెంట్ చేసి తండ్రి కూతుళ్ళు అటు కార్పొరేషన్లోనూ, అటు నియోజకవర్గంలోనూ రాజ్యం ఏలుతున్నారు. కూతుర్ని ఎమ్మెల్యే చెయ్యాలన్నది తన మనసులోని మాటను వీరభద్రస్వామి ఇప్పటికే పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి స్వామి చెప్పడం.. ఆయన ససేమిరా అనడం జరిగిపోయాయట... ఇప్పుడు తాజాగా ఇంకొందరు ఎమ్మెల్యేలకు కూడా జగన్ నుంచి ఇదే తరహా సమాధానం వచ్చిందని వార్తలు వెలువడుతున్నాయి..

తమ్మినేని..ధర్మాన ప్రసాదరావు..కృష్ణదాస్... తమ వారసుల కోసం టికెట్ అడగడం.. జగన్ నో చెప్పడం జరిగిపోయాయని పబ్లిక్ టాక్.. జగన్ ఒకసారి చెప్పారంటే ఇక అదే ఫైనల్..! సో.. విజయనగరం నియోజకవర్గం నుంచి ఈసారి కోలగట్ల శ్రావణికి అవకాశం లేదనే విషయం స్పష్టమైపోయినట్టే.. ఇప్పుడు వీరభద్ర స్వామి సంగతి.. గెలిచినా..ఓడినా పార్టీ చెయ్యదనే మాటను అలవాటు.. అది ఆయన 'అవసరం' కూడా.. 1989లో అరంగేట్రం చేసినప్పటి నుంచి ఆయన గెలిచింది రెండుసార్లు మాత్రమే.. పోటీ చేసింది ఏడుసార్లు.. వీటిలో 1989.. 2019.. మినహా ఇంచుమించు మిగిలిన అన్ని సందర్భాల్లోనూ.. 2004తో సహా గెలుపుపై కనీస ఆలోచన లేకుండానే..! అయితే ఈసారి ఆయన పోటీపై ఆసక్తి కనబరచడం లేదని ఒక మాట బలంగా వినిపిస్తోంది. జగన్ ఆలోచన ఎలా ఉందో మరి..!?

ఈసారి కోలగట్లను పక్కన పెడదామనే ఆలోచనతోనే ఆయనకు రెండేళ్ల కంటే తక్కువ వ్యవధి మిగిలి ఉన్న దశలో డిప్యూటీ స్పీకర్ పదవి కట్టబెట్టారన్న మాట కూడా కొన్ని వర్గాల నుంచి వినిపిస్తోంది.. సభాపతి.. ఉపసభాపతి వంటి పదవుల్లో ఉండగా ఒక తరహా రాజకీయాలు చెయ్యడం ఇబ్బందికరమే.. కోలగట్ల వ్యవహార శైలికి ఆ పదవి కుదరదు.. ఇది తెలిసినా జగన్ ఆయనకు ఈ పదవి కట్టబెట్టడంలో మర్మం ఏమిటో..! ఇదిలా ఉంటే విజయనగరం అనే కాదు.. ఏ నియోజకవర్గంలో నైనా కొత్త వారిని తెరపైకి తెచ్చి గెలిపించుకోవడానికి జగన్మోహన్ రెడ్డికి ఇదే సరైన అవకాశం.. 2019 ఎన్నికల్లో చావోరేవో బైపు గనక అప్పుడు జగన్ రిస్కులు చేసే పరిస్థితి లేక గెలుపు గుర్రాలుగా తాను నమ్మిన వారికే టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారు. ఈసారి గెలుపుపై ఆయన పూర్తి నమ్మకంతో ఉన్నారు గనక ప్రస్తుత ఎమ్మెల్యేలకు ప్రత్యామ్నాయంగా కొత్త వారిని ఎంపిక చేసి కొత్త జట్టును తయారు చేసే అవకాశం ఆయనకు ఉంటుంది.. ఇది 2029లో సాధ్యపడుతుందో లేదో..!

విజయనగరం నియోజకవర్గంలో మాత్రం వైసిపి టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య తక్కువేమీ లేదు. 1989 నుంచి (2004 మినహా) ఇక్కడ.. అంటే అప్పట్లో కాంగ్రెస్ టికెట్.. 2014.. 2019లో వైసిపి అభ్యర్థిత్వం స్వామిదే.. ఆశించిన వారికి సత్తిబాబు సహా అందరికీ భంగపాటే..! ఈసారి ఎలాంటి పరిస్థితి లేక కలిసివచ్చి టికెట్ వేరే వారెవరికైనా దక్కుతుందేమో చూడాలి..! గెలిచేది ప్రధానంగా తన బొమ్మ.. తన ఇమేజ్‌తోనే గనక ప్రయోగాలు చేసినా నష్టపోయే ప్రమాదం ఉండబోదన్నది జగన్ విశ్వాసం..!

**అలా అయితే స్వామీ..కింకర్తవ్యం!?**

**మరో కథనంలో..**

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years
బుధవారం, 28 డిసెంబర్ 2022

## గిరి జనసేన ఆత్మీయ కలయిక



**విజయనగరం (ప్రభాత వార్త) :**

గిరిజన నాయకులు, జనసైనికులు తమ్మి అప్పలరాజు దొర ఆధ్వర్యంలో మంగళవారం విజయనగరం జియస్ఆర్ హోటల్‌లో గిరి జనసేన ఆత్మీయ సభ జరిగింది. గిరిజనులను ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పార్టీ అధినాయకుడు జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాల్లో జనసేన పార్టీ బలోపేతం చేయడానికి పార్టీ చేస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు ఇటీవల జనసేన పార్టీలో చేరడంతో గిరిజనులు, జనసేన నాయకులు ఆయనకు మర్యాద పూర్వకంగా సన్మాంచారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర మహిళా కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీరాజ్, దళిత నాయకుడు ఆదాడ మోహన్, విజయనగరం జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ రాజేంద్ర తదితరులు మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లా నాయకులు సాలాచన సఖ్ముకరావు, మన్యం జిల్లా నాయకులు మీనక చిన్నారావు, పల్ల సురేష్, తిమ్మక బాబూరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధి పైనే సీఎం దృష్టి : ఎమ్మెల్యే కడుబండి



**శృంగవరపుకోట, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలనే సంకల్పంతో విద్యాభివృద్ధి పైనే ఎక్కువగా సీఎం జగన్ దృష్టి సారించారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తెలిపారు. మంగళవారం లక్కవరపుకోట మండల కేంద్రంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్లో 8వతరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడుబండి పాల్గొని అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం సీఎం జగన్ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకోచ్చేరని, బడ్జెట్‌లో వేలాది కోట్ల రూపాయలు కేటాయించారన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులే ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం జగన్ ఆశయమన్నారు. విద్యాదీవెన,వసతి దీవెన,అమ్మవడి ఇలా ఎన్నో విద్యార్థుల సంక్షేమంకోసం సీఎం జగన్ పథకాలు అమలు చేశారన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంచి బోధన అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సీఎం జగన్ విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపీ గేదల శ్రీనువాసరావు, వైస్ఎంపిపిలు ఆవాల శ్యామల,డి.కుమారి ,వైసీపీ నేతలు కురకుల సూర్యారావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ పంటలతో విలువ అధారిత ఉత్పత్తులు




**పార్వతీపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

గిరిజనులు పండించే పంటలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించుటకు ప్రభుత్వం నుండి కావలసిన సహకారం కొరకు ప్రణాళికలు తయారుచేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో ఐ.టి.డి.ఎ. ప్రోజెక్టు అధికారులు, వ్యవసాయ, ఉద్యానవనశాఖ, డి.ఆర్.డి.ఎ. అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ గిరిజనులు వారు పండించిన పంటలను తక్కువ రేటుకే దళారులకు అమ్ముకుంటున్నారని, వారి పంటలకు ఎక్కువ ధర లభించుటకు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి గల అన్ని అవకాశాలను అన్వేశించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తి సంఘాల నిర్వహణలో లోపాలు, వాటి అనుసంధానత, పనితీరు మెరుగుపరచుటకు తీసుకు రావలసిన సంస్కరణలను గూర్చి తెలియజేయాలన్నారు. పసుపు, ఫైనాపిల్, చింతపండు, జీడిమామిడి పంటలలో ఇప్పటికే కొన్ని ఉత్పత్తులను తయారుచేస్తున్నప్పటికి, మరిన్ని ఎక్కువ రకాల ఉత్పత్తులను తయారు చేయాలన్నారు. మార్కెటింగు ప్రణాళికకు సంవత్సరంలో ఏ పంట ఎప్పుడు వస్తుంది, ఎంత దిగుబడి వస్తుంది వివరాలతో కేలండరు తయారుచేసి అమలుచేయాలన్నారు. చిన్న యూనిట్లు ఏర్పాటుకు ఆర్థిక సహాయం, మార్కెటింగు, బ్రాండింగు, ఉత్పత్తులకు సర్టిఫికేషన్, ప్రచారం కోసం ప్రభుత్వం నుండి కావలసిన సహకారం కొరకు ప్రణాళికలు తయారుచేసి పంపించాలని తెలిపారు. అలాగే ఫైనాపిల్ ఉత్పత్తులు తయారీకి సీతంపేటలో అయిదు కోట్ల రూపాయలతో ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పుటకు కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు సీతంపేట ఐ.టి.టి.ఎ. ప్రాజెక్టు అధికారి బి. నవ్య తెలిపారు. పార్వతీపురం ప్రోజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ ప్రస్తుతం మార్కెటింగ్ చేస్తున్న ఉత్పత్తుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్ రెడ్డి, సహాయ ప్రోజెక్టు అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బందికి లైఫ్ సేఫ్టీ జాకెట్స్ పంపిణీ

### – ఈపీడీసీఎల్ ఎస్ఈ నాగేశ్వరరావు



**విజయనగరం రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

ఎపిఈపీడీసీఎల్ ఉద్యోగులు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు లైఫ్ జాకెట్స్‌ను పంపిణీ చేసినట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ పి.నాగేశ్వరరావు చెప్పారు. మంగళవారం దాసన్నపేట విద్యుత్ భవన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో లైన్ మెన్లకు,జూనియర్ లైన్మేన్లకు లైఫ్ సెఫ్టీ జాకెట్లు ఆవిష్కరించి వాటిని సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ నిరంతరం విద్యుత్ స్తంభాలు ఎక్కడం, మరమ్మత్తులు చేయడం వలన విద్యుత్ శరీరానికి తగిలి విద్యుత్ షాక్‌కి గురి కాకుండా ఉండేందుకు ఈ లైఫ్ సేఫ్టీ జాకెట్స్ దోహదపడతాయన్నారు. జిల్లాలో 1200 మందికి రూ.14 లక్షల విలువైన లైఫ్ జాకెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఈ ఈ నాగిరెడ్డి కృష్ణ మూర్తి, ఏ డీ ఈ ఎల్.సత్యనారయణ, ఏఈ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన బాలరాజు



**బాడంగి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

బాడంగి మండలం హరిజన పాల్తేరుకి చెందిన పిషప్ యజ్జల బాలరాజు ముఖ్యంగా క్రిస్టియన్ కమ్యూనిటికి సంబంధించిన సమస్యలు ప్రస్తావిస్తూ తమ విన్నపములు లేఖ ద్వారా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని కలసి అందించిన బిషప్ బాలరాజు..ఎంతో వ్యయప్రయాశలు ఓర్చి వైఎస్సార్ సీపీ పార్టీకి ఎనలేని సెవలందించిన బాలరాజు చాలా రోజులకి ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ దొరికి ముఖ్యమంత్రి గారిని కలిసినందుకు ఆనందం వ్యక్తం చేసారు. తన ద్వారా కమ్యూనిటీకి సంబంధించిన సమస్యలను పరిస్కరించాలని ముఖ్యమంత్రిని కోరారు.

## చంద్రబాబు హయంలో గిరిజన సంక్షేమం

### – గుమ్మడి సంధ్యారాణి



**సాలూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు గిరిజన సంక్షేమంటే చూపెట్టారని టిడిపి పోలీస్ బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం మండలంలో ఉన్న గిరిజన గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా ఆమె పాల్గొని గిరిజనులు,మహిళలు, విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని చెప్పి జగన్ ప్రభుత్వం గిరిజనులకు మోసం చేసిందన్నారు. టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు ట్రైకార్ రుణాలు, సబ్సిడీతో ఇన్నోవా కార్లు, రైతు రధాలు, గిరిజనుల అభివృద్ధి కోసం కోళ్లు, గొర్రెల పెంపకంనకు ప్రోత్సాహం, అర్హులైన ప్రతి గిరిజనులకు పెన్షన్, రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా గిరి గోరుముద్దలు, పిల్లలకు పౌష్టి కాహారం కోసం ఫుడ్ బిస్కెట్లు, వై.టి.సిలో గర్భిణీలకు వసతి గృహం, ప్రసవం అయిన గిరిజన మహిళలకు తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వంటి వాహనాలు సమకూర్చి వారి ఇంటి వద్దకే క్షేమంగా తీసుకువెళ్లి, ఖర్చులకు డబ్బులు ఇచ్చి, బేబీ కిట్స్ అందించి క్షేమంగా ఇంటికి చేర్చేవారన్నారు. మళ్లీ గిరిజన సంక్షేమం కావాలి అంటే చంద్రబాబు ను సీఎం చేయాలని, ప్రతి గిరిజన గ్రామంలో తెలుగుదేశం జెండా రెపరెపలాడాలని కోరారు. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు పాసుల పంపిణీ



**బాడంగి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో చదువుతున్న 12మంది దివ్యాంగ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జారీచేసిన ఉచిత బస్సు పాసులను ప్రధానోపాధ్యాయులు సిద్ధాంతం త్రినాథరావు చేతులమీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగులకు పాఠశాలకు మరియు రాష్టంలో ఇతర ప్రాంతాలకు ప్రయాణంలో 50 శాతం రాయితీతో దివ్యాంగులు వారి సహాయకులు ప్రయాణం చేయవచ్చునని ఈపాస్ 3ఏళ్ళు వాలిడిటితో ఇచ్చారని తెలిపారు ఇవే కాకుండా ప్రభుత్వం దివ్యాంగులకు రవాణా భత్యం, ఎస్కార్ట్ అలవెన్సు స్కాలర్షిప్, స్టైఫండ్,పింఛను సౌకర్యాలు విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తుందని వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు, దివ్యాంగులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల గెలుపే అజెండాగా ఉండాలి



**గరుగుబిల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

2024వ సంవత్సరంలో జరగనున్న సాధారణఎన్నికల్లో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకామోగించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశము మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజు మాట్లాడుతూ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయడం వల్లే 2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక, కావాలనే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఇటువంటివి ప్రజలు గ్రహిస్తున్నారని విషప్రచారం చేసే వారికి రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. జికురుపాం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు మామిడి.శ్రీకాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచేలా పాలన సాగిస్తూ ముందుకు సాగుతున్నారని,అదేవిధంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలో మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. పార్టీలో ప్రతి ఒక్కరికి సముచితస్థానం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. మాజీఉప ముఖ్యమంత్రికురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు పాముల పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం, విజయానికి వారి పనితీరే కీలకమని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయనీ అన్నారు.

ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సాగిస్తున్న సంక్షేమ అభివృద్ధి పాలన చూసిఓర్వలేక ప్రతిపక్షాలు చేసే ఆరోపణలు,విమర్శలను,తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. వాలంటీర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందజేసేందుకు, ప్రస్తుతం నియమించిన సచివాలయ కన్వీనర్లు పార్టీకి అనుసంధానకర్తలుగా పనిచేయాల్సి ఉందన్నారు. ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల.బాపూజీ నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరి కళ్ళల్లో ఆనందం చూడడమేలక్ష్యంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులుఉరిటి.రామారావు, వైస్ ఎంపీపీ నేరెడుబిల్లి.లక్ష్మి, మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి. ధనుంజయరావు,స్థానిక సర్పంచ్ కలిశెట్టి.ఇందుమతి, ఎంపీటీసీ సభ్యురాలు దేవాతి. నారాయణమ్మ,పి.ఎ.సి.ఎస్.అధ్యక్షులు బొబ్బిలి అప్పలనాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులురౌతు.రామినాయుడు, నల్ల శ్రీరాములునాయుడు,అక్కేన.వెంకటనాయుడు,కేతిరెడ్డి. అచ్యుతరావు,తెర్లి.ఎల్లము నాయుడు,బత్తల.ఫకీరు నాయుడు, బొంగు కోటేశ్వరరావు, మూడడ్ల అప్పారావు, బడే త్రినాధరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి



**విజయనగరం కలెక్టరేట్,డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా రోడ్డు భద్రతా సేఫ్టీయన్ విజయనగరం జిల్లా అధ్యక్షుడు మజ్జి అప్పారావు విద్యార్థులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంలో భాగంగా సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక సత్యా డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థులకు గుడ్ సమారిటన్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీఓ జి.ఆదినారాయణ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.డా.జి.జి సాయికుమార్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా ఇచ్చిన ఆదేశాల ప్రకారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి వెంటనే వైద్యం అందించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వి సాయిదేవమణి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో యువత మృత్యువాత పడుతున్నారని తగిన అవగాహన కలిగి ఉంటే ప్రమాదాల బారిన పడకుండా ఉంటారన్నారు. హెల్మెట్ వాడకం, సీట్‌బెల్ట్, డ్రంక్ అండ్ డ్రైవ్,గోల్డెన్ అవర్‌పై అవగాహన కల్పించారు. సభ్యులు చక్క సింహాచలం, ఎస్.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం ఆర్టీసీ కార్గోకు రికార్డుస్థాయిలో ఆదాయం






**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

ఎపిఎస్ఆర్టీసీలో అమలవుతున్న పార్శిల్ సర్వీసుకు (కార్గో) రికార్డుస్థాయిలో ఆదాయం వచ్చింది. నమ్మకమైన సేవలు అందించడంతో అనేక మంది ఆర్టీసీ కార్గోసేవలపై మొగ్గుచూపడంతో ఆదాయం గణనీయంగా పెరిగింది. 2022-23 సంవత్సరానికి సంబంధించి ఈ నెలలో ఇంతవరకు 1.70 కోట్ల రూపాయల ఆదాయం రాగా 2021-22 సంవత్సరంలో డిసెంబర్ నాటికి కోటి రూపాయలు మాత్రమే ఆదాయం వచ్చింది. గత ఏడాది కన్నా ఈ ఏడాది 70 కోట్ల రూపాయల అదనపు ఆదాయం వచ్చింది. 2021 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఆర్టీసీలో పార్శిల్ డోర్‌డెలివరీ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. పార్శిల్, కొరియర్స్,బల్క్ రవాణాతో పాటు సర్వీసు బస్సుల్లో ఉన్న డిక్కిస్పెస్, డిజిటి ద్వారా కూడా సరుకుల రవాణాను చేపడుతున్నారు. నమ్మకమైన సేవలను సకాలంలో అందించడంతో ప్రైవేటు కొరియర్ సర్వీసులు కంటే ఆర్టీసీ పార్శిల్ సర్వీసువైపే అనేక మంది ఆసక్తి చూపుతున్నారు. తక్కువ సమయంలో వినియోగదారుల సరుకులను గమ్యస్థానాలకు చేర్చడంలో అత్యంత సమర్థవంతమైన సేవలను అందించడం వల్ల గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నామని ఆర్టీసీ విజయనగరం డిపో మేనేజర్ శ్రీనివాసరావు వెల్లడించారు. వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిపెట్టుకుని క్యూర్‌కోడ్ ద్వారా కూడా పేమెంట్ చేసే అవకాశం కల్పించామని ఆయన తెలిపారు. అన్ని విధాల వినియోగదారులకు కార్గో సేవలను అందుబాటులోకి తేవడం కాకుండా నాణ్యమైన సేవలను అందిస్తున్నామని, అందువల్ల ఆర్టీసీ కార్గో సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్‌వివిఆర్ వినాయగర్ సెంటర్, వివిపి రోడ్డు, విశాఖపట్నం-530003. ఫోన్: 7799112666, 9885084217. ఇ-మెయిల్: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన**

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదిలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, జమ చేయవలిసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలోని సంబంధిత ఆస్తుల వద్ద తెలియజేయడమైనది.

| | |
|---|---|
| బ్రాంచ్ పేరు | పంజాబ్ నేషనల్ బ్యాంక్, విజయనగరం బ్రాంచ్, విజయనగరం జిల్లా. |
| ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు & చిరునామా | అకౌంట్ నెం. 048100ఎన్‌సి00002574 మరియు 048100ఎన్‌డి70000169 శ్రీమతి అరసాడ నాగజ్యోతి, భర్త: ఎ ఆదిశేఖర్, ఫ్లాట్ నెం. 202, 2వ అంతస్తు, Espee సౌధ, రైతు బజారు దగ్గర, నరసింహనగర్, అల్లీపురం వార్డు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. |
| సర్ఫేసీ చట్టం 2002, సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు తేది | 15.05.2018 |
| తేది 17-04-2018 నాటికి బకాయి మొత్తం | రూ.45,15,712.10/- + వడ్డీ, ఖర్చులు & ఇతర ఛార్జీలు |
| సర్ఫేసీ చట్టం 2002, సెక్షన్ 13(4) ప్రకారం స్వాధీనత నోటీసు తేది | 21.01.2019 |
| స్వాధీనత (నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక) | లాంఛనాత్మక స్వాధీనత |

**ఇ-వేలం తేది & సమయం: 13.01.2023 ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు**
**ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 12-01-2023, సా 4.00 గం.లలోపు**

| స్థిరాస్తి వివరములు (తనఖాదారు/ఆస్తి యజమాని పేరు) (సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఎనకంబరెన్స్‌లు: బ్యాంకు రికార్డుల ప్రకారం ఎనకంబరెన్స్‌లు ఏమీ లేవు) | రిజర్వు ధర (లక్షల్లో) / ధరావత్తు (లక్షల్లో) / బిడ్ పెంపుదల (లక్షల్లో) |
|---|---|
| విజయనగరం, తోటపాలెం, షిర్డీ సాయి కాలనీ లేఅవుటు, టి.ఎస్. నెం.85/8, 85/11 భాగం, ఫ్లాట్ నెం.39 & 41 నందు 600.00 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు స్థలం 30 చ॥గ॥ వాటాతో అందులోని మొత్తం విస్తీర్ణంలో గల శీతల్ టవర్స్, రెండవ అంతస్తులో 850 చ॥అ॥ ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.302 శ్రీమతి అరసాడ నాగ జ్యోతి, భర్త: ఆదిశేఖర్ పేరున గలదు. హద్దులు: తూర్పు: వరండా, మెట్లు & లిఫ్ట్, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: ఫ్లాట్ నెం.303, దక్షిణం: ఫ్లాట్ నెం.301. | రిజర్వు ధర (లక్షలు): రూ. 16.00 లక్షలు<br>ధరావత్తు సొమ్ము: రూ. 1.60 లక్షలు<br>బిడ్ పెంపుదల: రూ. 0.10 లక్షలు |

**ఇ-వేలం నియమ నిబంధనలు:** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమనిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలును అనుసరించి అమ్మకం జరుపబడును.
1. ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే" పద్ధతిపై విక్రయించబడతాయి.
2. అధీకృత అధికారి గారి వద్ద గల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలిసిన అవసరం లేదు.
3. అమ్మకం ఇ-వేలం పోర్టల్: https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది 13.01.2023, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 4.00 గం.ల వరకు నిర్వహించబడును.
4. అమ్మకం యొక్క పూర్తి వివరములకు, నియమనిబంధనల కొరకు దయచేసి వెబ్‌సైటులు www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in చూడవలెను.

తేది: 27-12-2022, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

## జాతీయ స్థాయి పోలీసు క్లస్టర్ పోటీల్లో ఎఎస్ఐ ప్రతిభ



**విజయనగరం క్రైం డిసెంబర్ 27 ప్రభాతవార్త:**

ఇటీవల పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లో జరిగిన జాతీయ స్థాయి క్లస్టర్ 2022 పోటీల్లో యోగ విభాగంలో జిల్లా పోలీసు శాఖకు చెందిన ఎఎస్ఐ ఎస్. రామలక్ష్మి బంగారు పతకం సాధించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ ఎం.దీపిక మంగళవారం ఆ వివరాలను వెల్లడించారు. యోగా పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ఎఎస్ఐ ఎస్.రామలక్ష్మి ప్రస్తుతం జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో పని చేస్తున్నారు. ఈమె ఎస్పీ ఎం.దీపిక మర్యాదపూర్వకంగా కలవగా, జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీయస్థాయిలో నిర్వహించే పోలీసు క్లస్టర్ 2022 పోటీల్లో 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన పోలీసులు పాల్గొనగా, జిల్లా పోలీసుశాఖకు చెందిన ఎఎస్ఐ రామలక్ష్మి రాష్ట్రం నుండి పోటీల్లో పాల్గొన్నారన్నారు. యోగవిభాగంలో బంగారు పతకం సాధించడం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయి పోలీసు క్లస్టర్ పోటీలు ఈ నెల 10 నుండి 15 వరకు పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లో ఈ పోటీలు జరిగాయని పేర్కొన్నారు. రాష్ట్రం తరపున క్రీడల్లో పాల్గొని, విజయం సాధించిన పోలీసు బృందంను ఇటీవల రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి, క్రీడలు, వెల్ఫేర్ ఐజి ఎల్.కె.వి. రంగారావు కూడా అభినందించి, ప్రోత్సాహక నగదు రివార్డులను అందజేసారన్నారు. రాష్ట్రం నుండి యోగ పోటీల్లో పాల్గొన్న బృందంలో విశాఖపట్నం సిటీ స్పెషల్ బ్రాంచ్ సిఐ కళ్యాణి, ఎఎస్ఐ రామలక్ష్మి, హెచ్.సి వరలక్ష్మి, కానిస్టేబుళ్ళు భవానీ, చిన్నారి సభ్యులుగా ఉన్నారని ఎస్పీ ఎం.దీపిక అన్నారు.

## ఫించన్లు విద్యుత్ బిల్లుకు ముడి పెట్టడం దగదు

**– బొబ్బిలి నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు**



**బొబ్బిలి, డిసెంబర్ 27ప్రభాతవార్త :**

రాష్ట్రంలో విద్యుత్ బిల్లులు ప్రామాణికంగా పించన్లును తొగించడం ఎంతవరకు సమజంసమని తెలుగుదేశంపార్టీ బొబ్బిలి నియోజక వర్గ ఇన్‌చార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన)అన్నారు. మంగళవారం ధర్బార్ మహాల్లో విలేకర్లతో మాట్లాడుతూ అమయక పేదప్రజలకు వైఎస్ఆర్ ప్రభుత్వం ఆనేక కుంటి సాకులు పెడుతూ పేదల కడుపులు కొడుతున్నారని అన్నారు. ఫించన్లు తొలగించి వారి కడుపు కొడుతున్నారని ఒక్క పట్టణంలో300, పైచిలకులు ఫించన్లు తొలగించారని అన్నారు. నియోజకవర్గంలొ 680 పైగా ఫించన్లు తొలగించి ముసలివారి గొంతు నొక్కుతున్నారని అన్నారు. చదరపుఅడుగులు ప్రమాణీకంగా కూడా ఇలా తప్పించే చర్యలు తప్పుపట్టారు. ఇలాచేసి రాష్ట్ర ప్రజల ఆగ్రహాన్ని చవిచూడక తప్పదని అన్నారు. ఒకటవ కృష్ణుడు, రెండవ కృష్ణుడు అంటున్నారు. వెన్నుపోటు చంద్రబాబునాయుడు పోడలేదు అప్పుడు పార్టీపరిస్తితిని దృష్టిలో పెట్టుకొని కుంఉబ సలబ్యులసహాకారంతో చంద్రబాబునాయుడు నాయకత్వం వహించారేతప్ప అన్ని విషయాలు ప్రజలకు తెలుసునన్నారు. 3000 వేలు రూపాయులు పించన్ ఇస్తానని 250పెంచడం అంటే వెన్ను పోటు అదివెన్నుపోటు, సిపిఎస్ చేస్తానని వెన్నుపోటుతనం, మద్యపానం నిషేదం చేస్తానని చేయకపోవడం అది వెన్ను పోటుతనం . కృష్ణుడు ఒక్కడే ఎంతోమంది రాక్షసులను వదించారు. విమర్శించడం మానుకోకపోతే మీపై ఉన్నవి మీకు తెలియదా అని అన్నారు.

## బంగారు భవితను అందించడమే ధ్యేయంగా..



**పార్వతీపురం రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

విద్యార్థులు తమ యొక్క కన్న తల్లీ దండ్రులు ఆశయాలను నెరవేర్చేలా విద్యార్థులంతా జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలంటే అందుకు విద్య ఒక్కటే ప్రధాన ఆస్థి అని గట్టిగా నమ్మి ఆ దిశగా విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమూల మార్పులు తీసుకువస్తున్నారని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఏ రాష్ట్రంలోను లేని విధంగా 55,000 కోట్లకు పైగా ఇంతవరకు నిధులు వెచ్చించి అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, విద్యాకానుక, జగనన్న విద్యా దేవెన, జగనన్న వసతి దీవెన వంటి వినూత్న పథకాలను అమలు చేసి విద్యార్థుల తలరాతలు మార్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్న విద్యా దార్శినికులు జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. పురపాలక సంఘం డి.వి.ఎం స్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందచేసే బై జ్యూస్ ట్యాబ్లను పంపిణీ చేసే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమాజాన్ని గానీ, మనం ఉన్న వ్యవస్థను గానీ మార్చగలిగే శక్తి ఒక్క విద్యకు మాత్రమే ఉందన్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి విద్యార్థులకు పోష్టకరమైన భోజనం అందించడం దగ్గర నుంచి పుస్తకాలు, పాఠశాలలో మౌలిక సదుపాయాలు, విద్యార్థులలో తారతమ్యాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఏక రూప దుస్తులు అందజేసి వారిలో సమానభావం పెంపొందిస్తోంది. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ముఖ్యమంత్రి గొప్ప సంకల్పంతో ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టడంతో పాటు నాణ్యమైన విద్యను ప్రతీ ఒక్క విద్యార్థికి అందించాలనే లక్ష్యంతో 14 వందల కోట్లకు పైబడి వెచ్చించి బైజుస్ సంస్థతో ఒప్పందం చేసుకొని 8వ తరగతి విద్యార్థులకు 600 వందలకు పైబడి పాఠ్యాంశాలను డిజిటల్ విధానంలో బోధించుటకు ప్రభుత్వం ఒప్పందం చేస్తుకునీ విద్యార్థుల బంగారు భవిష్యత్ కు భోరసా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి.గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు, ఐ.గున్నేశ్వరరావు, కమిషనర్ ఫ్లోర్ లీడర్, స్థానిక కౌన్సిలర్ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు , వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, జిల్లా డిప్యూటీ డిఈవో, ఎంపిడిఓ, ఎంఈఓ, జడ్పీ హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైసీపీ సీనియర్ నాయకులు, ఆర్పీలు విద్యార్థులు, వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ సెస్సు బకాయిలు చెల్లించాలి



**గరుగుబిల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

గ్రంథాలయసంస్థకు చెల్లించాల్సిన సెస్సు బకాయిలనుత్వరితగతిన చెల్లించాలని మండల ఈఓపిఆర్‌డి ఎల్.గోపాలరావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల నుంచి గ్రంథాలయ సంస్థకు చెల్లించాల్సినసెస్సు బకాయిలను చెల్లించేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. గరుగుబిల్లి శాఖ గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంధాల సంస్థకు చెల్లించాల్సిన బకాయిలకు సంబంధించి ఇప్పటికే సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈసమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు చింతల వెంకట కూర్మినాయుడు, ఉప్పల పెద కోటేశ్వరరావు, తిరుపతి. భాస్కరరావు, పద్మనాభం. తారకేశ్వరరావు, సూరు శ్రీనివాసరావు, బి.సాయికృష్ణ, అప్పారావు, లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో స్టాండ్ పార్కింగ్ స్థలం అక్కడే కొనసాగించాలి

**సిఐటియు పార్వతీ పురం మన్యం జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు డిమాండ్**



**పాలకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

స్థానిక ఎపిఎస్‌ఆర్‌టిసి కాంప్లెక్స్‌కు దగ్గరలో వున్న ఆటోస్టాండ్ పార్కింగ్ స్థలం అక్కడే కొనసాగే విధంగా దేవాదాయ శాఖ చర్యలు చేపట్టాలని సిఐటియు పార్వతీ పురం మన్యం జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కళ్యాణమండపంలో సమన్వయ కమిటీ కార్యదర్శి కాద రాము అధ్యక్షతన జరిగిన ఆటో డ్రైవర్ల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ, బిసి కార్పొరేషన్, ప్రైవేట్ ఫైనాన్షియల్ నుండి రుణాలు తీసుకొని మారుమూల గ్రామాల ప్రజలకు గమ్యాలకు చేరుస్తున్న సుమారు 150 మంది ఆటో కార్మికుల జీవితాలతో ఈ స్థలం ముడిపడి వుందన్నారు. ఇటీవల ఆంజనేయ స్వామి వారి దేవస్థానం దేవాదాయశాఖ ఎన్‌కె.రాజపురం గ్రామం సర్వేనెంబరు 51లో 22 సెంట్లు నెలవారీ అద్దె చెలింపు విధానంలో లీజుకు ఇచ్చేందుకు బహిరంగ వేలం ప్రకిటించిందన్నారు. ఈ వేలం పాటకు ఎవరు రానందున వాయిదా వేశారన్నారు. ఇదే జరిగితే ఆటో కార్మికులకు ఆటోలు నిలుపుకునేందుకు స్థలం లేక అటు ట్రాఫిక్ ఇబ్బందులతో పాటు వారి జీవనోపాధికి తీరని దెబ్బ తగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కలుగజేసుకొని ఆటో స్టాండ్‌ను వారికి కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బి.గోపి, పి.శేఖర్, వి.భోగిరాజు, కె.శ్రీనివాసు, పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్య లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెలుతోంది



**గంట్యాడ, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

సాంకేతిక విద్య లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎంపీపీ హైమావతి అన్నారు. మదనాపురం మోడల్ స్కూల్, కొటారబిల్లి జంక్షన్లో గల కస్తూరిబా బాలిక విద్యాలయం, బుడతనాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలకు ధీటుగా ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడం జరిగిందనిఅన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలి బాగా జ్ఞాపకశక్తి పెరగాలి బాగా చదువుకోవాలని ఉద్దేశంతో జగనన్న గోరుముద్ద ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నారని బైజుస్ వంటి కార్పొరేట్ సంస్థ ద్వారా విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడం చాలా శుభ పరిణామం అని జడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి అన్నారు. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా రానున్న తరాలకు దీటుగా విద్యను అందించేందుకే ట్యాబులను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో లచ్చిరెడ్డి కృష్ణ, సర్పంచ్ అప్పారావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్ఆర్ కృష్ణారావు, స్కూల్ చైర్మన్ గోవింద తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



**కురుపాం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

విద్యార్థులు ప్రభుత్వం అందజేస్తున్న ట్యాబ్‌లు వినియోగించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు. మంగళవారం కురుపాం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎనిమిదోతరగతి చదువుతున్న54 మంది గిరిజన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ట్యాబులు పంపిణీ చేశారు. విద్యార్థులు ఆన్‌లైన్ విద్యను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ సత్యనారాయణ, జడ్పీటీసీ గొర్లె సుజాత, జిల్లాపరిషత్ కోఅప్షన్ సభ్యులు నిషార్, ఎంపిటిసిలు బంగారునాయుడు, వైస్ సర్పంచ్ షేక్ అదిల్, కళింగ వైశయ సంఘం రాష్ట్ర డైరెక్టర్ కొత్తకోట సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాడ్మింటంన్ పోటీలకు నలుగురు ఎంపిక



**శృంగవరపుకోట, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

రాష్ట్రస్థాయి బాడ్మింటన్ పోటీలకు మండలంలో ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విధ్యార్ధులు ఎంపికైయ్యారని పిడి పి.శ్రీరాములు తెలిపారు. ఎంపికైన విధ్యార్దులు కె.కళావతి,పి.నేహ,ఆర్.నిఖిల్, నాయుడులు ఈనెల29వ తేదీ నుంచి 31 వరకూ కడపజిల్లా ప్రొద్దుటూరులో జరగబోవు అండర్-14 స్కూల్ గేమ్స్‌లో విజయనగరం జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఎంపికైన విద్యార్థులకు స్కూల్ ప్రధానోపాధ్యాయులు బెహర లక్ష్మీ,ఉపాధ్యాయులు బి.విజయ ఈ సందర్భంగా అబినందనలు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి



**గరివిడి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని అఖిలభారత ఉపాధ్యాయ సంఘ సమాఖ్య ఉపాధ్యక్షులు వై.సత్యం ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారికి మెమొరాండం అందజేసారు. ఉపాధ్యాయులకు ఒకటే తేదీనే జీతాలు చెల్లించాలన్నారు.బకాయి ఉన్న తొలి విడత డిఎతో పాటు రెండు విడతల డిఎల సొమ్ములను విడుదల చేయాలని కోరారు. సిపిఎస్ ఉద్యోగ,ఉపాధ్యాయుల మ్యాచింగ్ గ్రాంటు17వేల కోట్లు,డిఎ బకాయిలు 3వేల కోట్లు వెంటనే చెల్లించాలన్నారు. మున్సిపల్, మోడల్‌స్కూల్, గురుకులాలు, కెజిబివి, ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోవడంపై సత్యం అసహనం వ్యక్తం చేసారు. ఉపాధ్యాయులపై ప్రభుత్వ కక్షసాధింపు చర్యలను ఆయన ఖండించారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : ఎమ్మెల్యే కళావతి



**సీతంపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

విద్యతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తోందని పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యురాలు వి.కళావతి అన్నారు. మంగళవారం స్థానిక గిరిజనసంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో 8వతరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణి కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు పలు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతు పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి ఒక్క చదువేనన్నారు.విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరుపేద విద్యార్థుల చదువులకు అన్ని వసతులు కల్పిస్తున్నారన్నారు.చదువుకు పేదరికం అడ్డుకాకుడదనే ఉద్దేశంతో అమ్మఒడి, జగనన్న విద్యాకానుకలు,జగనన్న గోరుముద్ద,విద్యాదీవెన,వసతిదీవెన వంటి పదఙకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి బి.ఆదినారాయణ, జెడ్‌పిటిసి సవరలక్ష్మి, ఎంపిడివో గీతాంజలి, సర్పంచ్ ఆరిక కళావతి,ఏఎంసి డైరెక్టర్ హెచ్ మోహనరావు, ఎంఇఓ ఆనందరావు,హెచ్‌ఎం చంద్రావు, వైసిపి నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

**– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వినతి**




**పాలకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

రైస్‌మిల్లర్ల దోపిడి నుండి రైతులను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం వినతించింది. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర కార్యాలయంలో ఎఒకు ఒక వినతి పత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. 80 కేజీల బస్తా ధాన్యానికి మరో నాలుగు కేజీలు అదనంగా ధాన్యం, అంతే విలువైన డబ్బు చెల్లించాలని, మిల్లు వద్ద ధాన్యాన్ని వాహనం నుండి అన్లోడ్‌కు హమాలీ పేరుతో బస్తాకు 10 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ఇదేమని రైతు ప్రశ్నిస్తే అన్లోడ్ చేయడం మానివేస్తున్నారని తెలిపారు. ఆర్‌బిక కేంద్రాల్లో పనిచేస్తున్న చిరుద్యోగులు బస్తాకు 80 కేజీలకు బదులు మరో 4 కేజీలు అదనంగా తూయిచమని రైతుల్లో ప్రచారం మానుకోవాలన్నారు. ధాన్యంకు రవాణా కావాల్సిన వాహనాలను, గోనె సంచులను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మద్దతు రైతుకు సంపూర్ణంగా అందించాలని బుడితి తెలిపారు. కార్యక్రమంలో రైతుసంఘ నాయకులు కిమిడి రామ్మూర్తినాయుడు, చేబోదుల లక్ష్మిన్నారాయణ, నారాయణరావు, రాయి రామక్రిష్ణ, శీమల కాంతారావు, కల్లేపల్లి సింహాచలం, బొత్స గౌరునాయుడు, పాలవలస రామినాయుడు, వండాన కూర్మారావు, గురుబిల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆ కుటుంబం సమాజసేవకులే : డిప్యూటీడిఓ



**బొబ్బిలి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

ఆ కుటుంబమంతా సమాజసేవకులే అని ఉపవిద్యాశాకాధికారి డాక్టర్ నల్ల తిరుపతినాయుడు అన్నారు. కోరెడ్ల సంజీవినాయుడు కుటుంబం అందరికి ఆదర్శ ప్రాయమన్నారు. ఆయన వర్ధంతి సందర్బంగా 10వతరగతి విద్యార్దులకు నిష్టాతులచే తయారు చేయించిన పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఇఓ మాట్లాడుతూ సమాజసేవకు ఆకుంబం సేవలు ఎనలేనివన్నారు. ఎంఇఓ చెల్లా లక్ష్మణరావు, యుటిఎఫ్ నాయకులు చేతులు మీదుగా విద్యార్దులు అందజేశారు. ఐటిడిఓ పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు, కెజిబివి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న యుటిఎఫ్ రాష్ట్ర కార్య వర్గసభ్యులు కె విజయగౌరి, కోరెడ్లి రమాప్రభ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్ది తదిరులు పాల్గొన్నారు.

### సమన్వయంతో పనిచేస్తూ

## అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :**

సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు సమన్వయంతో పని చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందేవిధంగా చూడాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం నియోజకవర్గం కన్వీనర్లు, వాలంటీర్లు, పార్టీ నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వంతోపాటు పార్టీ కూడా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భరోసాను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. సమన్వయంతో పని చేస్తూ ప్రతి ఇంటికి వెళ్లి అర్హులకు సంక్షేమ పథకాలు అందజేస్తూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన లేఖను కూడా అందజేయాలన్నారు. విజయనగరంలో జోనల్ వారీగా కన్వీనర్లు, గృహసారదుల సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధిలో పాటుపడుతూ ఉంటే, దానికి సమాంతరంగా వాలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారథులు పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికలలో పాదయాత్రలో ప్రజా సమస్యలను చూసి, విని, అధికారం చేపట్టిన తర్వాత నవరత్నాలు పేరిట ప్రజలకు సంక్షేమ పలాలు అందిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు నరేష్ కుమార్ అగర్వాల్, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, నగరపాలక ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, మండల పార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, జోనల్ ఇన్‌ఛార్జిలు అల్లు చాణిక్య, కంటుబుక్త తవిటి రాజు, ముద్దాడ మధు, 12వ డివిజన్ కార్పొరేటర్ రేగాన రూపాదేవి, ఎవర్న కుమారస్వామి, మండల పరిషత్ అధ్యక్షులు మామిడి అప్పల నాయుడులు మాట్లాడారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఈసరపు రేవతిదేవి, పార్టీ నాయకులు కేవీవీ సూర్యనారాయణ రాజు, పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, జిల్లా క్రికెటర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎంఎల్‌ఎన్ రాజు, పార్టీ జోనల్ ఇన్‌ఛార్జులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ఆయా డివిజన్ల పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతిపోయి సైకిల్ పోవాలన్న చంద్రబాబు : డిప్యూటీ సీఎం



**సాలూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం వలన గ్రామ, వార్డు వాలంటీర్లు ఎంతో సేవ చేస్తూ ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తూ సీఎంకు మంచి పేరు తీసుకురావడం వలన చంద్రబాబుకు మతిస్థిమితం కోల్పోయి సైకిల్ పోవాలని కోరుకోవడం మనందరికీ తెలిసిన డి ప్యూటీ సీఎం పీడిక. రాజన్నదొర అన్నారు. మంగళ వారం పట్టణ ఆర్‌సిఎం స్కూల్ ఆవరణలో వైకాపా సాలూరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించగా డిప్యూటీ సీఎం రాజన్నదొర, జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతు సీఎం జగన్‌కు సచివాలయ వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ రెండు కళ్ళు లాంటివని,ఈ వ్యవస్థల ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క పేదవాడికి అందుతున్నాయని స్పష్టం చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం తెలుగుదేశం అండ్ కో మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ప్రతి సమన్వయకర్త, ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఒక నాయకుడు బాధ్యతతో పనిచేసి రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీని 175 సీట్లతో గెలిపించి విజేయడంకా మోగించాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లా సమన్వయ కర్త శత్రుచర్ల పరిక్షిత్ రాజు, మీసాల వరహాలనాయుడు, చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్లు జరజాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, సూరిబాబు, రాపాక మాధవరావు, ఏఎంసీ చైర్మన్ దండి అనంతకుమారి, వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు జడ్పీటీసీలు పాల్గొన్నారు.

## 29న నియోజకవర్గ వైకాపా సమావేశం

**గరివిడి, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

ఈ నెల 29న చీపురుపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి విస్తృతస్థాయి సమావేశం శ్రీరాంనగర్ ఆఫీసర్స్ క్లబ్‌లో జరుగుతుందని గరివిడి ఎంపిపి మీసాల విజయలక్ష్మి మాజీ ఎఎంసి చైర్మన్ మీసాల విశ్వేశ్వరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు. జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు. నియోజకవర్గ పరిశీకులు డాక్టర్ నమ్మిన దాస్ పాల్గొని సమావేశంలో నియోజకవర్గంలో గల ప్రాదేశిక సభ్యులు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, కొర్పొరేషన్‌డైరెక్టర్లు, వలంటీర్లు, వైకాపా కార్యకర్తలు పెద్ద సంఖ్యతో పాల్గొనాలని ఎంపిపి, ఎఎంసి మాజీ చైర్మన్ కోరారు.

## జీవితం ఆనందంగా ఉండాలంటే కేసులు ఉండకూడదు

**– డిఎస్పీ కృష్ణారావు**



**వీరఘట్టం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకుని వివిధ స్థాయిలో ఉద్యోగం పొంది ఆనందదాయకమైన జీవితం అనుభవించలే తప్పా పోలీస్‌స్టేషన్‌లో కేసులతో జీవితాల్ని వెలగబెట్టకూడదని పాలకొండ డిఎస్పీ జీవీ కృష్ణారావు విద్యార్థులకు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చెడు అలవాట్లుకు గురి కాకుండా సమాజంలో మంచి పేరు తెచ్చుకునే విధంగా నడుచుకోవాలన్నారు. కేసులు ఉండుట వలన జీవితాంతం బాధ పడవల్సి వస్తుందని అటువంటి చెడు అలవాట్లును మానుకుని భవిష్యత్తులో మంచిని చేకూరే విధంగా నడుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా చట్టాలపై కూడా అవగాహన కల్పించారు. అందరూ కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.మురళీధర్, స్థానిక ఎస్సై ఎం.హరికృష్ణ, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం : ఎంపీపీ



**నెల్లిమర్ల, డిసెంబరు 27 ప్రభాతవార్త :**

వైసీపీ ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ఎంపీపీ అంబల్ల సుధారాణి అన్నారు. మండలంలోని సారిపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన ట్యాబ్ ల పంపిణీకి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చేతుల మీదుగా 8వ తరగతి విద్యార్దులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధారాణి మాట్లాడుతూ ఉన్నత పాఠశాల నుంచే విద్యార్దులు సాంకేతికత వినియోగానికి సిఎం జగన్మోహనరెడ్డి శ్రీకారంచుట్టారన్నారు. అందులో భాగంగానే ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, సర్పంచ్ రాయి పైడమ్మ, ఎంపీటీసీ ఆల్తి శిరీష, వైసిపి నాయకులు సారిపల్లి గురునాదరావు,రాయి విభీషణరావు,నడిపేన ఆనందరావు,తంగేటి భాస్కర రావు, ఎంపీడీఓ జి.గిరిబాల,తహసీల్దార్ కెవి రమణరాజు, ఎంఇఓ ఎ.కృష్ణారావు హెచ్‌ఎం రాము, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## భూ సర్వేను వేగవంతం చేయండి : ఆర్డీవో



**వంగర, డిసెంబర్ 27 ప్రభాతవార్త :**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూసర్వే వేగవంతం చేయాలని చీపురుపల్లి ఆర్డిఓ అప్పారావు ఆదేశించారు. మంగళవారం ఆయన వంగర తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని తాసిల్దార్ ఐజాక్, డిప్యూటీ తాసిల్దార్ సుందరరావు, సర్వేయర్‌తో సమావేశం జరిపారు. అనంతరం భూసర్వే పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏ విధంగా చేపడితే వేగవంతం అవుతుంది అన్న వాటిపై చర్చించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూ సర్వే పక్కాగా జరపాలని, ప్రతి రైతు పంట భూముల్లో ఉండి సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించి, పక్కాగా నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం చెందిన పలు అంశాలు, రికార్డులు వంటి వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

**యంగ్, లవ్‌లీ హీరో ఆది సాయికుమార్ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇపుడు టాప్‌గేర్ వేసి మరో యాక్షన్ థ్రిల్లర్ మూవీతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు.. కె.శశికాంత్ దర్శకత్వంలో కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మాణసారథ్యంలోఈ టాప్‌గేర్ మూవీ తెరకెక్కింది. ఆదిత్య మూవీస్, ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో శ్రీ ధనలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సర్వహంగులతో ఈసినిమానురూపొందించారు.. ఈచిత్రం ఈనెల 30 విడుదల కానుంది.ఈ నేపథ్యంలో బుధవారం ఆది సాయికుమార్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం...**

# 'టాప్‌గేర్ ' టెక్నికల్‌గా అద్భుతం

**ఒకే ఏడాది మూడు సినిమాలు వచ్చాయి.. దీనిపై మీ స్పందన ?**

కరోనా వల్ల అన్ని సినిమాలు ఆలస్యమయ్యాయి.. అందుకే అన్నీ ఒకేసారి వస్తున్నాయి.. ఇక సమ్మర్‌లోపెద్దసినిమాలు రావటంతో డేట్స్ అడ్జస్ట్ అవ వ్వలేదు..చిన్న సినిమాలకు ప్రసుతతం డేట్స్ దొరకటం కష్టంగా



మారింది.. అందుకే ఈ ఏడాదిలో నా నుంచి మూడు చిత్రాలు వచ్చాయి...

**టాప్‌గేర్ సినిమా కథలో ఏ అంశం నచ్చింది? సినిమాను ఎందుకు ఎంచుకున్నారు?**

టాప్ గేర్‌కథ నాకు బాగా నచ్చింది.. క్యాబ్ డ్రైవర్. అతని జీవితంలో చిన్న సమస్యల . అది పెద్దగా మారటం.. ఒక్కరోజులో ఈ కథ జరుగుతుంది.. మా టీం అందిరకీ ఈ కథ నచ్చింది. అందుకే ఈసినిమాను చేశా..

**టాప్‌గేర్ టైటిల్ ఆసక్తికరంగా ఉంది. ఈ ఆలోచన ఎవరిది?**

టాప్‌గేర్ అనే టైటిల్‌నుముందుగా అనుకోలేదు.. కానీ హీరో క్యారెక్టర్ మాత్రం టాప్ గేర్‌లోనే ఉంటుంది.. హీరో టాప్‌గేర్ వేయాల్సి వస్తుంది.. ఒకసారి టాప్‌గేర్ అని అనుకున్నాం.. చాలా స్టైలిష్‌గా ఉందని ఆ టైటిల్‌ను ఫిక్స్ చేశాం..

**ఈచిత్రం పూర్తిగా సస్పెన్స్ థ్రిల్లర్‌గా సాగుతుందా?**

టాప్ గేర్ అనేది కంప్లీట్ సస్పెన్స్ థ్రిల్లర్ ఏమీ కాదు.. ఒకుర్రాడు తనకు సంబంధం లేని చిక్కుల్లో ఇరుక్కుంటే ఏం అవుతుంది? దాన్నుంచి ఎలా బయటపడతాడు.. అనేది చూపిస్తాం.. ఐడియా కొత్తగా ఉంటే నేను సినిమాలను ఎంచుకుంటాను.. ఐడియా బాగుంటే సగం సినిమా హిట్ అయినట్టే... మిగతాది అంతా స్క్రీన్‌ప్లేలో ఉంటుంది. అయినా జనాలకు ఇపుడు ఏది నచ్చుతుందనేది అంచనా వేయలేకపోతున్నాం.

**పూర్తి మాస్ సినిమాలు చేయాలని అభిమానులు కోరుతుంటారు. మరి ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారా?**

ఇపుడు మాస్ స్టోరీలంటే అర్థం మారింది.. కేజీఎఫ్ సినిమా వచ్చి అంతా మార్చేసింది..అలాంటి సినిమాలే ఇపుడు మాస్‌కు నచ్చుతున్నాయి.. ఇపుడు చేస్తే అలాంటి సినిమానే చేస్తాను. రెగ్యులర్‌కమర్షియల్ చిత్రాలను చేయను.

**కొత్త కథలు, ప్రయోగాలు చేసేందుకు ఆసక్తిగానే ఉన్నారా? ప్రస్తుతం చేస్తున్న సినిమా సంగతులు ఏంటి?**

కొత్త కథ చేయాలని, ప్రయోగాలు చేయాలని ఉంటుంది. ప్రస్తుతం నేను ఒక వెబ్‌సిరీస్ చేస్తున్నాను.. జీ5 కోసం నేనుచేయబోతున్న వెబ్‌సిరీస్‌లో ఎవ్వరూ ఊహించనటువంటి పాత్రను పోషిస్తున్నాను. కానీ నా వద్దకు వచ్చే కథలన్నీ కమర్షియల్ యాంగిల్‌లోనేఉంటాయి.. కానీ నాకు రియలిస్టిక్ సినిమాలు చేయాలని ఉంటుంది.

**భవిష్యత్ సినిమాల గురించి చెప్పండి?**

నేను ప్రస్తుతం లక్కీ మీడియాకు ఓ సినిమా చేస్తున్నాను. జీ5 కోసం చేసిన వెబ్‌సిరీస్ షూటింగ్ అయ్యింది. వచ్చేనెల్లో ప్రమోషన్స్ మొదలుపెడతారు.. సినిమాకు తక్కువ కాకుండా ఉంటుంది. మొదటి సీజన్‌లో ఎనిమిది ఎపిసోడ్స్ ఉంటాయి.

**మీ తండ్రి సినిమాలైనా, పాటల్లో ఏదైనా రీమేక్ చేయాలని అనుకుంటున్నారా?**

నాన్నగారి పాటను రీమేక్ చేయాలని ఉంది.. అసలేంద గుర్తుకురాలేదు. అనే పాటను రీమేక్ చేయాలని ఉంది. కానీ ఆ సిట్యూవేషన్ పడాలి.. అయితే ఆ సాంగ్‌ను రీమేక్ చేస్తే మళ్లీ కృష్ణవంశీగారే తీయాలి



# స్టార్ కపుల్ సంతోషం!

మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్. ఉపాసన జోడీ చూడముచ్చటగా ఉంటుందనే సంగతి తెలిసిందే. ఇపుడు తల్లిదండ్రులు అవ్వబోతున్న నేపథ్యంలో చాలా సంతో షం వారిలో కన్పి స్తోంది. కాగా క్రిస్మస్ సందర్భంగా తీసుకున్న ఈ ఫొటో సోషల్‌మీడియాలో రామ్‌చరణ్ ఉపాసన షేర్ చేసి అభిమానులతో ఆనందాన్ని పంచుకున్నారు.. బ్లాక్ డ్రెస్‌లో కన్పిం చారు.. గర్భిణీలు సాధారణంగా మరిం తగా అందంగా కన్పిస్తారని, ఉపాసన కూడ చాలా అందంగా ఉన్నారంటూ ఫ్యాన్స్ సోషల్‌మీడియాలో మాట్లాడుతూ ఉన్నారు.. కెరీర్ పరంగా చూస్తే రామ్‌చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శక త్వంలో ఓచిత్రం చేస్తున్నారు.

# 'ఖుషి' ఫాన్స్ మళ్లీ సెలబ్రేట్ చేసుకునే అవకాశం: ఎంఎం రత్నం

తెలుగు సినిమా చరిత్రలో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్లలో ఒకటిగా నిలిచిన చిత్రం ఖుషి.. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ , భూమిక చావ్లా జంటగా నటించారు. ఈచిత్రం 2001లో విడుదలైన సంచలన విజయం అందుకుంది.. ఇపుడు ఈచిత్రానిన డిసెంబర్ 31న ప్రపంచ వ్యాప్తంగా భారీగా రీరిలీజ్ చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు. శ్రీ సూర్య మూవీస్ పతాకంపై ఎఎం రత్నం నిర్మించారు. ఈచిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు. కాగా రెండు దశాబ్దాల తర్వాత కూడ అదే కొత్త అనుభూతినిస్తోంది.. రీ రిలీజ్ కోసం విడుదల చేసిన ఖుషి ప్రత్యే ట్రైలర్ అభిమాను లను రెండు దశాబ్దాల వెనక్కి తీసుకెళ్లింది.. ఈసందర్భంగా ఖుషి జ్ఞాపకాలను నిర్మాత ఎఎం రత్నం మీడియాతోపంచు కున్నారు. ఇద్దరు వ్యక్తుల ఇగోల చుట్టూ తిరిగే సున్నితమైన కథ అయినప్పటికీ ఖుషి బయటకు మాత్రం ఒక రెగ్యులర్‌రొమాంటిక్ ఫిల్మ్‌గా కన్పిస్తుందన్నారు. ప్రతి ఒక్కరికీ అహం ఉంటుంది.. అది మన ఆలోచనలను నిజాయితీగా వ్యక్తపరచకుండా అవుతుంది.. ఖుషి విడుదలకు ముందే తమ్ముడు , తొలి ప్రేమ, బద్రి వంటి విజయా లతో పవన్‌కల్యాణ్ పెద్దస్టార్‌గా ఉన్నారు.. అయితే దర్శకుడు



ఎస్‌జె సూర్య తన ప్రతిభను ఈసినిమాలో చాలా చక్కగా ఉపయోగించుకున్నా రన్నారు. పవన్‌కల్యాణ్ స్వయంగా కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ సీక్వెన్సులు ఖుషికి ప్రధాన హైలెట్‌గా నిలిచాయన్నారు. వేవీ బలవంతంగా చొప్పించినట్టు ఉండవు అన్నారు. సహజంగా రూపొందించిన యాక్షన్ సన్నివేశాలు సినిమాలో కలిసిపోయాయన్నారు.



# ఫ్యాన్స్‌కు గ్లామర్ ట్రీట్

'పుష్ప' బ్యూటీ శ్రీవల్లిగా పేరొందిన కన్నడ భామ రష్మిక మందన్న బాలీవుడ్‌లో ఓ రేంజ్‌లోదూసుకు పోతోం ది..తను నటించిన ప్రతి చిత్రంలో కూడ తన ప్రతిభను నిరూపించుకుంటూనే వస్తోంది.. తాజాగా తన మార్క్‌అందాలతో అభిమానులకు గ్లామర్ ట్రీట్ ఇస్తోందని అన్పిస్తోంది.. తాజాగా కొత్త ఫొటో షూట్ లో ఫ్యాన్స్‌కు పిచ్చెక్కించేస్తోంది.. సోషల్ మీడియాలో ఆమె హవా మామూ లుగా లేదనే టాక్ విన్పిస్తోంది.. నిత్యం సోషల్ మీడియాలో ఫాలోవర్స్‌ను డిజప్పాయింట్ చేయకుండా స్కిన్‌షోతో ఆమె ఫొటో షూట్‌లో అదరగొడు తున్నాయి.. రీసెంట్‌గా బట్టర్‌ఫ్లై డ్రెస్‌లో వవ్వా అన్పించిందనే కామెంట్లు విన్పిస్తున్నాయి.



# కిచ్చా సుదీప్ 'హెబ్బులి' రెడీ

సిఎంబి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎం.మోహన శివకుమార్ సమర్పణలో సి.సుబ్రహ్మణ్యం నిర్మించిన చిత్రం హెబ్బులి.. ఎస్.కృష్ణ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. కిచ్చా సుదీప్ , అమలా పాల్ నటించిన ఈచిత్రం కన్నడలో విడుదలైన ప్రశంసలందుకుంది.. ఈచిత్రం బాక్సాఫీసు వద్ద కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్‌గా విజయం సాధించింది.. ప్రస్తుతం ఈ చిత్రం తెలుగులో డబ్బింగ్ , సెన్సార్ కార్యక్రమాలన్నీ పూర్తిచేసుకుంది.. విడుదలకు సిద్ధమైందని మేకర్స్ తెలిపారు. వి.రవిచం




ద్రన్, పి.రవిశంకర్, కబీర్ దుహన్ సింగ్, గని కిషన్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈసినిమాలో శంకర్, రవికిషన్, సంపత్‌రాజ్ నెగిటివ్ రోల్స్‌లో కన్పిస్తున్నారు.. ఎ.కరుణాకర్ సినిమాటోగ్రఫీ అందించారు.. డబ్బింగ్ , సెన్సార్ పనులను పూర్తిచేసుకుని తెలుగులో ప్రేక్షకులను అలరించేందుకు రాబోతోంది.

# 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో'

విజయవంతమైన చిత్రాలను నిర్మించిన బిగ్ బెన్ సినిమాస్ సంస్థ తన 6వ చిత్రానికి అన్నపూర్ణ ఫొటో స్టూడియో అనే టైటిల్‌న ఖరారుచేశారు. యష్ రంగినేని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో చైతన్యరావ్, లావణ్య హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. చెందుముద్దు ఈచిత్రాన్ని రూపొందిస్తు న్నారు.. గ్రామీణ నేపథ్యంలో సాగే క్రైమ్ కామెడీ చిత్రమిది.. తాజాగా ఈచిత్రం కాన్సెప్ట్ పోస్టర్,




టైటిల్‌ను ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ చేతులమీదుగా విడుదలచేశారు.. అన్నపూర్ణ ఫొటో స్టూడియో అనే టైటిల్ ఆకట్టుకుంటోంది.. ఈసందర్భగా హరీశ్ శంకర్ మాట్లాడారు. ఈచిత్రం 80శాతం బ్యాక్‌డ్రాప్‌తోపాటు క్రైమ్ కామెడీ జానర్ ఆకట్టుకుంటుందని ఊహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు చెందు ముద్దు, హీరో చైతన్యరావ్, హీరోయిన్ లావణ్య మాట్లాడారు.

# 'వీరసింహారెడ్డి' మూవీతో నా కలనెరవేరింది..

**గాడ్ ఆఫ్ మాసస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం వీరసింహారెడ్డి. వచ్చే ఏడాది జనవరి 12న ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్ని మైత్రీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే అల్బమ్ చార్ట్‌బస్టర్ హిట్ అయ్యింది. టాప్ ఫామ్‌లో ఉన్న థమన్ సంగీతం అందిస్తున్నారు.. తాజాగా థర్డ్‌సింగిల్ విడుదలైన మా బావ మనోభావాలు.. పాట సెన్సేషనల్ సాంగ్ ఆఫ్ ది ఇయర్‌గా అలరిస్తోంది. ఈపాటలో బాలయ్య సరసన చంద్రిక రవి సందడి చేసింది. ఆమె డ్యాన్సులు మాస్‌ను మెస్మరైజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమెతో ఇంటర్వ్యూ విశేషాలు**

**ఈచిత్రంలోని 'మా బాబ మనోభావాలు' పాట విడుదలైన గంటల్లోనే 10 మిలియన్ వ్యూస్‌ను క్రాస్ చేసి బ్లాక్‌బస్టర్ అయ్యింది.. ఈ ఘన విజయం ఎలా అన్పిస్తుంది?**

చాలా ఆనందంగా ఉంది. ఆస్ట్రేలియాలో ఓచిన్న టౌన్‌లోపుట్టాను.. అయతే మా కుటుంబ మూలాలు దక్షిణ భారత దేశంలో ఉన్నాయి. చిన్నప్పటి నుంచి సౌత్ సినిమాలు చూస్తూ పెరిగాను.. నా కెరీర్‌లో ఇంత త్వరగా ఇంత పెద్ద అవకాశం వస్తుందని అనుకోలేదు. బాలకృష్ణగారి సినిమాలో అవకాశం రావటం నా కల నెరవేరినట్టయ్యింది..

**మీరు ఆస్ట్రేలియాలో పెరిగారు కదా.. ఒకసౌత్ కల్చర్‌కి సంబంధించిన పాటకు ఇంత చక్కగా ఎలా పెర్ఫార్మ్‌చేయగలిగారు ?**

ఈవిషయంలో మా పేరెంట్స్‌కు కృతజ్ఞతలు చెప్పుకోవాలి.. ఆస్ట్రేలియాలో పుట్టినప్పటికీ ఇంట్లో సౌత్ ఇండియన్‌కల్చరే ఉండేది.. నాకు మూడేళ్లు ఉన్నప్పుడే భరతనాట్యం, కూచిపూడి, కథక్ లాంటి నృత్యరూపకాలు నేర్పిం చారు. అలాగే వెస్ట్రన్ కల్చర్స్‌కు సంబంధించిన డాన్సులు కూడ నేర్చుకున్నాను. మా అమ్మగారు మంచి డ్యాన్సర్,, నాన్నగారు తబలా వాయిస్తారు. ఈ రకంగా సౌత్ ఇండియన్ కల్చర్, ఆర్ట్ అనేది నా జీవితంలో అంతర్భాగం అయ్యింది.



**బాలకృష్ణగారితో పనిచేయటం ఎలా అన్పించింధి?**

బాలకృష్ణగారితో పనిచేయటం ఒక కల నెరవేరినట్టయ్యింది.. బాలకృష్ణగారే సినిమాలు చూస్తూ పెరిగాను.. ఆయన అంటే ఎంతో అభిమానం, స్కీన్ షేర్‌చేసుకో వటమే కాదు బాలకృష్ణగారితో డాన్స్ చేయటం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి.. జీవితం సినిమాల పట్ల బాలకృష్ణగారికి ఉన్న పరిజ్ఞానం ఆమోఘం... ఎన్నో గొప్ప విషయాలను పంచుకున్నారు.. ఈ జ్ఞాపకాలను జీవితాంతం గుర్తుపెట్టుకుంటాను..

**బాలకృష్ణ వంటి బిగ్‌స్టార్‌తో పనిచేయటం మీకు మొదటిసారి కదా.. పాటకి, డ్యాన్స్‌లకు , సోషల్‌మీడియా నుంచి ఎలాంటి స్పందన వస్తోంది?**

చాలా అద్భుతమైన స్పందన వస్తోంది. పాటను ప్రేక్షకులు ఎంతగానోప్రేమిస్తున్నారు.. వారి ప్రేమ, నాకు గొప్ప కాన్ఫిడెన్స్‌ని ఇచ్చింది.. ఈ పాట నాజీవితాన్ని గొప్పగా మార్చింది.. ఇదంతా బాలకృష్ణగారి వలనే సాధ్యమైంది.

**మా బావ మనోభావాలు.. పాట చిత్రీకరణలో మీరు ఎదుర్కొన్న సవాల్ ఏమైనా ఉందా?**

పాట చిత్రీకరణ మరో రోజులో ముగుస్తుందనగా, నా వెన్ను కాస్త బెణికింది.. నొప్పిబాధ పెట్టింది.. ఈ సంగతి సెట్‌లోఎవరికీ చెప్పలేదు.. డ్యాన్సర్స్ అంతా అద్భుతంగా పెర్ఫార్మ్ చేస్తునానరు. వారి ఎనర్జీని మ్యాచ్ చేయటానికి నొప్పిలోనే నా శక్తిమేరకు కృషిచేశాను.. ఎందుకంటే ఇలాంటి అవకాశం జీవితంలో ఒకసారి వస్తుంది.. షూటింగ్ పూర్తయిన తర్వాత దర్శకుడు గోపీచంద్‌గారు, కొరియోగ్రాఫర్ కి నొప్పి గురించి చెప్పాను.. నొప్పితోబ ఆధపడుతున్నావ్.. అని మాకసలు తెలీదు.. చాలా అద్భుతంగా చేశావు అని అన్నారరు.. పాట విడుదలైన తర్వాత వచ్చిన రెసా ్పన్స్ చూస్తే కష్టాఇనకి తగిన ఫలితం దక్కిందనిపించింది.

**ఒక కోస్టార్‌గా బాలకృష్ణకి డ్యాన్సర్‌గా ఎన్ని మార్కులు వేస్తారు?**

బాలకృష్ణగారు అద్భుతమైన డ్యాన్సర్. నూటికి నూరు మార్కులు వేస్తాను. ఆయనతోకలిసి డాన్స్ చేయటం నా అదృష్టం

**మీరు మలయాళీ కదా. తెలుగు ఇండస్ట్రీలో పనిచేయటం ఎలా అన్పించింది?**

నిజానికి నేను సగం మలయాళీ సగంత తమిళ్, ఇండియన్ సినిమాను చూస్తూ పెరిగాను.. తెలుగు చిత్ర పరిశ్రమ గొప్ప స్థితిలోఉంది.. తెలుగులో సినిమాలో భాగం కావటం గర్వంగా ఉంది.

**మీకొత్త సినిమాలు గురించి?**

కొన్ని తమిళ సినిమాలు చేస్తున్నా. అలాగే ఒక తెలుగు సినిమా చర్చల దశలో ఉంది.. అలాగే యుఎస్‌లో కొన్ని షో కూడ ప్లానింగ్‌లో ఉన్నాయి.

## ఉన్నత పాఠశాల విద్యార్థులకు మోడల్ టెస్ట్‌పేపర్స్ బుక్‌లెట్ పంపిణీ

సోంపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎర్రముక్కాం గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ పేపర్స్ బుక్‌లెట్‌ను అందించడం జరిగింది. 2022-23 సంవత్సరానికి గాను పాఠశాల విద్యాశాఖ 10వ తరగతి ఎగ్జామ్ పేపర్స్ నూతనంగా ప్రవేశపెట్టింది. మారిన పేపర్లకు అనుగుణంగా ఈ మోడల్ టెస్ట్‌పేపర్స్ బుక్‌లెట్‌లను యుటిఎఫ్ సంఘం తీర్చిదిద్దింది. ఒక పాఠశాలకు ఒకే మోడల్ టెస్ట్ పేపర్ బుక్‌లెట్‌ను మాత్రమే అందిస్తుంది. కానీ మన పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులందరికీ ఒక్కో పుస్తకం ఉండాలన్న సదుద్దేశ్యంతో 19 మంది విద్యార్థులకు కూడా ఎర్రముక్కాం గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఈ పుస్తకాలను అందించడం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు ఉప్పాడ రమేష్, ఉపాధ్యాయ బృందం, పిఎంసి చైర్మన్ బి.పాపారావు, ఎర్రముక్కాం గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు పొట్టి కుమారస్వామి, సభ్యులు పొట్టి లక్ష్మీనారాయణ, బైపల్లి మురళీ (కోశాధికారి) పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సంపూర్ణ గృహహక్కు పత్రాలు పంపిణీ

సోంపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త



సోంపేట మండలం రుషికుద్ద గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ట్యాబ్స్ పంపిణీ చేసి అనంతరం ఓటిఎస్ లబ్ధిదారులకు సంపూర్ణ గృహహక్కు పత్రాలు పంపిణీ చేసిన సోంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు. కార్యక్రమంలో ఎంపిపి దాసుతో పాటు సర్పంచ్ ప్రతినిధి సందిరాజు, వైస్ సర్పంచ్ సంది మోహనరావు, వ్యవసాయ సలహాదారు అధ్యక్షులు కర్రి కామేశ్వరరావు, వార్డు మెంబర్లు బైపల్లి రామారావు, హరిశ్చంద్ర, కృష్ణారావు, లక్ష్మీనారాయణ, దామోదరరావు, ప్రధానోపాధ్యాయులు అధ్యాపక సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామపెద్దలు, ముఖ్య నాయకులు, ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గత రెండు త్రైమాసికాల్లో 125 శాతం వృద్ధితో ఫ్రెష్‌టు హోమ్

అరసవిల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఫ్రెష్‌టు హోమ్ విజయవాడలో గత రెండు త్రైమాసికాల్లో 125 శాతం వృద్ధిని సాధించిందని ఫ్రెష్‌టు హోమ్ సహ వ్యవస్థాపకుడు షాన్ కడవిల్ తెలిపారు. తాజా చేపలు, మాంసంలో ప్రపంచంలోనే అతిపెద్ద పూర్తి సమగ్ర ఆన్‌లైన్ ఈ-కామర్స్‌లో ఏడో బ్రాండ్ అన్నారు. మాంసం ఈ-కామర్స్ మార్కెట్ ప్లేస్‌లో నిమిషానికి 68 ఆర్డర్లను అందుకుంటుందన్నారు. ఈ సంవత్సరం అన్ని ఉత్పత్తుల్లో 3.6 కోట్లకు పైగా డెలివరీలను చేయగలిగిందన్నారు. ఇది బెంగుళూరు జనాభాకు మూడు రెట్లు అన్నారు. టైర్ టు నగరాల్లో ఉత్తరాన జైపూర్, దక్షిణాన విజయవాడ, ఇతర టైర్‌టు నగరాలతో పోలిస్తే మార్కెట్ ప్లేస్‌లో అత్యధికంగా ఆర్డర్ చేసిన అగ్ర నగరాలుగా నిలిచాయని పేర్కొన్నారు. ముంబై, పూణే, బెంగుళూరు పదే పదే స్పైసీ చెట్టినాడ్ చికెన్‌ని ఎంచుకుంటే చెన్నై, హైదరాబాద్‌లోని మాంసాహార ప్రియులు బెస్ట్ సెల్లర్ అయిన గ్రానీస్ మసాలా ఫ్రైడ్ చికెన్‌ను ఎంచుకుంటున్నారని తెలిపారు. చెన్నై, హైదరాబాద్ మంచి మాంసం పట్ల ప్రేమను చూపిస్తున్నారని తెలిపారు. రైస్, ఫిష్ కర్రీ ఉన్న దేశంలో హ్యాండ్ క్రాఫ్టెడ్ చికెన్ కుడుములు ఈ సంవత్సరం హాట్ పిక్‌గా ఉన్నాయని పేర్కొన్నారు.

## పేదల పింఛన్లు తొలగించడం అన్యాయం




ఆమదాలవలస, డిసెంబర్ 27 ప్రభాతవార్త

పట్టణంలో పేదల పింఛన్లు తొలగించడం అన్యాయమని పట్టణ టీడీపీ అధికారి ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. మంగళవారం టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలో 364 పింఛన్లు తొలగించారని అన్నారు. కొత్త పింఛన్లు మంజూరు చేస్తూ పాత పింఛన్లు తొలగించడం దారుణమన్నారు. గత టీడీపీ హాయంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ తల్లిదండ్రులు పింఛన్లు తొలగించారని ఆరోపించారు. కరెంట్ బిల్లు 300 యూనిట్లు కలిగిన వారికి అమ్మఒడి నిలుపుదల చేసిందని ధ్వజమెత్తారు. అలాగే మూడు ఎకరాలు ఉన్నవారికి రేషన్‌కార్డు, ఫింఛన్లు తొలగించిన పాపం వైకాపాదేనని అన్నారు. టీడీపీ హయాంలో అనేక కులవృత్తుల వారికి పలు సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. నేడు వైకాపా ప్రభుత్వ ఆ పథకాలను తొలగిస్తుందన్నారు. గెలిచిన వెంటనే పింఛను 3వేలు చేస్తామని అధికారంలోకి వచ్చి నేడు ఆ మాట మరిచిందన్నారు. ఫించన్లు తొలగింపుపై బాధితుల తరపున టీడీపీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంపదరావు, మురళీ, సనపల కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

## కుంటిభద్ర సర్పంచ్ పావని చేతుల మీదుగా ట్యాబ్‌లు పంపిణీ

కొత్తూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కుంటిభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్థానిక సర్పంచ్ పావని రంజిత్‌కుమార్‌ల చేతుల మీదుగా పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేసినట్లు హైస్కూల్ హెచ్‌ఎం డి.ఎల్.నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పావని మాట్లాడుతూ విద్యార్థులకు జగనన్న విద్యాకానుకలో భాగంగా ట్యాబ్‌లు పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను సమూలంగా మార్చడమే ముఖ్యమంత్రి జగనన్న ప్రధాన ధ్యేయమన్నారు. విద్యార్థులలో నాణ్యమైన విద్య పెంపొందించడం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. కావున ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను ప్రతి విద్యార్థి మెరుగైన విద్య కోసం సద్వినియోగ పర్చుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ఆమె సూచించారు. అలాగే స్థానిక వైకాపా నేత అగతముడి రంజిత్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన ముఖ్యమంత్రి జగనన్న విద్యా విధానంలో సాహసోపేతమైన నిర్ణయాలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారని ఇవన్నీ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసమేనన్న సంగతిని గుర్తు చేశారు. కార్యక్రమంలో కుంటిభద్ర సర్పంచ్ పావని రంజిత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.ఎల్.నరసింహం, హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ రమేష్, ఎలిమెంటరీ స్కూల్ చైర్మన్ లక్ష్మీనారాయణ, హెచ్‌ఎం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు విశ్వేశ్వరరావు మృతి

సంతబొమ్మాళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త



వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి, దండుగోపాలపురం గ్రామానికి చెందిన పొందల విశ్వేశ్వరరావు (57) మంగళవారం మృతి చెందారు. గత కొంత కాలం నుంచి మధుమేహ వ్యాధితో బాధ పడుతున్న ఆయన విశాఖపట్నంలోని విజేత ఆసుపత్రిలో గత 12 రోజులుగా చికిత్స పొందారు. మంగళవారం నాటికి పరిస్థితి విషమించడంతో సాయంత్రం తుదిశ్వాస విడిచారు. మృతునికి భార్య భారతి, ఇద్దరు కుమారులు శరత్‌చంద్ర సందీప్, అనిల్‌చంద్రలు ఉన్నారు. మృతుని తండ్రి తుంబయ్య సుదీర్ఘ కాలం దండుగోపాలపురం పంచాయతీ సర్పంచ్‌గా పని చేశారు. విశ్వేశ్వరరావు మృతి చెందిన వార్త తెలిసిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి చెంది వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపిపి మేరుగు రాజేశ్వరి అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు, మండల వైసిపి కన్వీనర్ కోత సతీష్, వైస్ ఎంపిపి ప్రతినిధి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కోత మధుసూదనరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## బేతాళపురంలో ట్యాబ్‌ల పంపిణీ

మందస, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మందస మండలం బేతాళపురం గ్రామంలో తెలుగు విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి వాళ్ల జీవితాల్లో వెలుగులు నింపడానికి భారతదేశంలో ఏ రాష్ట్ర సిఎంకు రాని ఆలోచన రాష్ట్ర సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచించి ప్రభుత్వ బడుల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకి అత్యాధునిక టెక్నాలజీతో సుమారు 13వేల రూపాయల ట్యాబ్‌లు ఇచ్చి దానికి అదనంగా మరో 50 వేల రూపాయలతో బైజ్యూస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసి విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఇవ్వడం చాలా గర్వంగా ఉంది. మంత్రి అప్పలరాజు ఆదేశాల మేరకు మన బేతాళపురం జిల్లా ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకి స్కూల్ కమిటీ చైర్మన్ బైపల్లి ఓంకార్, కోఆప్షన్ సభ్యులు కీలు తవిటయ్య, బత్తిని లక్ష్మణ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు జుత్తు అప్పలస్వామి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకి ఉన్నత పాఠశాల యాజమాన్యం ద్వారా అందించడం జరిగింది. ట్యాబ్‌లు అందించిన సమయంలో విద్యార్థులు థ్యాంక్యూ సిఎం సార్ అని ధన్యవాదాలు తెలిపారు


## వాలంటీర్ల నియామకానికి ధరఖాస్తులాహ్వానం



సంతబొమ్మాళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిధిలోని పలు గ్రామ సచివాలయాలలో ఆరు గ్రామ వాలంటీర్ల నియామకానికి ధరఖాస్తులు కోరుతున్నట్లు సంతబొమ్మాళి ఎంపీడీఓ ఉమాసుందరి మంగళవారం తెలిపారు. ఈ మేరకు భావనపాడు (బీసీ మహిళ), హెచ్‌ఎన్‌పేట (బిసి జనరల్), కె.నౌపడ (బిసి జనరల్), గోవిందపురం (ఎస్‌సి మహిళ), ఉమిలాడలో 2 (బిసి మహిళ) కేటగిరిలో ధరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ధరఖాస్తులు ఈనెల 30వ తేదీలోగా అందించాలని ఉన్నారు. ఎంపికైన వాలంటీర్లకు జనవరి మూడో తేదీన నియామక పత్రాలు అందజేస్తామని ఆమె తెలిపారు.

## కొత్తూరు ఎస్ఇబిలో వాహనాల వేలం



కొత్తూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్‌లో మంగళవారం స్టేషన్ ఇన్‌చార్జ్ సిఐ డి.ప్రభాకర్ ఆధ్వర్యంలో వాహనాల వేలంపాట జరిగింది. ఈ సందర్భంగా స్టేషన్ ఇన్‌చార్జ్ సిఐ ప్రభాకర్ మాట్లాడుతూ గత కొంత కాలంగా పలు నిషేధిత సరుకుల అక్రమ రవాణాలో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందస్తు సమాచారంతో మంగళవారం వాహనాల వేలం పాటను ప్రారంభించినట్లు విలేకర్లకు తెలిపారు. 7 ద్విచక్ర వాహనాలను ప్రభుత్వం నిర్ణయించిన విలువ రూ.60వేల రూపాయలుగా ప్రకటించిందని తెలిపారు. ఇదిలా ఉండగా ఆసక్తి గల పలువురు వ్యక్తులు వేలం పాటకు హాజరై నిబంధనలకు అనుగుణంగా డిపాజిట్ అవసరమైన పత్రాలు ముందుగానే సమర్పించారు. అయితే వేలంపాటలో పాల్గొన్న వ్యక్తుల నుంచి 7 ద్విచక్ర వాహనాలను రూ.1,43,780 లకు అమ్మకాలు జరిగినట్లు ఇన్‌చార్జ్ సిఐ ప్రభాకరరావు తెలిపారు. కార్యక్రమంలో కొత్తూరు సెబ్ ఇన్‌చార్జ్ సిఐ డి.ప్రభాకరరావు సిబ్బంది వై.గీత, ఏిఎస్ఎస్ నాయుడు, జి.శ్రీను, వై.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నీలమణి దుర్గ ఆలయ హుండీ లెక్కింపు

పాతపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

బుధవారం శ్రీనీలమణి దుర్గ అమ్మతల్లి ఆలయ హుండీ లెక్కింపు జరుగుతుందని ఈఓ వాసుదేవరావు తెలిపారు. కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, కమిటీ సభ్యుల సమక్షంలో హుండీ లెక్కింపు ఉంటుందని తెలిపారు. హుండీ లెక్కించిన సమయంలో భక్తులు తప్పనిసరిగా యూనిఫారం వినియోగించాలని ఆయన కోరారు

## అడుగులో అడుగు వేస్తూ పరుగందుకున్న గోవిందుడు

పాతపట్నం - ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గంలో గత దశాబ్ద కాలంగా నియోజకవర్గంలో అన్ని మండలాల్లో తొలి అడుగుగా సామాజిక కార్యక్రమాలకు ఎంజీఆర్ శ్రీకారం చుట్టి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకపాత్ర పోషించి అడుగులో అడుగులు వేస్తూ రానున్న ఎన్నికలకు పోటీకి సిద్ధమై పరుగులు పెడుతున్నారు. తొలుత తమ నాలుగు గ్రామ పంచాయతీలో పాఠశాల అభివృద్ధి పరుస్తూ దేవాలయాలు పునర్నిర్మాణం చేస్తూ స్థానికులకు త్రాగునీరు సౌకర్యం కల్పించి స్థానికంగా చేపట్టిన కార్యక్రమాలు సామాన్యుడైన మామిడి గోవిందరావుకు ఒక సేన ఏర్పాటు కాగా అది ఎంజీఆర్ సేన మండలంకు పాకింది. అప్పుడే రాజకీయాలు ప్రారంభమయ్యాయి. తన తల్లిగారిని ఎంపిటిసిగా గెలిపించుకని తెలుగుదేశం పార్టీ హయాంలో మండల ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడంతో ఎంజీఆర్ అంటే అందరికీ తెల్సిందే. వైసిపి హవాలో తన భార్య టీడీపీ సర్పంచ్‌గా గెలుపొందడం విశేషం. గత అసెంబ్లీ ఎన్నిల్లో టీడీపీ టిక్కెట్ ఆశించి భంగపడ్డారు. అయినా పట్టు వదలని విక్రమార్కుడిలా తనదైన శైలిలో ఎంజీఆర్ యువసేన ద్వారా నియోజకవర్గంలో గల అన్ని మండలాల్లో సామాజికసేవా కార్యక్రమాలు, కరోనా కాలంలో కూడా కొనసాగించడం గమనార్హం. పేదవాడి కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా పేద కుటుంబాల అభ్యున్నతికై సామాజిక న్యాయం కోసం సామాజిక కార్యక్రమాలు చేపడుతుండడంతో ఆయన అభిమానులు రోజురోజుకీ పెరుగుతున్నారు. హిందూ దేవాలయాల పునరాభివృద్ధితో పాటు, క్రైస్తవులతో కూడా మమేకమై అలాగే ముస్లింలతో కూడా స్నేహభావాలు పెంపొందించుకుంటే అన్ని కార్యక్రమాలకు హాజరు కావడంతో గోవిందుడు అందరివాడేలే పలువురు మన్ననలను పొందుతున్నారు. ముఖ్యంగా ఈ నియోజకవర్గంలో కుటుంబ పాలన, స్థానికేతన పాలన, స్వస్తి పలకాలని ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు గాను, ఎంజీఆర్ సేన గ్రామ గ్రామానికి ఇంటింటికి వెళ్లి ఇదే నినాదం హోరెత్తిస్తున్నారు. నూతన సంవత్సరంలో ఐదు మండలాల్లో అన్ని గ్రామాల్లో నిరంతరం ఇంటింటికి వెళ్లి ఎంజీఆర్ స్వయంగా ప్రతి ఒక్కరికి కలుస్తానని ప్రకటించారు.

## జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక



కంచిలి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు కంచిలి గురుకుల విద్యార్థి ఎంపికైనట్లు అంబేద్కర్ గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఫస్ట్ ఎంపిసి విద్యార్థి ఎం.భానుప్రసాద్ 20వ తేదీన యలమంచిలిలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానం పొందాడు. దీంతో ఆ విద్యార్థిని ఢిల్లీలో 3వ తేదీన జరగబోవు జాతీయ పోటీలకు ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా భానుప్రసాద్‌ను వైస్ ప్రిన్సిపాల్ గణపతిరావు, పీడీ టి.వి.రమణ, పిఇటి చిన్న ఎర్రయ్య, పాఠశాల, కళాశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## వాలంటీర్లు లక్ష్యాలు సాధించాలి

కంచిలి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించి లక్ష్యాలు సాధించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు పిరియా సాయిరాజ్ అన్నారు. మంగళవారం కంచిలి మండల పరిధిలో గల ఎఎంసి ప్రాంగణంలో జగనన్న సచివాలయం కన్వీనర్లు, గ్రామ వార్డు వాలంటీర్లతో విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారుడికి అందేలా చూడాలని మండల సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు సూచించారు. నూతనంగా నియమించబడిన సచివాలయ కన్వీనర్స్ వాలంటీర్లతో కలిసి రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రగతిని ఆశిస్తూ పాదయాత్రలో ప్రకటించిన ప్రకారం నవరత్నాలు రూపంలో సంక్షేమ పథకాలు రూపొందించి ప్రతిపేదవానికి అందజేస్తున్నారని జగన్మోహన్‌రెడ్డి లాగా ఏ రాజకీయనాయకుడు గాని, రాజకీయ పార్టీ గాని ప్రజలకు ఇచ్చిన హామీలను వందకు వంద శాతం అమలు చేసే పరిస్థితి లేదు. భారతదేశ చరిత్రలో జగన్మోహన్‌రెడ్డి అందించిన పథకాలు ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా అందించలేదని జగన్మోహన్‌రెడ్డి చరిత్రలో రోల్‌మోడల్‌గా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పైల దేవదాసురెడ్డి, జెడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, రైతు సంఘం అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, డైరెక్టర్లు, మండల పార్టీ కన్వీనర్లు, మున్సిపల్ పార్టీ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన చాపర విద్యార్థులు

మెళియాపుట్టి, డిసెంబర్ 27 ప్రభాతవార్త



ఇటీవల కాకినాడలో జరిగిన 66వ హ్యూమన్ ఎక్స్‌లెన్స్ పోటీల్లో జాతీయస్థాయికి చాపర జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు బి.సంతోషి, సుదర్శన్, చాందినీలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణపతిరావు తెలిపారు. అదేవిధంగా టెక్కలిలో నిర్వహించిన జోన్ 2 గ్రిగ్స్‌లో రాష్ట్రస్థాయిలో ఆడటానికి బాలికల ఖోఖో జట్టు ఎంపికైనట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాపర పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు జాతీయ స్థాయిలో పాఠశాల పేరును తీసుకు వెళ్లినందుకు వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, అలాగే పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంపికైన ముగ్గురికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వివాహిత మృతి

కోటబొమ్మాళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామానికి చెందిన గొండు కళావతి (52) సోమవారం మృతి చెందింది. ఈమె పెద్దకుమారుడు మాధవరావు తన తల్లి మృతిపై అనుమానం ఉందని దర్యాప్తు నిర్వహించాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తాను విశాఖపట్నంలో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నానని, సోమవారం సాయంత్రం నాతమ్ముడు వరం ఫోన్ చేసి అమ్మ మృతిచెందినట్లు తెలిపాడని వెంటనే బయలుదేరి ఇంటికి చేరి ఆరోగ్యంగా ఉండే అమ్మ ఎందుకు మృతి చెందిందని ప్రశ్నించగా మధ్యాహ్నం పడుకున్న అమ్మ నాలుగు గంటలు అవుతున్నా లేవకపోవడంతో లేపే ప్రయత్నం చేయగా శరీరమంతా చల్లగా ఉండి కదలకపోవడంతో చుట్టుప్రక్కల వారికి పిలిచి వారు చూసినప్పటికే మృతి చెందిందని చెప్పారు. వెంటనే నీకు తెలియజేశామని సమాధానం చెప్పడంతో నాకు అనుమానం వచ్చి ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ మేరకు స్థానిక ఎస్సై షేక్ ఖాదర్‌భాషా మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.




## నూతన పింఛన్లు మంజూరు

కోటబొమ్మాళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త


మండలానికి 306 నూతన పింఛన్లు మంజూరైనట్లు ఎంపిడిఓ కె.ఫణీంద్రకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నవరత్నాల్లో భాగంగా అమలు చేస్తున్న వైఎస్సార్ పింఛను కానుక పథకంలో ప్రస్తుతం ఇస్తున్న 2500 రూపాయలకు మరో 250రూపాయలు పెంచుతూ జనవరి 2023 నుంచి 2750 రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఇప్పటికే వస్తున్న పింఛన్లలో పింఛనుదారులకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ పింఛన్లు నిలిపి వేయబడతాయని పుకార్లు నమ్మి ఎవరూ ఆందోళనకు గురి కావద్దని అవి కేవలం వెరిఫికేషన్ చేయుటకు మాత్రమే వచ్చాయి. కావున నోటీసులు పొందిన పింఛనుదారులు అవసరమైన ధృవపత్రాలు సచివాలయాలకు అందజేయాలన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్లు యధావిధిగా కొనసాగుతాయని ఆయన తెలిపారు.

## పాతపట్నంలో ఇదేం ఖర్మ కార్యక్రమం

పాతపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త



పాతపట్నం మండల కేంద్రంలోని రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. గ్రామంలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపులకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతను, ఈ ప్రభుత్వం చేసే దౌర్జన్యాలు, అక్రమ మైనింగ్, ఇసుక, మద్యంపై చేసే దోపిడీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్‌బాబుతో పాటు మండలానికి చెందిన నాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నాళ్ల ఆదినారాయణ (చిన్ని) అన్నారు. మంగళవారం మండలంలోని కురుడు పంచాయతీ చౌదరి కొత్తూరు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. ఆమాంతంగా పెరిగిపోయిన నిత్యావసర వస్తువులు మధ్యతరగతి వ్యక్తులు గృహాలు కట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలోని అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి టె క్కలి నియోజకవర్గం నాయకులు జి.నర్సింగరావు, వాన శశిభూషణరావు, మెండ రాములు, పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ప్రయివేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ విద్య



కవిటి,డిశంబరు27ప్రభాతవార్త:

ప్రయివేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తున్న మహోన్నత వ్యక్తి శక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంటూ ఎంపిపి కడియాల పద్మప్రకాష్ అన్నారు. ఈమేరకు మంగళవారంనాడు కవిటిమండలం శిలగాం జెడ్‌పి ఉన్నతపాఠశాలలో 8వతరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను అందించే కార్యక్రమములో ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్బముగా పద్మప్రకాష్‌లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ప్రతిపేదవాడు ఉన్నత విద్యను అభ్యసించాలన్నది ఆయన ఆశమని కొనియాడారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ కడియాల హేమలత భాబురావు, స్వచ్ఛభారత్ డైరెక్టరు క్రిష్ణరావు, ఎన్ని ఆశోక్, కొర్రాయ గోపాల్‌తోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


శ్రీకాకుళం వార్త 25




## కలిగాం సర్పంచ్ ఆధ్వర్యంలో రైతులతో గ్రామసభ

కొత్తూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కలిగాం గ్రామంలో సర్పంచ్ సనపల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలో కొత్తూరు తహశీల్దార్ పి.బాల సమక్షంలో గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ బాల మాట్లాడుతూ గ్రామంలో నేటి నుంచి భూరీసర్వే జరుగుతుందన్నారు. గ్రామంలో సర్వే టీం అందుబాటులో ఉంటున్న నేపథ్యంలో గ్రామంలోని రైతులంతా కలిసి రీసర్వే సభ్యులను కలిసి వారి వారి భూముల హద్దులను చూపించుకోవాలని ఈ సందరభంగా ఆమె రైతులను కోరారు. అలాగే స్థానిక సర్పంచ్ సనపల కోటేశ్వరరావు మాట్లాడుతూ భూరీసర్వేను ప్రతిరైతు సద్వినియోగపరుచ్కోవాలని అన్నారు. కార్యక్రమంలో కొత్తూరు తహశీల్దార్ పాము బాల, సర్పంచ్ సనపల కోటేశ్వరరావు, ఆర్ఎస్‌టి కె.వెంకటరావు, విఆర్వో వి.నారాయణరావు, విఎఎ పూర్ణిమ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రత్నాకర్, సచివాలయ సర్వేయర్ అల్లు తిరుపతిరావులతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సచివాలయం కన్వీనర్లతో సమన్వయంగా మెలగాలి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నూతనంగా నియమించిన సచివాలయానికి ముగ్గురు కన్వీనర్ల విధానం వల్ల సంబంధిత కన్వీనర్లతో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు సమన్వయంతో పని చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. వైఎస్సార్ కళ్యాణ మండపం ఆవరణలో మండలం, మున్సిపాలిటీ కన్వీనర్లు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఎన్నికలకు రెండేళ్ల ముందు ప్రజల మధ్యలోకి వచ్చిన దాఖలాలు లేవని చెప్పారు. నవరత్నాలే పార్టీ పాలిట జీవనరత్నాలని చెప్పారు. ప్రతి సచివాలయానికి ఇద్దరు పురుషులు, ఒక మహిళను కన్వీనర్‌గా నియమించామని, ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు, సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ మాజీ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపిపిలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## బాలిక విద్యకు అధిక ప్రోత్సాహం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త



బాలికల విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రోత్సాహం అందిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. మున్సిపల్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. బైజ్యూస్ కంటెంట్‌తో అందిస్తున్న ట్యాబ్‌లతో ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. నాడు, నేడు నుంచి విద్యాకానుక, గోరుముద్ద, అమ్మఒడి, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు విద్యావ్యవస్థ బలోపేతానికి తీసుకు వచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నల్లి రమేష్, వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్ బచ్చు జగన్, టెంక లోకేష్, హెచ్ఎం పద్మవల్లి, తదితరులు పాల్గొన్నారు.

## చురుగ్గా ఈదుపురం సచివాలయం పనులు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త



ఈదుపురం సచివాలయం-1 నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. 25లక్షల రూపాయలతో చేపట్టిన సచివాలయం నిర్మాణం పనుల్లో భాగంగా స్లాబ్ పనులు పూర్తి చేశారు. ఫిబ్రవరి నాటికి పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని సర్పంచ్ నర్తు వరప్రసాద్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దువ్వు వివేకానందరెడ్డి, నర్తు ప్రేమ్‌కుమార్‌యాదవ్, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు రామచంద్రబెహరా, బొనమాళి బెహరా తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యత లేని కల్వర్టు పనులు

ఆమదాలవలస, డిసెంబర్ 27 ప్రభాతవార్త

కాంక్రీట్ పని చేస్తే పదికాలల పాటు మన్నిక ఉండాలి అంటారు. ఇది ఒకప్పటి మాట. ప్రస్తుతం కాంక్రీట్ పనులు చేస్తే బిల్లులు కోసమే తప్పా ప్రజల కోసం కాదని స్పష్టంగా కనిపిస్తుంది. ఆమదాలవలస నుంచి శ్రీకాకుళం ఏబీ రోడ్డుపై జరుగుతున్న విస్తరణ పనుల్లో నాణ్యత కొరవడిందని చెప్పవచ్చును. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ చేపడుతున్న పనులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సిమెంట్ పనుల్లో నాణ్యత కొరవడుతుంది. రెండు నియోజకవర్గాలకు ప్రధానంగా ఉండే ఈ రహదారి పనులను నాణ్యత లేకుండా జరిగితే భవిష్యత్తులో ప్రయాణీకులు, వాహనదారులకు కష్టాలు తప్పవు. మరోవైపు నాణ్యత లేని కల్వర్టు పనులు చేయడం వలన రైతులకు ఇబ్బందులు తప్పవని వాపోతున్నారు. పది కిలోమీటర్ల పరిధి విస్తరణ పనుల్లో భాగంగా 8 కల్వర్టు పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ కల్వర్టు పనులు నాణ్యతా ప్రమాణాలు లేకుండా మట్టి, ఇసుకతో చేపడుతున్నారు. కాంక్రీట్ పనుల్లో వాడాల్సిన చిప్స్ కాకుండా పెద్ద పెద్ద రాళ్లు వాడి కల్వర్టు నిర్మాణాలు చేస్తున్నారు. కల్వర్టు పనులు చేసే సమయంలో సంబంధిత ఆర్అండ్‌బి శాఖకు చెందిన అధికారి పర్యవేక్షణలో జరగాలి. ఈ పనులు వద్ద ఒక్క ఇంజనీర్ కూడా లేకపోవడంతో కూలీలే ఇంజనీర్లుగా మారి పనులు జరిపిస్తున్నారు. రోడ్డు పనులు ప్రక్రియలో మొదటిగా జరిగే కల్వర్టు పనులే నాణ్యత లేక పర్యవేక్షణ లేకుండా చేపడితే రోడ్డు నిర్మాణాలు ఎలా జరుగుతాయో అర్థం చేసుకోవచ్చును. నాణ్యత లేని కల్వర్టులు వలన భవిష్యత్తులో సాగునీటికి ఇబ్బందులు తప్పవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఆర్అండ్‌బి డిఇఇ వివరణ కోరగా స్పందించలేదు.

## దళిత సర్పంచ్‌పై దాడిని ఖండించిన జనసేన

ఆమదాలవలస, డిసెంబర్ 27 ప్రభాతవార్త



ఆమదాలవలస నియోజకవర్గం పొందూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మిని పరామర్శించి దాడిని ఖండించిన ఆమదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక దళితులపై ఇలాంటి దాడులు నియోజకవర్గస్థాయిలో సుమారు పది నుంచి పదిహేను జరిగాయి. కనీసం దాడులపై స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం ఈ వైసిపి ప్రభుత్వంలో దళితులను ఇంత చిన్నచూపు చూడడం సరైన పద్ధతి కాదని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొంచాడ చిన్నమనాయుడు, కొంచాడ సూర్య, గణేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గౌతు శివాజీ పరామర్శ

మందస, డిసెంబర్ 27 ప్రభాతవార్త



మండలంలోని మాకన్నపల్లి గ్రామానికి చెందిన తెప్పల లక్ష్మి నారాయణ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో మాజీ మంత్రి గౌతు శ్యామసుందరశివాజీ మృతుడు కుటుంబానికి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మందస మండలం అంబుగాం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ముడిమంచి లక్ష్మినారాయణ, హరిపురం గ్రామానికి చెందిన మరుపల్లి శంకరరావు అనారోగ్యంతో బాధ పడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ వారిని పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎటువంటి అవసరమైతే నా దృష్టికి తీసుకు వస్తే నా వంతుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పి.విఠలరావు, టీడీపీ మండల అధ్యక్షులు కుత్తుం లక్ష్మణ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి దువ్వాడ సంతోష్‌కుమార్, కుత్తుమ మాధవరావు, రాపాక పురుషోత్తం, మందస మండలం టీడీపీ ప్రధాన కార్యదర్శి లింగరాజు, రుద్రయ్య, జీవన్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.


## వాలంటీర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

పాతపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలో పాతపట్నం మేజర్ పంచాయతీలో ఐదు పోస్టులు, కోర్సువాడ పరిధిలో రెండు పోస్టులు భర్తీ చేయనున్నట్లు అర్హులైన వారు ఈ నెల 30లోగా మండల పరిషత్ కార్యాలయంనకు ధరఖాస్తులు చేయాలని, డిసెంబర్ 31, జనవరి 1తేదీల్లో జరిగే ఇంటర్వ్యూలకు అభ్యర్థులు హాజరు కావల్సి ఉంటుందని ఎంపీడీఓ జయంతి ప్రసాద్ తెలిపారు.

28-12Pg10exL:Layout 1 12/28/22 12:05 AM Page 1





# వచ్చే యేడాది సంపాదనలో కోహ్లీని మించిపోనున్న ఆటగాళ్లు

**ముంబయి:** భారత క్రికెట్‌లో బాగా సంపాదించే ఆటగాళ్లలో విరాట్ కోహ్లి ఒకడు. అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడైన అతనికి ఐపిఎల్‌లో భారీగానే డబ్బు దొరుకుతోంది. ఆరంభం నుంచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతోనే ఉన్న కోహ్లికి 2018, 2021 వరకు ఏటా రూ.17 కోట్లు ఫీజు దక్కేది. అయితే గతేడాది తన ఫీజును రూ.15 కోట్లకు కోహ్లి తగ్గించుకున్నాడు. అదే సమయంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో రూ.17 కోట్ల ఒప్పందం చేసుకున్న కెఎల్ రాహుల్ ఐపిఎల్‌లో టాప్ సంపాదనపరుడిగా రికార్డు నెలకొల్పాడు.

అయితే ఈ సారి మినీ వేలంలో మరికొందరు ఆటగాళ్లు కోహ్లి కన్నా పెద్ద డీల్స్ దక్కించుకున్నారు. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ శామ్‌కర్రాన్ కోసం మినీ వేలంలో గట్టి పోటీ నెలకొంది. అతన్ని కొనుగోలు చేయడానికి బడా ఫ్రాంచైజీలన్ని ప్రయత్నించాయి. చివరకు రూ.18.5 కోట్లకు పంజాబ్ కింగ్స్ అతన్ని దక్కించుకుంది. ఈ క్రమంలోనే ఐపిఎల్ చరిత్రలోనే అత్యంత భారీ ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా కూడా కర్రాన్ రికార్డు సృష్టించాడు. ఈ యేడాది గాయం కారణంగా ఐపిఎల్‌కు దూరమైన కర్రాన్ అంతకుముందు అంటే 2021లో అతని శాలరీ 5.5 కోట్లు కావడం గమనార్హం. ఆస్ట్రేలియా యువ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ కూడా ఈ సారి భారీ ధర పలికాడు. తొలిసారి ఐపిఎల్ వేలంలో పాల్గొంటున్న అతన్ని ముంబై ఇండియన్స్ జట్టు రూ. 17.5 కోట్లకు కొనుగోలు చేసింది. ఇటీవల రిటైర్ అయిన కీరన్ పొలార్డ్ స్థానాన్ని అతనితో భర్తీ చేయాలని ముంబై యాజమాన్యం భావిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇంతకుముందు చెప్పినట్లు లక్నో సూపర్ జెయింట్స్ జట్టు గతేడాది రాహుల్‌తో రూ.17 కోట్లకు ఒప్పందం చేసుకుంది. దీంతో అతను కోహ్లీని దాటేశాడు. గత సీజన్‌లో లక్నో సారథిగా ఆకట్టుకున్న రాహుల్ ఆ జట్టును ఎలిమినేటర్ వరకూ తీసుకెళ్లాడు. కానీ బెంగళూరు చేతిలో ఓడిపోవడంతో ఇంటి దారి పట్టాల్సి వచ్చింది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ కోసం కూడా మినీ వేలంలో గట్టి పోటీ నెలకొంది. అయితే చివరకు చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అతన్ని రూ.16.25 కోట్లకు కొనుగోలు చేసింది. ఎంఎస్‌ధోని నాయకత్వంలో ఉన్న చెన్నై జట్టు స్టోక్స్ చేరికతో మరింత బలంగా మారిందని అభిమానులు భావిస్తున్నారు. గతేడాది సన్‌రైజర్స్ తరపున పేలవ ప్రదర్శన చేసిన పూరన్‌ను ఆ ఫ్రాంచైజీ విడుదల చేసింది. అయితే బ్యాటుతో రెచ్చిపోయే సత్తా ఉన్న పూరన్ కోసం మినీ వేలంలో ఫ్రాంచైజీలు గట్టిగానే పోటీ పడ్డాయి. లక్నో సూపర్ జెయింట్స్ జట్టు అతన్ని రూ.16 కోట్లకు కొనుగులో చేసింది. ముంబై ఇండియన్స్ సారధి రోహిత్ శర్మ శాలరీ కూడా కోహ్లి కన్నా ఎక్కువే. అతన్ని ముంబయి జట్టు రూ.16 కోట్లకు రిటైన్ చేసుకుంది. గతేదాడి చాలా చెత్త ప్రదర్శన చేసిన ముంబై జట్టు ఈ సారి ఎలాగైనా మంచి ప్రదర్శనతో ట్రోఫీ నెగ్గాలని ప్రయత్నిస్తోంది. రోహిత్ కూడా గతేడాది పెద్దగా రాణించలేదు. ఈ సారి ఎలాగైనా తను కూడా రాణించాలని ఆశ పడుతున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్ సారిధిగా గతేడాది విఫలమైన రవీంద్ర జడేజా కూడా భారీ జీతం తీసుకుంటున్నాడు.

చెన్నై ఫ్రాంచైజీ అతన్ని రూ.16 కోట్లకు రిటైన్ చేసుకుంది. అయితే మినీ వేలానికి ముందు జడ్డూను చెన్నై రిలీజ్ చేసేస్తుందని వార్తలు వచ్చాయి. కానీ వాటిలో నిజం లేదని ఆ ఫ్రాంచైజీ యాజమాన్యం కొట్టిపారేసింది. గతేడాది మెగా వేలంలో అందరికీ షాకిస్తూ ఇషాన్ కిషన్‌కోసం ముంబై యాజమాన్యం రూ.15.25 కోట్లు ఖర్చు పెట్టింది. యువ ప్లేయర్ అంత భారీ ధర పలకడం చూసి అంతా ఆశ్చర్యపోయారు. అయితే తన ధరకు కిషన్ గతేడాది న్యాయం చేయలేకపోయాడు. ఈ యేడాది మంచి ఫామ్‌లో ఉన్న అతను ముంబైకి మంచి ఆరంభాలు ఇవ్వడంపై కాన్సన్‌ట్రేట్ చేయాలని డిసైడ్ అయినట్లు కనిపిస్తోంది.

## పాకిస్థాన్ మాజీ క్రికెటర్‌కు

# ఘోర అవమానం

### పిసిబి కొత్త ఛైర్మన్‌పై రమీజ్ రజా తీవ్ర ఆరోపణలు



**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాజీ ఛైర్మన్ రమీజ్ రజాకు తీవ్ర అవమానం జరిగింది. ఇప్పటి వరకు ఛైర్మన్ గిరీ వెలగబెట్టిన రమీజ్ రజాకు తన కార్యాలయంలోని వస్తువులను తీసుకునేందుకు అవకాశం లేకుండా పోయింది. దీనంతటికీ కారణం కొత్త పిసిబి ఛైర్మన్ నజామ్ సేథి అని రజా తీవ్ర ఆరోపణలు చేశాడు. తన యూట్యూబ్ ఛానల్‌లో రమీజ్ రజా మాట్లాడారు. కేవలం ఒక్క వ్యక్తి కోసం పిసిబి రాజ్యాంగం మార్చడం దారుణమని వ్యాఖ్యానించాడు. అలాగే తనకు సంబంధించిన వస్తువులను తీసుకోవడానికి కూడా అనుమతించడం లేదని మండిపడ్డాడు. కేవలం ఒకే ఒక్క వ్యక్తిని తీసుకురావడానికి రాజ్యాంగాన్ని మార్చిన వైనం పాకిస్తాన్ క్రికెట్ బోర్డులో ఉంది. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటిది చూడలేదు. అదీనూ పాకిస్తాన్‌లో పర్యటించడానికి విదేశాలు వచ్చినప్పుడు సీజన్ మధ్యలో మార్పు చేయడం హేయమైన చర్య. పాక్ తరపున అత్యధిక టెస్టులు ఆడిన వారిలో ఒకరైన దిగ్గజ క్రికెటర్‌ను చీఫ్ సెలెక్టర్ పదవి నుంచి తప్పించిన సేథి అర్ధరాత్రి 2 గంటల సమయంలో నన్ను తీసేస్తున్నట్లు ట్వీట్ చేశాడు. ఇదే నన్ను తీవ్రంగా బాధించింది. ఒక్కసారి కూడా బ్యాట్ పట్టని వ్యక్తి నన్ను అర్ధాంతరంగా తప్పించి పదవిలోకి వచ్చాడు. పాక్ క్రికెట్‌ను ఉన్నత స్థానాలకు తీసుకెళ్తామని చెబుతున్న ఆ వ్యక్తి కేవలం తన ప్రతిష్టను పెంచుకోవడానికే మొగ్గు చూపుతాడు. మూడేళ్ల కాలపరిమితితో పిసిబి ఛైర్మన్‌గా వచ్చిన తనను కేవలం 12 నెలలకే పంపించడంపై కారణాలు కూడా వెల్లడించకపోవడం సరైంది కాదని రమీజ్ రజా అభిప్రాయపడ్డాడు. మూడేళ్లపాటు ఉండాల్సిన పదవి నుంచి 12 నెలలకే ఎలాంటి కారణం చెప్పకుండా తప్పించడం తీవ్ర నిరుత్సాహానికి గురి చేసింది. రాజకీయ వ్యక్తిని పదవిలోకి తెచ్చారు. ఇది పాక్ క్రికెట్‌కు ఎలాంటి ప్రయోజనం చేకూర్చదు. కెప్టెన్, జాతీయ జట్టు, సెలెక్షన్ టీమ్, క్రికెట్ బోర్డు ఇలా వ్యవస్థ మీద తీవ్ర ఒత్తిడి ఉంటుంది. నేను ఈ విషయాన్ని అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించేందుకు ప్రయత్నిస్తూనే ఉంటా. అసలు కొత్తగా వచ్చిన వారికి క్రికెట్‌పై ఎలాంటి ఆసక్తి లేదు. పిసిబి రాజ్యాంగాన్ని నాశనం చేసేస్తారు. ఇది రాజకీయ ప్రతీకారంగా మారింది. దీనికి పిసిబి బలిపశువు కానుంది అని రమీజ్ రజా తీవ్ర వ్యాఖ్యలు చేశాడు.



# భారత్‌కు కలిసొచ్చిన 50 ఓవర్ల ఫార్మాట్

**న్యూఢిల్లీ:** ఈ యేడాదిలో భారత జట్టు తమ చివరి క్రికెట్ మ్యాచ్ ఆడేసింది. ఢాకాలోని షేర్ ఎ బంగ్లా స్టేడియం వేదికగా జరిగిన టెస్టు మ్యాచ్‌లో పోరాడి గెలిచింది. దీంతో 2022లో తమ క్యాంపెయిన్‌ను విజయంతో ముగించినట్లయింది. అయితే ఈ యేడాది మొత్తం చూసుకుంటే ఒక్కో ఫార్మాట్లో భారత జట్టు ఒక్కోలా ప్రదర్శన చేసింది. ఒకసారి 2022లో టీమిండియా అన్ని ఫార్మాట్లలో ఎలా రాణించిందంటే టీమిండియా ఈ యేడాది కొద్దోగొప్పో ఫర్వాలేదనిపించిన ఫార్మాట్ టెస్టులే. ఏడాది ఆరంభంలో ఇంగ్లండ్ చేతిలో ఒక టెస్టు మ్యాచ్ ఓడిన భారత్ ఆ తర్వాత సౌతాఫ్రికా చేతిలో రెండు టెస్టు మ్యాచ్‌ల్లో ఓటమి పాలైంది. ఆ తర్వాత స్వదేశంలో శ్రీలంకపై సిరీస్ వైట్ వాష్ చేసింది. తాజాగా బంగ్లాదేశ్‌పై కూడా సిరీస్ క్లీన్ స్వీప్ చేసింది. ఈ ఏడాది మొత్తం ఏడు టెస్టు మ్యాచ్‌లు ఆడిన భారత జట్టు అందులో నాలుగు గెలిచింది. అయితే సౌతాఫ్రికా, ఇంగ్లండ్ వంటి బలమైన జట్ల చేతిలో ఓడిపోవడం గమనార్హం. గెలిచిన టెస్టుల్లో భారత ప్రత్యర్థులు పసికూన జట్లు అయిన శ్రీలంక, బంగ్లాదేశ్. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో భారత్‌కు బాగా అచ్చొచ్చిన ఫార్మాట్ 50 ఓవర్ల ఫార్మాటే. కానీ ఈ ఏడాది ఈ ఫార్మాట్లో కూడా భారత్ ఆశించినంతగా రాణించలేదు. ఈ క్యాలెండర్ ఇయర్‌లో భారత జట్టు మొత్తం 24 వన్డేలు మ్యాచ్‌లు ఆడింది. వీటిలో 14 మ్యాచుల్లో టీమిండియా విజయాలు నమోదు చేసింది. రెండు మ్యాచులు ఫలితం తేలలేదు. మిగిలిన ఎనిమిది మ్యాచుల్లో ఓటములు చవిచూసింది. ఏడాది చివర్లో న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌లతో జరిగిన వన్డే సిరీసుల్లో భారత్ ఓడిపోవడం కూడా ఈ ఏడాది భారత అభిమానులకు మింగుడు పడని విషయమే. ఇక ఎగ్జయిటింగ్‌గా ఉండే టీ 20 ఫార్మాట్‌లో భారత జట్టు రికార్డు అంతంతమాత్రంగానే ఉండటం గమనార్హం. ఈ ఏడాదిలోనే ఆసియా కప్, టీ20 వరల్డ్ కప్ కూడా జరిగిన సంగతి తెలిసిందే. దీంతో భారత జట్టు మొత్తం 40 అంతర్జాతీయ టి20 మ్యాచులు ఆడింది. వీటిలో వెస్టిండీస్‌తో ఆడిన 8 మ్యాచుల్లో ఏడింట భారత్ పై చేయి సాధించింది. అదే సమయంలో ఇంగ్లండ్, సౌతాఫ్రికా వంటి బలమైన జట్లపై మాత్రం అంత గొప్ప రికార్డు సాధించలేదు. ఈ జట్లపై భారత్ విజయాల శాతం 50 శాతంగా ఉంది. అయితే ఓవరాల్‌గా చూసుకుంటే 40 మ్యాచుల్లో భారత జట్టు 28 విజయాలు నమోదు చేసింది. సౌతాఫ్రికాతో జరగాల్సిన ఒక మ్యాచ్ ఫలితం తేలకపోగా న్యూజిలాండ్‌తో జరిగిన ఒక మ్యాచ్ డిఎల్ఎస్ విధానంలో డ్రా అయింది.

# మ్యాచ్‌లో అన్రిచ్ నోర్జేను ఢీకొట్టిన స్పైకామ్!

### మైదానంలోనే కుప్పకూలిన ఆటగాడు


**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న రెండో టెస్ట్‌లో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ఈ మ్యాచ్ అధికారిక బ్రాడ్‌కాస్టర్ ఫాక్స్ స్పోర్ట్స్‌కు చెందిన స్పైడర్ క్యామ్ సౌతాఫ్రికా స్టార్ పేసర్ అన్రిచ్ నోర్జేను బలంగా ఢీకొట్టింది. దాంతో అతను మైదానంలో కుప్పకూలాడు. అదృష్టవశాత్తు అతనికి గాయాలు కాకపోయినా ఈ అనూహ్య ఘటనకు సంబంధించిన వీడియో




నెట్టింట వైరల్‌గా మారింది. ఈ విచిత్రకర ఘటనపై బిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆట రెండో రోజు ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. బ్యాక్‌వార్డ్ స్క్వేర్ లెగ్‌లో ఫీల్డింగ్ పొజిషన్‌కు అన్రిచ్ వెళుతుండగా వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన ఒక స్పైడర్ కెమెరా అతడిని బలంగా ఢీకొట్టింది. దాంతో అతను ఒక్కసారిగా కిందపడిపోయాడు. ఊహించని పరిణామంతో షాక్ తిన్న అన్రిచ్ నేల మీద అలానే ఉండిపోయాడు. అతను పడిపోవడం చూసి దక్షిణాఫ్రికా ఆటగాళ్లు పరుగున వచ్చారు. ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ కూడా వచ్చి అన్రిచ్ పరిస్థితి తెలుసుకున్నాడు. మైదానంలో 360 డిగ్రీ వ్యూ కోసం స్పైడర్ కెమెరాలను ఉపయోగిస్తారు. ఇవి ఫీల్డర్ల మీద నుంచి వెళుతూ సమాచారాన్ని చేరవేస్తాయి. అయితే ఫాక్స్ స్పోర్ట్స్‌లో పరోక్షంగా ఆసీస్‌కు అండగా నిలుస్తుందని, ఉద్దేశ పూర్వకంగానే అన్రిచ్ నోర్జ్‌ను గాయపరచాలని చూసిందని ఓ నెటిజన్ ఆరోపించాడు. ఫస్ట్ స్పెల్‌లో అన్రిచ్ ఆస్ట్రేలియా ఆటగాళ్లను వణికించాడని, దాంతో ఇలా చేశారని కామెంట్ చేశాడు. ఇంకొందరు స్పైడర్ క్యామ్ వాడవద్దని పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌లో డేవిడ్ వార్న్ డబుల్ సెంచరీతో చెలరేగడంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 91 ఓవర్లలో 3 వికెట్లకు 386 పరుగులు చేసింది. 45,1 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియా, భారీ స్కోర్ దిశగా దూసుకెళుతోంది. వార్నర్‌కు తోడుగా స్టీవ్ స్మిత్ 85తో రాణించాడు. ప్రస్తుతం క్రీజులో ట్రావిస్ హెడ్, అలెక్స్ క్యారీ ఉన్నారు. ప్రస్తుతం ఆసీస్ ఆధిక్యం 197 పరుగులకు చేరింది. సౌతాఫ్రికా బౌలర్లలో అన్రిచ్ నోర్జ్, రబడా తలో వికెట్ తీసారు. డేవిడ్ వార్నర్‌తో పాటు కామెరూన్ గ్రీన్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, డిసెంబరు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ సానుకూల సంకేతాలు మంగళవారం సూచీలకు దన్నుగా నిలిచాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే ఒడుదుడుకుల్లోకి జారుకున్నాయి. మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్ల అండతో పుంజుకొని ఇంట్రాడే గరిష్టాలకు చేరాయి. విదేశీయులపై ఉన్న క్వారంటైన్ ఆంక్షల్ని సడలించడం ద్వారా చైనా జీరో కొవిడ్ విధానికి పూర్తిగా స్వస్తి పలికినట్లైంది. దీంతో వ్యాపార కార్యకలాపాలకు అడ్డంకులు తొలగిపోయే అవకాశం ఉందన్న అంచనాలు మార్కెట్ల సెంటిమెంటును పెంచాయి. ఈ కారణంతోనే ఆసియా-పసిఫిక్ సూచీలు కూడా మంగళవారం పుంజుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ 60,861.41 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 361.01 పాయింట్లు పెరిగి 60,927.43 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 18,089.80 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 117.70 పాయింట్ల లాభంతో 18,132.30 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.81 వద్ద స్థిరపడింది. టాటా స్టీల్, టాటా మోటార్స్,



ఎల్‌అండ్‌టి, ఏసియన్ పెయింట్స్, విప్రో, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టెక్నోక్రాట్ ఇండస్ట్రీస్ బైబ్యాక్‌ను ప్రకటించింది. ఒక్కో షేరును రూ.1000 వద్ద 15 లక్షల ఈక్విటీ షేర్లను కొనుగోలు చేస్తామని తెలిపింది. షేరు విలువ మంగళవారం 1.85 శాతం పెరిగి రూ.905.15 వద్ద నిలిచింది. అదీని టోటల్ గ్యాస్ నుంచి రూ.75 కోట్లు విలువ చేసే ఆర్డర్ లభించిన నేపథ్యంలో టైమ్ టెక్నోప్లాస్ట్ షేరు ధర ఇంట్రాడేలో 19శాతానికిపైగా పెరిగింది. చివరికి 5.78 శాతం పెరిగి రూ.88.70వద్ద నిలిచింది.

# జొమాటో ఐపిఒ భేష్

**ముంబై, డిసెంబరు 27:** దేశంలోని ఫుడ్ డెలివరీ వ్యాపారంలో అగ్రగామిగా కొనసాగుతున్న జొమాటో స్టార్టప్ గత యేడాది మార్కెట్లోకి ఐపిఒగా వచ్చింది. అయితే ఆ సమయంలో చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు ఈ కంపెనీ ఐపిఒలో డబ్బు పెట్టుబడిగా పెట్టేందుకు ముందుకొచ్చారు. అయితే లిస్టింగ్ సమయంలో షేర్లు పొందిన వారు మంచి లాభాలను ఆర్జించారు కూడా. అలా ఒక వ్యక్తి ఏకంగా కోట్లు సంపాదించారు. భారత్ పే సహ వ్యవస్థాపకుడు అష్నీర్ గ్రోవర్ వ్యాపార ప్రపంచంలో పరిచయం అవసరం లేని వ్యక్తి. గ్రోవర్ కూడా జొమాటో ఐపిఒలో పెట్టుబడి పెట్టారు. అయితే జొమాటో షేర్ల లిస్టింగ్ రోజున కేవలం 8 నిమిషాల్లోనే రూ.2,25 కోట్లను ఆయన ఆర్జించారు. ఈ విషయాలను ఆయన తాజాగా వెల్లడించారు. ఇందుకోసం జొమాటో షేర్లలో దాదాపు రూ.100 కోట్లను ఇన్వెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఆ తర్వాత కోటక్ గ్రూప్‌తో వివాదం కారణంగా నైకా ఐపిఒలో బెట్టింగ్‌లో కోల్పోయినట్లు తన పుస్తకంలో వెల్లడించారు. జొమాటో ఒక్కో షేరు ఇష్యూ ధర




రూ.76కు కంపెనీ విడుదల చేయగా, లిస్టింగ్ సమయంలో షేర్లు రూ.115 వద్ద మార్కెట్లోకి వచ్చాయి. అష్నీర్ గ్రోవర్ తాను కొన్ని షేర్లను రూ.136 ధర వద్ద విక్రయించారు. ఆ సమయంలో వడ్డీ ఖర్చులతో కలుపుకుని ఒక్కో షేర్ ధర రూ.82-85 వద్ద ఉంది. అలా ఆయన మొత్తంగా రూ.2.25 కోట్లను ఆర్జించారు. అయితే జొమాటో షేర్లనుంచి బంపర్ లాభాలను ఆర్జించిన తర్వాత షేర్ ధర క్రాష్ కావడంతో గ్రోవర్ రూ.25 లక్షల నష్టాన్ని చవిచూశారు. టెక్ స్టార్టప్ షేర్లు ప్రస్తుతం ఇష్యూ సమయంలో ఉన్న ధర కంటే తక్కువకు ట్రేడవుతున్నాయి.

# భారత్‌ను వదిలి వెళ్లిపోతున్న సంస్థలివే!

**ముంబై, డిసెంబరు 27:** భారీ వ్యాపారాల ఆశలతో భారత మార్కెట్లో ప్రవేశించిన పలు బహుళజాతి దిగ్గజాలు (ఎంఎన్‌సి) తమ అంచనాలకు తగ్గట్టుగా ఇక్కడ పరిస్థితులు కనిపించకపోతుండడంతో ఆలోచనలో పడుతున్నాయి. నిష్క్రమించడమో లేక వ్యాపారాల పరిమాణాన్ని తగ్గించుకోవడమో చేస్తున్నాయి.

గత దశాబ్ద కాలంలో నిష్క్రమించిన హోల్సిమ్, ఫోర్డ్, కెయిర్న్, దైచీ శాంకో వంటి సంస్థల బాటలోనే తాజాగా జర్మనీ హోల్‌సేల్ దిగ్గజం మెట్రో కూడా చేరింది. స్థానికంగా తీవ్ర పోటీ నెలకొనడం, అంతర్జాతీయంగా మార్కెట్ ప్రాధాన్యతలుచ వ్యాపార విధానాలు మారిపోతుండడం, పన్నుపరమైన వివాదాల్లో ఏకపక్ష నిర్ణయాలు, పెరిగిపోతున్న నష్టాలు మొదలైనవి ఎంఎన్‌సిల నిష్క్రమణకు కారణాలుగా ఉంటున్నాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఎనిమిదేళ్ల క్రితం ఫ్రాన్స్‌కి చెందిన క్యారీఫోర్ భారత్‌లో తమ హోల్‌సేల్ వ్యాపారాన్ని మూసేసింది. 19యేళ్ల కింద భారీ అంచనాలతో భారత మార్కెట్లోకి అడుగుపెట్టిన మెట్రో ప్రస్తుతం తమ వ్యాపారాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కి విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ వ్యాపారంలో మార్జిన్లు అత్యంత తక్కువగా ఉండడమే క్యారీఫోర్ వంటి ఎంఎన్‌సిలు నిష్క్రమిస్తుండటానికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. దేశీయంగా రిటైల్ రంగంలో రిలయన్స్ వంటి బడా కంపెనీలకు అనుకూలంగా కన్సాలిడేషన్ చోటు చేసుకుంటోందని వారు తెలిపారు. దేశీయ సంస్థల హవా పెరుగుతుండడంతో ఎంఎన్‌సిల వాటా తగ్గుతూ వివిధ రంగాల్లో పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. పర్యావరణ అనుకూల వ్యాపారాలపై దృష్టిపెట్టేందుకే భారత్‌లో వ్యాపారాన్ని విక్రయిస్తున్నట్లు హోల్సిమ్ పేర్కొంది. ఇలా ఆయా ఎంఎన్‌సిల వ్యాపార కారణాల వల్లే అవి నిష్క్రమిస్తున్నాయే తప్ప నియంత్రణ సంస్థలు, చట్టాలపరమైన అంశాల వల్ల కాదని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయి. అలాగే అంతర్జాతీ యంగా మాతృ సంస్థ పాటించే విధానాలకు అనుగుణంగా ఇక్కడి వ్యాపార నిర్వహణ లేకపోవడం వల్ల కూడా కొన్ని ఎంఎన్‌సిలు తప్పుకోవాలని నిర్ణయం తీసుకుంటున్నట్లు పేర్కొన్నాయి. మార్జిన్లు అంతగా లేకపోవడానికి తోడు భౌతిక స్టోర్స్ ద్వారా నిర్వహించే వ్యాపారాలకు ఆన్‌లైన్ మాధ్యమాల నుంచి పోటీ పెరగడం కూడా ఇందుకు కారణమని అభిప్రాయపడ్డాయి.




# చందాకొచ్చర్ దంపతుల పిటిషన్ తిరస్కరణ!

**ముంబై, డిసెంబరు 27:** వీడియోకాన్ గ్రూప్ మోసపూరిత రుణాల వ్యవహారంలో ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఒ చందాకొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌లను ముంబై కోర్టులో తిరస్కరణ ఎదురైంది. గత వారాంతం సిబిఐ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ అత్యవసర విచారణ జరపాలని కొచ్చర్ దంపతులిద్దరూ వేసిన పిటిషన్‌ను కోర్టు నిరాకరించింది. వచ్చే నెల 2వ తేదీన సాధారణ విచారణ నిమిత్తం కోర్టుకు రావాలని సూచించింది. ఐసిఐసిఐ బ్యాంకు మోసపూరిత రుణాల మంజూరు చేసిన కేసులో ఈ నెల 23న సిబిఐ కొచ్చర్ దంపతులను అరెస్ట్ చేసింది. ప్రత్యేక కోర్టు ఇద్దరినీ మూడు రోజుల రిమాండ్ విధించగా, అదనపు గడువు కావాలని సిబిఐ అప్పీల్‌చేయగా, కోర్టు 28వ తేదీ వరకు రిమాండ్ పొడిగించింది. ఇదే సమయంలో కొచ్చర్ దంపతులు మనీలాండరింగ్ కేసులో సిబిఐ అరెస్ట్ అక్రమమని, దీనిపై అత్యవసర విచారణ నిర్వహించాలని ముంబై కోర్టును ఆశ్రయించారు. దీనికి కోర్టు నుంచి తిరస్కరణ ఎదురైంది.



# వాణిజ్యం

# బులియన్ మార్కెట్ కళకళ

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** సానుకూల ప్రపంచ పవనాల మధ్య మంగళవారం బంగారం ధర ఎక్కువగా ట్రేడవుతోంది. ఈ క్రమలో వెండి ధర కూడా 0.25శాతం పెరిగింది. మల్టీ కమోడిటీ ఎక్చేంజ్‌లో బంగారం ఫిబ్రవరి ఫ్యూచర్స్ రూ.76 లేదా 0.14శాతం పెరిగి 10 గ్రాములకు రూ.54,753 వద్ద ట్రేడవుతున్నాయి. అలాగే ఎంసిఎక్స్‌లో వెండి ఫ్యూచర్స్ కిలో రూ.175 పెరిగి రూ.69,250 వద్ద ట్రేడవుతోంది. డాలర్ దూకుడు తగ్గడం కూడా బంగారం ధరల పెరుగుదలకు కారణంగా నిలుస్తోంది. మిశ్రమ యుఎస్ ఆర్థిక డేటా, ముడి చమురు లాభాల తర్వాత బులియన్లు వారి కనిష్ట స్థాయిల నుంచి కోలుకున్నాయి. ఫెడ్ వడ్డీరేట్ల పెంపును నెమ్మదింప చేస్తుందని మార్కెట్లు ఆశతో ఉన్నాయి. అయితే ఈ క్రమంలో బంగారం ధర రూ.55వేల స్థాయిని తిరిగివ చేరకుంటుందని వారు అంచనా వేస్తున్నారు. సుదీర్ఘ క్రిస్మస్ వారాంతం తర్వాత ట్రేడింగ్ కొంత మందగించింది. అంతర్జాతీయంగా అనేక సమస్యలు ఉన్నప్పనటికీ, ఆందోళనల మధ్య సురక్షితమైన స్వర్గధామంగా ఉన్న బంగారం డిమాండ్ బలంగా ఉంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర హైదరాబాద్‌లో రూ.54,480 వద్ద, విజయవాడలో రూ.54,480, బెంగళూరులో రూ.54,510, చెన్నైలో రూ.55,480, ఢిల్లీలో రూ.54,630, ముంబైలో రూ.54,480, కోల్‌కతాలో రూ.54,480 వద్ద కొనసాగుతున్నాయి. కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.745వేలు, విజయవాడలో రూ.74వేలు, ముంబై, చెన్నైలలో 71,100 రూపాయల, కోల్‌కతాలో 74,100 రూపాయల వద్ద ఉన్నాయి.



# సిఇఒ, ఐటి ఫ్రెషర్స్ వేతనాల్లో తేడాలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మిగిలిన రంగాలతో పోలిస్తే ఐటి పరిశ్రమ వృద్ధి అత్యంత వేగవంతంగా పెరుగుతోంది. ఐటి కంపెనీల్లోని ఉద్యోగుల వేతనాలు కూడా అదేస్థాయిలో ఉంటాయి. అయితే ఇటీవల ఓ నివేదిక ప్రకారం, గత పదేళ్ల కాలంలో ఐటి రంగంలోని కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌లు,ఫ్రెషర్ల మధ్యజీతాల పెరుగుదలలో భారీవ్యత్యాసం ఉందని తేలింది. ఐటి సంస్థల సిఇఒల వేతనం 10యేళ్లలో ఏకంగా 1,500 శాతం పెరగడం విశేషం. కంపెనీల సిఇఒలు, ఫ్రెషర్ల సగటు జీతాల విశ్లేషణ, ఆదాయ డేటా ఆధారంగా గత 10యేళ్లలో ఫ్రెషర్ల జీతాలు కేవలం 46.94 శాతం పెరిగితే సిఇఒల జీతం మాత్రం 1,492.27 శాతం పెరిగినట్లు నివేదిక పేర్కొంది. ఇన్ఫోసిస్ మాజి సిఎఫ్ఒ, బోర్డు సభ్యుడు టివి మోహన్ దాస్ పాయ్ దీనిపై స్పందిస్తూ, 10-12 యేళ్ల క్రితం కంపెనీలు ఫ్రెషర్లకు చెల్లించే రూ.3.5-4 లక్షల జీతమే ఇప్పుడూ ఇస్తున్నాయి. ఇదే సమయంలో మేనేజర్లు, సీనియర్ల జీతం మాత్రం 4-7రెట్లు పెరిగిందన్నారు. హెచ్‌సిఎల్ టెక్ మాజీ సిఇఒ వినీత్‌నాయర్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ స్థాయిలో సిఇఒలు, ఫ్రెషర్ల జీతాల మధ్య తేడా ఉండడం దురదృష్టకరం. సంస్థ అభివృద్ధిలో ఉద్యోగులు పోషించే కీలకపాత్రను గుర్తించాలి. కంపెనీల మార్కెటింగ్ ఖర్చులో కొంత ఉద్యోగులకు కేటాయిస్తేసంస్థల రాబడి అనేక రెట్లు పెరుగుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.